ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము-౧౪.

శ్రీరస్తు.

చంద్రభాను చరిత్రము.

ఇది

తరిగొప్పుల మల్లనమంత్రి విరచితము.

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రికనుండి
పునర్ముద్రితము.

మొదటికూర్పు ౫౫౦ ప్రతులు.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే ప్రకటింపఁబడినది.

బ్రిటిష్ మాడెల్ ముద్రాక్షరశాల
చెన్నపురము.

౧౯౨౨.

వెల, రు. ౧-౦-౦.

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము-౧౮.

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

ఇది

తరిగొప్పుల మల్లనమంత్రి విరచితము.

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రికనుండి
పునర్ముద్రితము.

మొదటికూర్పు ౫౫౦ ప్రతులు.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే ప్రకటింపఁబడినది.

బ్రిటిష్ మాడెల్ ముద్రాక్షరశాల
చెన్నపురము.

౧౯౨౨.

వెల, రు. ౧-౦-౦.

విషయసూచిక.

విషయములు. పుటలు.

సవరణలు.

పుట.	పంక్తి.	ఉన్నది.	దానిసవరణ.
1	3	దివ్యాకృతిఁ	దివ్యాకృతి
2	15	గర్భశోఘన	గర్భశోధన
17	5	బొత్తులోఁ	బొత్తులలోఁ
19	26	దీపించియుఁ గువలయ	దీపించి కువలయా
31	21	క్రీళ్లు	క్రేళ్లు
34	18	యారగించె	యారగించి
35	8	యుడఁచినారలు	నడఁచినారలు
35	23	సంయమినీా	సంయమినీ
36	16	తామకొరుఁడు	రాకొమరుఁడు
,,	26	(మొదట)	సీ.
37	12	గురుఁడు	గురుఁడుఁ
,,	13	కవియు	గవియు
,,	24	శ్రుత	శ్రుతి
38	2	యొరఁగు	యొరగు
,,	20	తనయుఁదధిక	తనయుఁడధిక
,,	22	కిసలయ	కిసలయ
39	6	కడుపలో	కడుపులో
,,	10	స్థితి . . . చను	స్థితి... లేమిచను
42	5	యొరఁగంబడి	యొరగంబడి
,,	6	బీటలసందు	బీఁటలసందు
43	9	తెర్థిక	తైర్థిక
,,	22	స్థాణుల్	స్థూణల్
44	16	మేపారలో	మేపారలా
,,	23	పుండరికంబు	పుండరీకంబు
,,	29	బ్రహ్మన	బ్రహ్మకైన
45	12	బోతె	వోతె
47	3-4	గంధవహుఁ డుబె	గంధవహుఁ డుఁజె
,,	14	సెస్యాన	సెక్కొాన
48	25	లించి	గిలించి
51	28	నోఁపనిలజ్జ	నోపనిలజ్జ
52	3	వెఱగంద	వెఱఁగంద
,,	11	గారులు	గాఱులు
62	27	మాలినిని	మాలిని
67	27	నభోవీధి	నభోవీథి
70	16	నేర్పుచుండె	నేర్పుచుండె
76	16	కేకినీ	కేకిని
78	14	నమ్మగద	నమ్మగుద
79	18	గాఁనేజెఁ	గానేజెఁ
90	10	చూపుబయట	చూపు బట్టబయట
92	11	దంష్టాగ్ని	దంష్ట్రాగ్ని
97	20	భవద్రుచిం	భవద్రుచి
98	11	గడెయ్యా	గవయ్యా
109	17	తీర్థపరస్తుల	తీర్థపంస్తుల
112	28	మెట్టు	పుట్టు
113	1	యసదుడీవియ	యసదుఁడీవియ
,,	25	నంతట	లంతట
115	23	తోఁ భాషిం చుట	తోభాషించుట
117	16	కృధావ్యగ్రా	క్రుధావ్యగ్రా
,,	18	మరలెఁ	మరలెం
126	10	బ్రార్థితసాంగ	బ్రాసీతసాంగ
127	2	దలచి	దలఁచి
128	27	చాఁటునఁ	చాటునఁ
,,	28	సిగ్గునం	సిగ్గునం
129	2	గౌర్యగౌరవము	గార్యగౌరవము
2	2	దప్పసాధ్వికిఁ	వీనికి గీటు క్రింది పాఠము లేవాడుట లెస్స.
3	20	5పారంబున	
6	17	గోత్రశేఖర	



శ్రీరస్తు.

పీఠిక.

చంద్రభానుచరిత్రమును రచించినకవి తరిగొప్పుల మల్లనమంత్రి. ఈతఁడు ఆఱువేలశాఖలోని వాఁడు. మధ్వమతస్థుఁడు. స్వతంత్రకపిసగోత్రుఁడు. తండ్రి నృసింహాఖ్యుఁడు. తల్లి తిప్పాంబ. జన్మస్థాన మేదియో తెలియదు గాని కృతి రచించుకాలమునఁ జంద్రగిరి నివాసముగా నున్నవాఁడు. తనకృతిని మాహూరపురమునందు వెలసిన దత్తాత్రేయదేవున కంకితముచేసెను. ఈదేశమం దిప్పు డాఱువేలవారి నాఱువేలనియోగు లనుట యాచారమై యున్నది. ఈశాఖవారు కొందఱు పూర్వము కర్ణాటదేశమునకు వెళ్లి యచ్చట రాజకీయాదిపదవుల సంపాదించి ప్రసిద్ధిపడసిరి. వారిలోఁ గొందఱు మధ్వమత మవలంబించిరి. కావున వీరి నాఱువేలమాధ్వు లనవచ్చును. ఇట్టివా రిప్పుడును మైసూరు రాజ్యమునం దనేకులు గలరు. సుప్రసిద్ధు లగు దివాను పూర్ణయ్యగారి కుటుంబము కూడ నిట్టిదే. వీరు వేఱు నాఱువేలనియోగులు వేఱు నని గ్రహించునది.

కాలనిర్ణయము:— మల్లనకవి రాయనముగను సీతని యన్నయగు దత్తనామాత్యుఁడు ప్రధాని (కార్యకర్త) గను గర్ణాటప్రభువగు వేంకటపతిరాయుల యాస్థానమందు నియుక్తు లయి యున్నట్లు గ్రంథమువలనఁ దెలియుచున్నది. ఈవేంకటపతిరాయలు క్రీ. శ. ౧౫౮౬ మొదలుకొని ౧౬౧౪-వ సంవత్సరము వఱకు రాజ్యముచేసెను. ఈగ్రంథము ౧౬౦౦-వ సంవత్సరప్రాంతమున రచింపఁబడిన దని యూహింపనచ్చును.

వేంకటపతిరాయలకు వీరవేంకటపతిరాయ లను పేరు గూడఁ గలదు. ఈతఁడు వసుచరిత్రకృతిపతి యగు తిరుమలరాయల చతుర్థపుత్రుఁడు. తిరుమలరాయలు కృష్ణదేవరాయని యల్లుఁ డయిన యళియరామరాజు తమ్ముఁడు. వీరికి వేంకటాద్రి యనునొకతమ్ముఁ డుండెడివాఁడు. వీరుముగ్గురును తుళువవంశపు రాజులలోఁ గడపటివాఁ డగు సదాశివదేవరాయలమంత్రులును గార్యకర్తలుగ నుండిరి. క్రీ. ౧౫౬౫-వ సంవత్సరములో జరగిన తాళికోట యుద్ధములో

రామరాజు మృతినొందెను. పిదపఁ దిరుమలరాయలు సదాశివదేవరాయుని ముఖ్యమంత్రిగ నుండి క్రీ. ౧౫౭౦-వ సంవత్సరప్రాంతమందు సదాశివదేవ రాయలుమరణింపఁగాఁ దానారాజ్యము నాక్రమించుకొని రా జయ్యెను. క్రీ. ౧౫౭౮-వ సంవత్సరములోఁ దిరుమలరాయని ద్వితీయపుత్త్రుఁడు రా జయినట్లు శాసనములవలనఁ గనఁబడుచున్నది. కావునఁ దిరుమలరాయలు మూఁడుసంవత్స రములకంటె నెక్కువకాలము రాజ్యము చేసినట్లగపడదు. తాళికోటయుద్ధా నంతరము తురుష్కులు కర్ణాటరాజధాని యైనవిజయనగరముపై దండెత్తి వచ్చి యానగరమును బాడుచేసి యుండుటచేఁ దిరుమలరాయలు, అనంతపురమండ లములోని పెనుగొండను దనరాజధానిగాఁ జేసికొనియెను. తిరుమలరాయునికి రఘునాథరాయలు, శ్రీరంగరాయలు, రామరాయలు, వేంకటపతిరాయలు నని నలుగురు కొడుకు లుండిరి. రఘునాథరాయలును రామరాయలును రాజ్యము చేసినట్లు కనఁబడదు. తిరుమలరాయల పిదప శ్రీరంగరాయలును నాతనితరువాత వేంకటపతిరాయలును రాజు లయిరి. శ్రీరంగరాయల రాజ్య కాలములో విజాపురపుఁ దురుష్కరాజులు పెనుగొండ నాక్రమించుకొనుటచేఁ జిత్తూరుజిల్లాలోని చంద్రగిరి కర్ణాటరాజ్యరాజధాని యయ్యెను. వేంకటపతిరా యలు రాజ్యమునకు వచ్చినప్పటి కిదియే రాజధానిగా నుండెను గాని,

“తనకు వేలూరు వరరాజధానిగాఁగ, వీరవేంకటపతిరాయవిభుఁడు మిగుల
ధరణిఁ బాలించె ధర్మతత్పరతఁ జెలఁగి”

అనురామరాజీయ పద్యమును బట్టి యాతనికాలములో రాజధాని యుత్తరా ర్కాడు మండలములోని వేలూరునకు మార్పఁబడినట్లు కనఁబడుచున్నది. ఈహేతువుచేతనే యీపట్టణమునకు రాయవేలూ రను పేరు వచ్చినది.

వసుచరిత్రకాలమునకును జంద్రభానుచరిత్రకాలమునకు నంతర మెంత గలదో చూతము. క్రీ. ౧౫౭౮-వ సంవత్సరమునకుఁ బూర్వమే తిరుమలరాయల రాజ్యకాలము ముగిసినందున నాతని కంకితము చేయఁబడిన వసుచరిత్రము క్రీ. శ. ౧౫౭౨-వ సంవత్సరప్రాంతమందుఁ బుట్టియుండె ననియు దీనిపిదప నించు మించుగా ముప్పదిసంవత్సరములకుఁ జంద్రభానుచరిత్రము పుట్టియుండుననియు నూహించుట సమంజసముగాఁ దోఁచుచున్నది.

వసుచరిత్రములోని కృతిపతి వంశావతారవర్ణన పద్యములం బట్టి తిరుమల దేవరాయల రాజ్యకాలమందు శ్రీరంగరాయలు యువరాజుగ నుండె ననియు,

రామరాయలు శ్రీరంగపట్టనరాజ్యమును వేంకటపతిరాయలు చంద్రగిరి రాజ్యమును బాలించుచుండి రనియుఁ గాన్పించుచున్నది. మఱియును శ్రుతి రంజని యను గీతగోవింద వ్యాఖ్యలో—

"జయతి తిరుమలేంద్ర స్తేషు విఖ్యాతకీర్తిః
నమదరినృపమాళిస్తోమనీరాజితాంఘ్రిః
సుగుణ నుతచతుష్క న్యస్తరాజ్యాతిభారః
కృతబుధవరవిద్యాగోష్ఠిగత్యార్జితశ్రీః"

అనియున్నది. ఈపద్యముల నాధారము చేసికొని శ్రీరంగరాయలు రాజైన తరువాతఁ గూడఁ దిరుమలరాయలు కొంతకాలము జీవించియున్నాఁ డనియు వసుచరిత్రము క్రీ. ౧౫౭౨-వ సంవత్సరము తరువాతనే పుట్టిన దనియుఁ గొందఱు ఊహించుచున్నారు. కాని, యిది యుక్తము కాదు. శ్రుతిరంజనీపద్యభావము తిరుమలరాయలు రాజుగా నుండియే రాజకార్యములఁ గొన్నిటిని గొడుకులచేఁ జేయించి తాను విద్యాగోష్ఠియం దెక్కువకాలము వినియోగపఱుచుచుండె నని యే కాని రాజ్యమును వదలుకొన్నాఁ డని కాదు. "నమదరినృపమాళి స్తోమనీరాజితాంఘ్రిః" అనువిశేషణ మీయూహను బోషించుచున్నది. తిరుమలరాయలు రాజ్యము వదలుకొన్నమాటయే నిజమైనయెడల నారాజ్యమొక్కకొడుకునకె గాని నలుగురకు సంక్రమింపదు. వసుచరిత్రపద్యము లీయర్థమునే దృఢపఱుచుచున్నవి. తిరుమలరాయలకాలములో శ్రీరంగరాయలు యువరాజుగను రామరాయలు శ్రీరంగపట్టనరాజ్యాధికారిగను వేంకటపతిరాయలు చంద్రగిరి రాజ్యాధికారిగ నుండి రని యున్నది. వా రాయాకార్యములను దిరుమలరాయల యాజ్ఞానుసారముగనే నెఱవేర్చుచుండి రని నిర్ణయింపవలసి యున్నది. యువరాజు రా జగునా? కాఁబట్టి తిరుమలరాయలు క్రీ. ౧౫౭౨-వ సంవత్సరమునకు ముందే చనిపోయినాఁ డనియు వసుచరిత్ర మంతకుఁ బూర్వమే పుట్టిన దనియు సిద్ధాంతీకరింపవచ్చును.

వేంకటపతిరాయల యాస్థానమం దనేకులు పండితులుఁ గవులు నుండిరి. తిరుమల తాతాచార్యులు, కందాళ అప్పలాచార్యులు ననువైష్ణవాచార్యులు వేంకటపతిరాయల మతగురువులుగా నుండిరి. సుప్రసిద్ధుఁ డగు నప్పయదీక్షితులు గూడ నీకాలపువాఁడే. ఈయన వేలూరుసామంతరాజైన చినబొమ్మనాయకుని యాస్థానవిద్వాంసుఁడుగా నుండి రాయలచేతఁ గూడ గౌరవింపఁబడుచుండెను.

ఈమన కువలయానంద మనునలంకారగ్రంథమును వేంకటపతిరాయల నియోగముచేత రచియించిన ట్లాగ్రంథమందలి

"అముం కువలయానంద మకరో దప్పదీక్షితః
నియోగా ద్వేంకటపతే ర్నిరుపాధికృపానిధేః"

అనుశ్లోకమువలనఁ దెలియుచున్నది. తెనాలి రామకృష్ణకవి, చిన్ననారనకవి, మఱ్ఱి అనంతభూపాలకవియు నీకాలమువారే.

కృతివిషయము:—శ్రీకృష్ణునకు సత్యభామయం దుదయించిన చంద్రభానుఁడు. రుక్మబాహునికూఁతు రగుకుముదిని యనుకన్యకను వివాహమైనకథ యిందు వర్ణింపఁబడినది. ఈకథకు మూల మేపురాణమం దున్నదో. జటప్రోలు సంస్థానాధిపతి యగు శ్రీసురభిమాధవరాయ లను కవిరాజు చంద్రికాపరిణయ మను నొకప్రబంధరాజమును రచియించెను. దానికిని జంద్రభానుచరిత్రమునకును బోలికలు విశేషముగా నుండుటచే మాధవరాయలగ్రంథమును జూచి మల్లనకవియో మల్లనకవిగ్రంథముం జూచి మాధవరాయలో నిర్మించి యుందు రని తోఁపకమానదు. కృతినామమునఁ జంద్రపదము రెంటను గలదు. చంద్రికాపరిణయము నందలి నాయకుఁడు సుచంద్రుఁడు. చంద్రభానుచరిత్రమునందలినాయకుఁడు చంద్రభానుఁడు. అందలినాయిక చంద్రిక, యిందలినాయిక కుముదిని. చంద్రిక పూర్వభవమునఁ జిత్రలేఖయనునచ్చర; వసంతుఁ డను మునివరు తపంబునకు భీతిలిన వలున పంపునఁ దపోవిఘ్న మొనరింప నేగి పూనిన పని సేయఁ జాలక యామునిచే శప్తయై మానుషలోకంబున జనించినది. కుముదిని పూర్వజన్మమునఁ జంద్రకళ యనునచ్చర; భరద్వాజముని తపోభీతిచేఁ ద్రస్తుఁడగు సురరాజు నానతిని దపోంతరాయం బాపాదించి శపింపఁబడి నరలోకమునఁ జనియించినది. చిత్రలేఖకు శతసహస్రవర్షంబులు మాత్రమే మానుష్యజన్మమును బిదప దేవత్వమును ముని నిర్ణయించెను. చంద్రకళ కట్లు మనుష్యజన్మమోక్ష మనుగ్రహింపఁబడలేదు. కావుననే కుముదినికి వీణనేర్ప సురరాజు తుంబురు నంపి దివ్యగానము నేర్పించుటయే గాక స్వర్గవాసవరఫల మగు పారిజాతతరువునకు నిలయ మగుసత్యభామకుఁ గోడలిఁగా ఘటియించెను. చంద్రభానుచరిత్రములోనినాయకుఁ డొకపరి మృగయావినోదంబు సలుపుచున్నతఱిఁ దుంబురునిస్నేహితుఁడు సిద్ధుఁ డొకఁ డేతెంచి మార్గమధ్యమం దున్న చంద్రభానునికిఁ దుంబురునియుఁ గుముదినియు వృత్తాంతముల వర్ణించి పోయెను. చంద్రికాపరిణయనాయకునకు శాండిల్యుఁ డనుమునిని దేశమ్మునఁ దమఃస్త్రాపుర

విఘాతమ్మున కేగుమార్గమునఁ గుముదుఁ డనుశాపోపహతగంధర్వుఁడు చంద్రికాస్వరూపాతిశయమును వర్ణించుటయే కాక తాను ననుచరిత్రముం జదివిన వాఁడుం బోలెఁ దనతో రాజును జంద్రికకడకుఁ దోడ్కొనిపోయి నాయికానాయకులకుఁ బరస్పరానురాగము సంఘటించెను. చంద్రభానుఁడు లోకసామాన్యముగ విద్యార్థివేషమునఁ దుంబురుపరిచర్య సేయుచు నొకనాఁడు కార్యవశమున నేతెంచిన నాయికం జూచి మదనపరతంత్రుఁడై తుద కామె పాణి గ్రహించెను. సుచంద్రుఁ డట్లుగాక యకారణబాంధవుం డగు నాముని వాక్యములు వినినంతనె కామపరవశుఁ డై యెక్కడనో యున్న నాయికం జూడ వేడుకపడి వానివిమానమ్మున నాయికోద్యానముం జేరి తుదకుఁ దద్దర్శనలాభము ననుభవించెను.

చంద్రికాపరిణయమునందలి నాయికతండ్రి నైషధీయచరితముం జదివిన వాఁడుంబోలెఁ దనకూఁతుమనంబు సుచంద్రలగ్న మయ్యె నని యెఱింగియు నాటికి స్వయంవరము చాటించెను. స్వయంవరకాలమునఁ జంద్రికకు భూపాలురప్రతాపాటోపాదికమును వర్ణింపఁ బార్వతిని నియోగించెను. పార్వతియు నైషధీయభారతిం బోలె భువనేశ్వరమంత్రమును సుచంద్రున కుపదేశించి యంతర్హితయయ్యె. చంద్రభానుచరిత్రములోని నాయికానాయకులు రుక్మిణీస్వయంవరము నెఱిఁగినవారు గనుక మాయవలన నేమి యేవిధముననైన నేమి సర్వావస్థలను వారినే యనుకరించిరి. రుక్మబాహుండును దనతనయను శిశుపాలుని తనయునకే యొసంగ నిశ్చయించి వియ్యమును రావించి యతనికి ద్వితీయపరాభవమును గూడ సంఘటించెను. చంద్రభానుఁడు కాదంబరీరసాస్వాదనపరవశునట్టులు తనకు సాత్యకితనూభవు నొకని దోడుచేసికొని యడవిలో మృగయావ్యాపారమునఁ జంద్రాపీడుఁడువలెఁ దాను గానవిద్యాభ్యాసమిషంబున స్వజనులఁ బాసి దుర్వాసశ్శాపగ్రస్తుఁడై యాతండు కిన్నరమిథునముం బట్టఁబోయి యేకాకియై గానపరవశయగు మహాశ్వేతం గాంచి తద్ద్వారమునఁ గాదంబరీలాభము నందినయట్టులు వనమయూరములం బట్టఁబోయి శాపవశమున నేకాకియై గానాచార్యుం దుంబురుం గని తన్నికటమున విద్యనభ్యసించుచుఁ గుముదినీలాభముం బొందెను. కాదంబరిలోని పుండరీకునట్లు నిందు విజయలోలుఁడు శాపతాపితుఁడై యొకవత్సర మెట్లో చరించి తుద కనురూపకాంతాసమాగమమును బ్రధాననాయకునితో సమముగ నందెను.

ఇట్లీ రెండుగ్రంథములకు భిన్నభిన్నగ్రంథానుకరణములును సాధర్మ్య

వైధర్మ్యంబులును గలవు. కేవలసాధర్మ్యములనే యాలోచించినచో నీయిరువురు కవులలో నొకరి నొకరు తప్పక యనుకరించి రని స్ఫురింపకతీరదు. ఇరువురిలో నెవ్వరు ప్రాచీనులో వారినర్వాచీను లనుకరించి రనుట సమంజసము గదా! మల్లన పూర్వుఁ డనియు మాధవరాయఁ డర్వాచీనుఁ డనియు మా యభిప్రాయము.

ఎలకూచి బాలసరస్వతి తాను రచించిన యాంధ్రశబ్దచింతామణి భాష్యములోఁ దనవంశావతారము నీక్రిందిరీతి నిచ్చియున్నాఁడు:—

౧. తిప్పన, ౨. వల్లభసోమయాజి, ౩. తిప్పన, ౪. భైరవార్యుఁడు, ౫. తిరుమలార్యుఁడు (రామయ), ౬. భైరవుఁడు, ౭. కృష్ణకవి, ౮. బాలసరస్వతి. వీరిలో నైదవపురుషుఁ డగుతిరుమలార్యుఁడు "అళియరామావనీంద్ర దత్తయెడవిల్లిముఖ్యసద్గ్రామవిభుఁ" డని వర్ణింపఁబడియెను. ఈతిరుమలార్యుఁడు ౧౫౬౪ సంవత్సర ప్రాంతమున నున్నను నతనిమునుమని కొడుకగు బాలసరస్వతి మఱి యిరువదిసంవత్సరముల పిదప, ననఁగా ౧౬౧౪ ప్రాంతమునందుండి యుండవలయును. ఈబాలసరస్వతిచే మల్లభూపాలీయమును గృతిఁగొన్న పెద్దమల్లభూపాలుఁడు నాకాలమందే యుండునుగదా. చంద్రికాపరిణయకర్త యగు మాధవరాయఁ డీమల్లభూపాలుని కొడుకని కొందఱును మునిమనుమఁ డని కొందఱును జెప్పుదురు. కొడుకనుకొన్న నాతనికాలము క్రీ. ౧౬౪౪ సంవత్సరప్రాంత మగును. కావున నితఁడు ఎఱ్ఱగొప్పుల మల్లనకంటె నర్వాచీనుఁడే.

గ్రంథములపోలికలు.

చంద్రభానుచరిత్రము—ద్వితీయాశ్వాసము.

సీ. నిడుచాలు వెనుచాయ నడకనిద్దపుఁ జేటిగమివీరజడలతో గంధవహుఁడుఁ
జెలువంపు మైకప్పుజిగిసురమా వింతవగ జగబిరుదుతో మృగధరుండుఁ
జొక్కంపుఁ దుదిఱెక్క సోఁకుపుప్పొడి రేక పసుపుఁ బావడలతోఁ బఠీకులముఁ
దొగరువన్నియమావిచిగురు మొత్తంబుక్రొంబగలుపంజులతోడ మాధవుండుఁ
బ్రకటగతి వచ్చి యహమహమికల మాక
మాక యుత్తరు వనుచు సంభ్రమ మొనర్ప
వారిఁ గరుణార్ద్రదృష్టిచే గారవించి
మునివరునిమీఁద నెల విచ్చి సనువుటయును. 131

ఉ. చొక్కపుఁబువ్వుజొంపములసొంపున తుమ్మెదకులు విఱ్ఱవీఁగె నల్
దిక్కులసావితావి నెలదేఁటులపాటల నీటుసూపెఁ బ
ల్లుక్కులకాకలీకలకలధ్వని మీఱెఁ జకోరి కోరికల్
నెక్కొనఁ బండువెన్నెలలు నిండె యథోచితవృత్తి నయ్యెడన్. 132

కం. కనుఁగవ మోడ్చి నిదిధ్యా
సనతత్పరుఁ డగుచు మస్తచంద్రసుధాసే
చనమునఁ దను దా నెఱుఁగని
మునిఁ గనుఁగొని యేము దాము ముం దని కడఁకన్. 133

సీ. ఉడురాజు నిజనిశితోత్తాలకిరణసంఘము పేరి బలుచివ్వ గడలఁ జిమ్మ
మధుఁడు శాఖాన్యోన్యమర్శనవిష్ఫుతజ్వాలకాపాళి పేరిటాలు ఱువ్వ
పవనుండు పేటెంబువాఱి గంధాయాతభృంగనిధ్యానంబు పేరఁ బిలిచి
శుకపికాదులు గరుత్ప్రకటధ్వనుల పేర వివిధవాద్యంబుల రవళిఁ జూపి
కేశవపదాబ్జచింతారసావేశయాంత
రాళగతమానిహృదయశుండాల మనశ
మగుట వెలి దార్పఁగాలేక హత్తి యిట్టు
లమితనిజశక్తిమీఱఁ బోరాడునపుడు. 134

చంద్రికాపరిణయము—ద్వితీయాశ్వాసము.

సీ. అరిరాజచిత్తభీకరశరకాండప్రచండిమ మను రాజమండలంబుఁ
గ్రొందళంబులఁ జాలఁ గూర్చుక హారివితానములతో జైత్రసేనావిభుండుఁ
గన్నుల నెఱమంట గ్రక్కుచుఁ గలరుతుల్ బెరయు నానావనప్రియబలంబుఁ
గనకరజోరేఖ గనుపట్టు వరగంధపటిమరాజిలు మహాబలకులంబుఁ
దొలుదొలుత దీవ్రవిస్ఫూర్తి దొడరి నడువఁ
జిలుకమేల్పక్కిపై నెక్కి యలరువింటి
దంట యమ్మానిఁగదిసె దుర్దాంతశౌరి
కాళి యాత్రైకబిరుదపద్యములు చదువ. 76

ఉ. అప్పుడు రణోత్సుకుం డగుసితాంబుజనాయకుకంటిసన్నఁ గీ
రపటిలి చల్లగాడ్పు తోవరాయఁడు కోయిలపౌజుఁ జైత్రుఁ డ
చ్చపుఁదెలితెక్కపుఁగు లనిసల్పఁగఁ జాలుదు నేనె నేనె యం
చపరిమితాగ్రహస్ఫురణ నమ్మునిఁ జుట్టిరి సన్నహంబుగన్. 77

సీ. శైత్యవత్కరకుంతచటులధారారేఖ శమినేత నాటించెఁ జలువమిన్న
తళుకుతళుక్కన వేగ జళిపించి మావిక్రొందళపుఁగత్తిని మాని నలికెసురభి
కడుఁ జంచరీకసంఘము మ్రోయ ఘనజాలకంబులయతిమొత్తె గడుసుగాడ్పు
కటురజోగ్నికణాళి గ్రమ్మఁ జెంబొవనుందు తిత్తుల ముని గప్పె హత్తి యంచ
యిట్టు లాదిట్ట లంపఱుఁ జుట్టు ముట్టి, గట్టితన మొట్టిపడ నురుతాంతికవచ
ధారి జడదారి నొప్పించి ధైర్యలీల, నడపలేకున్కిఁ గని మదనుం డప్పుడు గడఁగి.

చంద్రభానుచరిత్రము-ద్వితీయాశ్వాసము 168 పద్యము.

సీ. అరయ ననగ్నికుండాహుతిస్తోమమై బూదిఁగూడె సుమాస్త్రుపోఁడి మెల్లఁ
జర్చింప నూషరస్థాపితబీజమై ధూళిగూడె సమీరుహాళి యెల్లఁ
జింతింప వఱదఁగూర్చిన చింతపండయి నీటఁగూడె హిమాంశునేర్పు లెల్లఁ
గనుఁగొన నడవిని గాచినవెన్నెలై చెట్లఁగూడె వసంతుచెల్వ మెల్ల
నకట చిత్రాశ్మపైవాన యగుచుఁ జెదరి
వఱచె నలువంకలకుఁ బత్త్రిబలము లెల్ల
విశ్వభూనాథ విను పదివేలమంది
మన్మథులకైన వానిఁ దెమల్ప వశమె.

చంద్రికాపరిణయము-ద్వితీయాశ్వాసము 114 పద్యము.

సీ. తనక్రొందళములమన్నన చెట్లపాలుగాఁ జనియె నూనశ్రీల నెనసి మధువు
తనతనూగరిమ మెంతయు ధూళిపాలుగా నరిగె వడంకుచు ననదుగాడ్పు
తనమహఃస్ఫూర్తి తోడ్తనె యగ్నిపాలుగాఁ బఱచె వెల్వెలఁబోతె పద్మవైరి
తనపాత్రవృత్తి తోడ్తనె మింటిపాలుగా నడఁగెఁ గొమ్మలఁ బికాద్యభ్రగాళి
తనపురారాతిభీకరోదగ్రవిగ్ర, హస్ఫురణ భూతిపాలుగా నతనుఁ డేగెఁ
జాపశతజాతములు వనస్థలిని వైచి, యమ్మహామాని కోపాప్తి నడరునపుడు.

పంద్రభానుచరిత్రము-ద్వితీయాశ్వాసము.

సీ. జాతరశిఖిశిఖాజాతధూమంబులచాడ్పున నల్లనిచాఱ లెసఁగఁ
గ్రోధద్రుమాగ్రసంబాధపల్లవముల చెలువున నిక్కిన చెవులు దనర
సకలమృగానీకశాసనోద్ధతవేత్రవల్లికచందాన వాల మమర
నాస్యగహ్వరరసనాహీంద్రవిమలతాచ్ఛటలునాఁ గఱకుమీసలు నవంక
నావులించుచు గబ్బున కడరునీఁగ
మూఁకఁ గమియుచు సెలవులు నాకికొనుచు

భూరిభీకరభాంకృతు లొప్పదలఁ గొన్ని
పొదల నడుచక్కి బెబ్బులి గదిసె నొకటి. 39

కం. ఆపులి నిజతురగదిదృ, క్షాపరత న్నిగుడ దాని ఘనపటుశరపా
చాపలతం దూపు భుజా, చాపలతం దొడిగి శౌరిసంభవుఁ డడిచెన్. 40

చంద్రికాపరిణయము.— ద్వితీయాశ్వాసము.

సీ. అఖిలజంతునిఖాతనాయాషితమైఁ బోలె నతివిస్తృతంబైన యాస్య మమర
నాశేభములఁ జీల్చినట్టి సిబ్బితిఁబోలె నతిగన్ననఖరసంతతి వెలుంగ [నర
స్వచ్ఛమృగహింసావిహారముఁగాంచురతిఁబోలెఁ దలపైకి నెగయు వాలదండము
నిగుడుకోపాంకురనికరంబగుటఁబోలె సితకేసరములకెంజిగిఁ జిగుర్ప
వక్రదంష్ట్రలు శతకోటివాదు గెలువ
వర్తులపుఁగన్నుఁగవ భానువాసిఁ గేర
ఘుటఘుటార్భటి ఘనకోటిపటిమఁ దెగడ
నొక్కసింగంబు వడిఁ బొదనుండి వెడలె. 27

కం. వెలలి జిష్ణుతాగౌరవ, కలనన్ లంఘించు నృపతిఁ గన్గొని నిజని
స్తులచంద్రహాసధారం, దలద్రెవ్వఁగ నేసె నద్భుతంబుగ నంతన్. 28

ఇట్టిపోలిక లనేకములు గలవు గాని గ్రంథవిస్తరభీతి నిట నుదాహరింపలేదు. ఇట్టులీయుభయగ్రంథములకు సాదృశ్యమున్నను వైసదృశ్యము గూడఁ జాలఁ గలదు. మల్లన తఱచుగా వర్ణనములందు మనుచరిత్రము ననుకరించి మృదులమృదులము లగుపదముల నేర్చి కూర్చువాఁడు. మాధవరాయఁ డన్ననో వసుచరిత్రానుకరణుఁడై శ్లేషాద్యలంకారముల గుప్పించుటకై కొంచెము క్లిష్టపదప్రయోగము గావించువాఁడు. మల్లనకవి యు శ్లేష నతిమాత్రముగ నుపయోగించెను. పదకాఠిన్యమును కలతగా సహించువాఁడు కాఁడు. మాధవరాయలు పదలాలిత్యము నాలోచింపక శ్లేషాద్యలంకారగరిమకే ప్రాధాన్య మిచ్చువాఁడు. మల్లనకుఁ గథాభాగమధికముగా నుండుటయుఁ గావ్యవిశేషమునఁ గొంచెము కొంచెము గా వర్ణనలఁ బెంచుటయు నభిమతము. మాధవరాయని గ్రంథమందుఁ గథాభాగ మత్యల్పమైనను వర్ణనలచే గ్రంథము పెంచఁబడినది. ఈయిరువురుకవులు నసాధారణపాండిత్యప్రకర్ష గలవారు. శాస్త్రమర్యాదలఁ జక్కఁగ నెఱింగినవా రనుటకు వారిప్రయోగములే ప్రమాణము. ఇతరగ్రంథములందుఁ గానరాని సంస్కృతపదములు వీరిగ్రంథములందు గనిపించును. మల్లన తఱచుగాఁ గర్ణాటాదీతరదేశ్యపదములను బ్రయోగింపనలవాటుపడినవాఁడు.

మాఘపరాయుబట్లోర్చినట్లు కానరాదు. రెం డుత్తమప్రబంధములం గొని తారతమ్యవిచారము చేయుట కష్టము. ప్రస్తుతచంద్రభానుచరిత్రమునకు వత్తము.

కథావిమర్శనము.

చంద్రభానుచరిత్రమునఁ గథానిర్మాణము విచిత్రముగ నున్నది. ఈకవి క్రొత్తమార్గముం ద్రొక్కినాఁడు. ప్రప్రథమమున రుక్మిణీస్వైభవాసూయచే సత్యభామకుఁ జంద్రభానూదయమును వర్ణించినాఁడు. పిదప నారదాగమనమున సంగీతాభ్యాసము కథాబీజమును నాటెను. కలహాశనముని కుముదనీలాభమునకు మార్గదర్శకుఁడయ్యెను. అడవిలో వేటాడుచున్న చంద్రభానునకుఁ దుంబురుని చెలికాఁడొకసిద్ధుఁడు కుముదినీజన్మప్రకారంబును నామెకుఁ దుంబురుఁడు గానవిద్య నేర్పుటయుఁ దెలిపి కుముదిని యందుఁ జంద్రభానుని మనంబొకింత లగ్నమగునటులు వర్ణించి యంతర్హితుండయ్యె. చంద్రభాను చెలికాఁడగువిజయలోలుని తోఁ గూడ వనమార్గముం బోవుచు నొకచో బడలి నిద్రించుచుండ నొకజింకజంట వారిమెయి నాక నిద్రాభంగవ్యాకులమనస్కులై వారు హరిణపోతమ్ముల బెదరించిరి. ఈపనికై కోపించి దుర్వాసోముని వీరిరువురకు వియోగముగలుగ శపించెను. పిదపఁ గాఱడవి నొకయుద్ధసాధనసన్నద్ధమగురథ మీయదుకుమారులకు గోచరమగుడు నీరథికమగు నాతేరు వారధిగమించిరి. ఇంతలో నెక్కడనుండియో యకాండ జలదాగమంబుం బోలి యొక్కరక్కసుండరుదేరఁ జంద్రభానుఁడు ఘోరముగఁ బోరి వాని నుక్కడించెను. ఈయుద్ధవర్ణనము చదువుట కెంతయు మనోహరముగా నున్నయది. కూలిన యాదానవుండు శాపవిముక్తుఁడై కుముదినీలాభప్రధానసాధనం బగు మాయ నాయిరువురుబాలకుల కిచ్చి యథేచ్ఛం జనియె. పిదప శాపవశంబున వియుక్తుండైన విజయలోలుఁడు తిరుపతికిని జంద్రభానుఁడు కుండినమునకు నేగిరి. చంద్రభానుని చరిత్ర మింకఁ బై నంతవిశేషములు కలది గాదు. విజయలోలునికథ ముఖ్యమైనది. విజయలోలుని పాత్రము శేషశైలవర్ణనమునకును గడపట గుముదినీవేషముం దాల్చి ఫలమును సులభము సేయుటకునే కల్పింపఁబడినది. తిరుమలయం దాతనికిఁ గూడ ఫలప్రాప్త్యాశ యుదయించినది. కాని తుద కాతని ఫలప్రాప్తి ప్రధానము కానందునఁ గవి దాని నంతగా వర్ణింపక చంద్రభానుని వలె విజయలోలుఁ డనువిందుని కూఁతు వివాహమయ్యె నని తేల్చివేసినాఁడు. ఇది కొంతవిరసముగ నగపడుచున్నది కాని యిట్లు తేల్చివేయుట యుచితమే రామాయణమున రామపట్టాభిషేకము నట్లు విభీషణుని లేక సుగ్రీవుని పట్టాభిషేకములు వర్ణింపఁబడియెనా.

ఇందు గ్రంథాదిని నారదవృత్తాంతము వర్ణింపఁబడినది. ఇదియే ప్రబంధమెల్లఁ గల్పించుట కనువుపడినది. కలహాశనుఁడు రుక్మిణీసత్యాకుమారులకుఁ గయ్యము పెంప నూహించి చంద్రభాను ననాదరించెను. దానిచే నాతఁడు నారదునిపైఁ గినిసి తుంబురునివలన విద్యనేర్చి రా నుద్యుక్తుఁడై యట కేగి గానవిద్యతోపాటు కుముదినింగూడ సంగ్రహించుకొని వచ్చెను. తుదకుఁ దా నభ్యసించివచ్చిన గానవిద్య హరికిని బ్రద్యుమ్నునకును వినిపించి మెప్పునందెను. గానవిద్యయే కుముదినీప్రాప్తిహేతు వగుటచే దానినే బీజస్థానమం దనువుపఱిచెను. విజయలోలుని పాత్ర మంతసార్థకముగ లేదు; మాయాకుముదినీరూపముం దాల్చి వాస్తవకుముదినిం జంద్రభానునితోఁ బంపుట కుపకరించినది. అసురయుద్ధమున గథచోదనమున కనువుపడినది. కాని శేషశైలవిశేషములఁ దెల్పి తన్నుఁ దా సార్థకపఱిచికొన్నది. వనములో నసురుఁడు యుద్ధమును గుముదినీలాభమునకు సాధన మగుశాంబరీవిద్యనేర్చుటకై కల్పింపఁబడినది, యుద్ధము లేనిచో మహాకావ్యలక్షణానురోధ మని కల్పించిన నుండవచ్చును. విజయలోలునికొఱఁత తీర్చుటకుమాత్రమే యనువిందునికూఁతురు కల్పింపఁబడినది. ఇంకను దరళికాదిపాత్రములు యథోచితకార్యసాధనమునకై యాచితినాలోచించి కల్పింపఁబడెనవి.

అందందుఁ గొన్ని నెరసు లగపడుచున్నయవి. రసలోలుపుల కవి పాటింపఁదగనివి. ఈయుత్తమగ్రంథ మెల్లర కవశ్యాదరణీయ మని నొడువుటయే శివము.

కట్టి సాంబమూర్తిశాస్త్రి.

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

ప్రథమాశ్వాసము.

— గ్రంథావతారిక. —

*శా. శ్రీలీలావిభవాప్తి కాశ్రితజనుల్ చింతింపఁగాఁ జేరుచే
సౌలభ్యం బనుచు న్నిజాగమనసంజాతస్మృతిం బొల్చుభ
క్తాలిం గోర్కు లొసంగి ప్రోచుటకు దత్తాత్రేయదివ్యాకృతిన్
శ్రీలాలిత్యము గన్ననిత్యకరుణాసింధున్ హరిం గొల్చెదన్. 1

సీ. తొడవులఁ దనరూపు దోఁప నేవాసన్నకాంతాంతరమనీష [1]గప్పుకరణి
జగదంబ గాన భూజనుల కవ్యయసౌఖ్యవిభవంబు లిమ్మని వేఁడుకరణి
బలిబంధవేళ సంధిలు[2]ననంతాచంక్రమణభూరివిశ్రాంతి మడఁపుకరణి
నన్యాబ్జములు మాని యమృతకరప్రకాశోన్నతాబ్జములు గైకొన్నకరణి
నభినవదుకూలచేలాంకితాంకపాళి
నంబుజోదరుపదపల్లవంబు లుంచి
యెలమి సంవాహ మొనరించు కలిమిచెలువ
చిరతరైశ్వర్యములు మాకుఁ [3]జేయుఁగాత. 2

చ. కమలదళాక్షుభక్తుల కగాధభవార్ణవ మింతబంటి యు
న్రమణఁ గటిస్థలంబునఁ గరం బిడి రాముఁడె సర్వదైవతో
త్తముఁ డని చాటుచుండెడి విధంబున దక్షిణపాణి నెత్తి ని
త్యమును బ్రతాపముద్ర నలరారు సమీరకుమారుఁ గొల్చెదన్. 3

మ. పరమప్రౌఢి నశేషవర్ణరచనాపారీణుఁ డౌ భర్త హృ
త్సరణిం డాయుడు నేన యేన యనునోజన్ వర్ణసంధానభా

క-పరిషత్పుస్తకభాండాగారములోని 14 సంఖ్య గల తాళపత్ర పుస్తకము.
చ-రాజకీయప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని 12-7-8 సంఖ్యగల పుస్తకము. (తాళ)
ట-రాజకీయప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని 14-4-4 సంఖ్యగలపుస్తకము. (కాగిత)
* ఇది మొదలు 16 పద్యములకడదాఁక క-ప్రతిలోఁ బత్త్రములు విఱిగిపోయినవి.
1. చ-గలుపుకరణి, 2. చ-ననంతాధ్వసంక్రమణ భూరిశ్రాంతి కలుపుకరణి, 3. చ-జేర్చుఁగాత.

స్వరవృత్తి న్సమమూర్తులై యొరయు నాసంగీతసాహిత్యబం
ధురవక్షోజము లూను తల్లిని భజింతుం [1]దత్ప్రసాదాప్తికిన్. 4

సీ. శారదోత్కర్షంబు జగతి నంధించియుఁ బరమ[2]నారదమైత్రిఁ బరఁగుసుకృతి
నుపమైక ధన్యుఁడై యొనరియు ననుపమప్రఖ్యాతిఁ గాంచినభవ్యచరితు
ననమబాణాంకత నలరారియు నలికనేత్రు మెప్పించిన నిర్మలాత్ము
ఘనశబ్దవిస్ఫూర్తిఁ దనరియు హంససమాగమశ్రీఁ గాంచు ననఘశీలు
మఱియు నగణితసుమనస్సమాజమునకు
నక్షరామృతధారారసార్పణమున
నామెతల నిచ్చలు నొనర్చు నలఘుమహిమ
నెఱపినవిచిత్రసత్కళానిధులఁ దలఁతు. 5

గీ. ఏమహాత్ములుమువ్వురునిలఁద్రిమూర్తు,లట్లగుణమైత్రిలింగభాషాహ్వయముయ
థార్థమొనరించియలరించిరట్టిశబ్ద,శాసనునిదిక్కమఖిశంభుదాసుఁదలఁతు. 6

చ. సరసవిశుద్ధవర్ణగుణసంపదయు న్శుచి[3]వృత్తి భావభా
స్వరగరిమంబుఁ బూనని యసారవుమిన్కఁగరళ్లు సాహితీ
శరనిధిగర్భశోభన[4]కళావిముఖు ల్పచరింప వాని నె
ల్లరుఁ జెవిఁబెట్ట రింతయు నలంకృతిపై భవధన్యతానిధుల్. 7

వ. అనియిష్టదేవతాపదాంభోజపూజనంబును సుకవినభాసభాజనంబును గుకవిఁ
నోద్వేజనంబునుం గావించి విరించిగురుకరాంచలసంచాలితామందమందరవ
థ్యమానదుగ్ధాంభోనిధానసంజాయమాన నవీనతర సుధారసమధురతాబ
ధురనవరసభావానుబంధంబును జతురజనశ్లాఘనీయచంద్రభానుచరిత్ర[5]విఁ
త్రానల్పచమత్కారయానిబంధంబును నగు[6]నొక్కప్రబంధంబు నిర్మింపంబూ
నుసమయంబున.

ఉ. కావ్యము సత్కవిప్రకరకర్ణసుధా[7]పరిపూరణక్రియా
భవ్యముగా నొనర్చుట తపఃఫల మర్విఁ దలంప నట్టిస
త్కావ్య[8]ము నిష్టదైవతవతంసున కిచ్చి కృతార్థుఁడైన యా
యవ్యయభాగ్యరాశిఁ గొనియాడఁ దరంబె జగత్త్రయంబునన్.

1. చ-దద్రసావాప్తికిన్. 2. ట-సోదరమైత్రి. 3. చ-వృత్త. 4. చ-దశా. 5. చ-
చిత్రికరానల్ప. 6. చ-నొక్కమహాప్రబంధ. 7. చ-రస. 8. చ-మభీష్టదైవ.

మ. అని యూహించి మదిష్టదైవతము భక్తాభీప్సితార్థోపపా
దనకారుణ్యకటాక్షశాలియు రమా[1]ధామావతారాగ్రగ
ణ్యనవోన్మేషపవిత్రమూర్తియును దత్తాత్రేయుఁడే కాన నా
ఘను నస్మత్కృతినాథుఁ జేయఁగ నమోఘప్రీతితో నున్నెడన్. 10

సీ. ద్విజరాజకార్శ్యము ల్దీర్చు నీవిభుకీర్తి ద్విజరాజకార్శ్యము ల్దీర్చు టరుదె
యాజిభవస్ఫూర్తి నడరు నీనృపుశౌర్య మాజిభవస్ఫూర్తి నడరు టరుదె
యతిసురభిఖ్యాతి నలరు నీఘనునీగి యతిసురభిఖ్యాతి నలరు టరుదె
చంద్రగోత్ర[2]శ్రీఁ బొసంగు నీపతికల్మి చంద్రగోత్ర[3]శ్రీఁ బొసంగు టరుదె
యనుచు బుధు లెన్నవెలయు రాజాధిరాజ,రాజపరమేశసకలకర్ణాటకాంధ్ర
రాజధౌరేయతిరుమలరాయతనయు,చంద్రుఁడగు వేంకటపతిక్షితీంద్రమణికి.

చ. అనుపమకార్యకర్తయును సగ్రజుఁడు న్మహనీయసత్కళా
ఖనియు నఖండకీర్తికళికాసురభీకృతసర్వదిఙ్ముఖుం
డును నగుదత్తనార్యుఁడు నను న్వినయాన్వితుఁ బార్శ్వవర్తిఁ గ
న్గొని పలికె న్సుధారసనిగుంభనజృంభితవాక్యవైఖరిన్. 12

మ. గురువిద్వచ్చరణారవిందభజనాంకూరన్మహోదారధీ
గరిమ న్నీ వొనరింపఁ బూనుకృతికిం గైవల్యలక్ష్మీమనో
హరు నస్మత్కులదైవతోత్తముని దత్తాత్రేయయోగీశ్వరు
న్వరుఁ గావింపఁ దలంచి తెన్నఁ దరమే వత్సా భవద్భాగ్యముల్. 13

క. ఈపరమయత్న మఘని,ర్వాపణ[4]మనఘాస్మదీయవంశగురుతప
స్స్యా[5]పారంబున నీమది, దీపించెఁ గా బళి కులప్రదీపక యనినన్. 14

ఉ. సంతసమంది యేను బితృసన్నిభుఁడున్ హితదేశికుండు న
శ్రాంతశుభప్రదుండు నయి రంజిలుదత్తనమంత్రివాక్య మ
త్యంతవినీతిఁ గైకొని కృతార్థుఁడనై బహుపుణ్యగణ్యత
ల్గాంతు నటంచుఁ గౌతుక[6]విలాసవిభాసితమానసంబునన్. 15

క. శ్రీమద్దత్తాత్రేయమహామునిముద్రావిభూషితాత్మీయకృతి
శ్రీముఖభూషణముగ మత్స్వామిగుణస్తుతి యొనర్తు సమధికభక్తిన్. 16

---

1. క-ధారాప్రధారాగ్రగణ్యనగోన్మేష. 2-3. చ-శ్రీలొసంగు. 4. చ-ఘున మస్మదీయ. 5. చ-ప్రాకంబున. 6. చ-వికాస.

సీ. శౌరి కన్నులనొత్తికొనుఁ బలితాభోగి యెదనుంచు సకలకళేశ్వరుండు
శిరమునఁ దాల్చు భాషితదేవి యడుగెడఁబాయంగనీఁడు కల్పకగురుండు
పూను నుత్కటమైత్రి బుధకుంజరముముఖంబుననుండఁ జూపుసత్పుంగవుండు
కంఠభూషణముగాఁ గావించు సర్వజ్ఞుఁ డంకమొందించు శేషాంశజాతుఁ
డెట్టియక్షరవిఖ్యాతిఁ నెనసెనో యఖండజయ మూరురాయరగండబిరుద
వీరతిరుమలరాయపృథ్వీతలేంద్రతనయుఁ డగువేంకటక్ష్మామాధవుని కీర్తి. 17
మ. క్షితి మత్తాత్మ సహాయశూన్యుని గృహచ్ఛిద్రంబువాని న్సమా
హతతారుం గిఱురించి వేంకటపతిక్ష్మాధీశ్వరుం జెందఁ ద
ద్గతరేణుల్ తదధిష్ఠితాంబువులుఁ దద్గంధానిలంబుం దదం
చితభూజంబులు గాంచి యుండుదురు విశ్లేషార్తి వారెప్పుడున్. 18
సీ. సర్వతోముఖవృత్తిఁ బర్వనార్వమహాగ్నియుదుటెల్ల సింధుదేశోద్భటంబు
దీర్ఘకాలస్ఫూర్తి దీపించువిలయాగ్నిబెడిద మెల్లను సమాపితశకంబు
భీమరోషోద్వృత్తిఁ బెనుపొందుఫాలాగ్నిపెంపెల్లను విదేహభీషణంబు
బహుసత్త్వభీకరప్రౌఢిఁ బొల్చుదవాగ్నితేజ మెల్లను విమర్దితవనాయు
వహహ యవి సింధుశకవిదేహకవనాయు, లాదిగాఁగలనిఖిలదేశాళి నెల్ల
రాయిడించునె తిరుమలరాయవేంకటావనీంద్రభుజప్రతాపాగ్నికరణి. 19
మ. రమణీయాత్మకరప్రరూఢవసుధారాలాభనందద్బుధో
త్తమనిత్యాన్నవితీర్ణి సర్వసుమనోదైన్యంబు వారింప భూ
రమణీధేనుగజేశ్వరాత్మకబహుశ్రీలిచ్చుశ్రీవేంకటే
శమహీవల్లభుసాటియే పృథుఁడుఁ దజ్జన్మక్రియాకర్తయున్. 20
సీ. మిథ్యాభిమానసమ్మిళితుల వివరణకలితోత్తరంగులఁగా నొనర్పుఁ
గలనైన ధర్మకౌశలము నేమఱనివారలకు హేమాద్రిమార్గంబుఁ దెలుపు
నతినయజల్పాభిరతుల వీక్షించి చింతామణి హస్తగతంబు సేయుఁ
బ్రబలతంత్రవిచారపారీణులగువారి దొరసి ప్రాభాకరసరణిఁ జూపుఁ
దత్తదధికారులకు నిట్లు[1] తదుపయోగ, గతులఁగఱపెనుగురువై యఖండసమర
విజయవేంకటపతిరాయ భుజకృపాణ, మఖిలదర్శనాద్భుతశక్తిసతిశయిల్లు. 21
ఉ. ధీరవతంసవేంకటపతిత్రుటితారిసితాతపత్రముల్
భూరిజవంబునం దిరుగుఁ బోరులఁ దజ్జయలక్ష్మికిం దిగం

---

1 చ-తదుపయోగ్య

భోరుహనేత్ర లెత్తు తెలిముత్తెపుటారతిపళ్లెరంబు లై
చారుతదీయ హేమకలశంబులు దీపము[1] లై వెలుంగఁగన్. 22

ఉ. వేంకటభూవరుం జెనకువీరులు తూఱఁగనైన గంటితోఁ
బంకరుహాప్తబింబము విభాసిలు నాజి నస్పృఘ్యరంబులన్.
సంకులవృత్తిఁ దద్వరణసంభ్రమసంభ్రమదాదితేయతా
టంకవతీపదాంబుజహతచ్యుతనూపురరాజమోయున్. 23

క. ఆవేంకటపతినృపతి ద, యావీక్షాగౌరవమున నతిశాశ్వతల
క్ష్మీవైభవంబుఁ గాంచిన, నావంశం బభినుతింతు నవమధురోక్తిన్. 24

శా. శ్రీవిద్యావిభవాస్పదం బయిన యార్వేలాన్వవాయంబునం
బావిత్ర్యాభినుతస్వతంత్రకపిసన్మాసీంద్రగోత్రుల్ ధరా
దేవోత్తంసులు మించి రందు బెడఁగొందెన్ భూజనశ్రేణి సం
భావింపం దరిగొప్పులాంకుఁ డగు శ్రీమల్లప్రధానుం డిలన్. 25

చ. విముఖతఁ బూను మిత్రునెడ వే ఘనులం గని డాఁగు శుద్ధప
క్షమున వసుచ్ఛట ల్విడువఁజాలఁడు సారెఁ బ్రకాశితాంశుఁడై
తమి వెలయించుఁ గాని తనుదానమునం గడుఁ గుందు నేగతిం
గుముదహితుండు సాటి తరిగొప్పుల మల్లనమంత్రి కీగులన్. 26

[2]క. ఆతరిగొప్పుల మల్లను, ధీతిలకుఁడు గాంచె నరసధీనిధి నతిఖ
ద్యోతద్యుతి నతులితవి, ద్యాతతి నతిసుకృతి నాగమాంబికయందున్. 27

సీ. తనవిశాతకృపాణి యును బాణియును బతిశ్లాఘాధురానిరాసము ఘటింపఁ
దనకరుణాసారమును సారమును నరిశాసనస్మయవివాసనము చలుపఁ
దనసద్గుణనికాయమును గాయమును సుధాకిరణవిస్ఫురణ ధిక్కృతి యొనర్పఁ
దనమనీషాభోగమును భోగమును సుధాంధఃప్రధానావధూననము దెలుపఁ
దనప్రభావంబు భావంబు ధర ననంత
ధృతిసమాసాదనంబునఁ దేజరిల్ల
వఱలు నాశ్రితబాంధవావనపరుండు
మంత్రిమాత్రుండె నరసయామాత్యవరుఁడు. 28

చ. చతురాస్యాననపాళిక న్మెలఁగు నంచత్పాండుపద్మాసన
స్థితి దీపించు వినిర్మలాంబరరుచిశ్రీ మించు హంసాళి న

1. చ-దీవియ. 2. ఇదిమొదలు "యాదవాగ్రజు" నను పద్యమువఱకు ట-ప్రతిలోలేదు.

ప్రతిమానోన్నతిఁ [1]దోలియాడుఁ దిలకింప న్వృద్ధవర్ణాధిదే
వత గాదే నరసప్రధానమణిదివ్యత్కీర్తి యశ్రాంతముల్. 29

చ. నరసామాన్యచరిత్రుఁడే ధర బుధానందప్రదానూనదా
నరసామాన్యయశోవిశోభితదిగంతశ్రేణి గంధర్వకి
న్నరసామాత్యభిరామశుద్ధతర[2]గాంధర్వైకసంస్తుత్యుఁ డా
నరసామాత్యవరుం డనంతపదచింతాపావనుం డెంతయున్. 30

గీ. వెలయు నాతనిదేవేరి విజితభర్తృ
దేవతాజననికురుంబ తిప్పమాంబ
బహుమహాభోగముల నుంచుభర్తకుఁ దల
వంపు లొనరించినధరిత్రి పెంపుఁ దెగడి. 31

సీ. సకలసన్నుతచర్య సద్గురుపరిచర్య పావనయదువర్యపదసపర్య
యన్నదానఖ్యాతి యనఘసాధ్వీనీతి నియతార్యజనతాతిశయవినీతి
బంధురతాశక్తి పరమధర్మాసక్తి నిత్యసూనృతయుక్తి నిర్మలోక్తి
యాశ్రితాశాపూర్తి యలఘుశీలస్ఫూర్తి బహుసతీముఖవర్తిభవ్యకీర్తి
యార్తసంరక్షణంబును నతులభాగ్య, లక్షణంబును గారుణ్యవీక్షణంబు
సహజసిద్ధంబు లీపుణ్యచరిత కని ను,తింపఁబొగడొందు నరసయతిప్పమాంబ.

చ. గురుపరిభూతి లేనిసతి గో[3]త్రధరస్థితి లేనియుర్వి సో
దరపరిపాలనావిముఖధామవిహారము లేనికల్మిబి
త్తరి యని బాంధవాశ్రితవితానము సన్నుతి సేయఁ బొల్చు నా
నరసయతిప్పమాంబ భువనస్తవనీయగుణావలంబయై. 33

శా. అత్రిప్రాభవుఁ డాన్నృసింహుఁ డనసూయాత్యంతసంస్తుత్యచా
రిత్రశ్రీసిధి తిప్పమాంబవలనం బ్రీతిన్ బుధానీకని
త్యత్రాణైకధురీణు నప్పవిభు నేత్రానందపూర్ణేందు ద
త్తాత్రేయాహ్వయు మల్లికార్జునుని నార్యానక్తుఁ గాంచె న్మహిన్. 34

శా. తారారాజి గణించుఁ జులకఁగఁ గళాధామాంశుమాద్యత్సుధా
పారావారతరంగరేఖలఁ దృణప్రాయంబుగా నెన్నుఁ దా
నారా యప్పయమంత్రిశేఖరుని సంఖ్యావత్త్వముద్రామహా
ధౌరంధర్యనిరూఢనిర్మలయశోధారాపరీవాహముల్. 35

1. చ-దోఁపనాడు. 2. క-గాంధర్వైక. 3. చ-భర.

చ. అనవరతాన్నదాననిధి యైనరసప్రభునప్పనార్యునీ
డనఁ దగునే సుతా[1]పరిణయంబున వేల్పుల కొక్కఁడైనాఁడు భో
జన మత్క్షితలం బిడినసాగరరాజుఁ బదింట నైదిటన్
ఘనరుచి దక్కఁ నొక్కొకనిగ్రాస మొసంగుతుషారభానుఁడున్. 36

సీ. తనదిక్కుఁ జేరుమిత్రునకుఁ దేజము మించఁ దగుసర్వమంగళోత్పాదకుండు
ఘనుల నానాదిగాగతులఁ గైకొని పూర్ణజీవనం బొసఁగులక్ష్మీగురుండు
వరధర్మమున గోత్రవర్గంబుఁ [2]దగుతావు లెనయించి నిలిపినపృథుసమాఖ్యుఁ
డాశ్రితద్విజనాయకావనుం డై తదిష్టైకసంపదఁ గూర్చులోకబంధుఁ
డరయఁగఁ బ్రధానమాత్రుఁడే యఖిలవినుత
మాధ్వదర్శనధౌరేయమానని సుమ
పరమహరిగురుచరణాబ్జభజనపరుఁడు
మంత్రినరసయ్యయప్పనామాత్యవరుఁడు. 37

చ. తదనుజరత్నమై వెలయు దత్తనమంత్రి మహావిపక్షదు
ర్మదబలమర్మదారణధురంధరసంగరచాతురీవిశా
రదుఁ డగువేంకటక్షితిపురందరునప్రతిమానరాజ్యసం
పదలు [3]ఫలింప నాకులిశుభవ్యగతిశ్రితపారిజాతమై. 38

సీ. వర్ణంబులనె కాదు వరవృత్తతాస్ఫూర్తి నన్నుతోభయవంశజనులయందుఁ
బత్రంబులనె కాదు పంక్తిశోభ సదాప్రదీయమానాన్నభుగ్ద్విజులయందు
వాచికోక్తినె కాదు సూచితార్థబహుత్వమతులసత్కవిబుధాశ్రితులయందు
లిఖనక్రియనె కాదు లీలాశుభావనం బానతారాతిప్రధానులందుఁ
బొరయఁ దిర్మలరాయేంద్రభూరిపుణ్య,రాశియగువేంకటోర్వీశురాయసములు
వ్రాయుచాతుర్యమున నిజస్వామిహితవి,ధానసురమంత్రి నరసయదత్తమంత్రి.

మ. అరుదార న్స్వరపత్రవృత్తి యయి దత్తాత్రేయసంస్పర్శనా
క్షరయోగోన్నతిఁ గన్న లేఖిని మహాగర్వాంధసామ్రాజ్యసం
హారణం బున్నతరాజ్యసంభృతియు ద్వీపాంతర్నృపాకర్షణ
స్ఫురణంబున్ బహుదేశవస్తుభరణంబుం గాంచు సంచద్గతిన్. 40

సీ. యాదవాగ్రజనిపటాటోప మెల్ల [4]గారివరుసుగ్రీవభావమెల్లఁ
గుముదాప్తమండలక్రమణచిహ్నం బెల్ల నుడుపరంపర నుండునునికి యెల్ల

---

1. క-పరిచయంబున. 2. చ-తనతావులెనయించినిలిపినఘనసమాఖ్యు. 3 క-భరింప. 4. చ-గారివిభు,

సిరిఁ గన్నతండ్రి యాంతర మెల్లఁ బలుకులకొమ్మయుఁ దలమెత్తికొనుట యెల్ల
శేషపన్నగమును స్మేరవైఖరి యెల్లఁ జదలుమ్రానికడిందిచాయ యెల్ల
నగి తెగడి మీఱి కేరి తృణంబొనర్చి, యడఁచి కారించి వారించి యడరు నేపి
వేకనిధి కీర్తి యతఁ డొప్పు[1] వేంకటేంద్ర, దత్తసామ్రాజ్యవిభవుండు దత్తమంత్రి.

మ. ఘనగోత్రోద్ధరణం బసంఖ్యసుకవిగ్రామప్రదానైకసా
ధనసద్భావధురంధరత్వము మహోదర్పోద్ధతారిప్రథా
ననిరాసోద్భటపాటవంబు నిరవొందన్ దత్తనార్యుండు శ్రీఁ
దనరు న్వేంకట[2]రాయదక్షిణభుజాదండావిశేషస్థితిన్. 42

క. ఆదత్తమంత్రి యనుజుఁడ, శ్రీదత్తాత్రేయయోగిశేఖరసేవా
మోదితుఁడ సుధారసధా, మోదితుఁడ న్మధ్వమునిమతోద్ధారకుఁడన్. 43

[3]సీ. వరగంధచర్చిక ల్వాగ్విస్తరమచర్చికలు సూరిహృదయభాగములఁ గూర్చుఁ
గర్పూరమయపీటికవనాశుపదఘాటికలు రసజ్ఞసుహృన్ముఖములఁ జేర్చు
నతిచిత్రనేత్రముల్ యమకాదిచిత్రము ల్మాన్యసత్కవిజనాత్మల ఘటించు
మహితసువర్ణము ల్మధురసందర్భవర్ణములు ప్రాజ్ఞమహాశయముల నించు
గండభేరుండబిరుదవిఖ్యాతమతికి
రాయసము మల్లనికిఁ గవిరాయనికిని
మహిని గవిమానులును మంత్రిమాత్రులును స
మానమే యన వెలసినమానఘనుఁడ. 44

ఉ. నా కుపకర్త నాకుఁ జెలి నాకు సహాయుఁడు నాకుఁ బ్రాపిల
న్నాకు బహుప్రదుం డని మనంబున వేంకటరాట్సభాజనా
నీకము సంస్మరింప మహనీయగుణోన్నతిఁ గన్న యుత్తమ
శ్లోకుఁడ మల్లనాహ్వయుఁడ సువ్రతు మత్కృతినాథు నెన్నెదన్. 45

*సీ. నిజగర్భగతజగన్నిచయ మారయులీల నంతర్ముఖాపాంగుఁ డైనవాని
నలినజాండావృత్తి నాభివీథికి నేర్పురీతి నతుసరంబుఁ ద్రిప్పువాని
శ్రుతులాత్మయందు నిల్పుటఁ దెల్పుతెఱఁగున నవరుద్ధనిశ్వాసుఁ డైనవానిఁ
దనపూసినధరిత్రికి నలోలత ఘటించుపగిది [4]జటిలవృత్తిఁ బరఁగువాని
బ్రాక్తనస్వీయదామోదరత్వ మెఱుఁగఁ
జేయుగతి యోగ[5]పట్టికఁ జెలఁగువాని

1. ట-వేంకటాద్రి. 2. చ-ట-రాజ. 3. ఈసీసము ట-లో లేదు. * ఈ సీసము మొదలు, "ఏతాదృశ" యను షష్ఠ్యంతపద్యమువఱకు ట-లో లేదు. 4. చ-నిశ్చల. 5. చ పట్టియ.

యోగముదై శ్రీకసూచితాచ్యుతచరిత్రుఁ
డైనవాని దత్తాత్రేయుమానిఁ గొలుతు. 46

మ. యతిలీలాయితదత్తచిత్తుఁ డగుపద్మాక్షుండు విశ్వావన
స్థితికిన్ రాజు నొనర్చి యాత్మభుజహేతిన్ సర్వసౌభాగ్యయో
గ్యత లెల్లం గరుణించు నాఁగఁ గృతవీర్యక్ష్మాపసూతి న్నిరా
హతచక్రేశ్వరవృత్తి గా మనుచు దత్తాత్రేయుఁ గీర్తించెదన్. 47

మ. కమలాకాంతున కెంతసత్కృపయొ లోకశ్రేణిపై బ్రహ్మశ
క్రమహేశాదుల నమ్మ కీజగము యోగక్షేమముం గాంచునె
య్యమునం దానె చరించు నెల్లెడల దత్తాత్రేయయోగీంద్రవే
షమునన్ దీనులఁ బ్రోచుచున్ ఖలులయుద్వ్యాప్తియుంబు వారించుచున్. 48

సీ. ఈముని మునిశ్రేష్ఠ నెనయునక్షసరంబు పద్మాక్షవిస్ఫూర్తిఁ బరిఢవిల్లె
నీయతి యతిపుణ్యధృతిఁ గాంచుచుండిన తీర్థపదఖ్యాతిఁ దేజరిల్లె
నీయమి యమితసత్కృపఁ గన్న యజినంబు నీలవర్ణనిరూఢి నివ్వటిల్లె
నీశమి శమితాఘవృత్తి నూనినదండ మురుతరానంతవైఖరిఁ దనర్చెఁ
దనపరికరంబు లెల్ల ని ట్లనుపమాచ్యు
తప్రభావంబులై మించఁ దా ధరిత్రి
నరుడె యోగీశ్వరేశ్వరుం డగుట యనఁగఁ
బొలుచుధన్యు దత్తాత్రేయుఁ బొగడఁ దరమె. 49

మ. అను వొప్పం బరమాచలాత్తఘటితోద్యత్కుండలిస్ఫూర్తిచే
ఘనపంకాబ్ధి మథించి నిత్యతరయోగశ్రీనితాంతోపగూ
హనరోమాంచనమంచితాంగుఁ డగుదత్తాత్రేయనారాయణుం
డనవద్యామృతసారము న్విబుధలోకాధీనముం జేయఁడే. 50

— షష్ఠ్యంతములు. —

క. ఏతాదృశబహుచరితున, కాతారకనిత్యనిజశుభాచరితునకున్
శ్రీతనయాధూతనయా, [1]పాతనయాపితభవర్షిపరిచరితునకున్. 51

క. అస్మత్కులదేవత కన,ఘస్మరఘస్మరవిరించిఘటితచటుల్లా
ఘాస్మేరున కస్మయపర, మస్మృతి[2]గోచరునకును నమత్ఖచరునకున్. 52

1. చ-పాతనయాభీతభవర్షి ; ట-పాతనయాపీతపర్షి, 2. చ-రోచనునకును

[1]క. సద్యోజితతాపత్రయ, సద్యోజిత[2]భద్రమననచాతుర్యునకున్
విద్యోతితవిద్యోచిత, హృద్యోదితబోధితార్యహితచర్యునకున్. 53

క. మాహురపురకృతవసతి క, నీహానుతోన్నతికి నఖిలనిర్జరశుభసం
దోహదవరదోహదవర, దోహదయాశిశిరమతికి ధుతసంసృతికిన్. 54

క. తత్త్వాదృశవిత్త్వాభృశ, కృత్త్వాదృశరాగయోగికృతచిత్తమహో
దాత్తమతిధ్యేయునకును, దత్తాత్రేయునకు నాశ్రితవిధేయునకున్. 55

వ. [3]అంకితంబుగా నాయొనర్పంబూనినచంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధం
బునకుం బ్రారంభం బెట్టెదనిన. 56

—* ద్వారకాపురవర్ణనము *—

మ. సిరికిం బట్టయి యొప్పు ద్వారవతి యక్షీణాబ్జరాగోజ్జ్వల
ద్వరణాధిష్ఠితహీరకేసరికరద్వంద్వప్రభిన్నాభ్రభసిం
ధురనిర్యన్నవమౌక్తికచ్ఛలసుమస్తోమంబులం గేతనో
త్కరము ల్వారెకు సాఁచి విష్ణుపద ముద్యల్లీలఁ బూజించుచున్. 57

మ. పరిఖావారిధి కూఁతు రైనసిరి కబ్జాతంపుటిం డ్లొక్కెడ
న్విరియు న్మోడ్చు నొకప్డు డంచు మది వానిం జాల నిందించి సు
స్థిరతం బన్నిన సంతతోన్మిషిత మా చెందమ్మిచందమ్మునం
బరఁగుం బంగరుకోట పీటఁ బయికొమ్మల్ జేసు లై మించఁగన్. 58

క. ప్రోల న్మత్స్యపుఁగొమ్మల, చా లింపగు నమృతపూరసంగతపరిఖా
వాలయుతకర్బురాహిత, సాలంబునఁ జెడనినబొలు జనియించె ననన్. 59

మ. వరణేంద్రోపలకాంతిశర్వరి నిజస్వర్ణంబు లెల్లం బయో
ధరముల్ ప్రుచ్చిలి మారుతద్వారఁ జనం దక్షేయవారాశి గో
పురకేతుచ్ఛలన న్మహోర్మినికరంబుల్ సాఁచి వేయన్ గళ
త్కరకాదంతములై భజించు నవి యుద్యన్నీరదాఖ్యానమున్. 60

క. నరవరమణిహర్మ్యవిభా, కరబంధురకనకవరణకైతవజాగ్ర
త్పరిధియుతమధ్యతలమై, పరిఖాపుష్కరము తేటపడు నవ్వీటన్. 61

ఉ. ఆపురి నిండువెన్నెలల నగ్రవిధూపలసంభవాంబుధా
రాపటలచ్ఛలామరతరంగిణి ఖేయపయోధిఁ గూడరాఁ

1. ఈపద్యమును దీనిక్రిందిపద్యమును ట-లోలేవు. 2. చ-మననభద్ర. 3. ట-సమర్పితంబుగా

ప్రాపుగ గచ్చునిచ్చెనలు వన్నినకైవడి గోపురావళుల్
కైపువహించె మెట్టుపలకల్వలె వాకిళు లుల్లసిల్లఁగన్. 62

ఉ. సారెకుసారెకున్ గవనిసందుల నప్పురి సొచ్చి యేగువాఁ
డై రజనీకళత్రుఁడు తదగ్రతలస్థితరశ్మివర్గముం
జేరి మెయిన్ సికాగుటుతు చేకొనఁబోలును గాఁకయున్నచోఁ
బేరినవెన్నవంటిశశిబింబమున న్నెఱ[1]కందు దోఁచునే. 63

చ. కురుఁజులు సారె లచ్ఛమణికుట్టిమభాగము లిండ్లు మధ్యగో
పురము పణంబుగా నిడినభూరిసువర్ణము[2]గాఁ జతుర్దిశా
సరసిజనేత్ర లర్థిఁ జవుసారెల నాడఁగ నుత్కటాక్షసం
చరణము మీఱఁ బూ న్వగడసాల యనం జవువీథి చెల్వగున్. 64

చ. అలుగక దంపతు ల్గదిసి యర్ధసతీశ్వరుపెక్కుమూర్తులై
యలరఁగఁ జూచి యాత్మవిశిఖావళు లొక్కెడ జైత్రకార్ముకం
బు లొకకడ న్మరుండు వెఱవ్రాని కలంగుచుఁ బాఱవైచె నా
నలరులు నిక్షుదండములు నప్పురవీథుల నొప్పు నెప్పుడున్. 65

ఉ. సోరణగండ్లవెంట వెలజోటులు వీథులదొప్పఁ జూచునో
య్యారపుఁజూపు లింపెసఁగు హర్మ్యపతాకలు రాయిడింప బ్రం
దారకదీర్ఘికాంబుజవనంబులు పంపిన దూతలు సెప్పఁగాఁ
గోరి పురాబ్జగేహకడకుం బఱతెంచునళివ్రజం బనన్. 66

మ. రయగచ్ఛత్కమలాప్తఘోటకఖురాగ్రక్షుణ్ణకేళీహిర
ణ్మయసౌధాగ్రగళత్పరాగములు గప్పట్టుం బురీనీరజా
లయ యత్యున్నతసంపద న్సురపురీలక్ష్మిం దుటారించి తా
జయముం గాంచిన మెచ్చి బ్రహ్మ కనకస్నానంబు గావించె నాన్. 67

చ. తళతళ మించు మాడువులఁ దాచినవజ్రపుఁజెక్కడంపుఁగీ
ల్గలజలయంత్రహేమమయకాండము లింద్రునివీటఁ బొల్చు, మే
డలు సురసౌధము ల్గెలిచి ఢాకగ నచ్చట గెల్పుఁగంబము
ల్నిలిపినరీతిఁ బై కెగయు నీరు యశోవిభవంబుఁ జూపఁగన్. 68

చ. చక్కనిమింట నేగునెఱచందురుజింక నవేందుకాంతపుం
జక్కటిఁ[4] దోఁచు రత్నమయసౌధములందుఁ గిరీటిపచ్ఛటా

1. చ-ట-కప్పు. 2. ఇక్కడనుండి "దానముగల్గి"యను పద్యమువఱకు క-లో లేదు.
3. బూనఁగడసాలె 4. ట-నున్న

మొక్కలడాలుపేరిసిసిముత్తము నిచ్చలుఁ జొచ్చి మేఁతకై
ద్రోకఱనటంచుఁ బందిచోరఁదోలెఁ బురేందిర నాఁగ రాకలన్. 69

ఉ. ఆనినవేడ్కఁ సారసవనౌఘవివర్ధనకృత్కరాగ్రసం
దానితనిర్మలామృతము నాకుల కిచ్చుచు నాత్మవల్లభుం
డై నకళాధినాయకునియట్ల మెలంగుఁ బురద్విజాళి రా
జానుమతంబు ధర్మ మనునర్థము డెందమునం దలంచుచున్. 70

చ. పురినరపాలనందనులభూరిభుజాభుజగాసిధారచే
నరిధరణీధవుల్ నిహతులై తనబింబముఁ దూఱిపోవఁగాఁ
దొరఁగినక్రొత్తనెత్తురులఁ దోఁగి సరోరుహిణీమనోహరుం
డరుణత పూని కాదె చరమాంబుధిఁ గ్రుంకెడు మాటిమాటికిన్. 71

చ. వెలయుఁ గిరాటకోటి గృహవీథుల మేటికిరీటిపచ్చరా
మళిగలకంబముల్ శుభరమారమణీయసమాగమంబునం
బొలుపుగ నిడ్డరంభ లన బోదెకుఁ గట్టినరత్నగుచ్ఛముల్
గెలలుగ నగ్రసంఘటితకేతనముల్ చిగురాకులై తగన్. 72

చ. అలవికి మీఱఁ బండె పురిహాలికవర్యులు వైచి కొల్చుతి
ప్పలతుదధాన్యము లెఱలనఁ బర్వవిభావసుహేతిఁ జిట్లి క్రే
వలఁ జెదరు న్వసుంధర నవగ్రహదోషహతాద్విరామముం
దెలుపఁగఁ జాలి సారె నలుదిక్కుల రాలునుడువ్రజం బనన్. 73

చ. తెలియక యావిమానములఁ దెచ్చి యమానము లంచు నెల్లరుం
బలుకుదు రింతెకా కవి సమానములై మహిమీఁద నెచ్చట
న్నెలఁగుట గాన మంచు నిజనేమిరవార్భటిఁ జాటిచెప్పుచు
న్వెలదభిజాతకేతుభుజవల్లరు లెత్తుఁ బురీశతాంగముల్. 74

ఉ. ఆనగరంబుకోట యిడునప్పుడు లోపలఁ జిక్కి పోవఁగా
లేనిఘనౌఘము ల్కరటిలీలఁ జరింపఁగఁబోలుఁ గానిచో
దానముగల్గి పుష్కరము దాల్చి ఘనాఘనతావిజృంభణం
బూని ప్రభిన్నపద్మకసముజ్జ్వలభావమున న్వసించునే. 75

ఉ. ఆశుగతాగ్రహం బెనయు నమ్ములుఁ దెమ్మెరలున్ స్వవేగవి
జ్ఞాశుగతాగ్రహంబు లయి హత్తి నిజోభయపార్శ్వవర్తితా

కౌశలిఁ జామరగ్రహణకర్మములూన జనాత్మ లన్నిభతా
వేశమునం దముం బొగడ పీటిహారుల్ నెఱపు [1]న్సధారలన్. 76

ఉ. అరుణుఁడు సైంహికేయునకు నల్కి మణీమయఖేటకాకృతిం
గరముల వాల నుగ్రతరఖడ్గమిషంబునఁ బట్టి తెచ్చి యా
సరసిజబంధుశాత్రవుని సారెకు నప్పరిమేటిజోదు ల
య్యిరువురఁ బంతమొప్పఁ గలయింతురు దండకుఁ [2]బూంచి సాములన్. 77

సీ. ఒకప్రొద్దుబిగిగూడియుండుచక్రము లెంతయొకవంకఁ బొగడొందుశకులి యెంత
యొకవేళఁ గాంతిచే నొప్పువిద్రుమ మెంత యొకమూలఁదగుకుందనికర మెంత
యొకపూఁటనివసించునుడుసమూహం బెంత యొకచాయదీపించుముకుర మెంత
యొకతఱి*సిరిగూడనొదవినసుధ యెంత యొక†పక్షమడరుచంద్రకళ యెంత
గరిమ వీరల గుబ్బలు కన్ను లధర
ములు రదంబులు నఖములుఁ దళుకుఁజెక్కు
లలఁతినగవులు[3]మొగములుఁ దలఁచు నెడల
ననఁగ వెలయుదు రచటిపణ్యాబ్జముఖులు. 78

సీ. లలితప్రవాళజాలపయోనిధానముల్ ధారిణీమృగమదద్రవరచనలు
నవ్యపతంగమండలనభస్స్థలములు రోదసీసురభి[4]ధూపోదయములు
సంవలచ్చపలాళిజలదసందోహంబు లలఘుపురాబ్జగేహాకచములు
చలదుదగ్రపలాశజాలతమిస్రముల్ హరిదేణనేత్రాసితాంశుకములు
కలితసుమధూళిసుమధూళి[5]వలయమలయ
నికటఘటమానపవమాననికరసుకర
చలితఘనసారఘనసారసహితమహిమఁ
దనరు నవ్వీట వాసనావనులు వనులు. 79

సీ. తావులు లేకున్నఁ దతరత్నశృంగచయంబులో లేమావు లరయు టెట్లు
మ్రోఁతలు లేకున్న ముగ్ధేందుకాంతమార్గములలో సెలయేళ్లు గనుట యెట్లు
చలువలు లేకున్న శాతమన్యవమణిస్థలులలోఁ గొలఁకులఁ దెలియు టెట్లు
మలయుట లేకున్న మరకతోన్నతశిలాప్రతతిలో ననఁటు లేర్పఱుచు టెట్లు
జనము లన గొజ్జఁగుల[6]జాతి చఱులదుమికి
దొనలఁ గ్రేళ్లుబ్బి కోనలఁదూఁటి జంత్ర

---

1. క-చ-సువాలముక్ 2. ట-జూచి *క-గిరిగూడ. †క-ట-యాళన 3. చ-ట-మోము
లు 4. ధూపోదయ 5. ట-వలయవలయ. 6 చ-జాఁది, ట-జాది.

ముల నిగిడి తుంపురుల్ చల్లు పూవునీటఁ
దనరువలిగొండ లనఁ గేళిధరము లచట. 80

ఉ. పచ్చనిరాజనంపుమడిపజ్జ బలాకలు చుట్టు నుండఁగా
నచ్చపుఁజెందొవ ల్వెలయు నాపురలక్ష్మికి భూతధాత్రి దా
నచ్చులపేరిహస్తముల నంచులముత్తెము లుంచి యెత్తఁగాం
బచ్చలపళ్లెరంబునను మం దగునారతిదీవెలో యనన్. 81

సీ. తనసమీరణవృత్తి తథ్యంబు గావింప గణికావశీకారగరిమఁ బూని
తనగంధవహరూఢి తథ్యంబు గావింప నలసయానప్రౌఢి నలవరించి
తనజగత్ప్రాణత తథ్యంబు గావింప జనుల కామోదంబు సవదరించి
తనపృషద్వాహాఖ్య తథ్యంబు గావింపఁ జలువ లంతంతకు సంతరించి
తనమరున్నామకంబు తథ్యం బొనర్ప, నసమసాయక[1]సాయకాత్యంతశాంత
విగ్రహులమీఁదనవపుష్పవృష్టి గురిసి, యాపురంబున మెలఁగు[2]మందానిలంబు.

క. ఆనగర మేలు [3]దానవ, మానవతీకుచకురంగమదమకరీసం
తానతిరోధానవిధా, మానితతరవారి శౌరి మహిమోన్నతుఁడై. 83

క. ఆవనమాలికిఁ బట్టపు, దేవేరులు గలరు మదవతీమణు లెనమం
డ్రావెలఁదులలో మెఱుఁగుం, దీవెలవలెఁ దనరు రుక్మిణీసత్యలకున్. 84

గీ. శౌరి మిక్కిలి చనవిచ్చి సంతరించు, సవతు లందఱు లోఁగి యిచ్చక మొనర్తు
రందు రుక్మిణి గనియె ముకుందుకరుణఁ, జెఱకువిలుకాని సురలు జేజేలువెట్ట. 85

ఉ. [4]ఇకరఁగ ముజ్జగంబు నుతియింపఁగ బంధులు గారవింపఁగాఁ
జక్కనిముద్దులాని నెఱజాణని చెక్కమెఱుంగుఁబచ్చ తా
పక్కెరతేజి నెక్కు[5]నవపంచశరుం గని భోజకన్య య
ష్షక్క యనంగఁ జాలు విభవాతిశయంబున విఱ్ఱ[6]వీఁగుచున్ 86

ఉ. ఆచెలిఁ జూచిచూచి కడుపారఁగ ముద్దులపట్టిఁ గానఁగా
నోఁచనియింతిజన్మము గనుంగొన [7]రిత్త యటంచు సత్యభా
మాచపలాయతాక్షి పలుమాఱును దాఁ దను దూఱుకొంచుఁ జిం
తాచలచిత్తయై యదవద న్మదిఁ గుందుచు[8]నుండ నత్తఱిన్. 87

---

1. (సంగరా), 2 ట-మందానిలుండు. 3. క-దుర్మదమానవతీ. 4. చ-ఇక్కరణిం జగంబు 5. ట-నజభవ్యతరు చ-రతిభవ్యతరు. 6. చ-ట-వీఁగఁగన్. 7. ట-రంత 8. చ-నుండునయ్యెడన్.

—* శ్రీకృష్ణుఁడు సత్యభామసౌధమున కేగుట. *—

క. ఒకనాఁడు నందకులనందనుఁ డాసత్యావధూటిధామంబున నా
హ్నికకృత్యంబులు దీరిచి, యకలంకామోదమానసాంభోరుహుఁడై. 88

సీ. ఒకకొంత యొరఁగినసికమీఁది ముడిపువ్వుఁబుత్తులదోరయఁదాయెతులఁజుట్టి
పన్నీటిచినుకులఁ బదనైననికరంపుఁగస్తూరి వరతిలకంబుఁ దీర్చి
గంబూర మించి కదంబంబు చేసినపలుచనికుంకుమకలప మలఁది
చెక్కుటద్దములపైఁ జికిలివెన్నెలసోన లొలికెడుకట్టాణియొంట్లు దాల్చి
మెఱుఁగుఁజంద్రిక[1]గోణము చెఱఁగుడాలు
పలిపె[2]వలెవాటుదుప్పటివెలికిఁ గ్రమ్మ
మినుకురవకెంపుఁబావలు మెట్టి యొక్క
యతివకై దండ యొసఁగ నొయ్యారమెసఁగ. 89

చ. పవడపుఁగిల్వఁగంబములపై నెలకొన్నపసిండిబోదెలం
జివురుచు కెంపుడాల్మదనచేతులఁ దార్చినవేల్పురాచఱా
నవరనికేలుఁదామరలచాయలు సోరణగండ్ల ధూపపుం
బొవలుగ మించు కేళిగృహముం బ్రమదంబున డాసి యచ్చటన్. 90

చ. అలఁతిగ నంటినం బొలుచునారజపున్ జగజంతరీరొదల్
గులుకు మెఱుంగుఁగెంపుతఱిగోళ్లనమర్చిననాగవాసపుం
గొలుకుల జాళువాగొలుసుగోళ్లఁ దగుల్కొని వ్రేలుపచ్చఱా
చిలుకలతూఁగుమంచమున శ్రీరమణుండు వసించు నత్తఱిన్. 91

చ. చికిలికిరీటిపచ్చరపి చెక్కడపుంబని కీలుఁజిల్కతో
రక మగుపైఁడియాకుపదరంబున నుంచినపండుటాకులి
చ్చకపుటొయారము ల్వెలయ సత్య కరంబునఁ బూని వేడ్క నొ
క్కొకమడు పొయ్య నిచ్చుచు మృదూక్తుల నిట్లనియె న్మురారికిన్. 92

సీ. పినపినయుపరంజిబిరుదులయుడపంబు గట్టఁ బాండ్యతనూకాంతతనయ
కళ గలపచ్చకంకణముల కాళాంజి దాల్పఁ గోసలమహీధవకుమారి
చకచక మించువజ్రంపుటీనెలకుంచె వీవఁ గర్ణాటభూవిభుతనూజ
తళతళ వెలుఁగు రేవెలుఁగుటానును గిండి పూన మాళవధరాజానిపుత్రి

1. ట-గోణాము. 2. చ-దుప్పటిపలెవాటు.

యఖిల వైభవములమించినట్టినాకు, వాంఛిత మొకండు లేదైన[1] వలయుఁదెలుప
విన్నవింపఁగఁ [2]దగినట్టిచిన్న కోర్కె, మనవి గల దాలకింపుము మనుజనాథ.

క. అని పలికి చెప్పతుదల, న్ననుసిగ్గు దొలంకఁ దనుఁ గనుంగొనుసత్యా
వనితతలఁ బెట్టేగి చూచ్చుల, ననుపమ వాంఛితము లొదవ హరి కరుణించెన్.

క. జలజాతాక్షికి నంతట, నెల మసలెం జన్ను మొనల నీలిమ దోఁచెం
దెలు పెసఁగె మేనఁ గోర్కులు, దలకుమెయ్య న్నిదురమిగులఁదావలమయ్యెన్.

క. నవలావణ్యాకర మగు, నవలానెన్నడుము బలిసె నడ జడనయ్యెన్
లవలీపల్లవలీలల, నవలీల జయించెఁ జెక్కు లవదాతరుచిన్. 96

ఉ. నిద్దపుసన్న నెన్నడుము నింగి పరిస్ఫుటవృత్తిఁ బూనె తే
నిద్దుర [3]పైకొనం ద్రోణఁగె నిర్మలలోచనవారిజాతముల్
గద్దఱిచన్నుజక్కవ మొగంబులఁ గప్పు దొలంకసాగె న
మ్ముద్దియ చంద్రభాను నవమోహనసంపద మేనఁ దాల్పఁగాన్. 97

గీ. అంతరస్థితరాజహంసార్భకాప్తిఁ, గాంతమానస ముత్కలికలు వహింప
[4]నౌర పద్మిని సరసాంతరంగసరసి, సరణి కాందోళనము గల్గె నరుదుమెఱయ.

గీ. చంద్రభానూదయము సమాసన్నమైనఁ
బ్రాచిఁ గనుపట్టుకాంతివైభవ మనంగఁ
జంద్రభానూదయము సమాసన్న[5]మైనఁ
బడఁతిమొగమునఁ గనుపట్టెఁ బాండిమంబు. 99

[6]శా. లోకప్రస్తుతచంద్రభానుకలితాలోకాత్మనాథానురా
గైకప్రౌఢిమఁ జంద్రభానుకమనీయాలోకసంపన్న యా
నాకళ్యాణికి సత్యకు న్సరియె నిర్వ్యాజైకచంద్రప్రభా
సాకల్యంబును బూనలే కెసఁగునాశర్వాణియు న్వాణియున్. 100

మ. ఒకనాఁ డంతట యాదవేంద్రుహృదయం బుబ్బంగ సౌభాగ్యసూ
చకనిర్వక్రగతిన్ శుభగ్రహము లుచ్చస్థంబులై భానుచెం
తకుఁ బోకుండెడుసన్ముహూర్తమున నాతన్వంగి గాంచె న్సుతు
న్సుకుమారు న్సురలోకదుందుభిరవస్ఫూర్తుల్ విజృంభింపఁగన్. 101

మ. కమలాధీశ్వరుఁ డంత గర్గముని యుక్తప్రక్రియన్ జాతక
ర్మము గావింపఁగ నాత్మసూతి కఖిలప్రహ్లాదకాత్మీణాథా

1. చ-స్వామికిపుడు. 2. చ-ట-తగినది 3. చ-ట-గైకొనం 4. ట-ఔరపురపద్మినీరసస్వాంత రంగ, చ-ఔరపురపద్మినీ. 5. చ-ట-మగుట 6. ఈపద్యము ట-లో లేదు.

మమునకల్మిం దగఁ జంద్రభానుశుభనామం బుంచె ధాత్రీసురో
త్తమమిత్రప్రియబంధువర్గహృదయోత్సాహంబు దీపింపఁగన్. 102

కం. తలయంటి జలకమార్చి,కలకంఠీమణులు నుదుటఁ గాటుక నిడి పొ
త్తులలోన నుంచి కూరిమి,చెలఁగఁగ నానాఁటఁ బ్రోదిసేయుచుఁ బెనుపన్.

ఉ. భూరమణాత్మజుండు నునుఁబొత్తులలోఁ దలయెత్తి యాడుచున్
బోరగిలంగ నేర్చెఁ బువ్వుఁబోణులు జోలలువాడ వీనులం
జేరుప నేర్చె నెన్నొసలి చెక్కడపుంబవిరావిరేక చే
సారెఁ దెమల్ప నేర్చెఁ గనుసన్నల నవ్వఁగ నేర్చె నల్లనన్. 104

¹చ. పొలఁతులు మోవి గుల్క కనుబొమ్మల నికురులు దోఁపఁ జూత్కృతుల్
చలిపి యుదల్చిన న్నగు నెలం జెయిసన్నలఁ బిల్చుఁ దొట్లపైఁ
గొలఁదిగ వ్రేలురత్నమయగుచ్ఛముఁ దప్పక చూచు నక్కునం
గలపులిగోరు లాల దొలఁక న్వదనంబున నుంచు నెంతయున్. 105

శా. కేలం బట్టిన కెంపుటాగొలుసులం గించిచ్చలోరోజదో
ర్మూలచ్ఛాయలు కుందనంపురవగుంపు న్నింప బాలు నవ్వచో
లాలిత్యంబున నిద్రపొమ్మనుచుఁ దొట్లంబెట్టి జోకొట్టుచున్
లాలో లాలి యటంచు నూఁపుదురు జోలల్పాడి లీలావతుల్. 106

²మ. అలసత్పోవదితుఁ డొయ్యనొయ్యఁ గమనీయావ్యాజవాగ్వైఖరుల్
చిలుకన్నేర్చె ధరాప్రసాధనములై చెన్నొందుపాదాంకని
ర్మలలీలం దగఁ జంద్రభానుఁడు చరింపన్నేర్చె సద్వర్ణితో
జ్జ్వలవృత్తిం గళలెల్ల నేర్చె విధుసంజ్ఞాతుండు సౌమ్యస్థితిన్. 107

శా. నానాఁటం బురిమెక్క నంగముల నందంబై యురఃపీఠి వి
పుల్పానెం జేతులఁ గండెముల్ దిరిగె లో నూహించె శృంగారలీ
లానందంబుల మానసంబు నడ నొయ్యారంబు దీపించెఁ గ
న్గోనల్ వింతలు³పూనె రాసుతునకు న్నానూఁగుఁబ్రాయంబునన్. 108

మ. కులుకుంజంద్రికపూరుమాలుకొనచుంగు ల్దూల బంగారుచి
లుగులగోణాముచెఱంగు మించుకటిసేలాదుప్పటెం గట్టి పొం

1. 2. ట-లోకేవు. 3. చ-ట-గోర

గళుకునవ్వ్రజపుఁగీలు చేసరపణిం గన్పట్ట నారాముపీ
ఘులలోఁ దాళము పూని యాకొమరుఁ డొప్పు ల్వేంటరాఁద్రిమ్మరుల్.
[1]చ. ఉడిగపువారు చే సగతు లూనుచుఁ బజ్జలఁ జేరి పాద పా
వడెయలిరాగెనాంగదలెస్వామి యవహిత జతనయ్య యంచు వెం
బడిఁ బలుమాఱు నెచ్చరిక వలుకుచుఁ గుల్కుచు రా వాలుమాయిత
త్తడి దుమికించుచుం జను నతండు వయాళి హయాళి గొల్వఁగన్. 110
క. తనకూర్మిసఖుఁడు సాత్యకి,తనయుం డగువిజయలోలుఁ దగఁగూడి జగ
ద్వినుతుఁ డతఁ డట్లు మాధవు,నెనసినమకరాంకు[2]పగిది నింపొందుటకున్.
సీ. సర్వతోముఖమార్గసంచారియగువాఁడుతన ప్రజల్ దనివొందఁదలఁచువాఁడు
భూదారవిఖ్యాతి భూషితుండగువాఁడుహితున్నియకల్కియన్నై యొసఁగువాఁడు
బలిగర్వసర్వస్వభంజనుండగువాఁడు పూనిరాదప్పని రూఢిఁబొల్చువాఁడు
ధర్మాభి[3]వర్ధనతత్పరుండగు వాఁడు పరుపీటిసిరు లేటఁబఱపువాఁడు
వినుతసర్వజ్ఞతాస్ఫూర్తి వెలయువాఁడు,హరిదువాళింప నేర్పరియైనవాఁడు
దనుజలోకాభియాతి సంతతవిభూతి,నవని యేలుచు నొకనాఁడహర్ముఖమున.
మ. పలుమాఱు న్నముఖా యటంచుఁ బలుదబ్బ ల్బూని వేత్రాలి ది
క్తులరాజన్యుల నెల్లఁ గంచుకులు వక్కాణింప సాత్రాజితీ
లలనాభర్త జగాహజారమున జాళ్వాసింహా[4]పీఠంబుపైఁ
గొలువుండెం గురు[5]పాండవప్రభులు కింకుర్వాణులై యుండఁగన్. 113

—* నారదాగమనము. *—

సీ. స్వర్గాపవర్గము ల్పవదరించినబిరుదము నాఁగ మహతి యంసమునఁ దనర
నమితతపోనిధానముఁ గాచుభుజగనాయకుఁడు నా యోగపట్టిక యొసంగఁ
దనుకాంతి వెడఁదహస్తమున వ్రాలినవిశానేత నా స్ఫటికకుండిక చెలంగఁ
గంజవిభ్రాంతిఁ జెంగట డాయు తేంట్లు నా వల కేల నలినాక్షవలయ మమర
నారదుఁడు గానఁ బెనఁగొన్న నవ్యచంచ,లాలతలకై వడి జటాకలాప మెసఁగ
నపుడు దివినుండి యుట్టిపడ్డట్లు వచ్చె,దివిజసంయమి హరిసభాభవనమునకు.
క. ఈగతి నరుగుదెంచిన,నారదునకు నెదురుగాఁగ నడతెంచి నమ
స్కార మొనరించి యుచితా,చారంబుల నతిథిపూజ సలుపుచు నంతన్.

1. ట-లో నీపద్యము లేదు. 2. చ-కరణి 3. చ-వర్తన. 4. చ-పీఠంబునన్ 5. చ. పాండవాధిపులు. ట-పాండవాదికులు.

గీ. స్వర్ణమయపీఠమున మునీశ్వరునినునిచి, యతనియనుమతిఁదానునర్హాసనమును
నధివసించి కృతాంజలి యై మురారి, ప్రబలజలధరధీ[1]రవాక్పటిమఁ బలికె.

సీ. మానిమార్తాండనీమహితపాదనిషేవ మామకపంకసమ్మర్ద మడఁచె
యతిశక్ర నీదుకళ్యాణధామప్రసంగతి సుధర్మావాప్తిఁ గఱపె నాకు
ప్రతిలోకచంద్ర నీరాక మద్వీక్షణోత్పలముల కామోదములు ఘటించె
మునిసార్వభౌమ నీఘనహస్తలాలనం బసమదానసమృద్ధి నొసఁగె నాకుఁ
బారికాంక్షిహర్యక్ష నీభాసమాన, గుణసమున్నతి యున్నతకుంభినీశ
గర్వనిర్వాపణధురీణుఁగా నొనర్చె, [2]నన్ను భవదీయవైభవం బెన్నఁదరమె.

క. అన విని నారదుఁ డిట్లను, వనజోదర నీవు [3]నౌరునివైఖరి నీచో
ప్పున నన్ను వినుతిసేయం, జనునే నినుఁ బొగడఁ గమలసంభవువశమే. 118

గీ. అఖిలసంయమివరులు బ్రహ్మాదిసురులు, ప్రస్తుతింపఁగ వసుమతీభార ముడుప
యాదవాన్వయమునఁ బుట్టినట్టినీవు, మతిఁదలంచిన నారమాపతివి గావె. 119

[4]మ. స్తనపానం బొనరించుచో శిశువనోజం బూతనాక్షీరజీ
వనకీలాలవిషంబు లొక్కమొగి దుర్వారస్థితి న్నీవు గ్రో
లిన నేకార్థవిబోధకంబు లయి పొల్చెం గాదె తత్క్షీరజీ
వనకీలాలవిషంబు లన్పదము లవ్యాజప్రభావోదయా. 120

మ. సురలోకేంద్రనియుక్తకల్పజలదస్తోమంబు లొక్కుమ్మడిం
గురియన్ ధేనులఁ బ్రోవ నెత్తునపు డాగోవర్ధనోద్యద్ధరా
ధర మింపొందదె నీభుజార్గళమునన్ ధారాధరప్రక్రియన్
[5]హరి నీవెప్పుడు నాదివర్ణము గురుఖ్యాతిం గటాక్షించుటన్. 121

ఉ. క్రుంగిన కాళియోరగము [6]కూఁకటివేరు భుజార్గళంబు లు
త్తుంగతరప్రకాండములు తోరపునవ్వులు పూలు నర్తనా
సంగచలచ్ఛిరోజములు షట్పదపంక్తులుగా సురద్రులీ
లం గమలాక్ష కోరినఫలంబు లొసంగవె [7]యొట్టివారికిన్. 122

[8]క. ఏపట్టునఁ గువలయపీడాపహృతి యొనర్తు ననుచు యదువంశమునన్
దీపించియుఁ గువలయపీడాపహృతి యొనర్పఁ జెల్లునయ్య మురారీ 123

---

1. క-ట-వాక్ఫణితి. 2. ట-నన్న. 3. నరుని వైఖరియనఁటలెస్స. 4. ఇదియు దీనిక్రిందిపద్యములు-టలో లేవు. 5. క. హరినీ వెప్పుడునాదివర్ణగురువిఖ్యాతిన్ 6. క. కొమ్మలునీడు. 7. చ. ట. కల్పిరియారికిన్ 8. ట-లో నీపద్యములేదు.

క. అని విన్నవించి యతఁ డో,జనార్దనా యివ్వు జేను సవసవగా నే
ర్చినపాటి యొక్క గీతము,వినిపించెద నంచుఁ జేతి[1]వీణె చెలంగన్. 12

క. సరిగమపధనిసమాఖ్య,స్వరసందర్భంబు మెఱయ సారెలమీఁదం
గరమిడి గమకము లేర్పడ,మొరయించుచుఁ గొన్నిగీతములు వలికింపన్.

సీ. ఒకలేమ యతనికి నుద్ది లేదని యిచ్చుకరము నా మడు పొందుకడకుసాఁ
గేయ మాఁ గాదన్న గెలువఁగొంగిచ్చెనాఁబావడయొకయింతిబయలొసం
నువిద యొక్కతె మెచ్చి యొసఁగా నెనాఁజామరంబెత్తి వంచనేరకవసించెఁ
బరులవిద్యలు బరాబరిసేయుతెఱఁగు నా నుదతియొక్కతె మోదువ్వనురటివిస
నిట్లు కొలువుననున్నపూర్ణేందుముఖులు,సమహితాశ్చర్యపరవశస్వాంత లై
హారియుఁ గన్నుల చెవులుగా నాలకించె,నాతపోధనుమహతీరవామృతంబు

శా. ఔరా మీఁటు బళీరె కంపిత మహో యాందోళితస్ఫూర్తి యో
హోరె మూర్ఛన బాపురే శ్రుతులు మే లుల్లాసితప్రౌఢి మ
ఝ్ఝారే లీనము చాఁగురే స్ఫురితమున్ శాబాసు ధా లంచు న
త్యారూఢప్రమదోన్నతి న్నురహరుం డాలించి వర్ణించుచున్. 12

గీ. హృద్యతరతద్విపంచికావాద్యవిద్య,[2]నభ్యసింప మనకికుతూహలము వూని
తనదుచెంగట [3]నలరువై దర్భికూర్మి,సుతుని సత్యా[4]తనూభవుఁ జూపి పలికె.

క. ఓవాచంయమి కొన్నాళ్లీవిక్కడ నధివసించి యీబాలకులం
దావకశిష్యులుగా దయఁ, బ్రోవు మన న్ముఖసరోజముస నగవొలుకన్.

శా. అంగీకార మొనర్చి [5]మౌనివరహర్యక్షుండు వా రిర్వురన్
సంగీతాభ్యసనైకతత్పరులఁ జెంతం జేరఁగాఁ బిల్చి త
న్మాంగళ్యాచరణం బొనర్చి కవవీణ ల్గూర్చి కౌతూహలా
భంగప్రౌఢి నుపక్రమించె శుభదప్రఖ్యాతలగ్నంబునన్. 13

సీ. సప్తస్వరములమూర్ఛనలు తప్పకయుండ గుఱుతుపట్టుటకునై కొన్నినాళ్లు
సూళాదితాళము ల్పొసగియ నలంకారగుంఫనం [6]బొనఁగూర్పఁ గొన్నినాళ్లు
ప్రాగ్గేయకారవిరచితగీతంబులు [7]గుక్కవట్టుటకునై కొన్నినాళ్లు
గౌళనాటవరాళికాముఖ్యరాగము లొకఁదలేక పలికింపఁ గొన్నినాళ్లు

1. చ. ట. వీణియచెలఁగన్ 2. చ. ట. అభ్యసింపఁగుతూహలమాత్మఁబూని. 3. చ. ట నడరు. 4. చ.ట. తనూజుని 5. చ. ట. యామునికులాధ్యక్షుండు 6. ట. బొనరింప 7. చ-ట-గొంకులేకవహింపఁగొన్నినాళ్లు.

వన్నియప్రబంధములుమీఱఁ గొన్నినాళ్లు
[1]గౌరి గాయంబు లొదవింపఁ గొన్నినాళ్లు
గాఁగ వారల కాజగరాగతపసి
నిరుపమవిపంచికాప్రౌఢి నేర్పె[2]యపుడు. 131

శా. ఆలేఖ్యవ్రతి మున్ను రుక్మిణికి సత్యాతన్వికిం బూల్పకై
కైలాటంబులు దా నొనర్చుట మొదల్గా నెక్కుడై జారర
జ్వాలాశాంతి యొనర్పకున్కి మిగుల న్నంతప్తుఁడై యప్పుడ
బ్బాలుర్ దత్సుతు తోట నెమ్మనమున న్భావించి సోత్కంఠుఁడై. 132

ఉ. ఆహరిసూను లిద్దఱు మహామతిమంతులు గాన సంతతో
త్సాహముతోడ నొండొరులచందము మెచ్చక వల్లకీకళా
దోహలులై చెలంగఁ గని తోడనె వారికి వాదువెట్టఁగా
నూహ యొనర్చి యందు మరు నొక్కనిఁ గైకొని వీణనేర్పుచున్. 133

—* నారదుని పక్షపాతము. *—

గీ. ఆకిటుకు గూటిపఱిఁ గయ్యాళితపసి, యెంతప్రియములు సెప్పిన నియ్యకొనక
చంద్రభానునిపేరన్న సైఁప కట్లు, పక్షపాతంబు మీఱ నుపేక్ష సేసె. 134

సీ. సారెలు వెళకినఁ జక్కఁజేయు మటన్న నిదెవత్తు నిలుమని నదికి నేగుఁ
దంత్రు లూడినయవి తగఁ గట్టి యిమ్మన్న జపవేళ యనుచు నిశ్చలతనొందు
శ్రుతు లెల్ల డిగ్గినచోఁ గూర్చి యిమ్మన్న దేవపూజావిధి దీర్చెద నను
నాలాపరక్తికి మేళవింపు మటన్న ధ్యానవేళ యొకింత తాళు మనును
మఱియు నేమాట యడిగిన మమత లేక, చెంగిచెంగి చరించునాచేష్ట లెల్ల
మానివరుపక్షపాతంబు గా నెఱింగి, చంద్రభానుఁ డసూయావిచారుఁడగుచు.

క. ఒకనాఁ డామునిసాగర, సికతాస్థలి నొంటి జపము సేయఁగఁ దనలోఁ
దుకతుకఁ దాళఁగలేక చ, టికి సత్యాత్మజుఁడు చని నొడివెను మృదూక్తిన్.

శా. అయ్యా నీవు లతాంతసాయకునిపట్టి వల్లకీవాద్యముల్
సెయ్యంబుం బ్రమదంబు నేరుపడ [3]నిర్ణిద్రస్థితిం దెల్పి స
న్నయ్యాటంబుల నిద్రవుచ్చితి రహస్యం బేమియుం దెల్పలే
దయ్యా యేనపకారినే తెలుపరాదా నాకు నాచందముల్. 137

1 ఈచరణము క-లో లేదు. 2. చ. ట. నేర్పి నేర్పి. 3. చ. ట. నిర్ణిద్రుండవై తెల్పి.

సీ. ఎదుటఁ బిమ్మట నైన నెప్పుడేనియు భక్తి సేయనే నన్నింత సేయనేల
యేయెడ నీ వానతిచ్చినదాస్యంబు సేయనే నన్నింత సేయనేల
[1]నిత్యకృత్యంబుగా నీపాదసంసేవ సేయనే నన్నింత సేయనేల
కలనైన నీమూర్తిఁ గనుఁగొన్న వినయంబు సేయనే నన్నింత సేయనేల
భావవాక్కాయకర్మముల్ నీవశంబు, సేయనే నీవు నన్నింత సేయనేల
సవతిబిడ్డల కిట్లు మత్సరముఁ బెంచి, చివ్వ యొనరింప నింత సేసితివి గాక.
క. అని యిట్లు పలుకుపలుకు, ల్వని తనయత్నంబు కడుఫలించె ననుచు న
మ్మునియలరి రిత్తబొమముడి, గొని యప్పుడు తెచ్చికోలుకోపముతోడన్.
మ. తగు నయ్యా యను నిట్లు పల్కుటకు సత్యానందనా నీవు ము
న్నుగ నీవీణియ మీటి యాశ్రుతులసంధుల్గూర్చి యాశుద్ధనా
శగభేదంబు లెఱింగి యాసకలమేళప్రాప్తము [2]ల్నేర్చి యుం
టిగదా పెక్కులు పల్కనేల బళిరే నీశిష్యత ల్చేకుఱెన్. 140
[3]మ. మఱుఁ డెంతేనియుఁ దెల్పినం దెలియు నీమార్గంబు నీకంటె మా
సరవిన్ బొమ్మన నమ్మిగట్టుకొని యాసాయంప్రభాతంబు ని
ద్దురయుం గూడును మాని తెల్పినను నీదుర్బుద్ధి యిట్లయ్యె నెం
తురె మానేరమి గాఁగ నిట్టి వకటా ధూర్తస్వభావంబునన్. 141
క. తగ వెఱుఁగలేక యిటువలెఁ, దెగువరి వై పలుక నీకె తీరెనొ కుసుమా
శుగునకును నీకు నిపుడీ, జగడంబులు సేయఁగా నిచట నిల్చితినే. 142
సీ. చెల్లఁబో నీచేతివల్లకీరత్నదండము దాల్ప యోగదండంబె మాకు
[4]నయ్యయో నీచేతియసమవిపంచికగవిసెనల్ కాషాయకములె మాకు
నకటా నీచేతియలపరివాదినీ[5]తంత్రీలతలు జన్నిదములె మాకుఁ
గటకటా నీచేతికచ్ఛపీణియకాయ సలిలపూరితకమండలువె మాకు
బాపురే నీకు విద్య నేర్పంగవలసి, పడినపాటెల్ల నుగ్రతపంబె మాకు
హరిహరీ నిన్ను నిట్టిదుష్టాత్ముఁ డౌట, నెఱుఁగలేనైతి విడువు మిదేడగోడవ.
క. అనలినాత్ముఁడు నేర్పుము, గానమ్మని ప్రియము చెప్పఁగా [6]బాలుఁడుగా
వోనిమ్మని యే నిందుకుఁ, బూనినఫల మబ్బెఁ జాలుఁ బోపొమ్మనినన్. 144

1. చ. లో నీచరణము నాల్గవదిగా నున్నది. ట-లో నీచరణమునకు మాఱు 'పోరామి చెడకుండ గారాముతో భక్తిసేయనే నన్నింతసేయనేల' అని కలదు. 2. చ. చూచి యుం. 3. క-లో నీపద్యము లేదు. 4. ట. నయ్యరో. 5. చ-తంత్రీక ల్పలుజన్ని దములె 6, ట. పొలికపోటన్.

ఉ. ఆయదురాజసూనుఁ డెడురాడఁగ నులుకఁచు విన్నఁబాటుతో
నాయెడ నుండఁగా నళికి యుల్లన నై జనివాసనీమకున్
డాయఁగ వచ్చి యాత్మనికటస్థితుఁ బ్రాణసఖాగ్రగణ్యు నై
నేయతనూజుఁ గాంచి మది నిండినసవ్వగతోడ నిట్లనున్ 145

ఉ. లోకమునందు నోవిజయలోల కటా యిటువంటిదిట్టప
ల్గాకి[1]మునీశ్వరు న్వెదకికంటిమె యే నివు డేగి గానము
న్నా కొకయింత తెల్పు మనిన [2]న్మను జేసినపక్షపాతముం
గాక పొకాలు మంచుఁ గలఁకం బలికెం బనిలేనిపాటకున్. 146

మ. అరయ న్వీణకుఁ దానె బ్రహ్మకొడుకే హంకారము ల్గాక తుం
బురు విశ్వావసు శంబళాశ్వతరు లుద్భూతప్రభావోన్నతు
ల్పరికింపం దనుఁ బోలలేరె యిఁక నేఁ డీవిత్తాజోలి యే
వెరనైనం గని కాంతు నిందొకరిచే వీణాప్రవీణత్వమున్. 147

క. అని సాత్యకితనయుఁడుఁ దా,నును దుంబురువలన నఖిలనుతవీణావా
దనవిద్య నభ్యసింపం,జనుటకు మార్గంబు[3]వెదకుసమయమునందున్. 148

సీ. కాసారతప్తోర్మికాసారపరిఖిన్నసారసం బున్నాళసారసంబు
భానవజ్వలనోగ్రభానవజ్వలనార్తకువలయం బామ్లానకువలయంబు
ఘనసారసౌరభఘనసారరతవల్లవీజనం బుద్భ్రాంతవీజనంబు
వారణాసైరిభావారణక్షుభితనీరాశయం బలననీరాశయంబు
పాటలలతాంతమంజరీపాటలంబు,దారుణధరాపరాగసదారుణంబు
ధూమలలితాటవీవహ్నిధూమలం బు,దగ్రతపనాతపము మించె నాతపంబు.

[4]చ. పుడమి మహోగ్రతాపమునఁ బొక్కఁగఁ బాదము లూఁది త్రొక్కఁగా
జడియుచు భానుఁ డేగ దివసంబులు దీర్ఘము లయ్యె నర్థితో
నడరె మరీచికాచయము లయ్యనునార్తిసహింపలేక వే
యడుగులకు న్మడుంగు లెనయన్ దినలక్ష్మి యొనర్చెనో యనన్. 150

[5]క. బీరెండల జలజంతువు,లారిన యాదోవరుండు తహతహచే ని
ట్టూరుపు వుచ్చెనన సెగం,బేరినప్రత్యగ్దిశాసమీరము విసరెన్. 151

1. ట. తపస్విముస్వెదకి. 2. క. ట. స్మనిచేసిన. 3. చ. ట. సరయు 4. 5. ట-లో నీపద్యములు లేవు.

క. మిటమిట్టనికటికి మెండం, [1]బటపటపటఁ బగిలి పాయవడినవెదురులం
బుటమెగయుచు ముత్తియము, ల్చిటిలినగతి నాడె శాల్మలీతూలంబుల్. 152

[2]చ. అనలుఁడు కేలినప్రమదమైనప్రభం [3]గెడగూడి యుండి వే
గ నతఁడు దారుణాశుగముఖంబుల వేఁడిమిచూప భీతిచేఁ
గనలుచు ధూమదామమిషఁ గైశికము ల్చెదరంగఁ గానకుం
జనియె వనం దనర్చెఁ దరుసంధుల దావహుతాశకీలముల్. 153

చ. సవితృమయూఖము ల్నెఱతలసందులఁ దూఱుట యొప్పె దేహసం
భవ మగునట్టిడప్పి యడఁపన్ ధరఁ గల్గుమహానదీనదాం
బువు నెడఁగ్రోలియుం దనివిఁబొందక భానుఁడు ధారిణీతలం
బవిలిచి భోగవత్యుదక మానఁ గరంబులు సాఁచెనో యనన్. 154

[4]మ. తరణిగ్రాహహుతాశహేతి ఫణిఫూత్కారార్చిఁ గాంతారదు
స్తరవైశ్వానరకీలఁ దప్తపథికశ్వాసాగ్ని నర్కాంశువి
స్ఫురణం గ్రూరతపంబు సైఁచి యచలాంభోజాక్షు వాత్యావిస్పృ
త్వరధూళీపరిపాటి విష్ణుపద[5]పద్యం బొందె నందంబుగన్. 155

చ. వికచముఖాబ్జము ల్నాగుల వేణులు దూలఁగ నూర్మికాంచిహం
సకవితతు ల్దొలంగ రవిబారి నజీవనలై తరంగిణీ
ముకురకపోల లెల్లెడ సముద్గతతాపము సెందఁ గ్రమ్ముఘ
ర్మకణికలో యనంగఁ జెలమ ల్దగు నధ్వగకల్పితంబులై. 156

మ. ఘనతాపంబున జంతువు ల్నాగుల మేఘశ్రేణి [5]లే కెందునుం
జనునే వీనిమహార్తి యంచు విధి తత్సామగ్రిఁ గల్పించె నాఁ
దనరున్ దావమునం బొగ ల్వ్యజనబృందవ్యాప్తి వాతూలముల్
మనుజాంగంబుల ఘర్మతోయము లినాశ్మశ్రేణికం దేజమున్. 157

శా. ఆవర్తానిలముల్ పరిభ్రమణవిద్యాప్రౌఢి సన్మార్గమ
ధ్యావాసంబులు గాంచుట ల్తెలిసి యీర్ష్యాప్తి న్నుపరోర్వరువం
శావిర్భూతవిచిత్రభవ్యవనమం దావిద్య సాధింపఁగా
నావేశించినరీతి మందపవమానాంకూరముల్ ద్రిమ్మరున్. 158

1. చ. పటపటమని 2. ట-లో లేదు. 3. చ. జతగూడి. 4. 154, 155, 156, 157, 159, 160 పద్యములు ట-లో లేవు. 5. చ. గాకేమిటన్.

క. ధారాగారప్రతిమా,కారార్పితయంత్రవారికణములు దనరెం
బేరెండ నచేతనులశ,రీరములను జెమటజడి గురియుచందానన్. 159

సీ. అతికాల సెగ సోఁకి చుఱుకనఁగాఁ జెట్లబడి త్రోవ నడిచిరి పథికు లెల్ల
బలుదప్పిచే నాలుకలు వెల్వడఁగఁ జాఁచి దగదొట్టి పడియుండె మృగములెల్లఁ
బొదలలోఁ దలఁ దూర్చి యొదిఁగి సారెకు శీకరములు చీఁదెడు సింధురమ్ములెల్లఁ
దరుకోటరములలో సురిఁగి కన్నులుమోడ్చి తలనిక్కి రవిఁ జూచెఁ బులుఁగులెల్ల
నుప్పరము లేచు కెంధూళిచప్పరములఁ
బాటలవిభావిభాసితాంబరము మెఱయ
నురిదిబలు గాడ్పు వేఁడినిట్టూర్పు లొలయ
శ్రాంతలై యుండి రపుడు దిక్కాంత లెల్ల. 160

ఉ. చక్కెరచింతపం డొడిని నందిట నేలకిచద్ది మూాళి పైఁ
జెక్కినకానుగాకు వలచే జలకుండిక వీజనంబు వే
త్రొక్కకరంబునందుఁ బదయుగ్మమునం బిగివాళ్లు గల్గి న
ల్దిక్కుల నధ్వగుల్ బడలి త్రిమ్మరి రట్టెకడిందియెండలన్. 161

చ. పరఁటులపేరిపెన్బడియపట్టుల నీరము లుంచి యచ్చటం
దరుణులపేరిదీమములు దార్చి తదీక్షణరాజిపేరిపే
రురులు ఘటించి పాంథమృగయూథము లోపఱుపం దలంచి క్రొ
వ్విరివిలుబోయ తావుకొను వేఁటపొలంబు లగుం బ్రపావళుల్. 162

చ. ఇరుగడఁ జిమ్ముధూమముపయిం దొలఁకం బువుసీరు పచ్చక
ప్పురమును మేళవించి మెయిఁ బూసి చలద్వ్యజనానిలచ్ఛటల్
నెరయఁగఁ గేళికృత్రిమధునీతటులం గలవట్టివేరుచ
ప్పరములఁ బవ్వళించి నరపాలురు నిద్దురఁ జెంది రయ్యెడన్. 163

శా. ఆవేళ న్మరవైరినందనుఁడు శైత్యాకాంక్ష నంభోధివే
లావిస్తీర్ణలవంగికాలవలికైలామాధవీకాయమా
నావాసాంగణసైకతస్థలములం దాలోలకల్లోలడో
లావిశ్రాంతమరుత్కిశోరజనితోల్లాసాప్తి నుండె న్రహిన్. 164

మ. ప్రణతాభవ్యవిదార దారకనకారజ్యత్పరీవార వా
రణసంరక్ష్యవతార శారధరధైర్యప్రౌఢిమాధార ధా

రణవన్మానససార సారససుహృద్రమోద్యజ్జ్వలాంకార కా
రణశూన్యోక్తివిహార హారహారవిభాసిజద్యశోవైభవా. 165

క. దహరాజితరాజితచిద్గ్రహరాజ హరాజనుత జరాజననరుజా
రహిత యజరహితయతిజనురహితల్ప యనల్పధృతిజితాబహిరహితా. 166

పృథ్వి. సదాశయ సదాశయాంబుగుహానంస్ఫురత్కుండికా
మదచ్యుతిమదచ్యుతశ్రుతిశమప్రసన్నాత్మకా
పదానతపదానతత్పర యపారబోధాత్మికా
ముదాత్తసముదాత్తసత్త్వగుణ ముక్తికన్యాభికా. 167

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్రచంద్ర చరణారవిందవందనసమాసాదిత సర్వసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్యప్రణీతం బైన చంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమాహురనగరోన్నత, భూమీధరశిఖరనిలయ భూరిసుగుణ ల
క్ష్మీమహనీయాభ్యుదయ సు, ధామధురకథాభిధేయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున.

సీ. చిలుకంపపాదికిఁ దార్చిననెమ్మిపురిజల్లి చేనెక్కడినచేగసెలసువిల్లు
గట్టిగా దట్టిగాఁ గట్టినపులితోలుఁ గుడివంక దోఁపినకుఱుచపిడెముఁ
[1]బేరెదఁ జేర్చినపికిలిపూవులచేరుఁ గుడిసంది గురిగింజకుట్టుదండ
జుంజుఱుసికమీఁదఁ జుట్టినతలముళ్లు దట్టిలోపల నటుపెట్టుచుట్ట
కోరమీసలుమిడిగ్రుడ్లుగునుకునడుపు, బెదరుఁజూపులుఁగఱిమేనఁగదురుకంపు
పలుదయోరచ్చులునుగల్గివచ్చెనెఱుకుపాళెగాఁడొక్కఁడాచంద్రభానుకడకు.

గీ. వచ్చి సాష్టాంగ మొనరించి తెచ్చినట్టి, కానికలు మ్రోలనిల్పి దోగలుగనిలిచి
సారెనవి యెల్ల వేర్వేఱఁ బేరుగ్రుచ్చి, ఘనఘటాఘుర్ఘురధ్వానగరిమఁ బలికె.

సీ. ఈవచ్చిబదనిక లేపాటి నూపినఁ దఱుముసింగం బైన వెఱచి పోవు
నీవీలిగఱికోల లేపాటి కాఁడిన గజములైనను జాఁపకట్టు గూలు
నీపాఁపతలకెంపు లేపాటి గన్నను గబ్బిబెబ్బులి యైనఁ గళవళించు
నీపెద్దవిల్లుమ్రోఁత లేపాటి విన్నను రొప్పుకోలం బైనఁ దప్పనుఱుకు
దేవ యీతకుఁ వానిలో నేవిపేరు, గ్రుచ్చినను జాలుఁజనుఁగలగుండువడుచు
గండభేరుండవాహారిగవయశరభ, ఖడ్గములు నాఁగఁ గలుగుమెకంబు లెల్ల.

శా. సామీ దేవరపేరు సెప్పికొని యీసంద్రంపుఁ బెన్గోనలో
గీముల్ గైకొని చుట్టపక్కములతోఁ గీ డెన్నఁడు న్లేక మా
భూమిం గల్గినవేఁటతోడఁ గడుపు ల్బారింతు మింతేనియుం
బూమె ల్మామదిలో నెఱుంగక దినంబుల్ ద్రోతు మిచ్ఛాగతిన్. 6

క. దేవరకు వేఁట వేడుక, గావలసిన నిపుడ రమ్ము కానలఁ దఱచై
యేవంకఁ జూచినను దగఁ, బోవఁగలే కాడనాడఁ బొరలుమెకంబుల్. 7

---

1. ట. పిరిదండఁ జేర్చిన.

[1]ఉ. ఏమని చెప్పవచ్చు జగతీశ్వర యీశ్వరుఁడే యెఱుంగు న
య్యామనిఁ బంటచేల [2]డిగి హావళిసేయు మహామహీజముల్
భీమనిశాతదంష్ట్రికల బిట్టగలించుచు నేకలంబు లా
హామనవచ్చునే యవి మహారభటిన్ సెలకొట్టి రొప్పినన్ 8

క. మిలమిలనిగోళ్ళఁ జిలుపలు,గులగులలుగఁ గొట్టునచట్క్రోల్పులు గవిం
బొలవోలయ నెఱేఁగి యెలుకులు,పులిపులియన్నపుడకవిసిపులిపులిసేయున్.

ఉ. త్రెళ్ళవు వాఁడిడొంకెనలఁ దీఱవు చిల్కులకోరికోలలన్
డొల్లవు బల్లకోలల ముడుఁగవు మేటికటారిపోటులం
జెల్లవు చిప్పకత్తుల నశింపవు త్రేఁకవు బాఁకుతాఁకులన్
భల్లము లచ్చటన్ హృదయభల్లము లై తగు భిల్లకోటికిన్. 10

[3]క. తఱిమి పయి నంటుకుక్కలఁ,గఱచు న్వడిఁ దిరిగి యెముకుగవిసినకుందే
ళ్లెఱిమిఱి నే మని చెప్పుదు,నెఱి నెఱియలనూఱునాఱునెలవై యుండున్.

గీ. చేత డేగఁబట్టి సెలకట్టె గైకొని,ప్రొద్దుపోక పొలముపోయెనేని
దినము వలసినన్ని తేవచ్చుఁ బులుఁగుల,వానితఱచుఁ జెప్ప వశమె నాకు

సీ. మోటుదప్పకయుండ మూఁకనిల్పినఁజాలుఁబలుతీవియలెయురు ల్పన్నఁగలవు
తెరువులఁ గుక్కల నిరవుకొల్పినఁ జాలు నెఱులె యోదంబులై నిలువఁగలవు
చెంతల దీము లుంచినఁ జాలు సుడిగాలి నెగయుదుమ్ములె తెర లెత్తఁగలవు
మొనసి మాఱుమ్ము లొడ్డినఁ జాలు నెండమావులెపోతనీరులై మలయఁగలవు
చోపిడినఁ జాలుఁగారగ్గిసోఁకికనలి,మిగులుకొయ్యలె వసులయి మించఁగలవు
నీవు వచ్చినఁ జాలు ధాత్రీవరేంద్ర, వేఁట తనుదానె వేఁటఁ గావింపఁగలదు.

—చంద్రభానుఁడు వేఁటకేగుట—

క. అన వాని నరిదిరియొసఁగుల,ననిపి గృహంబునకు వచ్చి హరికి మృగయపై
ననురక్తిఁ దెలిపి యాతని,యనుమతిఁ బ్రియసఖునిఁ గూడి యధికోత్కంఠన్.

సీ. సవరని కెంబట్టుచల్లడంబు ధరించి గట్టిగాఁ [4]బైసూపుదట్టి గట్టి
సరిగెక్రొంబనికందుసాలెయుంగియఁ బూని చలువచెంగావిపచ్చడము గప్పి
జిలిబిలిజల్లుపచ్చలత్రోఁగులు వహించి కమ్మఁగస్తురిఁ దిలకమ్ము దీర్చి
కుడివంకఁ బవడంపుఁబిడివంకి సవరించి యఱుతఁ గెంపులతాళి యలవరించి

1. ఈపద్యము ట-లో లేదు. 2. చ-బడియావళి 3. ఇది ట-లో లేదు 4. క-బైనపుదట్టి.

జళుకుఝాల్జాళువావాగ్రితపేరోజంపుఁ
దళుకువన్నెకుళాయి యౌదల నమర్చి
వేత్రధరహుంకృతు లెలర్ప విజయశంఖ
వితతులు సెలంగ సదనంబు వెడలుటయును. 15

[1]సీ. అడుగంటఁ ద్రొక్కినయహితప్రతాపకీలములు నాఁ బసిఁడిలాళములు మెఱయ
జవభీతనిజమృగసంరక్షణకుఁ బాద మొందిన శశి యన నందె సెలఁగ
మహనీయగళదేవమణిపార్శ్వఘటితముక్తావళి యన గవ్వదండ దనర
ఘనతార్క్ష్యతాదష్టకవిశాహినిర్మోకఖండంబు లన ఫేనకణిక లొలుకఁ
బట్టుపల్లంబుఁ గేడెంబుఁ బట్టియంబుఁ, దరకసంబును సింగిణి సిరిమితఱటు
జిగిదొలఁకు లేవ పాలాసి మొగనరియును, బూని సాహిణి యొకకత్తలానిఁ దెచ్చె.
గీ. తెచ్చినఁ దదీయముఖసముత్థితనితాంత, భద్రసూచకహేషకుఁ బ్రమద మంది
ఫణిహారతురంగసుతుఁడు సాహిణులు సారె, [2]ధీరె యనిసు స్తరింపఁగఁ దేజి నెక్కె.
క. అవు డెత్తిననవబర్హాతపత్ర మవతంసబింబితంబుగ సత్యా
ధిపతనయుఁడు బాల్యాకల్పపరిస్ఫురితాత్మగురువిలాసముఁ దాల్చెన్. 18
గీ. త్రోపుత్రోపాడియతనికుర్వీపతనయు, లెలమిఁ గత్తులతోఁ జేతులెత్తి మ్రొక్కఁ
బసిఁడిపరుఁజులు కోటీరపటలిఁ బొల్చెఁ, దత్ప్రతాపంబు శిరములఁ దాల్చి రనఁగ.
గీ. సకలసేనలు గొల్వ నాచంద్రభానుఁ, డిట్లు వేఁటకుఁ జనుదేర నెఱిఁగి పురము
నలుగడలనంత వెడలిరినల్లప్రజలు, గాఢమృగయామహోత్సాహకలకలమున.
చ. వలలు నురుల్ సిడుల్ పిసులు వంకరదుడ్డులు పందిపోట్లు దీ
ములు గొరక త్తెరల్ జిగురుమోకులు బోనులుఁ గాలియుర్లుఁ [3]బోఁ
గులు మిడివిండ్లు [4]బండగులుఁ గొమ్ములుఁ బాదులు వల్లెత్రాళ్లుఁ జి
వ్వలతడికెల్ ధరించి యిరువంకలఁ జేరిరి కొంద ఱుద్ధతిన్. 21
గీ. కొమ్ముటురులుఁ గాలిగుంటులు చిలువమోర, లఱుతగవ్వదండ లలఁతిగంట
లమర సారెఁ బెదవు లల్లార్చి గురగుర, మనుచు వేఁటయిట్లు లరుగుదెంచె.
చ. వెనుకరుమాలు లంసముల వ్రేలెడుకొంచెపుఁజల్లిచిక్కము
ల్బనుపయి కావిబొట్లుఁ బదిలంబుగఁ గట్టినదట్లు ర్గొండ్లఁ జే

1. ఈ సీసము మొదలు "కొమ్ముటురు"లను పద్యమునకు టం-లో లేవు. 2. స-స్థేయనుచు నుస్తరింపఁగ 3. చ-బొంగులు 4. చ-బండకులు

గ్గినతరిసిల్లు[1]దండలును జే నణుజు ల్గలఁడేగ వేఁటరుల్
గునుకుచు రాజుమ్రోల సెలగోలలు పైకొని వచ్చి రుబ్బునన్. 23

ఉ. జాతర పుట్టచెండు నెఱజాణ గయాళి కరాళి దిట్ట చిం
బోతు తుపాకి జోగి సుకబోగి తుటారి తలారి మారి సం
గాతి లకోరికోల యనఁగాఁ జనుకుక్కలఁ గేలఁ బూని య
త్యాతతశృంఖలాఘులఘులార్భటి మించఁగ వచ్చి యుద్ధతిన్. 24

సీ. బోటుమాటలుగావు పొదరొప్పసింగంపుఁగోదమనైనను గూలఁగ్రుమ్మఁగలము
వట్టిమాటలు గావు పుట్టకూటికిడాయు నెలుఁగునైనను బట్టినిలుపఁగలము
పెక్కుమాటలు గావు గ్రక్కునఁ బైకొన్నపులినైనఁ జేయిచ్చిపొడువఁగలము
రిత్తమాటలుగావు హత్తికొమ్మునఁ జిమ్ముకిటినైనఁ జొరఁబాఱి కెడపఁగలము
పదరుమాటలుగావు దేవరపొలానఁ, గలుగుపుల్లుఁగులనన్నింటిఁ బిలువఁగలము
చిత్తగింపుము మమ్ము సెలసువింప్లుఁ, బలుకగొడ్డంప్లుఁగలబోయపోఁజు గొలువ.

క. రయలటహాపటహాఢక్కా, జయకాహళభేరిపణవశంఖహుడుక్కా
భయదార్భటి దెసల ద్రువం, బయనం బయి యేగి చంద్రభానుం [2]డంతన్.

సీ. ప్రబలగంధావేశభద్రభేదిమృగేశమసృణకేసరమంజుమంజరితము
కుపితోగ్రచిత్రాంగఘోషభీతకురంగపటల[3]చారుకుడుంగపంజరితము
ఘనఘనాఘనలీలగాఢకాంతిస్థూలకుధరశిలాజాలకుంజరితము
దంష్ట్రిదంష్ట్రాభోగదళితపృథ్వీభాగపృథువిచిత్రపరాగపింజరితము
చటులఝంఝాప్రభంజనజవవికీర్ణ, [4]శాల్మలీకుజపుంజసంజాతతూల
[5]చక్రపలితపరీణాహసంజరితము, నైనవార్ధితటారణ్యమచటఁ గాంచె. 27

క. కాంచి యలయటవిఁ జొచ్చిన, చెంచులు మునుగలుగ నచటు సేరి నలుగడం
బొంచి వెలివెడలుకడ లూహించి మృగౌఘముల నిగ్రహించుకడంకన్. 28

గీ. దుష్టమృగచయంబుఁ దూలించి వనసీమ, నాత్మవశము సేయ నాటవికులు
చుట్టుతోరణంబు గట్టినచందానఁ, బ్రమద మొదవఁ బ్రోవువారి రవుడు. 29

క. తమగజముల నచ్చటిసిం, గము లారడిపెట్టు ననుచుఁ గలుషించి దిశా
సముదయము వననుఁ జుట్టిన, క్రమమునఁ దెర లడరె లుబ్ధకనిబద్ధములై. 30

1. గుండులు. 2. చ-ట. ఎదుటన్. 3. క-చార 4. క-శాల్మలికుజాత 5. చ-చక్రపరిచిత పరిణాహ.

గీ. నలుగడల నెత్తురుకత్రెతాటివలలు సెలఁగ నపుడు పటుపటహార్భటి నదరి చుక్క-
వెండిచీలలు రాలఁ బైనుండ కిలకు డాసిన సరంధ్రగగన ఖండము లనంగ. 31

గీ. వనవరాహంబు లెదురుగా వని తలంచి యాదికిటిపతిఁ బట్టుటకై కడంగి
తెరువు లెల్లెడఁ బలువుగఁ దీర్చిరనఁగ రవ్వవేఁటరు లోదముల్ ద్రవ్విరపుడు.

వ. అత్తఱిఁ దండతండంబులై వండి రాలిన చింతపండు మెసవిన కతంబున మెం
డుకొను కండక్రొవ్వులు దండిపేరెండలఁ గరంగి వడియఁ బడియపట్లకు వచ్చి
యచ్చటనీరు గానక ఘోరఘుర్ఘురధ్వానంబులు గర్జితంబులును నెత్తురులో
లుకుతత్తరంపుఁజూపులు పటిత్తులును నాస్యగళత్ఫేనఖండంబులు కరకలును
గాఁ గఱకునెఱిమెఱుంగు దొరయునురవడి ధరియింపలేక ధరణివివరంబుఁ
జొరఁబూను ఘనంబులగు ఘనాఘనంబులకరణి ఖనిత్రక్రూరపోత్రకోటికల వీ
టికలు వడినవండుపెల్ల లెగనెత్తి యుల్లన నూరుచిలుపచిలుపకలఁకనీట నా
లుకలు తడుపు[1]నూకరనికరంబులకు నావాసదేశంబులగు నెడ నలుదిక్కులఁజ
ట్టువలలు గట్ట నియమించియు మఱియు, దట్టంబుగాఁ బుట్టిన పొట్టచిచ్చు
మట్టుపెట్టుటకునై పుట్టలకుఁ జేరి దట్టంబు లగుఖరనఖర ధట్టంబుల నటిట్టు
త్రవ్వి నెఱసు లేఱు తెఱంగున నభంగపూత్కారభీమగాభుజంగంబులఁ దివి
చిపైచి మధుచ్ఛత్రాకావిభక్తంబులగు తదీయభక్తంబులు బుగ్గలకు నగ్గలం
బుగా మెసవి బుసకొట్టుచు నుసురుకొనునన్నునఁ గన్నుఁగానక నిజనిలయ
నికుంజవలయంబుల నిదురించుతఱి నురసురఁ దిరుగు సురకరువలిపరువులఁ
దరువుల రవులు నెరగలిసెగలు దిగదిగనఁ దగుల గగనమణికిరణములనిగని
గలు వెనుదగుల గవ్వుల వెలువడు బెడిదంపుటెరుల గుంపులన మొల్లంబులై
వెళ్లఁబాఱు భల్లూకతల్లజంబులు క్రెళ్లుఱుకు దెసల వసులొడ్డనియమించియు,
మఱియు నుజ్జృంభితగండప్రదేశనివేశంబులును నుదారదంతవిశంకటంబులు
నునుతరపాద ప్రకాండంబులు నున్నతవంశదండంబులుం దనర దవదహన
దందహ్యమానతాపంబులఁ గోర్వలేక పర్జన్యదేవతకు నాక్రోశించు గిరీశం
బు లనఁ బ్రచండంబు లగునెండల మెండున బెండువడి తుండంబు లెత్తి
ఘోషించుచు నీరాశ నీరాశయంబులకుం గ్రమ్ము[2]కొమ్ముటేనుఁగు పదువులు
మొదలుపదవుల నోదంబులు ద్రవ్వ నియమించియు, సకలమృగపాళినవా

1. వ-నేకచరానీకంబులకు. 2. కొమ్మేనుఁగని యన్నిప్రతులలోను.

తూలంబులఁ గ్రోలఁ దివురు విషమవిషవిస్ఫుటస్ఫుటావంతంబు లన వాలంబులు దూల నఖర్వగర్వోత్తరంగంబు లగుకురంగంబులపైఁ జెంగున దాఁటి వడింగెడపి మెడల వెడలునుడుకునెత్తురు కుత్తుకలబంటి గ్రోలి యఱగొని గిరిదరులఁ దరలకయుండి మఱునాఁడు పేరాఁకట నేకటంబడుచుఁ బ్రబలతమతమోగుణరేఖావిమిశ్రితోదారసశరీర పీరరసంబులచందంబున మురువుబొందులమెఱచి కఱచి పఱచు శార్దూలసంఘాతంబులసంకేతంబులఁ గ్రూరమ్ములగు మాఱిమ్ము లునుప నియమించియు మఱియుఁ గాఁపోతు కణఁతి మనుబోతు దుప్పి మొదలగు మృగంబులకుఁ దెరువు లగునిరవులఁ దత్తదుచితసాధనంబులు సవరింపఁబంచియు, గాలి పరికించి యెగువదిక్కునకు నడిచి యక్కడక్కడ మిట్టు గలపొదలచాటునఁ బోటరుల నెదురుపాటు గాకుండ నిలిపి పార్శ్వంబుల జాగిలంబులతోడివాగురికుల నునిచి పటహఢక్కాదివాద్యంబులు చఱపించియుఁ దుపాకి మొదలగు నగ్నియంత్రంబులు ముట్టించియుఁ జోపుడువెట్టించి తాను దగుపట్ల నుచితక్రమంబుల నాఖేటకార్యసాధనసన్నద్ధుండై విజయలోలుం గెడఁగూడి సంచరించుచుండె నట్టియెడ. 33

శా. త్రస్తైణంబు పతద్వలీముఖము నృత్యత్ఖడ్గ మత్యాహిత
గ్రస్తక్రోడము శోకమానశశ మాక్రందన్మృగేంద్రంబు వి
ప్రస్తద్వీపి పలాయమానకరి నిర్యద్వ్యావిద్వేషి వ్యా
త్యస్తక్రోష్టృక ముద్భ్రమద్గవయమై యక్కాన ఘూర్ణిల్లెఁగన్. 34

[1]సీ. జాగిలాలవసించిసరిపెణ ల్సడలించి పట్టెడ ల్దుయుముడి గట్టువారుఁ
జాఁటునఁ గచుఁగొని మోటు తప్పకనిల్చి తెగనిండఁగా వింట్లు దిగుచువారుఁ
నదలించి బిరుదున నెదురేగి పందిపోట్లుగ్గటంబులచాయ నొడ్డువారుఁ
దెరలకు డాయ నిబ్బరపుబొబ్బల వేఱుపఱిచి యోదములకుఁ దఱుముువారు
[2]నగుచు నానావిధమృగప్రహారఘోర
సన్నహానసావధానులై శబరభర్త

1. ఇదియు దీని తరువాయిపద్యమును క-లో లేవు. 2. చ-నగుచు నానావిధమృగవ్యసనులగుచు, విపినతల మెల్లఁ దామయై వెల్లివిఱిసి యొకనినొక్కఁనిఁ జీరుచు నోహటించి, యురుపరాక్రమయుక్తులై మెరసి రపుడు.

లధిప మముఁ జూడు మనుచు మహామృగవ్య
విపినతల మెల్లఁ దాను దైయై వెలసి రపుడు. 35

సీ. పక్కునఁ జొరఁబాఱి పాలచేరులు పట్టి బలిమిమైఁ జదికిలఁ బడఁగఁదిగుచు
దిగుచుచోఁ గ్రక్కునఁదిరిగి కొమ్ములఁజిమ్మఁ దోలఁగియల్లంతనె నిలిచివదరు
వదరి పోవఁగనీక వచ్చి యడ్డముచేరి కెరలి [1]యల్లంతనె తెరువు గట్టుఁ
గట్టి యన్నియు మూలెగట్టిరొప్పకమున్నె కదుపులోఁజొరఁబడి చెదరఁద్రోలుఁ
ద్రోలిగుబ్బున వెనుకొనితోఁకఁగఱచుఁ,గఱచి వెనుద్రొక్కి పెడతలగంటిసేయుఁ
జేసియిటు లేకలంబులఁజిక్కువఱచు,శబరులారారయనఁగొన్నిజాగిలములు.

గీ. దట్టికొంగు మెడకుఁ జుట్టి మెల్లన పొద,చాఁటుబడిని తెచ్చి శబరుఁడొకఁడు
బయలురొప్పువంది పైఁ గాటు మరిగిన,వేఁటకుక్క నంటవిడిచి పోడిచె. 37

క. వడి నొక్కఁ డేకలము వెం,బడిఁ జనుచో నెనుకఁ గవిసి పైఁ బడినపులిం
బెడమురలి కెరలి తనమొల,పిడియమ్మునఁ గడుపు చించి పెళపెళ నార్చెన్

[2]సీ. జాఠరశిఖశిఖాజాతధూమంబులచాడ్పున నల్లనిచాఱ లెసఁగఁ
గ్రోధద్రుమాగ్రసంరూఢపల్లవముల చెలువున నికటనచెవులు దనర
సకలమృగానీకశాసనోద్ధత వేత్రవల్లికచందాన వాల మమర
నాన్యగహ్వరరసనాహీంద్రవిమలతాచ్ఛటలు నాఁ గఱకుమీసలు వడంక
నావులించుచుఁ గబ్బునకడరునీఁగ,మూఁకఁగమియుచు సెలవులునాకికొనుచు
భూరిభీకరభాంకృతుల్ పొదలఁగొన్ని,పొదలనడుచక్కి బెబ్బులిగదిసె నొకటి.

క. ఆపులి నిజతురగదిదృ,క్షాపరత న్నిగుడ దానిఘనపరుషరుషా
చాపలతం దూపు భుజా,చాపలతం దొడిగి శౌరిసంభవుఁ [4]డడిచెన్. 40

క. శూలమ్మున [3]నొకఁడు సరి,తూలమ్మున ఖడ్గి నేసి కోయని యార్చెన్
వాలమ్మున నొకచమరీ,వాల మ్మొఱఁ జేసి యొకఁడు వడిఁ బొగడొందెన్. 41

గీ. కడిమిఁ గదియుకుక్కఁ బడఁగొట్టి యొకకిటి,మోటువెట్టి రొప్పు నోటినురువు
సెలవులందుఁ బొలిచెఁ దళుకుదంష్ట్రికలకు,సరవి నిడ్డబిరుదుజల్లు లనఁగ. 42

గీ. ఒకఁడు పొదలుతూఱి యుఱికెదుకుం దేటిఁ,గూడనేయ బల్లకోల దనరె
గలిమినుండి కృశతఁగడకేగె నిది యని,యలుకఁదఱుముచంద్రకళ యనంగ.

క. హరినుతుఁ డొకహరిణముపై,హరి నడ్డమునూఁకి యేయ నాశుగ మధిక
త్వరఁ బఱవఁజేసె దానిం,జరమాంగకమై నిజాఖ్య [5]సఫలతఁ బొందెన్. 44

1. చ-యంతంతనె, 2. దీనిఁతోఁగ్రింది 4 పద్యములు ట-లో లేవు. 3. చ-నొకఁడు. 4. ఛ-నే
పెన్. 5. చ-సఫలముగాఁగన్.

[1]గీ. గాలివంక గాలు గని యీరములు చేరి, తారిలాఁగలెల్ల మూరుకొనుచుఁ
గాలు ద్రవ్వియునికిఁగనికొమ్ముటుడుములఁ గఱచితిగిచెఁగొన్ని మొఱనడములు.
గీ. యమునిగదనిడ్డలోహఖడ్గనువిధమునఁ, జేతఁదగుతోఁచిగానికిఁ జెమటఁ ప్రాఁత
యెత్తుగా ముష్టినమరించియొకఁడు వైచెఁ, గట్టెఁబాదసోపి వెలిచె పైగ జైగదల.
గీ. పొట్టిగుట్టులు గుట్టుగా [2]మట్టిమట్టి, గట్టిపట్టులు ముకుగ్నఁ గుట్టికుట్టి
యిట్టునట్టును రెట్టలఁ గొట్టికొట్టి, పట్టెఁ గుందేటి నపుడొక్క దిట్టలగుడు.
గీ. ఇట్లు తాము నిగ్రహించినమెకముల, నెల్లఁ దెచ్చి యెదుట నిడినఁ జూచి
చంద్రభానుఁ డపుడు చాల మెచ్చి పుళింద, వరుల కొసఁగె నుచితవస్తుసమితి.
క. అట్టియెడఁ గఱకు మేనులఁ, బుట్టినబడలికలతోడ బోయలు వేఁటల్
మట్టుపఱిచి యాచెంతల, పొట్టెము లగుపొదలఁ జేరిపొదలెడువేడ్కన్. 49
సీ. కొందఱు మునుమున్న గూలినమెకములఁ గాల్చేనికర్పింపఁ గడఁగి రపుడు
కొందఱు మనుబిల్లఁ గోసి కుప్పలువైచి పాలు దప్పకయుండఁ బంచి రపుడు
కొందఱు బలునెల్లికొయ్య నింగలములు గల్పించి కఱకుట్లు గాల్చి రపుడు
కొందఱు తేఁకుటాకుల దొప్పగమిలోనఁ బస గలనంజుడు లైనవి రపుడు.
విపినతలమున నీరీతి వేఁటకాండ్రు
నమచితోత్సాహములు మించ శౌరిసుతుఁడు
కీవిఁ బురినుండి బోనపుట్టికలురా ని
జా ప్తపరిజనయుతుఁ డయి యారగించె. 50
చ. చలువలు చిందుకందువలఁ జంద్రశిలోపలసాంద్ర[1]వేదికన్
జలజలఁ జాలుగా సెలలు జాఱునొకానొకకోనలోనఁ బా
టలపటుకోరకోదరవిటంకనటత్ప్రవమానకందళుల్
చెలఁగెడునొక్క పూపుఁబొదఁ జేరి సుఖంబున నుండె నయ్యెడన్. 51

—చంద్రభానునికడకు సిద్ధుఁడువచ్చుట.—

సీ. ముడివీడుకుఱుచకెంజడలతో నివ్వొందుకఱపట్టుకుచ్చులిగంతతోడ
వలచేతిజలకమండలువుతోఁ బేరెద నిట్టలం బగుయోగపట్టెతోడఁ
బెఱచేతిబెత్తముమురువుతోఁ గళమునఁ దాల్చినసింగినాదంబుతోడ
[4]మూలికె ల్గలకకపాలతో నందిటఁ గదియు కేదారకంకణముతోడ

1. ఇదియుఁ గ్రిందిపద్యమును క-లో లేవు. 2. చ-ముట్టిముట్టి 3. చ-ట-సీమలన్ 4. క-మాలికల్.

భసితచర్చికతో నిమ్మపంటిచాయ,దొరయునెమ్మేనితోడ సిద్ధుం డొకండు
మిగులవేడుకఁ జెట్టున దిగినయట్టు,వచ్చె గొబ్బున నయ్యదువర్యుకడకు. 52

గీ. వచ్చుటయుఁగాంచి యెదురేగి తెచ్చి యొక్క
సితకరోపలసీమ నాసీనుఁ జేసి
యర్ఘ్యపాద్యాదిసత్క్రియ లాచరించి
యతిలలితవాక్యముల నేమ మరసి పలికె. 53

సీ. తఱిమినారలు నిరంతరతమఃపటలంబు మస్తచంద్రప్రభామర్శనమున
యడఁచినారలుమహోదగ్రరజోరాశి విజ్ఞానధారాభివృష్టికతన
నాఁగినారలు సముద్యద్వాయువలనంబు లీలమైఁ గుండలి మేలుకొలిపి
తొలఁచినారలు తనూమిళితపంకచయంబు లనితరసాధ్యామృతౌఘమహిమ
గణుతికెక్కు తపస్స్ఫూర్తిఁ గాంచినార,లనఘుతరశీలహంసు లీ రగుటఁజేసి
యట్టిమిముబోంట్ల వినుతిసేయంగఁ దరమె,భవునికైనను బద్మసంభవుని కైన.

క. భూచక్రభరణమదకృత,నీచతచేఁ జాల నెఱిగొనినమాదృశులన్
వాచంయమి మీరు కృపం,జూచినఁ గా కేల కలుగు శుభవైభవముల్.

[1]గీ. అనిన మందస్మితము కనుంగొనలఁ దొలఁక,సర్వసర్వంసహాభారసహనదక్ష
బాహుశాలికి నాసత్యభామసుతున,కనియె యతి మత్తకేసరిస్వనము మీఱ.

సీ. వ్రతిమానసాంభోజసతతవికాసశీలనవిచక్షణుఁ డెన్న నినుఁడు గాఁడె
యభ్యుపగతదుత్తమోహంక్రియావిదారణసమర్థుం డెన్న రాజు గాఁడె
జటిలాపదహిగర్వసర్వస్వవిదళనధుర్యుఁ డెన్నఁగ నరేంద్రుండు గాఁడె
శమిరాజనిర్వ్యాజసౌఖ్యవాసవిధాయకుం డెన్న నచలేశ్వరుండు గాఁడె
యఖిలయతిమానసోత్తరాశావలంబ,ముఖ్యుఁ డెంచిన సార్వభౌముండుగాఁడె
కాన మముబోంట్ల నీవును గారవింప,వలయు ననవిని యదువంశవల్లభుండు.

సీ. సంయమిమీకటాక్షమున నెచ్చోటతిసౌమ్యమై రమ్యమై గమ్య మయ్యె
మహాని నీసంస్థానమహిమ నెచ్చోటస్తదైన్యమై మాన్యమై ధన్య మయ్యె
యతి నీపదాబ్జసంగతుల నెచ్చోటు సత్సేవ్యమై దివ్యమై భవ్య మయ్యె
వ్రతి నీమనఃప్రసన్నతల నెచ్చోటు వరేణ్యమై పుణ్యమై గణ్య మయ్యె.

1. ఈ పద్యము మొదలు "జాళువానోణపుఁజేఱంగు" అనువఱకు క-లో లేదు.

జటిలశేఖర నీకృపాసక్తి నెచటు,పాత్రమై చిత్రమై యఘదాత్ర మయ్యె
నట్టినెలవులఁ గలవింత లానతిచ్చి,ననుఁ గృతార్థుని గాఁ జేయు మన నతండు.

ఉ. భూవర సర్వపుణ్యపురము ల్దిలకించుచుఁ గుండినంబునం
గేవలరూఢి నారదుని గెల్చినగద్దఱిఁ దుంబురుం గళా
కోవిదుఁ గాంచి యందు నొకకొన్నిదినంబులు నిల్చి రంగధా
త్రీవిభుఁ గొల్వఁ బోవుచు సుధీజనసేవిత నిన్ను గాంచితిన్. 59

చ. అన హరిసూనుఁ డద్భుతమునంది మునీంద్ర సుధాశనాధినా
థుని నెఱమెచ్చుగాణ యగుతుంబురుఁ డిత్తఱిఁ గుండినంబునం
దని శేము నునికి కేమికత మానతియి మ్మన సావధానత
న్వినుమని పల్కె సంయమి నవీనవచోరచనాచమత్క్రియన్. 60

మ. కలఁ డున్నిద్రజయప్రయాణపటిమాగ్రగ్రాహ్యవాహ్యాళికో
త్కలికాభంగతరంగసంఘపటురింఖాపుంఖసంఘాతని
ర్దళితక్షోణిరజోవ్రజావిలసముద్రస్వర్ధునీవ్యక్తదో
ర్బలసన్నాహుఁడు రుక్మబాహుఁడు కుభృత్పర్జన్యవాహుం డిలన్. 61

క. అతనికి సుతుఁడును సుతయును,వితతయశుఁడు వీరసేనవిభుఁడుఁ గుముదినీ
సతియును గల రాముకొఱుఁడు,శతమఖముఖవినుతనిజభుజాబలుఁ డనఘా.

సీ. పుష్కరప్రౌఢిమ పొలఁతికేలన కాదు బెళుకునెన్నడుమునఁ గలిగియుండు
నబ్జవిభ్రమము తన్వంగిగ్రీవన కాదు కలికినెమ్మొగమునఁ గలిగియుండు
విషధరప్రఖ్యాతి వెలఁదివేణిన కాదు మొలఁతలేయూరునఁ గలిగియుండుఁ
జక్రవిలాసంబు సతిగుబ్బలన కాదు ఘనజఘనంబునఁ గలిగియుండు
నలప్రవాళప్రభావంబు చెలియపాదములన కా దధరంబునఁ గలిగియుండు
ననుచు వినుతింపఁదనరునయ్యధిపుపుత్త్రి,దివ్యవనితావతారైకభవ్య గాన.

క. ఆరాజబింబవదన కు,వారితసంగీతవైభవము నేర్ప సుధాం
ధోరాజు పనిచె వీణా,సారస్యధురంధరాగ్రసరుఁ దుంబురునిన్. 64

గీ. అనిన విని మహాత్మ యారుక్మబాహుభూ,కాంతమణికి నట్టి కన్య యయ్యె
నమరకాంత యిదియనఁగ నద్భుతం బెట్టిఁగింప,వేయుటన్న సంయమిచంద్రుఁ డనియె.
వదరువట్టువహరివాణంబు గలమేటిబండికం డ్లేయూరిపాలిబంట్లు
లిబ్బిరాచూలి నేలినచాన మొదలైనపడఁతుక లేయూరివడువుఁగొన్న

లెడకాఁపురము వానికుడియఁగుందమ్మి తేనియ యేయూరి తేటచెలమ
జేజేలకోరికల్ చేఁపెడినిచ్చయామనిగడ్డి యేయూరిమందపసర
[1]మిచ్చమానిక మేయూరిరచ్చత్రాయి
పెట్టెలుఁగుమ్మాఁకు లేయూరిపెరటిచెట్లు
లట్టిసుర[2]పురి యేలుచునమరపతి మ
హోన్నతైశ్వర్యధుర్యుఁడై యొక్కనాఁడు. 66

చ. సిరులఁ దనర్చుదివ్యసభఁ జేరఁగవచ్చి పరాకు జియ్య యె
చ్చరిక యహో యటంచు సరసధ్వనితో నిరువంకలన్ బరా
బరు లొనరించుచుం బసిఁడిబ్రద్దలవారలు దెల్ప వేలుపుల్
దొర లిరుగేలుఖడ్గములతో మకుటంబుల నుంచి [3]కొల్వఁగన్. 67

గీ. వచ్చి మించులు వెదచల్లునిచ్చమాని
కములగద్దియఁ గూర్చుండి యమరగురుఁడు
కవియుఁ బార్శ్వద్వయంబునఁ గదిసి బహుళ
యస్థితులు దెల్ప నాలించునవసరమున. 68

సీ. సేనాని చిత్రవాజివిహారములఁ జేరి వలమానహేతియై వహ్ని వచ్చెఁ
జండాంశుతనయుఁ డుద్దండవైఖరి డాసె ఘనతమస్స్ఫూర్తి డగ్గఱెఁ బలాశి
వాహినీశ్వరులతో వరుణుండు సనుదెంచె బహుళవాసనలగంధవహుఁడు గదిసెఁ
జెండె మహారాజసేవ్యుఁడై ధనపతి గౌరీశుఁ డేతెంచెఁ గళ దొలంక
వెండియును దక్కనయశేషవిబుధవరులు, నిర్నిమేషప్రభావసందీప్తు లగుచు
సముగుడెంచిరి సకలలోకాధిరాజ్య, రమ్యవిభవాభిరాము సుత్రాముఁ గొలువ.

సీ. బహుళలక్షణానురూపప్రభావంబులఁ గనుపట్టుసుకవి వాక్యములచేత
నరిదరకరమహిమాధాయకంబులై తన రెడుగురునిమంత్రములచేత
శాస్త్రాధికరణచర్చాభీతవిమతమై కొఱలునూతనబుధగోష్ఠిచేత
శ్రుతహితవర్ణవిస్ఫురణమాధురిఁ జాల సొగయువిద్యాధరస్తుతులచేత
సుబుసుపోవఁ బురందరుఁ డూర్వశీశ
శిప్రభాహారిణీఘృతాచీతిలోత్త
మాప్రధానాప్సరోగణామణులు గొలువ
నొనరి యొడ్డోలగంబయి యుండునపుడు. 70

---

1 ట-ఇచ్చమానిక. 2. ట-పురమేలుచు 3. క్రొక్కఁగన.

గీ. చారుఁ డొకఁడు వేగ సముఖమ్మునకు వచ్చి,నమ్రుఁ డగుచు నాననమునఁ గేలు
దోయి చేర్చి యొరఁగు డాయంగఁ జని నిక్కి,విన్నవించె నేమొ విబుధపతికి.

క. ఆమాట కులికిపడి యే,మేమీ యని తెలియ నడిగి యించుకవడి నె
మ్మోము మఱివంచి సశంకము,గా మరుదాచార్యు నెమ్మొగముఁ గనుఁగొనియెన్.

క. కనుఁగొనఁ దత్కార్యము తన,మనమున నూహించి దివిజమంత్రి సుధాంధో
వనితామణు లుండఁగ నీ,యనుతాపముఁ జెందనేల యమరాధీశా. 73

సీ. బతిమాలఁ జేయరే ప్రతిసృష్టి గల్పించి యడరు విశ్వామిత్రు నంతవానిఁ
బనిబందఁ జేయరే పరమేష్ఠి నిష్ఠచే సతకరించిన కణ్వు నంతవానిఁ
బాలుమాలింపరే పంచేంద్రియోద్వృత్తి నడఁచిన శాండిల్యు నంతవానిఁ
గకుర్తిపఱుపరే గాఢతపోరూఢుఁ డగు మందకర్ణు నంతవాని
నితఁ డనఁగ నెంత యెంతటి యతులకైన
వేరువిత్తులు గారె యీ విపులనయన
లీ వెలందులలో నొక్క యిగురుఁబోణి
ననుపు మసమాస్త్రితోఁ గూర్చి యనిమిషేంద్ర. 74

చ. మఱచితె నీవు తొల్లి పురమర్దను చిచ్చుఱకంటి వెచ్చఁ బెం
పఱినమరుం దదీయకరుణామృతనూతనవర్షధారఁ గ్ర
మ్మఱ మొలపించి మామకసమంచితమంత్రబలాప్తి సాంగుఁడై
పరఁగఁగఁ జేసి మానిజనవంచన కుంచుట యెల్ల వాసవా. 75

క. అనుగురుని వాక్యములు విని,యనిమిషపతి వనుప వేత్రహస్తుఁ డొకఁడు వే
చని యఖిలంబును దెలుఁపఁగ,వనధిసూతాతనయుఁ దధికవైఖరితోడన్.

సీ. వలెవాటు వైచిన వలిపెదుప్పటి పసపంటి బంగరుఁ బ్రాఁత నతకరింప
నొరగుఁ జంద్రికయొంటి పొరగుడ్డ కెంబట్టు చెంగులుకిన లయశ్రీల నేలఁ
జేరెద నందంద నూరుఘుర్మకణాలి హారమౌక్తికముల నసదు సేయఁ
దనువున రవసంది దండయొత్తులతఱుల్ కస్తూరి రేకులఁ బ్రస్తరింప
జాళువా గోణపుఁ జెఱంగు నేలఁ జీరఁ,దలిరుసమ్మాళిగెలు మెట్టి లలన యొర్తు
చేరి కైదండ యీంద్రిదఁ దేరు కన్నుఁ,గవ నలరు బంతి యొత్తుచుఁ గంతుఁ డంత.

గీ. చావడికి వచ్చి యొసపరి శీవి మెఱయఁ,గొలువుసింగారమై వెంటఁ గొలిచి చైత్ర
కాబ్జమందానిలప్రముఖాప్తు లరుగు దేరఁ [1]జను దేరు లక్ష్మీకుమారుఁ జూచి.

1 క-దను జేరు.

ఉ. కట్టిక వారు సారె సముఖా యన వామపదంబు కెంపురా
మట్టిక నిల్పి గద్దెపయి [1]మార్పడ వేఱొకజాను పూఁది యా
పట్టపువేల్పు గొంతమురిపంబున నించుక లేచి కంతుఁ జే
పట్టిటు రమ్మటంచుఁ దనపార్శ్వమున న్వసియింపఁ జేయుచున్. 79

చ. పరమకుతూహలం బడరఁ బల్కు సుఖస్థితి నీదిశాంతపా
లురు నితరామరుల్ కడుపలోపలిచల్ల దొలంకకుండ ని
ర్భరులయి దండి దాడి యనుపల్కు లెఱుంగక నీడపట్టులన్
దొర లయి యుండు రెల్ల హరిదోర్బలశక్తిన కాదె మన్మథా. 80

చ. అతనికిఁ బట్టి పీవగుట నాపద లీసురరాజ్యవైభవ
స్థితి కితరంబు లేమి చును దెంచిన నన్నియు మాన్ప విక్రమా
ప్రతిహత నీకునుం బడినభారము గావున రూపవిభ్రమాం
చితసురచంచలాక్షులు భజింపఁగ నేగి కవేరజాతటిన్. 81

మ. వ్రతసంపత్తిఁ దపంబు సల్పెడు భరద్వాజాఖ్యమౌని న్భవ
చ్ఛితభల్లంబులపాలు సేసి లలనాశృంగారలీలాకళా
న్వితుఁ గావించి మదీయచిత్తజనితోద్వేగంబు మాయింపు మో
యతులప్రాభవ దేవకార్యఘటనాయత్తప్రయత్నంబునన్. 82

[2]క. విను మిఁక నేమనినఁ బ్రియం, బొనరించుట దోఁచు శక్తియుక్తుల నీయో
పినరీతిం బాటులుపడి, యనిమిష రాజ్యంబు నిలుపుమయ్య మనోజా. 83

గీ. అనుచు ననునయించి యగభేది రంభాది, దివిజవనజముఖులదిక్కు చూచి
వనితలార యిందు మునినాథువలపింపఁ, బడఁతి యొకతెయేఁగుపడుఁడటన్న.

క. వారలలో నతిలలితా, కారద్యుతిసాంద్రచంద్రకళ యనుసతి జం
భారాతియెదుట నిలిచి[3]యు, దార స్మితమాధురీసుధారస మెసఁగన్. 85

చ. పలుకుల కేమి దేవ బలభంజన నీకృపపెంపున న్మహో
జ్జ్వలగతిఁ [4]జేరఁబోయి యలసన్నుతిశాలి మహర్షిధూర్జటిన్
సలలితనిష్కళంకరుచిసంపదఁ గైకొని ముజ్జగంబు "లీ
యలికులవేణి చంద్రకళ యహా" యని మెచ్చ ఘటింతుఁ బంతముల్. 86

1. చ-మార్కొన జానువునూఁది యంతనా. 2. ట-లోనిది లేదు. 3. ట-దారస్థితి మధురమధుసుధారసమెసఁగన్. 4. చ-మమ్ముఁ బ్రోవనలసన్నతి.

గీ. సభ సహంకారములు పలుఁ(?)జనదు కాక, విబుధవర్యభరద్వాజవిభ్రమంబుఁ
గోరి యిప్పుడె విటపాళిఁ గూర్పకున్న, నమువిలాసిని యనుచు నెన్నంగవలదు.

సీ. చవిచూచునేకదా సావిఁ గెంజిగురులు నాలేఁదొగరుమోవిఁ గ్రోలఁడెట్లు
నరవి నుండునెకదా సైకతస్థలముల[1]నానితంబము డాయ మాను నెట్లు
తానమాడునెకదా తడయ కెప్పుడు నీట నాకమ్మఁజెమటల నానఁ డెట్లు
కలసియుండునెకదా వలపుఁబూఁదీవెల మత్తనూసంగతి మరగఁడెట్లు
ముట్టునేకద మెట్టతమ్ములు మదీయ, చరణసంవాహనము సేయమరగఁడెట్లు
పలుపలుకు లాడనేల మత్ప్రౌఢి నేఁడు, చిత్తగింపు మటన్న శచీవరుండు.

గీ. మలినజలజాతమేని నీలలితకరస, మృద్ధి నలరదె గడునుతాలేని నిన్నుఁ
గాంచినఁ గరంగవే చంద్రకళ ధరిత్రి, వ్రతుల వలపించు టెంతభారంబు నీకు.

క. అని యనిమిషపతి తను దయఁ, గని తనచేఁ బసిఁడితట్టఁ గప్పురబాగా
లునుదొడవులొసఁగి యాసతిఁ,[2]బనిచినఁ దతార్యభారపరుఁడై మరుఁడున్.

ఉ. గ్రక్కున లేచి గద్దియ డిగన్ దివిజేంద్రుఁడు త్రోన డిగ్గి పే
రక్కున జేర్చి నాలుగయిదజ్జలు వెంటనె యేగుదెంచి నీ
వొక్కఁడ వుండ మేము సుఖముందుదు మెప్పుడు నేఁడు ప్రోవుమీ
దిక్కయి పంచబాణ యని దీవన లిచ్చిన సంతసంబునన్. 91

గీ. అమరనాథునివీడ్కొని యాలతాంగి, మొదలుగాఁగల తెఱగంటిముదితలుదిత
ధృతులయి భజింపఁబచ్చని తేజినెక్కి, వెడలెఁగలకంఠకంఠకాహళులు మొరయ

సీ. నిగనిగ మను గొప్పనిడుదయొంటులచాయ చెక్కుటద్దముల పైఁ జీరువాఱఁ
జెమటచేఁ గరఁగి పూసినకదంబముచాయ యరచట్టలో నుండి పరిమళింపఁ
బలుకుఁగప్రపుఁదావి వలుచుపీడెము కెంపు తేనెకెమ్మోవి పై నీనె చూపఁ
బరిజనంబులు వీచుసురటి తెమ్మెరల బంగరువ్రాఁతకుళ్ళాయి కళలు గదలఁ
జడిచెమట జిల్గుపావడఁ దుడిచికొనుచుఁ, గిరుదువాళినె పోనిచ్చు గెరలనీక
సంతరించుచుతనవాజినము తెఱింగి, యెక్కియాడుచుఁజనియెనాచక్కనయ్య.

మ. విరిసెం బువ్వులు తేఁటిజోఁటిగమి యుబ్బిల్లార నందంద గా
డ్పరసెం దావులు చిల్వచెల్వ పదువ ట్రాడంగ లేవెన్నలల్

1. క-మన్నితంబము. 2. చ-బనిచెకొదతాక్కు.

గురిసెం గోరికతోఁ జకోరమహిళల్ గ్రుక్కిళ్లు మ్రింగన్ ధను
ర్ధరుఁడై పంచశరుండు భూతలముఁ జేరన్ దిక్కులం దోఁకటన్. 94

చ. తొలఁకులఁ దేలి పుష్పములఁ దూలి మరందముఁ గ్రోలి కన్నెతీ
వలవయి సోలి క్రొన్ననల వ్రాలి హిమంబుల నేలి వాసనల్
గలయఁగఁ జేయఁ జాలి చలిగాలి తగ న్హరిచూలిమీఁదటం
బొలసె మరుద్రథానికటభూరుహకేళిఁ జలాళిపాళినై. 95

ఉ. క్రేవఁ గవేరకన్య లహరీవిహరద్బకసారసారసా
రావవిశేషమాన్య నళిరాజరథాంగకరాజరాజిరా
జీవకుటీరధన్యఁ బరిశీలితవారిభరాజరాజిరా
జీవకిశోరసైన్యఁ గని చిత్తజుఁ బల్కు వసంతుఁ డయ్యెడన్. 96

—* కావేరీవర్ణనము. *—

మ. సుడిరోదమ్ములఁ దమ్మిపూఁబొదలు నాచున్బగ్గము ల్పూంచి న
ల్గడ సారంగపుదీము లుంచి దురితౌఘప్రౌఢ సారంగముల్
పడఁ దోడ్తోఁ దెరలెత్తి మ్రోయఁ దొణఁగెం బైపై శరప్రౌఢి చొ
ప్పడ నీసహ్యధరాధరప్రభవశుంభద్వాహినిం గంటివే. 97

చ. ఘనలహరీనినాదములు గర్జితము ల్పవి భీతిఁబొంది పైఁ
జనుకలహంసమండలముజాడ గనుంగొను మంగజాత యీ
యనుపమపుణ్యసింధుమణి యచ్ఛజలంబుల మున్గి ధన్యు లా
మనుజులఘోరపాతకసమాజము వెల్వడురీతిఁ దెల్పెడున్. 98

మ. తెర సంధించి ప్రఫుల్లహల్లకశిఖాదీపచ్ఛట ల్నించి లోఁ
గర మర్థిన్ జలమానుషీప్రతిమలం గైసేసి యీసింధుసుం
దరి గంగావతరప్రసంగకథానాట్యంబు సూప న్సురల్
సరవిన్ వైచునొసంగులో యనఁగ నంచల్ వ్రాలెడిం జూచితే. 99

సీ. కవులకు జీవనక్రమమొసంగినయట్టియీసరస్వతి నుతియింపఁదరమె
పరరాజహంసాళి భంగంబు నొందించునీవాహినీలీల లెన్నఁదరమె
యనిమిషప్రతతికి నమృతంబు లొనఁగూర్చు నీసింధుమహిమనూహింపఁదరమె
కాదంబపితతి నుత్కలికలఁ దేలించు నీప్రౌఢినిమహత్త్వ మెన్నఁదరమె

నూనసాయకతా మెంత సుదులఁబడిన,సాటిసేయంగఁ దగునెయసహ్యగోత్ర
జాత తానన్యనదుల నీసహ్యగోత్ర, జాతయనంతభువన విఖ్యాత కరయ.

గీ. తను విగాహించిహతులైనజనులకొసఁగ,శంఖచక్రశతంబులీసహ్యతనయ
సంతరించినగతిఁ బొల్చె సరసశరక,నుంగొను వినిర్మలాంబరభాఁగతతుల.101

చ. కలమవనాళి పండి యొరఁగంబడి యెన్నుల నీరెడల్చుటల్
గలయఁగ వంకలైన మడికట్టల బీటలసందు దూఱఁగాఁ
జెలువు వహించె నెల్లెడలఁ జిత్రము పూవిలుకాఁడ వ్రేళ్లనుం
గొలుచుగఁ బండినట్లు కనుఁగొంటివె యీతటినీతటంబులన్. 102

శా. సారె న్నారికెడంపుబొండలము లిక్షాఁ ద్రెళ్లి తో ప్రీలుటన్
నీ శ్రైత్రె తొరఁగ న్స్వపర్ణపటలీ నిర్యన్నవస్త్రాలము
క్త్రారాజి న్నవబుద్బుదాళి నిలిపెం గాంతారకాంతారకాం
తారంబు ల్త్రిలకింపు మయ్యె రతికాంతా రమ్యదేశంబులన్. 103

మ. ఫలభారావతనారికేళ వనరంభాపూగభూజావళీ
కలమారామచయంబుచే సతతరంగత్తుంగభంగాంబుని
ర్మలవాతంబులచేఁ దటస్థలకుఁ బ్రేమన్భుక్తియు న్ముక్తియుం
గలుగంజేసి తనర్చునీతటిని వర్ణింపఁగా శక్యమే. 104

సీ. సరసరాజీవాజిచలరాజిరాజినినాదభేదములు సంమోద మొసఁగ
సమసమాలీనాళినుమధూళిపాళికారామసీమములు సంభ్రమముఁ గూర్ప
దరవరాళీకేళివరబాలికాళీవిహారతీరములు నెయ్యమున ముంపఁ
దటతటాకానీకపటుసైకతాకరమంజుమంజరులు సమ్మదము దన్ప
సతతతతభంగపంగసంచారివారి, కరటిరటితాబ్దశబ్దసంఘాతభీత
సకలకలహంససంసత్ప్రచారసార, యమితమితవాతపోతంబు లందగింప. 105

క. శ్రీరంగభర్త యీనది, తీరంబున నున్నవాఁ డదె తదీయశుభా
గారంబుఁ జూడు మణిరుచి, పూరంబుల నకృతచిత్రములు గలదానిన్. 106

—* శ్రీరంగపురవర్ణనము. *—

సీ. ప్రాతరాశుగమిళత్ప్రబలగోపురగవాక్షధ్వను లనల్పశంఖస్వనములు
రవిరథ్యఖురహతప్రాసాదనాదముల్ మధ్యాహ్నఘంటాసమక్వణములు

హర్మ్యతటీకులాయావిశత్కలరవపతత్త్రార్భటులు సాంధ్యపటహారుతులుఁ
జంద్రద్రుతాబ్జాశ్మసౌధాంబునినదంబు లార్ధరాత్రికతమ్మత్తారవములుఁ
గలసి శ్రీరంగధామమమంగళమహోత్సవాచరణవైభవంబుల నతిశయిల్లఁ
బౌరసంఘాతమతిలోకభావనాస్పమంచితాశ్చర్యగరిమ నాలించు నిచట. 107

లయగ్రాహి.
కాంచితివె పైబిరుదుపించెము లనం గబరు లించుకచలింపవసనాంచలపతాకల్
మించమణిఘంటలురహించఁగటిచక్రములునంచలనమానఁగనుమించుటలుగుల్ది
పించఁగుచఖేటకములుంచిబొమసింగిణులునించిజయమీఁవుగననంచలరథంబుల్
పంచెమునుమున్నసురసంచయమునన్నెఱసిరంచనడునిందునతులించువిలుకాఁడా.

శా. వీరల్ తైర్థికవైష్ణవుల్ గనుము పూవిల్కాఁడ సద్భక్తిఁ గా
వేరిం దాన మొనర్చి రంగవిభు సేవింపం దమిం గాంచి యు
న్నా రున్మత్తకయుక్కరాబ్జు లయి "భో నాగేంద్రశాయి న్నమ
స్తే రంగేశ" యటంచు దేహళుల నెంతే నిక్కి వీక్షించుచున్. 109

[1]ఉ. ముప్పిరి గొన్న వేడుకఁ దమిం జనము ల్గన మోక్షచింత లోఁ
దప్పక చేతికందుచిటితాళపుమ్రోఁతలఁ బాయ కెప్పుడుం
జప్పటులన్ బుధోత్తములు సందడి సేయుచు మూఁక గూడ రం
గప్పను బాడుచుం జనుమహాత్ములఁ జూడుము సూనసాయకా. 110

చ. మడవ ల్మార్చుచుఁ దీర్చుచు న్లతలకుం బాదు ల్దగంజేసి యం
డెడ లౌ చోటుల నంట్లు నిల్పుచును నీరెత్తించుచుం గ్రొవ్విరుల్
దొడిమ ల్విచ్చి సరాలు గట్టుచును నెందుం దారలై పాటులం
బడుధన్యాత్ములఁ గంటివే మదన యీమాల్యార్పనాధీశులన్. 111

[2]శా. వీణావేణుమృదంగనాదముల కువ్విళ్లూరుచు న్మండప
స్థానుల్ ప్రాఁకియు మెట్టు లెక్కియును నచ్చోఁ గేళిక ల్సల్పున
య్యేణీనేత్రలఁ జుట్టువారుకొని కంటే కాంచుచున్నారు గ్రా
మీణుల్ నిశ్చలలోచనాబ్జులయి లక్ష్మీగర్భముక్తామణీ. 112

[3]మ. మునుముందాన మొనర్చి పుండ్రములు శ్రీముద్రాంకము లూని నూ
ననికుంజావృతసైకతస్థలుల గంటల్ మ్రోయఁగాఁ గేశవా

---

1. ఇదియు దీని క్రిందిపద్యమును క-లో లేవు. 2. ఇది ట-లో లేదు. 3. ఇదియు దీనిక్రింది రెండు పద్యములును క-లో లేవు.

ర్పనముల్ చల్పి స్వపార్శ్వవర్తులకుఁ దీర్థం బిచ్చి సేవార్థమై
చనువారిం గనుఁగొంటివే మదన సాక్షాద్వ్యాససమానశీలురన్. 113

ఉ. త్రోవనె దృష్టి నిల్పి తడిదోవతి మూఁపునఁ దాల్చి స్తోత్రపా
ఠావళితాస్యులై శయచయంబులఁ జెంబులఁ బూని యేగునీ
కేవలపుణ్యమూర్తుల నకించనవృత్తుల రంగనాథస
ద్మావరణప్రదక్షిణపరాయణులం గనుఁగొంటె మన్మథా. 114

సీ. అగ్రహారముల మాన్యక్షేత్రములఁ బండుగరిసెలకొలు చరకాండ్రు నింప
సతతంబుఁ బైరుపచ్చలుఁ దోఁటదొడ్డులుఁ గావలు లరసి రక్షణ మొనర్పఁ
గీలార్లు పెరుఁగునుం బాలు మందలనుండి వడి తేపుమాపుఁ గావడులఁ దేరఁ
బై వెచ్చమునకుఁ దప్పక రూకపాతికల్ ప్రియశిష్యతతి సమర్పించి మెసఁగ
నతిథిసంతర్పణంబె నిత్యవ్రతంబు,గాఁగ వ్యాఖ్యానమునఁ బ్రొద్దుఁ గడపి గేహ
దేవతార్చన మఱవక భావశుద్ధిఁ,దనరునచటిగృహస్థులఁ గను మనంగ.115

సీ. అక్కున వనమాలికాగతభృంగమో శ్రీవత్సమో విభజింపరాదు
జఘనసీమ సువర్ణశాటీద్యుతియొ నాభినలినపరాగమో తెలియరాదు
పదమున దేవతాపగవీచియో నఖరేందుమరీచియో యెఱుఁగరాదు
తనువున నర్చనాదత్తసూనంబులో పాఁపమేపారలో యేర్పఱుపరాదు
కాంచితే మనోజ కించిదాకుంచితాంఘ్రి,యుగ మిలారమలొత్తఁగా నొత్తిగిల్లి
కటినొకకరంబు సాఁచియొక్కటి తలాడ,సమరఁ బవళించియున్నరంగప్పనిపుడు.

క. ఈరీతిఁ జెలువు మెఱసిన,శ్రీరంగాధిపునినగరిచెంత మధురసా
సారసపారసమున్నత,సారససారసరుతుల్ దిశాతతిఁ గప్పెన్. 117

—* భరద్వాజాశ్రమవర్ణనము. *—

క. అదె కనుఁగొంటివె మదనా,మదనాగకిశోరవదనమంజులరదనా
రదనాళకమలసదనా,సదనాహతవారికరిణి శశిపుష్కరిణిన్. 118

సీ. దరనమ్రదళసముద్గతనాళసితకంజగణములు పుండరీకంబు లనఁగ
నురుమీనమస్తరంధ్రోత్థితానధారానికాయంబులు ప్రకీర్ణకంబు లనఁగ
రయశాలిమారుతప్రచలత్తరంగజాలము లుత్పతద్బహులహారు లనఁగ
నంబుపూరాంతరబింబితజలకదంబంబు ఘనాఘనౌఘం బనంగ
సమదకవిరాజహంసచక్రములు చేరి, సతతము భజింపఁ దీర్థరాజప్రసిద్ధి
నెఱపు నీచంద్రపుష్కరిణీసరోవరంబు వినుతింప శక్యమే బ్రహ్మకైన. 119

క. నుతింగనుసీసరసియదూ,రతరక్షితిఁ జూచితే భరద్వాజమహా
యుతిభవనం బతిభువనం,బతినవనంబునకుఁ బాత్ర మై కనుపట్టెన్. 120

సీ. కలికాలవిప్రసంగతపలాశశ్రేణిఁ బటుశిలీముఖములపాలు సేసి
నిర్గళన్మధుమదోన్నిద్రపున్నాగాళి ధీరాశుగశ్రేణిఁ దెరలఁ జేసి
నిశితకంటకశరాన్వితమన్మథస్ఫూర్తి నమితమహాజిహ్మగముల నలమి
చటులశాఖాగదాసాంద్రశారికదళంబులఁ బత్రముఖసమాకలనఁ ద్రుంచి
చతురగుణయుక్తధర్మసంసక్తిఁబొదలి,బహుమహోహావసన్నాహభరితమగుచుఁ
గనుముచెలికాఁడ మునితపోవనమొనర్పు,వలసినిలిచినగతిఁదపోవనముదనరె.

చ. అలయజుఁ డాకసంబునకు నాదరు వేమియు లేమిఁ బ్రాపుగా
నిలిపినకప్పగంబములసీటుల నధ్వరధూమము ల్దగు
న్మలినపదుండు మానులసమక్షమునన్ శుచి యాట నాతనిం
బొలయక పాసి పోయెడుతమోగుణపుంజము బోలె నిచ్చలున్. 122

సీ. పుండరీకముల పెంపునఁ బొల్చుసారంగ మూహింపఁగా నిది యోగ్య మనఁగ
నలరుపంచాననైకాప్తినాగశ్రేణి యురసికాంచిన నిది యర్హ మనఁగ
నకులానుబంధసంధానంబుఁ గను చక్రి దర్శింప నిది యుచితం బనంగఁ
బరఁగుఁ గౌశికయుక్తిఁ జిరజీవివర్గంబు తలఁచిచూచిన నిది తగు ననంగ
విషమసాయక యిచ్చటివిబుధవర్య,లలఘుతరశబ్దశక్తి నాత్మార్థగతవి
రోధములుమాన్చిమనుప నారూఢమైత్రి,యావహిల్లుటచిత్రమేయుహారహాంబు.

గీ. ప్రాఁదినీసక్తులై కరకాభిరాము,లై యనంతపదాధీనులై నితాంత
వారితాహంకృతులునై నవారలిచటి,మునులు దఃపోసిచూచినఘనులుగారె.

చ. కళికలు చాలఁ జాలుకొనఁగాఁ దగుపాళిలఁ జాలుకీలకాం
చలములు నిండ ముత్తియపుజల్లుల మొల్లమిసూపఁ బూగముల్
చెలఁగెడుఁ గంటె శంబరవిజేతృకశాసనసుస్థితాత్ము లై
యల రెడుమానిరాజులమహాతపవారణరాజులో యనన్. 125

సీ. శ్యామలు సౌరభ్యశాలిమధూళిచేఁ దైర్థికావళికిఁ బాద్యము లొసంగఁ
గొమ్మలు పాకానుగుణఫలప్రతతిచే నభ్యాగతులకు నాహార మిడఁగ
లతకూన లనిలలోలప్రవాళములచే వైదేశికులకు వీవనలు విసర
మహిళలు పసుపకోమలదళశ్రేణిచేఁ బాంథసంతతికిఁ దల్పములమర్ప

ఘనరసాశయపద్మినుల్ కలితభృంగ, ఘోషభాషల నతిథులకుశల మడుగ
నంగసంభవనిర్భరు లగుచు నిచటఁ, దపము సలిపెడుతాపసోత్తములఁ గంటె.

సీ. అజిరతోరణములకై యుంచితినిజుమీ యతివ నీవీచిగుళ్లలమఁ బోకు
మగ్రవేద్యర్చనకై యుంచితినిజుమీ యబల నీ వీమొగ్గ లంటఁ బోకు
మజ్జనాభసపర్యకై యుంచితినిజుమీ కొమ్మ నీ వీవిరు లోయఁ బోకు
మతిథిసంతర్పణకై యుంచితినిజుమీ తరుణి నీ వీపండ్లు దడవఁ బోకు
మనుచు నొండొరుఁ బలుకుచు నలసగతులఁ
గౌను లసియాడఁ గుచములు గదలఁ గురులు
చెదరఁ బనఁటులు మూఁపునఁ జేర్చి లతల
కర్థి నీరార్చుమౌనికన్యకలఁ గంటె. 127

వ. మఱియు నీవనంబు నీ వనంబురోవర్ధితశంబరం బైశంబరప్రవాహంబులీల వి
హారమాణహంసం బై హంసబింబంబులాగున వశీకృతగోప్రచారం బై గోప్ర
చారంబుం బోలె నవలంబితవృషం బై వృషపట్టనంబుకై వడిఁ బూర్ణసుమనో
జాతి యై సుమనోజాతిచందంబునఁ బవిత్రితగోత్రం బై గోత్రధరుకారుణ్యం
బుశేవ దేవదత్తామృతం బై యమృతాకరంబుతీరున ననంతసముద్భూతో
త్కలికం బై యుత్కలికలు సుమధూళిపరంపరలఁ గురియ సుమధూళిపరం
పరలు కదళికల నెరయఁ గదళికలు విమలస్థలసారసవనంబుల మొరయ విమ
లస్థలసారసవనంబులు శిఖికలాపంబుల మురియ శిఖికలాపంబులు మరున్ని
కరంబుల నొరయ మరున్నికరంబులు పున్నాగవర్గంబులఁ బొరయఁ బున్నా
గవర్గంబులు కుసుమభారంబుల విరియ సిరి యెనంగెఁ గనుంగొను మనుంగుఁ
జెలీ! యన ననవిలుకాఁడు తత్తపోవనంబు సొత్తెంచి. 128

—* మదనసైన్యము భరద్వాజునిగదియుట. *—

సీ. సహకారసహకారసాంద్రలతావృతాభోగయాగగృహాళి పొసఁగుచోటఁ
గరకాంతకరకాంతరసార్ద్రభూమిభూమానిమానితతరు ల్మలయుచోట
ఘనసారఘనసారకలితానిలాకులాళిందకుందరసంబు చిందుచోట
వనజాతవనజాతవలితాపగానుగానేకకోకధ్వను ల్మెరయుచోటఁ
గేళికాశాలికాయితోత్తాలసాల, పాలికాశాలికాసారపద్మసద్మ
ఘూలికామాలికామదోత్తుంగభృంగ, బాలికాడోలికారతు ల్పరఁగుచోట.

గీ. తొగరువన్నె గుజ్జుచిగురుమామిడినీడఁ, జేరి కేలఁ బూలకోరికోల
మెఱయఁద్రిప్పుకొనుచుఁ బెఱ[1]కేలఁదియ్యవి,ల్లూఁతగాఁగనిలిచియుండుటయును.

సీ. నిడుచాలు వెనుచాయ నడకనిద్దపుఁదేఁటిగమి వీరజడలతో గంధవహుఁడు
చెలువంపు మైకప్పుజిగిసురమా వింతవగజగబిరుదుతో మృగధరుండుఁ
జొకరింపుఁదుదితెక్కసోఁకుపుప్పొడి రేకపసపుఁబావడలతోఁ బత్తి[2]కులముఁ
దొగరువన్నియమావిచిగురుమొత్తంబుగ్రొంబగలుపంజులతోడమాధవుండుఁ
ప్రకటగతి వచ్చి యహమహమికల మాక
మాక యుత్తరు వనుచు సంభ్రమ మొనర్ప
వారిఁ గరుణార్ద్రదృష్టిచే గారవించి
మునివరుని మీఁద సెలవిచ్చి పనుపుటయును. 131

ఉ. చొక్కపుఁబువ్వుఁజొంపములసొంపున మ్రాఁకులు విఱ్ఱవీఁగె నల్
దిక్కుల సావితావి నెలదేఁటులపాటల నీటుసూపెఁ బ
ల్పక్కుల కాకలీకలకలధ్వని మీఱెఁ జకోరికోరికల్
నెక్కొనఁ బండువెన్నెలలు నిండె యథోచితవృత్తి నయ్యెడన్. 132

క. కనుఁగవ మోడ్చి నిదిధ్యా, సనతత్పరుఁ డగుచు మస్తచంద్రసుధానే
చనమునఁదనుఁదానెఱుఁగని,మునిఁ గనుఁగొని యేముదాముముందనికడఁకన్.

సీ. ఉడురాజు నిజనిశితోత్తాలకిరణసంఘము పేరిబలుచివ్వఁగడలఁజిమ్మ
మధుఁడు శాఖాన్యోన్యమర్శననిష్పతజ్జాలకావళిపేరి ఱాలఱువ్వ
పవనుండు పేటెంబువాటి గంధాయాత భృంగనిధ్వానంబుపేరఁ బిలిచి
శుకపికాదులు గరుత్ప్రకటధ్వనులపేర వివిధవాద్యంబుల రవళిఁజూపి
కేశవపదాబ్జచింతారసాశయాంత, రాళగతమానిహృదయశుండాల మవశ
మగుటనెఱిఁ దార్పఁగాలేక హత్తియిట్టు,లమితనిజశక్తిమీఱఁబోరాడునపుడు.

సీ. తమ్ముఁబైకొనుకన్నుఁ దమ్ముల శ్రుతులవతంసాళి రుతిపేరఁ దఱచుదూఱఁ
గరకంజరమకుఁ గంకణము లంతర్మణి స్వనముల పేర నెచ్చరికఁ దెలుప
ఘనతరస్తనభారమున కుల్కి లేఁగౌను మొలనూలిరొదపేర మొఱలుపెట్ట
నడుగుఁదామరలకు హంసకంబులు చిఱుగంటమ్రోఁతలపేర గతులు దెల్ప
నడరు చంద్రకళాభిధానాప్సరోల, లామ లావణ్యవైభవాలంక్రియాభి
రామ యామన్మథునియగ్రసీమ నిల్చి, చిత్తగింపుము నన్నని సెలవుఁ బూని.

1. చ-చేత. 2. చ-గములు-ట-బలము.

క. మానికడ కేగె నతఁడును, మానస మానంగ బలసమాగతివలనన్
ధ్యానంబు వదలఁ గాంచెన్, నానాదిక్కులను దక్షిణంబున నదియున్.

గీ. చెలులు సేవింప రత్నకాంచికలు మొఱయ, నల్లనల్లన[1] నతని డాయంగ నేగి
గరువమును నీటు మురిపంబుఁ గలికితనము, నారజంబును మెఱయఁ దదగ్రసరణి.

సీ. తరులకొయ్యన నిక్కి పిరులందు నెపమున బాహామూలద్యుతుల్ బయలువఱచి
ముంజేతిచిలుకకు ముద్దిచ్చు నెపమునఁ దావి కెంజిగురాకుమోవి సూపి
చెమటలార్పు మలంచి చెఱఁగూను నెపమున నిఱిగుబ్బ చనుదోయి మెఱుఁగుఁ గుబ్బి
యలులు మోమునఁ జేరమలఁగెడు నెపమున నునువాలుఁగొప్పుగన్గొనఁగఁ జేసి
కినుక నుడిగంపుఁజెలి నల్గి కను నెపమున
గొనబు నెలవంక బొమల జంకెనలు దెల్పి
యనుఁగుబోటులతోఁ గూడి యామృగాక్షి
సముచితవిలాసముల డాయుసమయమునను. 138

శా. కేలం బంగరుగచ్చుకోల లమరన్ గీర్వాణబాలామణుల్
శ్రీలీలావతిపట్టికట్టికల వారింబోలి తజ్జైత్రవి
ద్యాలాలిత్యము లుగ్గడించి మృదులాలాపంబులం బాడుచుం
గోలాటంబులు వైచి రాయతి తనుం గూర్మిం గటాక్షింపఁగన్. 139

క. మలఁచి వలమూఁపుపైఁ గీల్కొలిపిన పాదంబుమీఁదఁ గోమరగులికుచం
బలఘూన్నాళాంభోరుహ, తలకర్ణికఁ దెగడనొకతె తాండవమాడెన్. 140

[2]గీ. పాంథమృగయుకుఁ జనుమారుపక్షిఁ ద్రిప్ప
భర్మమయదండబర్హాతపత్ర మనఁగ
మెఱుఁగుమెయిదీఁగ వలగొనఁ దుఱుము బొదలఁ
దెఱవయొక్కతె బిఱబిఱఁదిరుపుగట్టె. 141

గీ. తముఁ గలసి యష్టభూతు లింతకును గొనరు
వేల్పు లని తెల్పుగతి బొటవ్రేల నెనయఁ
దర్జనిఁ జెఱంగుఁ లించి తక్కవ్రేళ్లు
మించి నిక్కంగ దేశినటించె నొకతె. 142

1. క-మాని. 2. ఇదియుఁ గ్రిందిగీతమును ట-లో లేవు.

మ. ఉరుభోగోన్నతి మారుతాశనులు సొంపూనన్ శిలాదు ల్గ్రహిం
చరఁగ న్నిర్విటపాప్తి నిశ్చలతరు ల్లాఘానురాగాంకుర
స్ఫురణం బొందంగ హంసరాజిగతిచొప్పు ల్దప్పఁగా నొక్కసుం
దరి గీతంబులు పాడె నాత్మహృదయోత్సాహానుకూలంబుగన్. 143

చ. అరుదుగఁ జంద్రరేఖ యతి నవ్వుడె కన్గొనినట్టు లందియల్
మొరయఁగ మేను సోలఁ గుచము ల్వొదల న్నెఱివేణి జాఱఁగా
సరభసవృత్తి నేగి యొకసంపఁగిక్రొవ్విరి మొగ్గ సిగ్గునం
గరకమలంబు సాఁచి కయికానుక గాఁగ నొసంగి యుత్తటిన్. 144

గీ. ప్రసవబాణుని నీయింటి బంటుగాఁగ, నిలువఁ జేసెద ననుచు నందియముదీఱ
నానయిడి చాల నమ్మింపఁబూనినట్టు, లమ్మునీంద్రునిపాదంబులంటి మ్రొక్కె.

ఉ. మందసమీరలోలలతమాడ్కి నొకింత వడంకు నూనుచున్
ముందఱ కేగి యాజటిలముఖ్యుని డాయఁగఁ గొంకి డెందమున్
డిందుపడంగఁ జేయుచు వడిం బురికొల్పఁగ బుజ్జగించుచు న్నా
టిం దరళస్ఫురత్కుచతటీఘటితాంజలి యై నయంబునన్. 146

సీ. తొడుకుబాబారాతుజడదాల్పువాడనిపూ వేలతాంగులపుట్టినిల్లు
జేజేలకఱవు మాన్చినవదాన్యనిగన్నవనధి యే లేమలజననసీమ
మున్నీటనిల్లటంబువసించు దొరయూరుకాండ మేకాంతలఁగన్నకడుపు
వెన్నుపొక్కిటితమ్మినున్న వేలుపుమానసం బే వెలందులజన్మభూమి
సలువతలకొరగల మేటినెలవుమొదలు, [1]గాఁగలపదంబులేనీలకచలయునుకు
లట్టియచ్చరకులమునఁ బుట్టినట్టి, దాన ననుఁ జంద్రకళయండ్రు మౌనివర్య.

సీ. కమనీయతరగానగాంధర్వలాస్యతాండవకలారూఢిఁ బ్రౌఢ నగుదాన
సకలసౌఖ్యముల కాస్పదమైన దివినేలు బలభేదినవిధంబు కొలువుచెలువు
చిత్రరేఖా ఘృతాచీ ధాన్యమాలినీ రంభాదిసతులు నాప్రాణసఖులు
శ్రీరంగనాయకు సేవింప నిటకు నిచ్చలు రాకపోకలు సలుపుచుందు
నిన్ను సేవింపవచ్చితి నేఁడు దివ్య
మౌనివర తావకాలోకమహిమవలన
సలఘుసాత్త్వికభావంబు గలిగె నాకుఁ
దలఁపెఱిఁగి నన్నుఁ గరుణింపవలయు ననుడు. 148

---
1. చ-గాఁగనచలంబు.

క. కదలక మెదలక పైపైఁ, బొదలెడు గాంభీర్యధైర్యములతో యతి య
మ్మదవతిఁ దదనుచరుల న,య్యదనం గైకొనక యచలుఁడై యుండుటయున్.

సీ. చవిమెఱుంగవుగాక యపుదలచంద్రామృతంబు తొయ్యలియధరంబుసరియె
విన నెఱుంగవుగాక విశదనాదానుభావంబు పైఁదలిమణితంబుసరియె
తగ వెఱుంగవుగాక యగణితాసనబంధము లింతిసురతబంధములసరియె
తలఁ పెఱుంగవుగాక దహరోద్గతారవిందమ్ము భామినివదనమ్ముసరియె
కానఁ దనుయోగమునకు సమాన మగునె
కానఁ దనుయోగమునఁ జెందఁగలసుఖంబు
మదనుమత మింత తలపోసి మాని యింక
మదనుమత మాత్మ వదలక మనఁగదయ్య. 150

ఉ. తేరకుఁ దేరఁగా భవదదృష్టవశంబున నేఁడు చెంతకుం
జేరిన మమ్ము గారవముసేయ నెఱుంగవుగాక యాత్మలో
నారసిచూడు మేమిఫల మందుట కుంకువలై తనర్చునో
ధారిణిఁ జేయుజన్నములు తాపసవృత్తులు వీరకృత్యముల్. 151

సీ. ఏడాకులనఁటుల నెనయుకప్రము గల్గ బూది నెమ్మెయినిండఁ బూయ నేల
వైణవమౌక్తికవ్రాతమ్ము గలుగంగఁ బటికంపుఁబేరుఁ జేపట్టనేల
పూచినగురివెందపొదరుటిండ్లు గల్గఁ గాఱాకుగుడిసెల దూఱనేల
మృగనాభికాగళన్మృగనాభి కలుగంగ బిల్లవేలిమిబొట్టు వెట్టనేల
[1]జడనుబూని కటా సదసద్వివేక,చాతురి మనోజ్ఞమునఁ బూనవైతిగాక
తెలియనేర్చిన నీకానఁ గలిగినవియె,యరసిసుఖియింపఁగారాదె సరసులకును.

మ. అనుధావద్వరహంసమండలము మాయానంబు దాస్యావలం
బనసోత్కంఠవనప్రియప్రకరము ల్మాపాట లింతేల మా
యనుఁగుంబల్కనుభావమాణశుక మాహాయిట్టిమాబోంట్లకా
తనిరీత్రారుచిధార కబ్రమె భరద్వాజా నినుం బైకొనన్. 153

క. కిలికించితలీలాగతిఁ, దిలకింపవు మృదుమదీయదేహాసక్తిం
బులకింపవు లేనగవులఁ, జిలికింప వి దేమి బ్రాఁతఁ జేసిరె నిన్నున్. 154

క. అని చంద్రరేఖ యాగతి,మునిపతిఁ గొనర న్వసంతముఖ్యులు గడిమిన్
మొనసి తమతమకతమకం,బునఁ గదియుచు మరున కిదియెపో నం దనినన్.

1. చ-ట-జడత

ఉ. కాయజుఁ డల్లిపూబొమిడికం బిడి గేదఁగిరేకుబాఁకుదా
రా యమరించి కల్వలజిరావయి లేఁజిగురాకుచొక్కపుం
జాయల జాళువాకమురు చాల బిగించి ద్విజాళి మ్రోల జే
జే యన మందగంధవహశీతకరాదులు సందడింపఁగన్. 156

ఉ. తెక్కల తేజి నెక్కి నన తేకుమిటారపువంకి సూటిగాఁ
జెక్కి బళీ యనం దరటుసేసి ఘడాఘడి రెండువీథులం
జకరుఁగ నూఁకినం జెమట జాఱ నొకించుక వన్నె సోఁకినం
ద్రొక్కినచోట్లు ద్రొక్కనిమరుం గని పల్మఱు మస్తరించుదున్. 157

ఉ. తోడన నూఁకి మల్లెననతూపులఁ గూడఁగ నేసి మర్మముల్
గాఁడఁగ మొల్లపూగొఱికలం జుఱుకంటఁగ నొంచి తమ్మిపై
న్గేడెము చాఁటుచేసి తొవనేజముకొల్దికిఁ గ్రుమ్మి దిక్కుల
ల్లాడఁగ జాజిపూసబళ మంది ఘనధ్వని మీఱ నార్చుచున్. 158

ఉ. పూవిలుకాఁడు కీరహయము న్మని నంటఁగఁ దోలి నిల్పి తాఁ
బావడ లూఁది త్రొక్కి పరిపాటిగ ముందఱ సాఁగి నిక్కి ముం
జేవడిఁ జూఁపి యాఘునునిచిత్తము లక్ష్యము చేసి పై చె గా
త్రావళి నిర్గళన్మధుపరంపర నెత్తురు వోలెఁ గ్రమ్మఁగన్. 159

క. మారుం డంతటఁబోకన,దారుణగతి మించుమావితలిరాకుఁగఠా
చూరిఁ గొని నఱకి పచ్చని,వారువముం డిగ్గి కదియ వచ్చి కడంకన్. 160

క. పేరెంబువాఱి హల్లక,కోరకకుంతంబుఁ గేలఁ గొని భీషణహుం
కారంబు మీఱ నదలిచి,క్రూరత నమ్మానిమది చుఱుకుఁగాఁ బొడువన్.

గీ. అంబరాంచలభాగదృశ్యంబు లగుచుఁ
దనరుతత్కాంతపృథుపయోధరము లపుడు
లలితనవచంచలాలోకములఁ బెనంగి
పొదలి యాహాంసుఘనతమస్స్ఫురణ మడఁప. 162

సీ. అడరి జాఱైనఘర్మాంబుపూరంబుచే వదలఁజాలనిధృతి వదలిపోయె
దట్టంబుగాఁ బర్వనిట్టూర్పుగాడ్పుచే నెడల నేరనిశీల మెగసిపోయెఁ
బెనఁగొని యందంద యెనయుకంపంబుచేఁ జనలేనిమహార్ఘ్యంబు జాఱిపోయె
వడిఁ బట్టు లేక పెల్లుబుపులకాళిచే విడువ నోఁపనిలజ్జ [1]విడిచిపోయె

1 చ.ట-పీటిపోయె.

నకట యంతటిలోనె యొండొకటి మీఱి
తత్తఱము మోహమును దిట్టతనము గాఁగ
నఖిలమానులు వెఱగంద నరుగుదెంచి
ధరణితలనాథ మునిఁ గఱకటి యొనర్చె. 163

క. అతనుశరవర్షధారా, హతి నిట్లు మహాజడాశయం బవిసిన నా
యతి యతులబోధసేతు, ప్రతినవయత్నమున నిల్పి పటువిస్మయుఁడై. 164

మ. తనవిజ్ఞాననిరీక్షణస్ఫురణ నత్యంతంబు నూహించి త
ద్వనితాసన్నిధిదోషరోషభరనృత్యద్భ్రూయుగాభీలుఁడై
ముని[1]కన్దోయి మిడుంగుఱు ల్గురియ సంభూతశ్రమాంభోనిగుం
భనగర్జాయుతహుంక్రియార్భటి జనింపం గంపమానోష్ఠుఁడై. 165

ఉ. త్రాస మొకింత లేక సవిధంబునఁ గారులు పల్కెదేల యో
సోసి మదాంధురాల తలపోసి భవ[2]న్నుతజాతిగర్వరే
ఖాసముదగ్రవైభవవికారము లిప్డు యడంతు నంచుఁ బే
రీసువడి న్శపించె నల యింతి నరాంగన యై జనింపఁగన్. 166

క. ఈకరణి నమ్మహర్షివి, భాకరు నెఱిమినుకుల న్నవబంధురకాంతి
శ్రీకామనీయకవిశో, న్యాకృతి యై చంద్రరేఖ యడలుచుఁజనియెన్. 167

సీ. అరయ ననగ్నికుండాహుతిస్తోమమై బూదిఁ గూడె సుమాస్త్రుపోఁడిమెల్లఁ
జర్చింప నూషరస్థాపితబీజమై ధూళిఁ గూడె సమీరుహాళి యెల్లఁ
జింతింప వఱదఁ గూర్చినచింతపండయి నీటఁగూడె హిమాంశునేర్పు లెల్లఁ
గనుఁగొన నడవినిగాచినవెన్నెలై చెట్లఁగూడె వసంతుచెల్వ మెల్ల
నకట చిత్రాతిపై వాన యగుచుఁజెదరి, పఱచెనలువంకలకుఁబత్తిబలములెల్ల
విశ్వభూనాథ విను పదివేలమంది, మన్మథులకైనవానిదెమల్పవశమె. 168

క. ఆవేళ వాలుఁ బోవం, గావైచి లతాంతశరుఁడు కట్టా మునుము
న్నీవిధ మరయక [3]యిట్టులు, రావచ్చునె మనసుకావరంబుననను చున్. 169

క. వెనువెనుకకుఁ జని యొకపూ, చినసంపెఁగకొమ్మ రెండుచేతుల నవలం
బనముగ నొనరిచి పదముల, నెనయించినదృష్టి మస్త మెత్తక తన్నలోన్.

1. క-కన్దోన. 2. చ-భవత్స్మరజాతి 3. చ-ట-నాపున్.

క. సమదగతినిగిడిచిన వ్యర్థములై శతధాసహస్రధా నానాళీ
కములెల్లన్ జనియెను దళి, తములై చట్రాయి వానితలఁపు కటకటా· 171

సీ. [1]వెలవెలఁ బాఱెడు వేళఁ బెన్గట్టు క్రేవలఁ బట్టికుందెడువాని నమ్మి
వనములపాలయి మునుపున్నదళముల వదలి జాతికిఁ బాయువాని నమ్మి
తనరాకపోకలు గననీక మాయ మై వడఁకుచు వర్తించువాని నమ్మి
కొమ్మలలోఁ డాఁగి కొదికి లావులు డాఁచి వంచినతల లూఁచువాని నమ్మి
కటకటా దేవసభలోనఁ గండక్రొవ్వ
మాటలాడితిఁ గాని యీపాటివారె
యాప్తులనియెంచలేనైతి [2]సపజయంబు
పాల్పడితి నంచుఁ జనియె నాభావభవుఁడు. 172

క. ఆచంద్రరేఖయును దద్వాచంయమిశాప మెనసి వసుధ నవసుధా
రోచి యగురుక్మబాహు, క్ష్మాచక్రేశ్వరునకుం గుమారిక యయ్యెన్. 173

శా. ఆవృత్తాంత మశేషము న్విబుధలోకాధీశుఁ డేతద్వయ
స్యావాక్యంబుల నాలకించి సురకార్యాపన్న కావేలువుం
బూవుంబోణికి ధాత్రి నామరపురీభోగోన్నతు ల్గల్గఁ జే
తోవీథిం గరుణించి పంచె శుభగీతు ల్నేర్పఁగాఁ దుంబురున్. 174

శా. ఆగంధర్వుఁడు వచ్చి నాఁ టగోలె నత్యానందసంయుక్తుఁడై
రాగప్రౌఢిమ మీఱు గీతములు నేర్ప న్వేడ్క నే నమ్మహా
భాగుం గన్గొన నేగి యిప్పు డతఁ డంపన్నృత్యకన్యాతటీ
భాగావాసుని రంగనాయకుని సంప్రార్థింపఁగా నేగెదన్. 175

క. అని పలికి విజయలోలువ, చనముల నాచంద్రభానుచర్య నకలమున్
విని ముని సమ్మదయుతుఁడై, పనివినియెం బిదప సత్యభామానుతుఁడున్.

మ. సకలక్ష్మాతల[3]పుణ్యగణ్యపురవీక్షాదక్షుఁడై నట్టిమా
నికలోత్తంసము వాగ్విలాసములు వింటే నెచ్చెలీ యెందు ని
ట్టికృతార్థుం గనుఁగొంటిమే యితనిసాటిం బల్కనిద్ధాత్రిలో
నొకసిద్ధుండును లేడు పో యనుచు నత్యుత్కంఠితస్వాంతుఁడై. 177

1. ట-వెలవెలఁబాఱుచు వేగఁబెన్గట్టుక్రేవంబడి. 2. చ-ట-నపయశంబు. 3. ట-క్షత
పుణ్యపుర.


క. చెలికాని కేలునం గేల్, నిలిపి కొలిచి వచ్చుజనుల నిలునిలుఁ
బలుమాఱు మానిచర్యలు, పలుకుచు వేత్రాక్కపుప్పుఁబందిలి

శా. గాంభీర్యాంబుధిరాజ రాజధరవాక్ప్రాణేశపత్రిప్రభా
శుంభత్కీర్తిసమాజ మాజనకచక్షుర్వైఖరీవంచితా
హాంభావామరభూజ భూజననికాయస్వాంతభృంగావళీ
సంభావ్యాంఘ్రిపయోజ యోజకవిధానప్రీణితారణ్యకా.

క. అక్షీణయోగశిక్షా, దక్ష జగత్త్రితయసాక్షితాదీక్షిత దు
ర్లక్షచిదక్షుహృదక్షను, దక్షవణక్షుమధురాపద క్షాంతినిధీ,

తరళము. స్వరధిరాజసదనరాజసఖముఖిజనాతిభా
స్వరశిరోజనవసరోజసరసమాజసంతతా
చరితపూజ సవితృతేజ జపితృయాజకచ్ఛటా
సురధరాజ శుచిధరాజశుభసభాజనోన్నతా.

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయ యోగీంద్రచంద్రచరణారవింద వందన
తసరసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్యప్ర
చంద్రభానుచరిత్రంబనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.



శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీదత్తాత్రేయ సదా, మోదితసకలాదితేయ మునిగేయ చిదా
స్వాదాప్రమేయ యనసూ, యాదేవీశుక్తిముక్తికానఘకాయా. 1

వ. అవధరింపు మాసమయంబున. 2

గీ. అచట హితుఁ జూచి హరిసుతుం డనియె మనల
కిచట మ్రొక్కంగఁ జన దేవుఁ డెదురువచ్చె
మునివచనభంగి రెండొకపనియుఁ గాఁగఁ
[1]దెలిపెఁ గుండినమునకుఁ బోవలయు మనకు. 3

క. మనవీరసేనునకుఁ గుం, డినమునఁ దుంబురుఁడు వీణ నేర్పెడునఁట యా
తనియనుజ యొకతె కుముదిని, యనఁ గలదఁట కార్యసిద్ధి యగు మన కచటన్

[2]ఉ. కావునఁ బంచసాయకుఁడు గంజభవాత్మజచేతఁ గానవి
ద్యావిదుఁడై ప్రసిద్ధిఁ గనునంతకు మున్నుగ నేగి గేయలీ
లావిధు లెల్లఁ జాలఁ బదిలంబుగ నేరిచి యెట్టులైన నే
నావనజాక్షిఁ దెచ్చెద సఖా యట క్రీవును సంభ్రమంబునన్. 5

క. నా వెంటనె రమ్మికఁ మన, [illegible] పురంబుఁ జేర నేగి వారికి స
త్యావనితకు నెఱిఁగించినఁ, [3]బోవఁగనీ రిదియ వెడలిపోఁ దఱి యనినన్ 6

చ. అతఁడును నట్లకాక యన నప్పుడ వారసహాయశూరులై
ప్రతిదివసప్రయాణములఁ బట్టనపక్కణదుర్గదుర్గమా
యతతటినీవనీగిరు లనంతము లొక్కటఁ దాఁటి పోయి రు
ద్ధతగతి నంత నిచ్చటఁ దదాప్తచమూనివహంబు లెంతయున్. 7

చ. క్రమమున నెల్లెడ న్వెదకి కానక క్రమ్మఱిపోయి యయ్యదూ
త్తమునకు విన్నవించుటయుఁ దత్ప్రమదాసుతబాంధవాప్తవ
ర్గము లడలొంది భావిశుభకార్యము నారదుచే నెఱింగి హృ
త్ప్రమదముఁ గాంచె నిచ్చట నృపాలకుమారవతంసు లొక్కెడన్. 8

1. చ - దెలిసి. 2. ట-లో లేదు. 3. చ - బోవఁగనీ రిపుడ వెడలిపోవుద మనినన్.

క. కని రలదుర్వాసుతపో, వనము స్సతతోజ్జ్వలత్సువనముం బుణ్యా
వనము న్సంయమిపదపా, వనముఁ జనదుష్టియూనిసహాధ్యానసముఁ. 9

క. కనుఁగొని యానందము నె, మ్మనమునఁ దళుకొత్త ధరణిమండలపతు ల
వ్వనమధ్యము దఱియఁగఁజని, కనుఁగవలకు మోద[1]మొదనొకానొకచోటన్.

ఉ. మార్గాయాసము పో నికుంజపటలీమధ్యంబు సొత్తెంచి యం
తర్గేహంబునయంవపోలె సుఖనిద్రం జెంది రుల్లోలసం
సర్గానర్గళభానుజానిలసదాసంస్పృష్టరంభావనీ
వర్గోత్తాలపలాశవీజనముహుర్వ్యాధూతఘర్మంబుగన్. 11

ఉ. ఆయెడ నాశ్రమైణయుగ మచ్చట నచ్చట లేఁతపచ్చికల్
మేయుచు సారె నొండొకటి మేనులు మూర్కొనుచు న్నయంబునన్
డాయఁగ వచ్చి యాధరణినాథుల [2]మానిజన భ్రమంబునన్
రాయిడిఁజేసెఁ బైఁ బడి చిరంతనతాదృశవాసనారతిన్. 12

చ. అలయిక నిద్రవోవుతఱి నాగతి సారెకు రాయిడించినన్
దెలిసి తటాన మేలుకని దిగ్గన లేచి యదూద్వహు ల్దముం
గలఁగుచుఁ జూచి చెంగునను గంతులు వేయుచుఁ బోవునట్టి జిం
కల బెదరించి జోడు దలఁగం గలగుండువడంగఁ దోలినన్. 13

చ. మిగుల భయార్తి నొండొకటి మించఁగ రెండును రెండుదిక్కులై
తగ బుసకొట్టుచుం బొదలు దాఁటుచుఁ గ్రమ్మఱి చూచు చుప్పరం
బెగయుచు గాలిఁ దీవ చలియించినసైనఁ దొలంగిపోవు చున్
దిగులున వచ్చి యమ్మునిపతిం గని యుల్కుచుఁ జెంత నిల్చినన్. 14

శా. ఆదుర్వాసుఁడు వానిఁ జూచి యపు డత్యంతాపహాసాంగవి
షాధామంబులు దిగ్విటంకములు నుల్కాజాలము ల్నింప న
ర్వ్యాదాలంఘనజాంఘికాగ్రహముతో నెందు మదీ[illegible]
లాదాంపత్యముఁ బాపె నెవ్వఁ డని యుల్కన్ ధ్యానసంసక్తుఁడై. 15

క. యదునాథనందనులఁ గా, మది నెఱిఁగి కటంబు [illegible] కటకట
తుదమొద లెఱుఁగకమదమునఁ, బెదరిసమగనింత సేయఁ [illegible]చున్.

సీ. ఎఱుఁగరే దేవతాధీశుసంపద త్రెళ్లఁ గడలిలోఁ గలిపినగబ్బితనము
మఱచిరే సత్యభామాముఠారుల బండి[3] గొడ్డులఁ జేసినగొడ్డుతనము

1. చ - మొసఁగఁగా. 2. చ - మానిభ్రమంబునన్వడిన్. 3. చ - గోలఁ[illegible]నయట్టి.

తలఁపరే యరవిందభవమునిల్లాలి ధాత్రికిఁ గూల ద్రొబ్బినదిట్టతనము
నూనరే రోఁకటిచూలిక్షైస్సాంబుతోఁ దము నెల్లఁ దిట్టినదంటతనము
పెక్కు లేమిటి కరయరే భీమనాక్షి, వీక్షణాత్యుద్రరూక్షాశుశుక్షణిక్ష
ణోక్షిప్తజ్వాలికలలోక మొక్క మొగిన, భస్మముగఁ జేయఁ జాలినబంటుతనము.

క. అని శమములోఁ బోయెను ముని, యనిశము లోనడరురోష మగ్గలమగుచుం
గనికరము మూఁసెఁ జూడఁగ, గని కరమున శాపజలముఁ గైకొనునంతన్.

సీ. బహుకాలసాధ్యతపస్స్వ మేటికి మంటిపాలు సేసెద వని పలికె నత్రి
యూదవాస్వయులంట యన్న యీ తెగువ నీకనుచితం బనెఁ గర్దమాత్మజాత
సాంజలిగ్లానయుపాధ్యాయ యీయొకతప్పు సైరింపు మనియె శిష్యవ్రజంబు
అంతకు నెంత నీ పటువులెఁ గోపింప నది లక్ష్యమా యని రన్యమునులు
పలికిరియుఁ దలకొకమాటగా మునినాథ, తాళుమన సద్ధసేయక తపసి నిజమ్ము
గంబు లెట్లట్ల వారును గన దొలంగి, కలఁగ నిమ్మని శాపోదకంబు విడిచె.

క. అట్టిమహారభసపుఁదఱిఁ, జెట్టాస డిగినట్టు లగ్రసీమ మొలచిన
ట్టుట్టిపడినట్టు [1]మానులు, కట్టెదుట న్వ్యాసమౌని గనుఁగొనవయ్యెన్. 20

సీ. సత్యవతీమానసము నొందు హంసేంద్రు ముడివడునిడుదకెంజడలవాని
భరతకావ్యప్రబోధకరుఁ [illegible] సౌమ్య విరిదస్మితపూసలసరమువాని
వాసిష్ఠవంశాప్తి వఱలుముక్తాగ్రణి పలుచనినిడుయోగపట్టెవాని
సంస్కృతభారతకలిమిఁ బాసత్వతిఁ దెలుత [2]పప్పళివస్త్రచేలవాని
[illegible] హస్తవిభాగ [illegible], గేల మున్నీటి క్రొన్నీటిగిండివాని
నా[illegible]పరాశరపుత్రు [illegible], [illegible] గాంచి దుర్వాసుఁడపుడు.

క. [illegible], [illegible] దోడి తెచ్చి యాతిథ్యంబుల్
[illegible] సమ్మునిపతి, [illegible] భీమనాక్షి మెఱయన్. 22

ఉ. [illegible] పుట్టుభోగులు [illegible] లెండకాఁకచేఁ
దూలినవారు [illegible] దోఁగెడువా రొకతప్పు సేసినం
[illegible] శాపరమున [illegible] యిట్టినీ
[illegible] మునిశ్వ [illegible] జటాధర మేల [illegible]. 23

[3]సీ. మునుమున్న యపక్తిజనియించినటియించు నామీఁద [illegible] యుగం బొడుముదుట
ముంగ[illegible]ంబులకంబులంకురించుఁ

1. ప - [illegible]. 2. ప - పుష్పాడి. 3. ట - లోఁతేదు.

దొలుదొల్త నఖిలవిద్యలును నీరై జాఱు నామీఁద ఘర్మాంబు వడరు మేన
మొదటనే తపము సమూలంబుఁ జలియించు నామీఁదఁ బెదవి బిట్టదరసాగుఁ
గాన నూఱక శపియింప మానిపతికిఁ, దీరునే యోయిమానిసిదిండితబిసి
విసపుఁజెట్టున కూడలు [1]విడిచినట్లు, జడలుజనియించి చెఱిచె మస్తమున నీకు.

చ. ముని సని పేరువెట్టికొని ముక్కునఁ గోపముఁ దాల్చి యీగతిన్
జనుల శపింప దీన నొకసద్గతి గల్గునె మర్త్యమాత్రులే
వనజదళాక్షునందనులు వారలు వారలఁ జూడకున్న న
ద్దనుజవిభేదిఁ జూడవలదా ఖల దారుణ ధూర్తవర్తనా. 25

[2]క. అని యనితరసహ్యంబైఁ, గనగనమనుచూడ్కిఁ గోపకళ క్రాలుకొనన్
ముని మునిసి యత్రితనయుం, గని కనికర ముడిగి పలికి కటకటఁ బడినన్.

క. రోషారుణాక్షివీక్షా, భీషణవదనంబుతోడఁ బెదవు లదర నా
దోషాకరానుజుఁడు కటు, భాషణముల వ్యాసుఁ జూచి పలికెను గలఁకన్.

ఉ. వంచన నావనంబునకు వచ్చి మదించి దయావిహీనులై
పెంచిన యేణశాబముల బిట్టదలించినఁ జూచి నేను గో
పించి యథోచితంబుగ శపించితి నిందుల కీవు వచ్చి గ
ద్దించఁగ నేమికారణము దెప్పఁగదోయి భవత్ప్రతాపముల్. 28

[3]క. వాకిలి దెఱచినఁ జాలున్, సాకిరి బలికెద నటంచుఁ జను దెంచి కడుం
జీకాకువడఁగ నాడిన, నీకు న్వెఱచెదమె తెలియనేరవు మమ్మున్. 29

చ. నను మునిమాత్రు నాడుగతి నాటఁగ నాడిన నేఁడు నీకు నే
ననునయభాషణంబులఁ బ్రియంబులు వల్కుదునే యమర్షసం
జనితనితాంతభీషణనిశాతకశాతరళేక్షణంబులం
గినుక వడంతుఁ గాక వెడగి[4]ర్పులు నాయెడ మాను మంచొగిన్. 30

స్రగ్ధర. క్రుద్ధుండై బల్విడిం బల్కుచు నపుడు దృఘాంకూరితాహంక్రియాసం
బద్ధద్వేషంబుతోడం బ్రళయశిఖిగతి న్మండుదుర్వాసు వ్యాసుం
డిద్ధామర్షంబుతో బి ట్టెగసి పలికె వా రిద్దఱుం దాళలే క
త్యౌద్ధత్యం బొప్ప నన్యోన్యము శపనవిధాయత్తులై యుండునంతన్. 31

1. చ - పీఁగినట్లు. 2. ట - లోఁబద్యమునకుమాఱు "అనిన" అనుమాటమాత్రముగలదు. 3. ట - లో దీనితో నైదుపద్యములకు "ఆయిద్దఱుం బెద్దప్రొద్దుద్దవిడిం బిఱుతివియక పోరునెడ నబ్బాలకద్వయఁబు" అనువచనముమాత్రము గలదు. 4. చ-వెడకిర్దలు.

క. విఱిగె ధర జరిగె నుడుతతు, లొఱగె నభం బరిగె వార్ధు లూటాడె గిరుల్
వెఱచె జగ మఱచె దిశ ల, త్తఱి వారలరోషగద్గదధ్వానములన్. 32

ఉ. గ్రక్కున లేచి యుంపసెలగల్ దగు పెన్పొదులూని సింగిణీ
లెక్కిడి చేత నాలుగయి దేర్చినతూపులు సంతరించి నల్
ప్రక్కలఁ జూచుచుం గలకలం బుదయించినత్రోవ నిల్చి యా
దిక్కునఁ బాఱుసంయములు దెల్ప నశేషము నాలకించుచున్. 33

మ. చని యుగ్రావని వారు గాంచిరి జటాసంఛన్న[1]సర్వాంగులన్
జనితేర్ష్యావశులన్ మిథశ్శపనదిత్సాప్రస్థలద్వాక్యులం
గనదాలోకవికీర్ణపావకుల హుంకారోర్జితాన్యోన్యత
ర్జనులన్ భ్రూకుటిభీకరాకృతులఁ బారాశర్యదుర్వాసులన్. 34

[2]క. కాంచి ప్రదక్షిణవిధు ల, త్యంచితగతి నాచరించి సాష్టాంగము ల
ర్పించి యలమునుల వారు ను, తించిరి గంభీరభారతీగుంభనలన్. 35

సీ. శౌరిపాదాబ్జసంసక్తాయ ముక్తాయ సోమచూడారత్నసోదరాయ
సకలపురాణప్రశంసాయ హంసాయ బలభేదిగర్వవిభంజనాయ
సత్యవతీగర్భజాతాయ పూతాయ కర్దమజానందకందలాయ
శ్రీవసిష్ఠకులప్రసిద్ధాయ శుద్ధాయ శాంభవతేజోంశసంభవాయ
సతిరమర్త్యనుతాయసుప్రతిహితాయ, సతిరవార్యనవార్యమద్యుతియుతాయ
సతి రతివివిక్తతనయాయ తతనయాయ, సతి రశేషవిశేషమత్యతిశయాయ.

క. అని యిరువురఁ బొగడిన నం, దననూయాసుతుండు శాంతుఁడై నిజశాపో
క్తిని శాతశూలకృతశా, తనుల యదూద్వహులఁ జూచి దయతోఁ బలికెన్.

ఉ. మీ రొకయేఁడు జో డెడసి మీఁదటఁ గుండిన[3]పట్టనేందిరా
గారములోన నొండొకని గన్గొని వాంఛితవైభవంబు చే
కూరిన నింపుసొం పెసఁగ గోపవధూపతితోడఁ గూడి మీ
ద్వారవతీపురంబునకు వత్తురుగాని తలంక నేటికిన్. 38

క. అని పలికిన దుర్వాసో, మునిచేఁ బనివిని దయానముస్నతు వ్యాసుం
గని పునరవనతి సలిపిస, ననుపమవాత్సల్యగరిమ నతఁ డిట్లనియెన్. 39

---

1. క - దివ్యాంగులన్. 2. ట - లో దీనితోఁ బై మూఁడుపద్యములకు మాఱు "చూచి ప్రదక్షిణనమస్కారంబు లర్పించి యున్నంజూచి యనసూయాసుతుండు దయార్ద్రచిత్తుండై" యను వచనముగలదు. 3. చ - పట్టనామరా.

చ. అభిమతకన్యకాపరిణయైకకుతూహలశాలులై మహా
విభవవిశాలురై మనుఁడు విశ్వధరావలయంబు మెచ్చ నో
శుభమతులార యంచుఁ దముఁ జూచి యనుగ్రహ మాచరింప వా
రభినవధైర్యధుర్యహృదయాంబుజులై చనుచు న్వనంబునన్. 40

[1]సీ. వనతరుల్మఱువైనఁ గనకపోదుమొ యంచుఁ దమపరస్పరవదనములు గనుచు
గెడవాయఁ దెరువున నెడసిపోదుమొయంచు నన్యోన్యహస్తములలమికొనుచు
ఘనఝిల్లికార్భటి వినకపోదుమొ యంచు సారె మిథోవాక్యసరణి వినుచు
మదగజాదినిరీక్ష మఱపువచ్చునొ యంచు నితరేతరవిమర్శ మీఁయకొనుచుఁ
దఱచు వంకల ననుచుమాధవులఁ బెనచు
జమళిమల్లియ లనుచు వాసనలఁ గొనుచుఁ
బొలయుగాడ్పుల నినుచుచల్వల నెనుచుఁ
గలయఁ దేఁటులఁ బెనుచు మార్గములఁ జనుచు. 41

క. ఈఱములు గుబురుకొను నెడఁ, దాఱుచు వా రెగు తెరువు దప్పి చెమట మై
నేఱులుగఁ గాకి దూఱని, కాఱడవిని బోవుచో నొకానొకచోటన్. 42

ఉ. అధ్వగదత్తతిలాక్షతగ్రహణసంకులమూషికారాజికూజితములు
శ్లథవప్రపాషాణసంధిజాతవటావనీరుహాలోలఝిల్లీరవములు
లూతాఘటితతంతుజాతాభివృతదారుగోపానసీ[2]సటద్ఘుణారుతములు
ప్రశిథిలప్రాసాదభాగగేహాన్యోన్యసన్నిషద్భ్రమత్సర్పనిశ్వసములు
జీంబ్రుమని మ్రోయఁ జెదరినచిత్తవృత్తులఁ, బడినగోడలనొరగుకంబములఁ బట్టి
వదలుగారలతోఁ గానవచ్చె బహుళశి, థిలయుం బైనశూన్యశివాలయంబు.

మ. ఘనశూలాళిం బెనఁగొన్నబల్లిపరరేఖాచంద్రుఁ డంగంబుఁ జెం
దినజీర్ణోరగకంచుకచ్ఛటలు తాదృగ్భూషలందంద చిం
దునుసుల్ భూతిరజంబునై తనర రుద్రుం డట్టిశూన్యాలయం
బునఁ గాఁపుండియుఁ గాంచుఁ బ్రాక్తనమహాభోగంబు లెల్లప్పుడున్. 44

గీ. ఆమిషభ్రాంతిచేఁ జించినట్టిజీర్ణ, చిత్రపటఖండములు పైనిఁ జెదరి రాలఁ
దాల్చి తగు సందు మూషికతతి గణాధి, పతికుథాలంకృతానేకపము లసంగ.

సీ. అన్యోన్యనాదకుప్యత్సింహహుంకృతి హాళిరనురోదఁ దల యేరు వాఁడమ
భుజగభీమాలయభూమిఁ బెల్కొనిన పిచ్చిలవిషంబున నోరు చేఁదుదాల్పఁ

1. ట - లో లేదు. 2. చ - సపద్ఘుణరుతములు.

జటులరఘుంగ్ర్యగాప్రభంజనమహోద్ధతిఁ గ్రమ్మురమంటఁగనుఁదమ్మిచుటుకుఁ బూన
సపుదవాహారివిషాణఘట్టనభీతి నిగుడునన్నున మేనునగము గాఁగ
సహాహాచక్రాంతిసంటివాఁడగుటనచట, శంభుఁడొకయంచు కేనియుశంక లేక
నిలిచెఁ గాక మహేశ్వరుఁ దలఁచికేని, తోలు నెమ్ములుఁ గనుపట్టఁ దూలరెట్లు.

చ. మునుప గజాసురి యం చడుగుముట్టఁగ వస్త్రము ద్రొబ్బి తో గజా
ననజనకత్వ మెంచిరొ వనద్విరదమ్ములు దుమ్ముఁ గన్గొనా
లనములఁ ద్రోఁచి హస్తసలిలంబున దాఁచి ఘటించుఁ బద్మినీ
ఘనవనయోగసంతతవికస్వరపుష్కరము ల్తదీశుపైన్. 47

[1] సీ. చీలలు చెదరి బచ్చెన చిట్లి వాసలఁ గూలుకొమ్మలతోడి గోపురములు
పాడుగూర్చిప్రజపాడుపాలముమేఁపుచు రేలమందలాఁగినభోగమండపములు
నుసిపట్టి పసి నుగ్గునూఁచంబులై బంతికంబ్బు దక్కఁగ నేలఁ గలియు తేరు
తెడ లేక తఱచు త్రీ లెడు బబ్బటీలచే గబ్బులు వెదచల్లు గర్భగృహము
లోరఁగలుఁజాలుపసి తాసలూడిప్రాఁచి, బూరటిలినీరుగ ననీకపూరి మొలచు
బావులును గల్గునచట భూపాలసుతులు, చేరియొకచోట నలఁతవసించునంత.

క. భీమతరహాయహేషా, ఘోషము వినవచ్చుటయును గుఱ్ఱగట వార
న్వీక్షించి కాంచి రస్త్రవి, శేషోజ్జ్వల మైనయొక్క చిత్రరథంబున్. 49

ఉ. కాంచి తదగ్రధీరతురగస్ఫురణంబుఁ దదీయలోహచ
క్రాంచలపాటనంబును దదస్త్రసమృద్ధియుఁ దత్పతాకికా
భృంగచిత్రకాంతియు స్వనమునహ్వయముగాఁ జెలికాని సూతుఁ గా
వించి ముకుందనందనుఁడు వేడుకఁ దద్రథ మెక్కి తోలఁగన్. 50

సీ. వంకరకొంకరపలుదకోఱలు మించుపెలవులపాల కీఁగ లలమిమూఁగఁ
జెలుచ బీఱలు పసఁగొన్న ముఖ్వంకబరుసుగుత్తుకఁ ద్రేవుసరులు ప్రేల
నీచవోయినముట్టియూఁచపిఱుంద్రుష్టిఁ గఱకుతోల్లట్టి పెన్మటికి వలన
నిఱుకటంబుగఁగ్రుంగియుఱగువోయినగూఁడమూఁపుపైగదమిన్నుముట్టివెలుఁగఁ
గోఱవిరానల గిరిగానిగూఁడువోసి, నోర మానిసితలలు తేనారికెడపుఁ
బోంస్లములనెలెఁదిబ్బుచు భువనభయముద, కాయుఁడొకరక్కసుఁడువారిఁగదియవచ్చి.

[2] మహాస్రగ్ధర. కఠినోగ్రగ్రంథిసృక్వగ్రథితపిశితదుర్గంధసంబంధశశ్వ
చ్ఛ్వాసనాసాదేశవాసిశ్వసనవిసరసంచారఘోరాననాయః

1. ట - లోనిదియు దీని క్రిందిదియు లేవు. 2. ట - లోలేదు.

పిఠరప్రవ్యక్తదంష్ట్రాపృథుమథనభవత్ఫేనసంతానకుల్యా
లుఠనార్ద్రోన్నిద్రజిహ్వాలుఠనభయదఫల్గుధ్వనిన్ రాజుఁ బల్కెన్. 52

ఉ. ఓరి వరాక నేఁడు మది నోడక మామక కాననాంతముం
జేరుట యెట్లు చేరి పయిచేటు గణింపక కండక్రొవ్వునం
దే రిది యెక్కుటెట్లు విధి ద్రిప్పుకరాఁ బోలకై కడంగునా
బారికి నగ్గమైతి విదె [1]బల్విడి ద్రుంగెద నీక్షణంబునన్. 53

క. ఎచటికి నరిగెద వని రా, త్రిచరుం డాభీలశూలరేఖఁ [2]జదలఁ ద్రి
ప్పుచుఁ జటులహుంక్రియార్భటి, నచలము లూటాడ నతిరయంబున వైవన్.

[3]స్రగ్విణి. గాఢనక్తంచరగ్రామభస్మీకృతి, ప్రౌఢరుద్రేక్షణప్రాయశృంగత్రయీ
లీఢఘంటారవాళీకరాళాంతకృ, ద్గూఢగర్జాప్రజారుంతుదధ్వాన మై 55

శా. అశూలం బసు దేరఁ గ్రూరతరబాహాగర్వదుర్వారుఁ డై
యాశాభూధరకూటకోటి వడి నూటాడంగ బిట్టార్చి ధా
త్రీశోత్తంసము విల్లువంచి గొనయం బెక్కించి చే మించి నా
నాశాతాశుగము ల్నిగుడ్చ నది సాంద్రజ్వాలికాభీల మై. 56

భుజంగప్రయాతము. కరాళాశుగాఘంబుఁ గైకోక పైపై
నరాళాకృతి న్రా మహాబాహువీచీ
మరాళచ్ఛటాస్ఫూర్తిమద్వజ్రహేతి
త్వరాలక్ష్మిఁ దచ్ఛూలదండంబుఁ ద్రుంచెన్. 57

గీ. త్రుంచుటయు నఖర్వదుర్వారకోపుఁ డై, యసుర శక్తి వైవ హరినుతుండు
దానిఁ బటుకృతాంతదంష్ట్రాసితాంతశి, ఖాంతకాంతకుంతహతి నడంచె. 58

క. తనశక్తి యిట్లు వడనం, తన భక్తివహింప కసుర తత్సమరమునం
దనుశయముఁదొఱఁగి క్రమ్మఱ, ననుశయమునలీలనొకమహాగదగొనుచున్.

[4]మత్తకోకిల. రాజరాజయకాంక్ష న న్నెదుర [5]న్నరుం డితఁ డెంత యా
రాజరాజసఖుండు నోపఁ డరాతిఘాతిధృతాసిధా
రాజరాజున కస్మదస్త్రపరంపరల్ జత జంభవి
రాజరాజముఖామరావళి నైన నే [6]నలయింపుదున్. 60

మాలిని. అని యనితరధార్యాహార్యశౌర్యాస్పదం బై
కనకన మని నిప్పు ల్గ్రక్కు నుద్యద్గదం గ్ర

---

1. చ - ట - బట్టిమెసంగెద. 2. చ - ట - జెదరఁ. 3. ట-లో లేదు. 4. ట-లో నీక్రింది నాలుగుపద్యములు లేవు. 5. చ - శరన్నరుఁ డెంతయూ. 6. బొలింపఁజేతున్.

క్కనఁ గనలుచు రోషాయత్తచిత్తంబుతో వాఁ
డని ననియతమార్గుం డౌచు రాచూలి వైచెన్. ౬౧

ఉ. వైచిన నమ్మహాగద యవార్యగతిం దను డాయ వచ్చినం
జూచి నృపాలుఁ డోరసిలి శూరతమైఁ బరిఘుంబు సాఁచి కెం
డై చటులాకృతిం బడ రయంబునఁ ద్రుంచిన నన్నిశాచరుం
డేచినకిన్కతో నొకమహీరుహముం బెకలించి యార్చుచున్. ౬౨

క. బిరబిరనఁ గేలఁ ద్రిప్పుచు, దురదుర నేతేర ధరణీధూర్వహుఁ డతనిం
బరిమార్పఁ గరా దొండొక, తెరువున నని యనుసమరదృఢసంభ్రముఁ డై.

వ. ఆసమయంబునఁ బగఱపొగ రిగుర నెగుచుతెఱి సబలంబు లగుసబళంబులును విలిప్తహాటకంబు లగుఖేటకంబులును మునురువిసమున నెసక మెసఁగుచి టువపిలుకలఁ గలకల నగుతళతళనిచిలుకుములుకులును నవక్రరుచిక్రమాక్రాంతదిశాచక్రంబు లగుచక్రంబులును బరరాజసమాజంబు నాజిం బరాజయంబు నొందించు తేజంబులు గల నేజంబులును నిజకమణజనితవిస్ఫుటస్ఫులింగసంఘసంఘృష్టవియత్తలంబు లగునత్తలంబులు మొదలగు నానాయుధంబులు గల్గ నాయోధనంబులం బ్రతిపేరవరవం బగునరదంబు నెఱపి నిరుపమప్రభాప్రభాతభానుం డగుచంద్రభానుం డాతత కేతనాకుంతఘంటాఘణాఘణాత్కారంబులును రంగత్తురంగగళకలితకింకిణీక్రేంకారంబులును సజ్జకోదండశింజినీటంకారంబులును సైంధవతోలనాలోలవిజయుల్లోలహుంకారంబులునుం గలసి యుద్వేగకలకలంబుఁ జెలుగ నలుక నమిద్ధరయంబున నెదురుపడి కదిసినఁ జట్టుముట్టి రట్టడియై మట్టుమిాఱి నెట్టుకొనిన దిట్టతనంబునఁ బుట్టు నట్టహాసంబున ధరాధరథట్టంబులు బిట్టవియ నొక్కట నారక్కసుం డుక్కుమిగిలి గ్రక్కున నక్కుమారశిరోమణి కిరీటపాటనత్వరాపరాయణంబుగా (ముత్తాలసాలం) బాభీలగతి గిరగిరం ద్రిప్పి వైచె వైచిన నుఱక రాజు దాని నఱకె నఱకినం బిఱికిగొనక యయ్యసుర కుప్పించి యెగసి మగతనంబున సారథి పేరురంబున బోరన ధారాళరక్తంబులు గురియ సురియఁగొని పఱియలువడ నడిచినప్పు డప్పుడమితేఁడు కడువడిం దొడరి కడలుకొను కడిమిం బొడముసిడిముడిఁ దడఁబడక గడిసేయ నసురనిడుదకొడలు నుడివడఁ దొడివడ నలుగడలు గడగడగడ వడంక జడిగొని ఱెకలువెకందవాలికడిందియంపఱ నింప నన్నిలింపారి తలఁపోటి కరిఁ

( ) ఈగ్రంథము చ - లో మాత్ర మున్నది.

మానమానసుండై దరిసి మురిసియు వివిధసవిధకుధరకూటఘాటంబులతో నిరాఘాటపాటవంబున నుత్పాటించి మించినక్రొవ్వున నప్పిరవకేఖ్య నెడ ఉవ్వి నవ్వుచు నార్చి కార్చిచ్చుపగిదిఁ బేర్చి వికటకటతటనికటదంష్ట్రాపుటంబులు గిటకిట గీటుచుఁ గుటిలగతి నుడుమండలంబు పోక నేకబాంధికత లంఘించి మించినం గాంచి యమ్మించు వెలుంగుకోలముదారు మెచ్చి యిచ్చం బొగడునయ్యెడన గగనతలంబుననుండి మగిడి రథచక్రంబు లిరుసులకొలఁది దిగఁబడ నొగలిమీఁదికి దుమికి కేలు కనకుండ మూఁతు నాతతకరచపేటాస్ఫోటంబు పెల్లునఁ ద్రెళ్లి మూర్ఛిల్లంజేసి యుబ్బి బొబ్బ లిడునబ్బలియుని జూచి యద్దానవరిపునూనుండు నిజనిశితకరకరవాలధార నురంబు చుఱుకుచుఱు కన నఱకినఁ బిఱికితనంబున వెఱచఱచి పిఱుతిగిచి యుఱికి పఱచుటయుఁ దానును వాని వెంట నంటి బంటుతనంబునఁ బృథుతరరథావతరణంబొనర్చి యఖండకోదండపాండిత్యంబునఁ జెఱచుమెఱుంగులు గిఱికొన మిఱుమిఱు మెఱయు నుఱిది గొఱక లురవడిం గురలి నరిపెనంబఱపి సెలుముచుఁ దఱిమినఁ దెఱపి గనలేక నాకిద్వేషి కాలికొలందికి నరిగియుఁ దిరిగి మరలం బిరుదు మెఱసి తరుపరంపరల మాటుగొని సమీపశిలాశకలంబులదవదం బదంబుల నందికొని యనుపమానగతిఁ జిట్టుచిట్టున వైచుచు రామూలిం గదిసిన నతండు ఖేటంబు చాటుగా వెనుకనడ నడరి తేరెక్కనెడ నెక్కుడుజవంబున నక్కఱకుఁబోలనుఁదింపి గండునిమాటి యుండెఱుంగక తదీయస్యందనంబు క్రిందికి మోరత్రోపునఁ జొరంబాఱి మాలచాఁపు గల మూఁపుల నెత్తినేలఁ గూలంబడ నెట్టిన నట్టులు పీడి ఫుట్టుసెండు మెండున మిక్కుటంబుగఁ బుటంబు లెగయ నిజేచ్ఛం జనుహయంబులకు తోడివడంబోవుట చూచి రాచవారు రథికప్రమేయులు గాన బిగ్గలి చనుయుగ్యంబులఁ బట్టి యరదంబు మెఱపు మెఱసినచందంబున నంపంబునూన మునిల్చి యేపున ససహ్యారంహసింహనాదంబుగఁ గోదండంబు సారించి పేరెంచి యాపిశితాశి నాశీవిషసమానసానానూనబాణసంతానంబుల మానంబు దూలించి కీలాలజాలంబులఁ దేలించిన నించుకవడి బెడఁకువడి యనువును సిడుముకొను బడలిక నొకయనోకహంబునీడ నొఱంగి వెఱఁగుపడి పరికించుతఱి నెవమీక పొడమి రథచోదకుం డొదటఁ గ్రుద్ధుండై బిట్టువైరంబునఁ బ్రేంఖత్కంఖణాబాణపుంఖసంఘాతసంజాతజ్యాతలధూళికాపాళియు నవభ్రభ్రమణవిభ్రమకృత్ప్రభవత్తలాతలకతనలుఠదయామయనేమిఘుర్ఘురఘర్ఘోషంబును దక్కనొంచె

వ్వియుఁ గనవినఁబడకుండఁ బండిత్రోలినంత నంతకాకారుండై పంతంబు మెఱయ సంతమసవతీచరప్రవరుండును గరాళకరాలక్షితకంకాళుండై హుంకరించి యహంకారంబున నీ వెందుఁ బోయెద వని యుదుటునం బొదలుమదంబున హత్తి మొత్తుటయుఁ గత్తలానులుం బెగ్గిలి మ్రొగ్గిన సోఁగవాగియలు సారథి నిజభుజాయుగంబునఁ గుదియంబట్టి బిట్టెత్తినం దత్తరంబున నుత్తేజకాశ్వరాజీముఖరనూపురపురశ్చరణఖరఖురశిఖరంబు లంబరంబున బయలు ప్రాఁక జోకఁ బిఱిందిపదంబులన కొంతదూరంబు తేరీడ్చికొని తమకంబునఁ ధుముకుగమకంబున వియచ్చరు లచ్చెరువడి చూడ నమ్మహీమండలాఖండలుండును నయ్యంతదురంతసాహసబాహాసాహాయ్యంబు నూహించి యహో యని సంతసించి పొంగి యుతండు నిండుమనంబున ఘోటకబృందంబుకంఠంబులు ప్రోదిగ నప్పటప్పటి కప్పళించుచుఁ జెవులు నివిరి మొగంబులు దుడిచిన భూరిపూత్కారభూషితతాలువుల డిండీరఖండంబులు తండతండంబులుగ వడఁ గఱకఱఁ గళ్లెంబులు కొఱుకుచు జోడనల నవేలంబుగా మగుడుటయుఁ దోడన వెంబడిం బఱచి యురుతరశక్తి నన్నక్తంచరుండు పిఱిందికి వచ్చి భుజార్గళంబున నిరుగడ నిరుసుకొన దివియంబట్టి జంగయిడి క్రుంగి కుతికిలంబడి సాఁగనీక కూఁకలిడ నారాకొమారుండు పెడమరలఁ దిరిగి యత్యాగ్రహంబునఁ బ్రత్యాలీఢపాదుండై వింట నొండొంట మంట లుమియుకుఱుగంటుములుకు లెదురు చిమ్మినకైవడిఁ గణుద్ధురీఁగలు మూఁగిన తెఱంగున నాదారకుం డాపాణిద్వయతలప్రతలంబులు నూటివడ నాట సవ్యసాచియై యేసి యీసు నులుకుఁ బుట్టించినం బట్టువదలి కళవళించి నిలువరింపలేక కదలి పఱచుటయు వెనుకనడ నడరి తేరెక్కి వెంట నంటి కవిసి మనుజపతి ప్రబలం బగుసబళంబు వక్షస్స్థలంబున గ్రుచ్చినఁ జచ్చినపోల్కి వెలికిలఁబడి పొలిసెఁ బొలిసెఁ బలాశి యనుతఱిని పొరలి వడి సడలక దిటంబున మచ్చెపుట్టంబు లెగయుచు బెగడునఁ గొన్నియడుగులు నిగిడి మగంటిమి మిగుల డగరతనంబున లేచి యాచేరువ గండోపలఖండంబుఁ గేలఁ గైకొనుతఱి సాత్రాజితీపుత్రుండు గోత్రనిభగాత్రుం డగునీసత్రాశనశత్రుండు శరమాత్రభేద్యుండు గాఁ డని యూహించి యానిశాచరవీరుపై సౌరాస్త్రంబుం బ్రయోగించుటయును. 64

క. గిరు లొరఁగఁ దరులు విఱుగ, న్శరనిధులు గలంగఁ దరణి చాయవొలంగన్
హరిదంతంబులు వగులఁగ, నురవడి నఱచుచు నిశాటుఁ డుర్విం గూలెన్.

మ. కూలినదైత్యుఁ జూచి సురకోటి యమందమరందబిందువుల్
జాలుగఁ గ్రొవ్విరుల్గురిసె జంత్రపుబొమ్మలరీతి జక్కిణుల్
కేళిక చేసి రచ్చరలుఁ గిన్నరకన్యక లున్నతస్వరా
మేళముగూడి పాడి రెలమిన్ యదునన్యుని సన్నుతించుచున్. 66

క. కనుపట్టి వగ్రసరణిన్, ఘనదనుహత వేత్రభసితకమళాన్వయమం
బున విశిఖవగ్ధదానవ, తనువున నొకయక్షరాజతనయుం డంతన్. 67

శా. ఆయక్షాగ్రణి విస్మితాత్ముఁ డగుచు త్యాసందనున్ భక్తితో
డాయన్వచ్చి నతాంగుఁడై పటుకిరీటప్రోతరత్నాంశుర
చ్ఛాయ ల్స్వామి నలంకరింపఁగ నమస్కారంబు గావించి తే
జే యంచు న్వచియింప నాతఁ డనిమేషం బొప్పఁగ దంగ్లదగన్. 68

[1] ఉ. ఎక్కడ నుండు దెవ్వఁడ విదేమికతంబున నిక్కడుండు నీ
వెక్కడ సంచరించితివి యింతయుఁ జెప్పు మటన్నఁ గిన్నరున్
మ్రొక్కి యతండు హస్తములు మోడ్చి ఘనాఘనఘోషనిస్వనా
న్యక్కరణైకతానవచనస్ఫురణంబు చెలంగ నిట్లనున్. 69

మ. వెలయుం గాంతిమతీపురంబున మనోవేగుండు నా యనుపేరా
ట్కులనాథుండును తదగ్రసూనుఁడ సుకేతుకోటికన్యాంగన
జలజాతారికళాకిరీటుఁ గొలువ న్నంత్రస్థలిన్ నొక్క నాఁ
డలఘుప్రౌఢిమ నిందఁబుగ్నీలాద్రిసానాగ్రమున్ దోన్వఁగన్. 70

సీ. ఖండమహాఘన్నుఁ డుండు నెం దఖిలగీర్వాణ ప్రకట ఘనాహీరంబు లరుగు
నిందుమహాళి వసించు నెందుఁ గైలాసంబు పొదలు ఘనాహివ్యూహ నెంద
విరహాంధ్రలోలార్కుఁ డెం దద్వయానంద ముఖసమున్నత[illegible]
మందాకిని తనర్చు నెందు మేమును [illegible] [illegible]
నట్టి కాశీపురంబున కరుగుదెంచి, యభినవభవ [illegible]
బ్రహ్మళగీర్వాణవాహినీభ్రమదనజ్ర, [illegible] 71

శా. కంఠేకాలపదారవిందములపైఁ గ్రొవ్విరి లోలాక్షితో
ఢుంఢీశు న్వినుతించి భైరవుని మోదంబందగేలాతో జాసి [illegible]
కుంతస్వామికిఁ జాఁగిమ్రొక్కి హిమవద్గోత్రాత్మజం జూచి యా
త్మోద్యత్కం దక్షిణ వేల్పులం బొగడి యానందంబుమానసంబున్. 72

---

[1] ఈపద్యము మొదలు 10 పద్యములు ట-లో లేవు. 2. ప - [illegible] 3. ప - [illegible]

సీ. చికిలిచంద్రికవన్నెజీబులేఁగరకంచుసలిపెపుప్పటి వల్లెవాటు వైచి
రవసందిదండజీరల దోరవాటినమెడ నింపఁ గస్తూరి మెదిచి మెత్తి
కఠినవక్షోజసంఘట్టనాంకితభుజాంతరమునఁ దుమ్మెద తాళిఁ జేర్చి
నవమాలికాప్రసూనకరంభితం బైనశిఖనిండఁ దాయెతుచేరుఁ జుట్టి
వీట నెవ్వరిఁ గనుఁగొన్న వెకలిరీతి, నర్మసచివుని గనుగీఁటి నవ్వుకొనుచు
నారజము మీఱఁ దత్పురాభ్యంతరమున, నల్లనల్లన చనుదెంచు నవసరమున.

క. గంగన్ హిమగిరితటభా, గంగం బరిఫుల్లమల్లికామోదితసా
రంగ న్విభురుచిరుచిరత, రంగం గనుతేమి హ్యానంతరంబునఁ జెలఁగన్. 74

శా. ప్రేంఖచ్ఛందనగంధగంధవహనిర్ణిద్రోచ్ఛ్రలద్వీచికా
ప్రేంఖోళీస్మితఫేనఖండములకుం బెన్నుద్దులై సద్ధభూ
కంఖాణంబులు సంచరింపఁ దగుతద్గంగాప్రసంతీతటిన్
న్యంఖాసక్తను గాలవాఖ్యమునిఁ గన్గొంటిం బ్రమోదంబునన్. 75

క. కనుఁగొని యునహితమలి నై, వినయంబునఁ జేఁగి మ్రొక్కి వీక్షింప కతం
డనుపమమనుపరనిశ్చల, మనస్కుఁ డై యుండె నయనుమదమున నేనున్.

చ. తోడిఁబడ మాయచేత నతిఘూర్ణనిశాచరవేషధారి నై
యవరి ఘనాఘనాఘునివిహారస్థైర్యసహుంకృతంబులన్
నుడుపథముం గులాచలము లుర్విరయుం గకుబంతసీమలున్
జడనుపడంగ నార్చుచుఁ బ్రచండగతిం గనుగ్రుష్టు ద్రిప్పుచున్. 77

శా. కుప్పింతుం దటపాంసుకోటి నెఱ్ఱఁకు లూర్పున ఘోరరాగ్ఘటిన్
నొప్పింతుం దిగధీశకర్ణములు కన్నుం గ్రేవల నిప్పుకల్
రప్పింతు న్వినుపీథిఁ గ్రాలుకొన భీమాలం బుప్పలిం ద్రిప్పుచున్
విప్పింతుం జనధైర్యసంపద నృపతి స్పష్టిలాగ్రహాగ్రంథి నై. 78

క. ఈగతిఁ [1]దను వెఱపింపం, గా గాలవమౌని యుపుడు కన్నుఁదెఱచి మా
యాగౌరవాధిగతిని, క్రోధాగ్నిని నను నెఱింగి క్రోధాన్వితుఁ డై. 79

[2]మహాస్రగ్ధర. అధరం బల్లాడఁగా బిట్టవుడుగఁ జిచి సాహంక్రియామర్షభాషా
బధిరాశాభాగుఁ డై భ్రూభ్రమణపటునటజ్వాలఘూర్ణంబు నిండన్
విసురనాస్వంతంబుతో దృగ్విరతరుచి నభోవీథి రంజింపఁ జిత్రా
త్యధికాటోపంబునం బంతము పలుకుచు దుర్ధర్షవేషంబు మీఱన్. 80

1. చ - ట - కను. 2. ట - లో లేదు.

శా. ఓరీ సంపదఁ గన్నుఁగానక మదాయుక్తుండ వై వచ్చి మ
ద్వారా యి ట్లధికింపఁ జెల్లునె దురాత్మా యంచుఁ గోపించి నీ
వీరూపంబు వహించి కాన జనతాహింసాది కృత్యంబులన్
నోరారం బొల మేసి త్రుళ్ళు మని నన్నుం జూచి శాపించినన్. 81

క. గజగజ వడఁకుచు నే నా, రజనీచర వేష ముడిగి ప్రతిపతిపాదాం
బుజములపై వ్రాలి భయా, ర్తిజదీనాలాపగద్గదిక నిట్లంటిన్. 82

శా. చేతోవీథి భవన్మహామహిమముల్ చింతింపఁగా లేక యీ
రీతి న్నన్నును మిన్నుఁ గానక మదోద్రేకంబునం ద్రుళ్ళితిన్
నాతప్పొక్కటి సైఁచి శాపవచనాంతంబుం గృపం దెల్పవే
యోతండ్రీ నను బ్రోవవే యనిన నాయోగీంద్రచంద్రుం డనున్. 83

శా. వత్సా మామకశాపవాక్యములు దుర్వారంబు లౌ నైన నే
తత్సంరంభము మాని నీ [1]వడల నార్ద్రం బయ్యె నాచిత్త మీ
క్షుత్సాపాత్రతనూవియోగ మగు నీ కున్మాన్యదివ్యాపగా
భృత్సద్మాంతరసీమ నొక్కనికరార్చిం గొంతకాలంబునన్. 84

క. అనుమాట లోను వెలి గా, ఘనగర్జాతర్జనాధికస్ఫురణవచో
ధ్వని సెలఁగ రక్కసుఁడ నై, చనుదెంచితి నిటకు సకలజగములు బెగడన్.

ఉ. నాపిశితాశనత్వమును నాబహుపాతకహేతునిత్యహిం
సాపరతంత్రరోషపరుషత్వముఁ బాపితి వీక్షణంబునన్
భూపవతంస నీవలనఁ బూర్వ[2]శుభోన్నతి నొందఁ గాంచితిన్
నీపరమోపకారమహనీయత కేఁ బ్రతిసేయ నెర్తు నే. 86

[3]క. ఐన నొకమే లొనర్తు మ, హీనాయక మాఱువలుక కియ్యకొనుము ప్ర
జ్ఞానిధులు సత్క్రియాలవ, మేనియును బహూకరింప రే మది నెందున్. 87

చ. అతులితశౌర్య నీతలఁచినప్పుడు వచ్చి సమిజ్జయంబు ల
ద్భుతముగఁ గూర్తు నీయరదముం దఱితోడయి వచ్చు నాయదృ
శ్యతయును గామరూపతయు సంధిలఁ జేయుదుఁ గొ మ్మటంచు నా
క్షితిపతి కిచ్చి యక్షుఁ డరిగెం దదనుజ్ఞ నిధీశుపీటికిన్. 88

శా. ఆసత్యాసుతుఁడుం బ్రియాప్తసహితుం డై యాత్మసౌధాగ్ర[4]వి
న్యాసోచ్ఛ్వాసితరాజసావయవయతూపాదితాత్యంతమై

1. ట - వలన. 2. చ - సుఖోన్నతి. 3. ట - లోలేదు. 4. ట - విన్యాసోద్భాసిత.

శ్రీసంపత్తికి సంతసిల్లుచు సముద్వేలాజలీలాభయా
యాసం బొందఁగ నొక్కనిర్మలసరఃప్రాంతంబునం జొప్పుచున్. ౮౯

క. దరవికచసరసిజాంతర, పరిశోభచ్చంచరీకపక్షచలితపు
ష్పరజోసతాంతశీతల, మరుత్కిశోరములు మీఁద మ్రుడిఁగొనఁగన్. ౯౦

క. తలిరిచి దట్టము లై త, జ్జలజాకరశీతవాతసక్తిఁ బొదలి మొ
గ్గలఁబూవులఁబిందెలఁగా, యలఁబంపులఁదనరుతరుచయంబున నొకచోన్.

సీ. వాసంతికారసాస్వాదమత్తాంగి యై తెలిసినల్లభుఁ జేరు తేఁటి లేమఁ
బ్రేమమకోపంబునఁ బలిచి నాథుఁడు మ్రొక్కఁ గేరడంబులు పల్కుకీరతరుణి
సన్మౌనమంగచిహ్నము తెల్లఁ బరికించి వరుని దూఱెడుగోరువంకజోటిఁ
దమి దోలంకఁగఁ సామ గమిచినచిగురాకుఁ జెలువునకిచ్చుకోయిల వెలందిఁ
గనుఁగొనుచు వచ్చి యొకదివ్యకాంతియుతమౌ
యారయుగళంబుఁ గని పట్టు నూహఁ జేసి
తనుపరిణాపరాయణత్వమున వార
లాంత్మవిశ్లేషము గణింప కరిగి యపుడు. ౯౨

క. అందు హరిసుతుఁడు పులుఁగుల, డిం దప్పక యరిగె యది నడిం బఱవ నిరా
నందుఁ డయి యరిగి తప్పక, విం దమ్ముసఁ గాన లేక వెదకుచు నార్తిన్. ౯౩

ఉ. అక్కట యిక్కఁ జెలువు నురుజా మనుజాంగమువర్జితోర్వి నే
నిక్కడ నొంటి నైతిఁగల నే కలనేనియుఁ బాయ లేని నీ
చెక్కడు క్రూరుత్వ మైఁ దగవే తగ వేమఱుఁ బల్కరించు నన్
నక్కన తోంగలింపఁ గనుమా కనుమాయలు పెట్ట నేటికిన్. ౯౪

గీ. అనుచు విపినవీథి [1]సరిగెడఁగంధాంధ, కరులఁ గిరులఁ జేచకములఁ గీచ
కములఁ జటులఁ గిటుల ఘనదైన్యఘటితోక్తి, ననుజుమార్గమడిగి యడిగి యలసి.

చ. యతిపతిప ల్కులాంఛమ్య వసని యోమ్కు నెఱింగి నిజాంతరంగసం
గతధృతి యై యదూరద్వహుఁడు కొసనవాటము దాఁటి యధ్వగ
ప్రతతుల వెంట నేగి పరపట్టనగర్వవిఖండనంబు దృ
ప్యత్తుకదసౌధమంజసమౌఁ గుండినముం గని యొం బ్రియంబునన్. ౯౬

మ. కని తత్పట్టనకేళికాననలతాగారైకవాస్తవ్య భో
దన్న పావత్వవిపంచికాభినవశారీకర్షణన్ విశ్వరం

1. ట - సరిగెడు.

జనగీతామృతతోషితద్విరదరాట్చర్మాంబరుం దుంబురున్
వినయప్రౌఢిమఁ జేరఁబోయి సతి గావించెం బ్రమోదంబునన్. 97

చ. అపు డమరేంద్రగాయనుఁ డనన్యజనోదరభాసనూచనా
నిపుణతనూవిలాసు నతనిం గని యెచ్చటనుండి వచ్చితే
నృపతనయుండ వేమికత మిచ్చటికిం జనుదేర నంచు ని
త్యకృప నడుగ న్యదూద్వహుఁడు దీపితసూనృతసూక్తి నిట్లనున్. 98

సీ. కరగతచక్రుండు హరిబలాన్వితుఁడు సన్నహితవిక్రముఁడు మానాంకుఁడుండు
ప్రాణేశకలితనురాగసంస్తుత్యసత్యాఖ్యాతగోత్రనాయకుఁడు గుణజనని
సరసధర్మధురీణుఁ డురుసుమనోమార్గణావలంబనుఁడు నాయత్రిజగ్గఁ
డక్రూరనుగుణోద్ధవాధారశూరసంతానశేఖరుఁడు సువ్యంగజనులు
పొదలురాలచ్చి యెపుడు మాయదుకులమున
మాకురత్నాకరంపురోత్తమము నివాస
మట్టినే నీకు నిచట శిష్యత వహించి
వీణ నేర్వంగ వచ్చితి వినుతచరిత. 99

గీ. అనుచుఁ జతురోక్తిఁ దెలిపిన వినితదీయ, నృత్తపూర్వముపావనసూన నెలఁగి తుంబు
రుం డతని గారవించి యాజానుబాహు, నృపతనూభవుతో వీణ నేర్పుచుండె.

ఉ. అంత దిగంతదంతురలతాంతనితాంతనితాంతకాంతస
న్యాంతికతాంతపాంథజనతాంతరసంతతకృంతనస్పృహా
త్యంతసమంతతస్ఫురదుదంతవసంతవకాంతిసంగతి
క్రాంతదురంతకుంతరతికాంతము పొల్చె వసంత మంతటన్. 101

[1]క. వనలక్ష్మి మాధవాగతి, కనుఁగొనఁ బూనీట జలకమాడుటకై ముం
దనువున నలుఁగిడఁగా ను, ర్లినచిక్కన ముసఁగ ధరఁ బొడగాఁ గారాకుల్.

ఉ. పూని వసంతపాలికుఁడు పొంగెడురాగరసంబుచేఁ గడు
న్మానుజనాళిమానసపుసట్టులు దున్ని మనోజకందళిం
గానఁగఁ జేసి యంత నెగఁగట్టినయట్టిపొలంబులో యనం
గా నెఱసెం బలాశకళికల్లునుమున్న వనాంతరంబులన్. 103

క. ఎలఁదీవెచెలులు వలిగ్రా, ఉప్పులప్పైఁ దేసుఁ వసంతములు చల్లఁగఁ జే
తులఁ బూనినవేత్రపుఁది, త్తులు నాఁ దలిరాకుపొనలఁ దోఁచె న్మొగ్గల్. 104

1. ట - లోతీసు

ఉ. ఆలమునకు దిశ ల్గెలిచి యాడఁగఁ బోవ వియుక్తరక్తముల్
హాళి ననంటిపూవు పెర లన్బలుదో నెల నించి చిల్కు తే
జీలకుఁ జూపఁబోలు ననసింగిణిజో దిటు గాక యున్నచో
నేల వహించుఁ గెంపుజిగి నీకదళీసుమకీలితుండముల్. 10౫

ఉ. మావుల మారు క్రొంజిలుకమావుల వేడెము దిద్ద గందపుం
దావులగాడ్పుసాహిణి లతాకళ పూని మిళిందయుక్త మా
లేవిరిగుత్తిగిల్కుఁ గదలించుచు ఛే యని కూఁతవైచె నా
నావిధపల్లవాళనకనత్కలకంఠకుహూరవార్భటిన్. 10౬

సీ. శాపనివృత్తికై చనుదెంచు వెడవేల్పురాచతత్రాఁ చన భృంగరాజి తనర
సంగడి శాస్త్రము ల్చదివెడుశిష్యుల చెలువునఁ గెలయుకో వెలలు సెలఁగ
విన్నందుటకు మనవికి డాయువింధ్యశృంగములు నాఁ బుప్పొడిగట్టు లెసఁగఁ
గట్టినకావికోకలచెఱంగులరీతి నెడనెడఁ దలిరాకు లెగసియాడ
నెలమిఁ దనుఁ గన్నద్విజపంక్తు లెదురుకొనఁగ
సారెఁ బెల్లుబ్బుయువజనశ్రమజలాబ్ధి
నిముడుకొన దక్షిణాము వానీ యేగుదెంచెఁ
గొదలునడతోడఁ బవమానకుంభజుండు. 10౭

[1]ఉ. అంతట రుక్మబాహువసుధాధిపనందన యొక్కనాఁడు శు
ద్ధాంతగృహంబు వెల్వడి విహార[2]రతింజనుదెంచె నెచ్చెలుల్
చెంతలఁ గొల్వ గుంజదళిశింజితరంజితకుంజమంజుల
ప్రాంతగళత్ఫలాసవరతాంగజఘోటికిఁ బువ్వవాటికిన్. 10౮

క. ఏతెంచి చందనాచల, శీతలతనుగంధవహావశీకృతలవలీ
చూతైలావాసంతీ, జాతామోదములఁ దేలి సంతస మందెన్. 10౯

సీ.[3]కమ్మనిపూనీటికాల్వ ప్రిలినచోటఁ గంబూరమున నంటఁ గట్టికట్టి
వలపుతోఁ గురువేరు వాడువాఱినచోటఁ బూనీరు కుండలఁ బోసిపోసి
చలిమావిరసముల జొకులెత్తినచోటఁ గలువపుప్పొడినించి బలసిబలసి
పరువంపుమరువంబు పదను దప్పినచోట వలిమంచు గూడల వైచివైచి
సుమములకు మూఁగుతేఁటులఁ జోపిచోపి
యారముల రాలుతనిపండు లేఱియేఱి

1. ఈపద్యము ఆంధ్రకవుల చరిత్రములోని వెలకూచి బాలసరస్వతి గ్రంథములోని దని యున్నది. 2 చ - గతిన్. 3. పన్నీటికాలువ పజ్జఁబొర్లినచోట గరబూరమునన[illegible]

ద్రక్కుపాటున రాజన్యకన్యఁ గాంచి
యపుడు వనపాలికలు రయవ్యగ్ర లగుచు. 110

క. ఒండొకతె మీఱి నృపసుత, దండకు నేతెంచి మెట్టదమ్ములు విరిపూ
దండలుఁ గమ్మనిగొజ్జఁగి, చెండులుఁ గైకానికిచ్చి చేరి ప్రియోక్తిన్. 111

చ. అచట విలాసభూధరము లచ్చటఁ గ్రొన్నెలఱాలతిన్నె ల
ల్లచటఁ బరాగసైకతము లచ్చటఁ దేసియతోటిసీటిజా
లచటఁ బయోరుహాకరము లచ్చటఁ బూచినకన్నెమావు ల
ల్లచట లతాకృతాలయము లంచుఁ గరంబులఁ జూప నారతోన్. 112

సీ. విందులు గైకొన్న యిందిందిరమ్ములు వాసంతికాప్రసూనాసవముల
దోమటి దోడుకునే ప్రేముఁ గోకిలములు పాటలసహకారపల్లవముల
బున్వంబు గుడుచునే ప్రోదిరాచిలుకలు పరిపక్వదాడిమీఫలరసములఁ
బొత్తారగించునే మత్తఖంజనములు చంపకప్రసవజసౌరభముల
నామెతలు సేయునే శారికాన్వయములు
గోస్తనీవల్లికా[1]ఫలగుచ్ఛకముల
నలరువలపులు గాంచునే తలిరుఁబోడులు
మలయగిరికందరాయాతమారుతముల. 113

చ. అనుచు లతాంగి పూవుఁబోడ లాగసి పుష్పితపుష్ప లక్ష్మి. కుం
దనవమరందవాహినుల దాఁటి సమస్తటసీమ మట్టి పూ
చినయెలమావిజొంపములఁ జేరి [2]మెలంగుచు సంతసంబెంగటం
గనుఁగొనియె న్లవంగలతికాపరికల్పితకాయమానమున్. 114

క. కాంచి యచటం దదీయను, మాంచలసంచరదుదంచదళిగానకళా
పంచనచుంచువిపంచీ, పంచమనాదంబు విన్నపసంతుఁ పఁ గడన్. 115

[3]మ. ఇది నాయన్నవిపంచినాద మగుఁ జుమ్మీ సత్పురీ బాలరా
సదనంబు ల్ప్రతినాద మానఁదొడఁగెం జూచ్చెంత మే నుంచి ము
న్నదకాదంబరవానుకారివిచలన్మంజీరశింజానితం
బొదవం జేరి సహోదరుం గనియె సత్పుత్యుత్కంఠ గమింపఁగన్. 116

క. సోనలుగాఁ గమ్మనిపూఁ, దేనియతోంపురులు చిల్కుతీఁగెలలో స
మ్మానవతి నిలిచి యన్నను, గాసరతుం గాంచి తడుపకొండట్కోశన్. 117

1. ట - స్వచ్ఛ. 2. వ - తోలంగుమ. 3. ట - లో ఋను.

సీ. మేరుసంగతిఁ గేయసారవాహినిమూఁడు తెగలాయెననఁగఁ దంత్రికలు మెఱయ
స్వరదేవతారోహసమునరోహక్షోణిఁ గట్టు మెట్టికలు నా మెట్టు లమరఁ
గరివె ఘణంబుగా గానలోలత డాయుచిలువరా జన వెండియొళవు మీఱ
శ్రుతితంత్రికాబిసాహ్యాతికి నేతెంచినకవజక్కవలు నాఁగఁ గాయ లొలయఁ
దనరువీణియఁ జేఁ బూని తంత్రి దీటి
బిరడలు బిగించి శ్రుతిఁ గూర్చి కరిపె నివిరి
జాఱుగా మీఁటి సారెలు చక్కనొత్తి
సారెఁ బలికించుసత్యాకుమారుఁ గనియె. 118

క. కనుఱెప్ప లిడక యతనిం, గనుఁగొనియుం దనివిచనక కామిని యన్నం
గను నెపమునఁ బొద వెలువడి, [1]చని నిలిచె న్మొగులు వాయుచంద్రకళ యనన్.

శా. ఆవేళం దనఱెప్పల న్నిలిచి [2]నేత్రాంతత్రిభాగంబులన్
దావై చెక్కుల జాఱి కర్ణవిచలత్తాటంకహీరప్రభన్
దీవ ల్సాఁగుచు నొయ్య రాకొమరుపై నిండారె రాజన్యక
న్యావీక్షాంకురముల్ స్మరప్రథమముక్తాస్త్రప్రతానం బనన్. 120

గీ. పూపగుబ్బెతఁ గన సిగ్గు పొదలుచుండ
రాచకూఁతురు గాన సంకోచ మడర
నన్నసన్నిధి నున్కి భయంబు నిగుడఁ
గలికి గనుఁగొనఁ దలఁచు లోనులుకు నళుకు. 121

క. వనజాస్యకు మై నిండ, న్ననుపారెం బులక లపుడు నిఖిలాంగములం
గనుఁగవసాటికిఁ దారుం, గనఁగఁ గటాక్షాంకురములు గ్రమ్మించె ననన్.

[3]క. తమినేత్రచకోరకయు, గ్మము నరపతివదనచంద్రికల నఱుమ్రోసం
గమిచి యెనఁ బట్టుచాలము, నుమిసెనో యన నశ్రుబిందు లొలికెం జెలికిన్.

ఉ. తత్తఱపాటుతోడఁ గనుఁదమ్ములడాలు దిగంతరంబులం
జిత్తరు నింప లేఁజెమటఁ జేల కుచంబులపొంత జాఱ నా
బిత్తరి మ్రానుపాటొదవఁ బిమ్మిటిఁ దా నొకకొంత గొంకి లోఁ
జిత్తము మట్టుపెట్టికొని చేరి సహోదరుదండ నిల్వఁగన్. 124

ఉ. అప్పుడు తేమపాదకటకారవము ల్నిజవల్లకీరుతిం
దప్పులు సూప వింతనినదం బిది యెక్కడిదంచు నెల్లెడం

1. ఛ - చనియె న్జలదంబుఁ బాయు శశికళ యనఁగన్. 2. ట - నేత్రాంచద్ద్విభాగంబునన్.
3. ట - లోలేదు.

తప్పక చూచి కన్గొనియె దానవమానవిభూతిసూతి యా
కప్పురగంధిఁ గంజముఖిఁ గాంతిమతిం గలకంఠిఁ గామినిన్. 126

క. అంతటఁ గాంతావితతి, తాంతాత్ముని సతినిఁ దనదుదాయాది పగం
బంతంబునఁ గంతుండు విరి, కుంతంబులపాలు సేసె కో యని యార్చెన్.

క. గొబ్బునఁ బోడిమినతమి యా, గుబ్బలు ధేయంగ రాచకొమరుఁ డపుడు లో
నబ్బురపడి యాచిటిపొటి, గుబ్బెతఁ గని చొక్కి వింతకోర్కులు నిగుడన్.

[1]సీ. బిరుదలుబిగియించుకరణి నెమ్మొగ మెత్తి చొక్కుతోఁ గ్రేఁగంటఁ జూచిచూచి
శ్రుతిమీటి యాలకించుతెఱంగుతో ముద్దుదనరుమాటకుఁ జెవిఁ దార్చి తార్చి
ఫాలు నల్కిన మెచ్చులీలఁ గౌఁగిలి హావమునకు నుడివోని తమిఁ దల యూఁచియూఁచి
యలసతచే నూరుపులు పుచ్చుతీరునఁ గ్రమ్మించుమేతావిఁ గ్రోలిక్రోలి
నిలుపరింపఁగ రానిక్రొందలిరువాలు
తళుకులకుఁ జెందమునఁ జాలఁ దలఁకియుఁ బ్రియ
సఖుఁడు చెంగట నున్కి నిశ్చలుని రీతిఁ
గొంత సైరించి [2]యాయమకుంజరుండు. 128

క. తనవీణఁ బ్రతిఫలించిన, వనజాననఁ జూచి సౌఖ్యవారిధిలోఁ దే
ప్పునఁ దేలి యాత్మగతమున, నొనరించె స్వనుతిఁ జిత్తముప్పొంగారన్ 129

ఉ. పొలఁతుకవేణి కుల్కి నిశ పుష్పలవేరిటి చుక్కపోఁజులం
జలదము పూనెఁ జందిరపుఁజంచల నెప్పము నొల్చునట్టుగా
నిలుపుటఁ జేసి చామరము నిచ్చలు తానె భజించె నన్నియుం
[3]దెలిసియ కాదె సారెకు నుతింతు నహో బ్బనుమద్రహ్మంకృతిన్. 130

ఉ. నలినభవుండు కన్నియ నొనర్పఁగఁ జిక్కినఖించు లీసుణం
బుల నిడి పుండరీకదళభూమ్యయి నుండి ఘటింపఁ దారకా
చ్ఛలమున లక్కముద్ర లనిశంబుఁ దనర్చెనె కాకయున్నఁ జా
పల మింపుమీనఁ దెల్పు కనుపాపలవేరిటి రొమ్ముత్తుబొమ్మలన్. 131

క. శ్రీనదాశ్రీ లింపలక్షం, గనయుతమిన్ సుముఖవిధుఁడు కాంతనిరీక్షా
ఘనళరుచికరము లెంతయు, నవిరళగతిఁ జాఁపఁగా నసంతమూర్తిన్. 132

ఉ. జలజదళాక్షినాస నవచంపక మౌ నటునాక యున్నఁ జెం
తల నెలకొన్నచాడునయనభ్రమరద్వితయంబు చాల న

1. ట - గ్రోత్రేమ. 2. వ - యూపవ. 3. చ - దెలియుట.

స్గల మగు కాశరత్వమునఁ గ్రమ్మజి కోసులకర్ణపాళికా
కలితవతంసపన్నవగంధవిశేషము లానఁ[1] బోవునే. 133
జగములు గెల్వఁగోరి సుమసాయకుఁ డెత్తుపసిండిడెక్కెముల్
మగువకపోలయుగ్మ మనుమానము లే దటుగాక యున్నచో
నగణితకర్ణకుండలసమగ్రమణిప్రతిబింబదర్పణం
బగుచుఁ జెలంగునే మకరికాంకిత మై చెలువంబు సూపునే. 134
కమలనూత్రి సుధాకరుకంఠముఁగడపి, బింబమున దీనిమోముఁ గల్పింపనయ్యె
నలికమగ్రంబుపార్శ్వముల్లకుఁ జెక్కు, లందుబింబాఘరంబుబింబాధరంబు,
మంజుభాషిణికంఠసామ్యము[2]వహింప, నబ్జముత్తనుసుమనోజ్ఞమయ్యెఁగాక
వార్ధిజాతసజాతీయవస్తులుండ, నాదరము గాంచు టెట్లు తదాదరంబు. 136
మధువసంగతవిటపసమాజములును, బల్లవాశ్లిష్టవల్లికాపాళికలును
నవతువచ్చునె యీసతిసకలభువన, వర్ణనీయభుజాకల్పవల్లరులకు. 137
మును పాకకృష్ణమూర్తి ఘనము లురియఁగ గిరినెత్తి గోవిన
ర్ధన మొనరింప నత్తెఱఁగు ధా నది చిత్రమె యుంచుఁ గొమ్మయా
రనియెడుకృష్ణమూర్తి మదనాశుగవృష్టిఁ దనర్ప గోవిన
ర్ధన మొనరించెఁ దత్కుచధరాధరయుగ్మము నుబ్బ నెత్తుచుఁ. 138
సరసవయో[3]విభాతమున సారసగంధిగభీరనాభి తా
మరసకుటీరము న్వెడలు మంజులరోమలతాళిరాజి బం
ధురతరపక్షవాయువుల నూత్నతదీయపరాగమాలికల్
వరుసనె రాలి రేక లగువైఖరిఁ బొల్చు వళీవిభంగముల్. 139
సుప్రతీకోత్తమాంగ మీనుదతిపిఱుఁదు, గాకయున్న రత్నాకరకాంచికాప్ర
యుక్తిఁగను నేని తాంతనృత్తోరుసుకర, కాంతిపదపుష్కరస్ఫూర్తిగడలుకొను నె.
కలమగర్భంబు లబలజంఘల జయింప, మల్లెఁబడి నిక్కి కడపటఁబొల్లువోయి
తాలిపడి కాతికంటకాక్రాంతివిరిసెఁ, బరఁగు నెవి వేకమిల జనప్రస్తుతులకు.
[5]తామేటి వెన్నుతీవి న, తిమణిప్రపదములు దనరె దివ్యోరుదిశా
సామజకరోపలికటే, భూమండలి యందుమీఁదఁ బొలుపగుకతనఁ. 1
ప్రమషపదంబులం దొరయఁ బంకజముల్ వనమధ్యసీమఁ జ
క్రములకు నింపుగాఁ దపముఁ గాంచుతఱి స్మధుపాళితోడఁ బా

1. వ - శోభునే. 2. ట - వహించి, యా౬. 3. చ - విహాసమున, ట - విభాగమున.
4. ట - లోత్రేమ. 5. తామరల వెన్నువిఱిచి.

యమి మలినత్వ మందియును హంసకసంగతిచేతఁ బాదసా
మ్యముఁ గని మించె నేరి కమలాత్ములసంగతి ఱిత్తవోవునే. 143
గీ. అలరె వారిజనేత్రాపదాంగుళీన, ఖాళి యావనవనసీమ నడరునవ్య
విద్రుమలతాగ్రకోరకవితతి నాఁగ, నగ్రలాక్షారసంబు సుమాసపముగ. 144
క. అనుమాన మేల నిజ మీ, ననఁబోఁడియె రుక్మబాహునందన యలనా
వినుకలియునుగనుకలియును, మనమునఁ[1]దలపోయ నైకమత్యముఁగాంచెన్.
మ. అనుచో నాలలితాంగి నొక్కచెలి డాయన్వచ్చి యోనెచ్చెలీ
వనవాసంతికకు న్రసాలమునకు న్వైవాహికప్రక్రమం
బొనరింపం జనుదెమ్ము వేగ యన నయ్యోగ్య ద్వైవ మీపాటిమే
లును సైరింపఁగఁ జాలపంచు నది నాలోలత్వముం జెందుచున్. 146
క. ఆపడఁతి యప్పు డవిరి, తూపులచే డీలుపడుట తోఁబుట్టునకున్
దీపింపకుండఁ జని పు, ష్పాపచయాసక్తిపై మనోంబుజ మడరన్. 147
సీ. కైలాగు జతన మీకలువరాచలువరాల్ జీరుకుల్ వారు [2]రాజీవనయన
పాదావధాన మీపరువంపునునుపుఁగనిమలదాఁటుచోఁ గంబుకంఠి
[3]మేలుప్పరంబుతుమ్మెదమందరొద మందటిలుపొదల్ దూఱుచోఁ గలువకంటి
చిత్తేశు చూడు మీచిన్నారిపొన్నారి కేకినీలాస్యము ల్కీరవాణి [డుచు
యనుచుఁదనప్రాణసఖులు నెయ్యంబుమీఱ, నెచ్చరికఁ దెల్పనిచ్చలోఁ ఱిచ్చన
వెచ్చనూర్చుచుఁగలఁగుచువిన్ననగుచు, రామవిహరించెఁబుష్పితారామసీమ.
[4]మ. అరుణాంఘ్రిద్యుతిసారసీకృతసుధీహార్యక్షు హార్యక్షుదో
ర్ధరణార్ధాకృతితాభృతామరకదంబాధ్యక్షు బాధ్యక్షమా
హరణాస్తోకహృషీకచోరకనిరాసారక్షు సారక్షమా
శరకోటీపరిపాటితాంతరరిరంసల్లక్షు సల్లక్షణా. 149
క. సంసారదూరసరణరి, రంసాధిగతప్రశంసరాగహారిణవై
తంసికసంసన్మానస, హంస మహోహంస పరమహంసవతంసా. 150
స్రగ్విణి. ధ్యానకృత్సేవధీ దంభవిద్యానధీ, దానలక్ష్మీనిధీ దాంతహృత్సన్నిధీ
మానభూషావిధీ మంజుభాషానిధీ, జ్ఞానసంమోదధీ సత్త్వసామోదధీ. 151

గద్యము.—ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్రచంద్రచరణారవిందవందనసమాసాది
తసరసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్య ప్రణీతం
బైనచంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1. చ - ట - వివరింప. 2. రాజీవగంధి, 3. ట - మేలుప్పరంబీరసాలరసాలంబు పొదరిండ్లు దూఱుచో. 4. ట-లోఁ లేదు,

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీధర శుభావతార వ, సూధారాధారదృగ్విహార నతమున
స్స్వధన నయబోధన సి, ద్ధ్యాధనలక్ష్మీసహాయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాననమందంబున. 2

క. శుకీలి సంచరించుచు, నానావిహారకేళీలాలసమతియై
యారామ యంతఁ జెంగట, మారువిడారంబు లైనమావులదండన్. 3

చ. చలువలు చల్లుగొజ్జఁగులసందులఁ దుమ్మెదతెక్కసోఁకులన్
వలిపిరిపచ్చ తేనె లిరువంకల జో రనుచోట దట్టమై
లలితపుఁదావు లీనువిరిపందిరి క్రిందటఁ గ్రమ్ము తెమ్మెరల్
తొలఁకెడు కన్నపుంజవికెలో వసియించినఁ దోడినెచ్చెలుల్. 4

క. వినయమున నమనయించుచు, ననరునఁ జేపట్టికుముదినీకన్యకఁ దో
డ్కొని యెగ కేళీశాలన, ...శేషములు [1]విన్నవించుచు వేడ్కన్. 5

ఉ. చిలుకలకొల్కి నాఁచిటిపె చెంగట మ్రోయుచుఁ జేంట్లు చుట్టిరా
కలుపుపువ్వుల గ్రమ్ముజుంటిమంత్రపుఁగంబములందుఁ బైపయిం
బాలయుచు ప్రేలుచు న్నిలుచుచు న్దగు నీవనలక్ష్మి గాజుచా
యలిడుఁ జిన్నిచ్చ కేలఁ జిలుకాంకగ నమ్మనలాడు కైవడిన్. 6

ఉ. కను లసమానసిమ్ఫలవిలాసత్సౌకృతులు లిక్షువంశముల్
గనుఫలముక్తముల్ గురియఁగాఁ దృణరాజములై ఫలోన్నతిం
దనరిన పూగముల్ ... దగఁ జొక్కము త్తైము
ల్చిలికినరీతిఁ బొల్చుఁ గుసుమాసిసతత్కళికాసహస్రముల్. 7

చ. మఱిఁ దనుగాంతు ... చిలుకమావులకు న్వెఱ మానునట్లుగా
నురవుడిఁ జేటక్రొంబగల హారను కెంజిగురాకు మావుల
న్బిరుసులదిక్కఁ జూపి నవపించినఁ ద్రొక్కుచు వచ్చి శంకలే
కరుగఁ ... మీఱ లతాంగి చూచి తే. 8

---

1. చ - ట - విన్నవించిరి.

ఉ. ఊరొల నూఁగులేమ పదమూనినమాత్ర నవీనరాగల
క్ష్మీయుతమై ముదశ్రువులు సీధుకణంబులపేరఁ జిల్కుచుం
బాయక భృంగగీతిఁ దనభాగ్యము మెచ్చుకొనం దొడంగెఁ బ
ద్మాయతనేత్ర చూడు మిది యద్భుతము కాదె యశోకసంజ్ఞకున్.

చ. ముదిత యొకర్తు తేఁట్లు తను మూఁగిన నెచ్చెలిఁ [1]గాన కార్తయై
కుసుమరుమెఱుంగునిబ్బరపుగుబ్బలనొత్తినఁ దత్స్వయంగ్రహా
ఖ్యాదితరసానుభూతిఁ జెలువొందుచుఁ గ్రోవి తదాప్తిహేతుష
ట్పదతతి కిచ్చు మెచ్చి నిజబంధురగంధరజోవిశేషముల్.

ఉ. సామజయాన యీచిఱుతసంపఁగిసొం పరుదయ్యె నంచుఁ నా
ళీమణి మెచ్చరింప నొకలేమ ముఖాంబుజ మెత్తి చూడఁగా
నామహిజంబు పూనె సుమనోఽధికరాగసమృద్ధిఁ గాన నె
చ్చో సుహితాళిసంగ్రహణశూన్యుల కిట్టి తెఱంగు చోద్యమే.

చ. రమణి యొకర్తు నవ్వుచు మరందముఁ బుక్కిట నించి బోటిపైఁ
నుమియఁగ నేగె నప్పుగద యొండొకచెంతకుఁ బోక కేసర
ద్రుమము మఱుంగఁ జేరె నది తోడన తన్ముఖసీధుసిక్తమై
యుమియక మూననే యభినవోపగతప్రసవాననంబులన్.

చ. వనిత యొకర్తు కేళివనవాటి గతాగతఖిన్నయై కరం
బునుపఁగఁ దత్కరగ్రహమహోజ్జ్వలమై ముదితద్విజావళీ
ఘననినదంబు మీఱ [2]సహకారశిరోమణి వేల్పఁ గంటె నూ
తనకిసలానలంబున నుదారమరుచ్చ్యుతసూనలాజముల్.

ఉ. ఏలకితీవయుయ్యెలపయిం జెలి [3]యూఁగ నొకర్తు లీలతో
నాలతి సేయఁగా విని ప్రియాళిము పూవులవాన నించి యు
న్మీలితసీధుబాష్పమయి మెచ్చులఁ దేలఁ దదగ్రసీమ మ
త్తాళియుఁ బాడెడు న్వను మదాంధులచెయ్వులు హాసయోగ్యముల్.

చ. అసదృశధీరతాధికమదాప్తి సుదృఙ్మణు లిద్ద ఱుల్లస
ద్రసకళికోపలబ్ధికయి రాయుచుఁ బల్క సమీరణోన్నమ
[4]త్ప్రసవితశాఖికాంచలకరంబున వాద మడంచె గోఁగు వె
క్కస మగు జంతువైఁ తురే[5]యగంధసువర్ణసమగ్రతానిధుల్.

---

1. ట - గూఢకార్త. 2. చ - ఘనసౌర. 3. చ - నూఁచుచునొర్తు. 4. ట - త్రో... శాఖికాంచల. 5. ట - సుగంధ.

చ. చలువలుచల్లునీడల నిజశ్రమ మార్చిన మెచ్చి చూచుతో
య్యాలి నలరించె వెండియు శుకాలపనాలఘులాలనోక్తిసం
కలనముతోఁ మనోజ్ఞతిలకంబు మృదుచ్ఛదవీజనంబులన్
లలితమరందసేచనములన్ ఘనసారపరాగచర్చలన్. 16

ఉ. కేకిసకొట్టి యొత్తు గిలిగించిన నొక్కవిలోలనేత్ర లీ
[1]లాకలకంఠకూజితముల న్నగఁ జెంగట నున్నపొన్న లీ
లాకలకంఠకూజితముల న్నగుచు న్మనోవిజృంభితా
నేకవిలాసము దెలిపె నిట్టివిపో పురుషానుభావముల్. 17

ఉ. సారెకుఁ బూల కోర్తు తను సన్నలఁ దిట్ట నొకింత పుచ్చుని
ట్టూరుపు ధూపము ల్పికపికోత్కరనాదము పంబమ్రోఁతయుం
గా రతిరాజు సేర నవగంధవహాకులసిందువారశా
ఖారుచిరాక్షి లోలదళికైశికయై సివమాడెఁ గంటివే. 18

క. అని పలికి కురులు బిగియం, బనుపఱచి చెఱంగుఁ జెక్కి పయ్యెద లోడిగా
నొనరిచి యొండొరు మీఱన్, వనజాక్షులు కుసుమహరణవాంఛాపర లై.

సీ. కొమ్మ యొక్కతె చేరి కొమ్మ వంచినఁ గోసె నలరుఁ గ్రొన్ననలొక్కయలరుఁబోఁడి
కలికి యొక్కతె తేఁటి కళికి గొందులు దూఱ నతిసూక్ష్మగతి నవ్వె నతివ యొర్తు
బాల యొక్కతె పూవుఁబాళికై గేలించి యూన నొక్కతె దాని నానయిడియె
ముదితయై మొగడలుముదితయొక్కతె రాల్పఁ జెలువందఁగాఁ నేఱెఁ జెలువయొర్తు
వెలఁదిగురివెంతపొద లొక్కవెలఁదిసూపు, రామణీయకనిధి యొక్కరామపఱచె
నిట్లు వనకేళిఁ దేలుచు నిందుముఖులు, సరసవాచావిలాసంబు నెరపువేడ్క.

రగడ. నెలఁత [2]నెమ్మి నెమ్మిఁజూపె నీకు నీకుజాళినీడ
నలయకమ్మ కమ్మఁదావి నలరు నలరుబంతులాడఁ
గలయ నీడ నీడగాదు కదలి కదలికడకు రమ్ము
వెలఁది నన్ను నన్నువిరులు వేఁడి వేఁడిమాటచిమ్ము
వనిత రాదు రా దువాళి వలదు వల దుపవనసీమ
ననలు గోర గోరఁ జీర నాన నానవెట్టె లేమ
తమ్మికంటి కంటిఁ బొదలఁ దారుదారుచుండ ముందు
కొమ్మ మావి మావిననలు గోయకోయటంచు నిందు

1. చ - ట - లలోనీపాదమేలేదు. 2. చ - ట - నెమ్మినెమ్మిఁజూపెనీకు నాకుజాలిఁ బండ.

కొలఁది గాదు గా దురాశ కొమ్మ కొమ్మనందుఁ బోకఁ,
గలఁకఁ దిట్ట దిట్టవైతి కన్నె కన్నెయుంగ లేక
రమణి ననకు ననకుఁ జేర రాఁగ ఱాఁగనగుచుఁ జేడి
నమరు తావి తావిదా గయాళి యాళి గ్రోల్లలాడి
ముదిత మూలమూలఁ జాల ముడువు ముడువుపగల పూలఁ
బదరనేల నే లతాంగి పట్టుపట్టు జీనువాలఁ
గనిరి లలన లలనవామ్రకలిక కలికచల్గడంగఁ
గనలు కలికి కలికితేల కావికావికనఁ గడంగఁ
గొఱలి పీడవీడనేల గుట్టుగుట్టు నలులమొనల
నెఱయ నింపునింపు నిచట నెలఁత నెలఁత తళుకునసలు
అతివ వట్టి వట్టివేరు నాడనాడ వైచె దేల,
సతులతరమె తరమెయుంగ సరస సరసముడిగి బాల
సావి నిక్క నిక్కగాదు చాలుఁ జాలు [1]దఱుగువపులు
తావివండ దండమాకుఁ దమకతమకమూనుపలులు
క్రొవ్వులేమి లేమిఁజెలులు గుంద గుందరదనయులుఁకఁ
ద్రోవగట్టు గట్టుచాయ తోఁపుతోఁపుముక్కుచిలుక
నంగమలయ మలయపవనె మానిమానిని వడదేరెఁ
జెంగునీకు నీకు ముద్దుచిలుకఁ జిలుకఁబిలువు[illegible]రె
కింక మాను మానుషంబు గెంట గెంటసంబులేల
కొంక కేల కేలఁబూని కొంచె కొంచె పూవుఁబాల
జగడ మొల్లమొల్లకెట్టు చనవు చనవు బలిమితోన
నగిన మేల మేల యని పెనంగ నంగభవుని మోస. 21

జలకేళీవర్ణనము.

క. అని చెలులు సుమాపచయం, బొనరించి మరందకణము లొలికెడు [illegible]
యనఁ దనువుల నునుజెమటలు, చినుకఁగ జలకేళిసక్తచిత్తాంబుజలై. 22
క. [2]వరసీధుమత్తమధుకర, దరశీర్ణనవీనవళిసదళమిళనకళా
చిరశీలితశరశీకర, భరశీతలసరసిఁ జటిసి ప్రమదలు తమలోన్. 23
క. గరువనిలాహతి సమరజ, మిరుగడ రా నడుము భృంగ మొసఁగె న్సరసీం
దిర దాల్చు కమ్మబంగరు, సరిపెణఁ దగు తేఁటితాళిచాడ్పున సుదతీ. 24

1. చ-పగదఁవపులు ట-దరుగుజిపులు. 2. ట-లో నీ [illegible] లేవు.

చ. చిఱునును జెందొవల్ చికిలిచంద్రిక పై పఱవు, ల్పరాగముల్
పఱచిన పైఁడిన్రాఁతవలిపంబులు, పాయని జంటజక్కవల్
కుఱుచతలాఁపుబిల్లలుగఁ, గోమలి యిచ్చటఁ గాననయ్యె నె
[1]త్తెఱు లరాజ[2]హంసవసితాతతి దూఁగెడుడోలలో యనన్. 25

క. [3]బలిసన్నద్ధావరేంద్రో, పలఫలకకవాట మనఁగఁ బరఁగె సరసి యూ
థ్యలు గండపట్టియలుగాఁ, జెలఁగు సరోజములు బిగువుచీలలు గాఁగన్. 26

క. అలిగర్భకుముదముకుళము, వలిజక్కవమేనుసోఁకి వడఁకుచు నంత
ర్గలసితతన్తుతినలరెన్, గొలంకుసిరిచంట సకినె కులికె ననంగన్. 27

క. సూసఁయుతేనాళమానస, సూసం గ్రేంకార మొక్కహంస మొనర్చెన్
పాసిను లట రా జలఖగ, సేసలకెత్తఁగింప సఫరిసేసె ననంగన్. 28

చ. అని కొనియాడి కొన్నలు శయంబులఁ బూని సనర్మవాక్యముల్
పనుపడఁ గోక లూర్చి [4]కరపావడ లంట బిగించి సొమ్ము లో
పున్యన సడలించి యొండొరులయంసము లూఁతలు గొంచుఁ జొచ్చి రిం
పున సరసి న్మగం డొఱలు పుచ్చిన కత్తులఁబోలి బిత్తరుల్. 29

గీ. చెలున లప్పుడు నెలకొన్నసిగ్గుచేత, వక్షములఁ జేర్చిరి కరస్వస్తికముల
నగసి చనుజక్కవలఁ గూడి యేగు ననుచుఁ, బదరి చనుజక్కవల నంటఁ బట్టిరనఁగ.

ఉ. కొండొకపాఁచుపుంగొమరుగుబ్బత యొత్తు గొలంకు డిగ్గుచో
నండకు వచ్చినట్టి చెలియంసము చేతులఁ బట్టి వ్రేల లో
నిండినభీతి నాన్నకళ నేర్పుటక్కై సలరాచమొజ్జకో
దండము వైచినాఁ దఱటుదార్కొనుకైనడి వేణి తూలఁగన్. 31

క. చెలువలు సరసీజలములు, నిలిచిన లోఁ గన్నుఁగవలనీడలు దోఁచెం
జలిచెక్కుఁజండములక్కై, తలఁకుచు సడుగంటు నచటితమ్ములరీతిన్. 32

గీ. చెలులు కొందఱు తమమీఁద జలముఁ జల్లి
మగున లొకకొంద ఱవి కేల మగుడ నాని
రలఘుజఘనాభిఘూర్తాగ్రి సరుగుడెంచు
సలిలములకిచ్చి రభయహస్తంబు లనఁగ.

చ. నెలఁత యొకర్తు నెత్తమ్మిగమునీడ నవాంబుజమంచుఁ గైకొనం
దలఁచి కరంబు సాఁచుటయుఁ దత్కరముం బెఱతమ్మిరీతి నం

1. ప-తెరగలు. 2. ట-హంసకవితానము. 3. ఇది యుఁ బైదియుఁ ట-లో లేవు
4. క-క సపావడలు.

దలరిన నొండు రెం డగుట యద్భుత మం చొకప్రౌఢ నెచ్చెలిం
బిలిచి మెఱుంగఁబల్కె నది మేలమునం దనుఁ జేరి నవ్వఁగన్. 34

సీ. కల్లోలమున నన్నుఁ గదిసి యీఁదుటకు నోయుద్వేలకచజాల యోలయోల
నూటిఁగొమ్మని నాసాటి ప్రేయుటకు నోయుల్లోలకరనాళ యోలయోల
చేపట్టి నావెంటఁ జేరి పట్టుటకు నోయుద్దామకటిసీమ యోలయోల
దగలేక నాతోడఁ దడవుగ్రుంకుటకు నోయుజ్జృంభకుచకుంభ యోలయోల
యోయువిద యిందు రాకున్న నోలయోల
యోచెలియ యూఱకుండిన నోలయోల
యోసకియ యెందుఁబోయిన నోలయోల
యనుచు నుద్దులు గూడి పోరాడి రపుడు. 35

చ. తరఁగల డాయుచున్ మొగవతమ్ములు గోయుచుఁ గేరి తెట్టువం
గరములు పట్టుచు న్మునిఁగి గ్రక్కునఁ దేలుచుఁ జాల పోలుచున్
దరులకుఁ జేరుచుం దఱుముచుం దటఁ దూఱుచు నీట దాఁగుచున్
దొరకొని నవ్వుచుం జెలులు తోయవిహారనితాంతతాంతలై. 36

సీ. కరిహస్తసాదృశ్య మిరవుకొల్పుటఁ జేసి తొడలు రాగ్రభాగంబుతోఁ జలింపఁ
గదళీచ్ఛదాపమ్య మొదవఁజేయుటఁ జేసి నిలువు నుదరము ల్పిక్కఁ బూన
హైమదర్పణసామ్యమలవరించుటఁ జేసి మొలఁగుఁ బిఱుఁదు లెంతయు నిలుకఁ బూన
జలద[1]సాధర్మ్యంబు సవదరించుటఁ జేసి విప్పుగొప్పులు వదొప్రస్ఫుటి నెఱప
హస్తికుంభోపమానంబు లగుటఁ జేసి
చన్నులు నఖాంకురాంకురోచులుఁ దెల్ప
నంబుకేళిక చాలించి యలసగతుల
సరసి వెలువడి తత్తీరధరణి నిలిచి. 37.

చ. చలువలు గట్టి తోఁటి సుమసౌరభము ల్చెలువొప్పఁ గ్రక్కునఁగా
నలకలు చిక్కు[2]వుచ్చి తడియార్చి కొప్పులు వెట్టి పువ్వుదం
డలు గయిసేసి చాలమృగనాభి తనూలతలందుఁ బూసి సొ
మ్ములు ధరియించి లత్తుకలు మోవులఁ జేర్చి సమస్త లంగనల్. 38

క. [3]లీలావతి [4]జలవిహరణ, కేళీకృత్యంబు లెట్టకేలకుఁ గడచం
జాలించి యుచితరచనల, గేళంబున నున్న యట్టికుముదినితోడన్. 39

1. చ-సౌందర్యంబు. 2. చ-దీర్చి. 3. ట-లో నీపద్యము లేదు. 4. చ-విహారణబుల.

కుముదిన్యాదులు మన్మథపూజఁ గావించుట.

గీ. ఓలతాతన్వి యీవసంతోత్సవమునఁ
గోరి మదనుని బూజించుకువలయాక్షి
తనకు ననుకూలుఁడైనట్టి ధవునిఁ గూడి
చెలఁగి మనుఁగాన మనము పూజింత మనుచు. 40

సీ. వలగొన్నగొజ్జంగియెలదీవెమగులున కసదుమొగ్గలు[1] పిల్లనసులుగాఁగ
గొప్పకప్రసవంటిగుమురుటుప్పరిగెకుఁ జెమలునాకులు కేతనములుగాఁగఁ
బ్రబలినసురపొన్నభవనేశ్వరమునకు సుమపాంసువులు వితానములుగాఁగఁ
బొదలినగురివెందపూఁబొదచవికెకు సమదభృంగములు ఘూషములుగాఁగఁ
దనరు విరిదోఁటనగరిలోఁ దావిమావి, జగహజారంబునెడ ఘనసారవేది
కర్ణికాసింహపీఠిపైఁ గలువతేకు, పట్టుజముకాళ మనునందఁ బఱచి యుంచు.

గీ. చిగురుపటమునఁ బూఁదేనె మొగడకణికఁ
గొలువుమెఱసిన మరు వ్రాసి కోపులందు
రతివసంతుల వ్రాసి తత్ప్రాంతసీమ
భ్రమరకీరపికాదుల వ్రాసి నిలిపి. 42

క. ద్రాక్షామధురాధరలు, య్యిక్షుశరాసుం బ్రసూనహేతిదళితఘా
లాక్షు నుచితోపచారవి, చక్షణలై పూజసల్పి రనుధికభక్తిన్. 43

ఉ. దండము నీకు సామిరచిత్రపురదేశశరీర మోడ్పఁగో
లండజరాజగామిహృదయంగమవిక్రమ సంసనంబు దో
ర్దండయశస్సమాశ్రయపితామహవక్త్ర జోహాళు నూనకో
దండవిలాసవీక్షణవిధానధురీణసహస్రలోచనా. 44

ఉ. సాయుధుఁడై త్రిపురధ్రధరుఁడై నిటలాక్షుఁడు గాఢ్పసోఁకులం
బోరెడు నొండు రెండు[2] పురము లైగసేయు టిదేమివింత యే
యేయెడ నేకపుంత్రమువహించి సమస్తజగత్ప్రపంచముల్
మాయఁగఁ జేయు నీయెదుట మన్మథ మానసతీభయంకరా. 45

గీ. చెలువమున నీకుఁ దమ్ముఁడై[3] చెలఁగువాని, ననఘవిక్రమహారిసూతి యైనవాని
గనుఁగవకుఁ జంద్రభానువైతనరువానిఁ, గుముదినికిభర్తఁగాఁ జేయుకుసుమవిశిఖ

క. అని ప్రార్థించుచుఁ గుముదినిఁ, గనుఁగొని మదనునికి వినతి గావింపుమనన్
మనమున లజ్జయు నలఁతయుఁ, బెనఁగొన నొకరీతి మ్రొక్కె బిత్తరికలఁకన్.

1. చ - ట - పిల్లిపసలు. 2. ట - పురములపగసేయు. 3. చ - ట - యలరువాని.

కుముదినీవిరహావర్ణనము.

చ. కలయఁగ మ్రోయుకోయిలల కాకలికాకలనాద మచ్చటన్
నిలిచి సహింపలేక బలునెవ్వగ నుల్లము తల్లడిల్లఁగా
నలసకటాక్షపాతముల నాళిజనంబులవంకఁ జూచుచున్
నిలయముఁ జేరి యేమియు[1] మనీషకు సింపమిఁ జింతఁ గుందుచున్. 48

చ. గోడఁగెడ్డుపావురాలరొదఁగూడి ప్రతిధ్వను లిచ్చు కెంపుటా
గోడిగెల వ్రేలుబంగరపుగూఁడులఁ బల్కెడుచిల్కచాలుచే
నడరు పసిండియోవరులయంత్రపుబొమ్మలు మీటు కిన్నెరల్
గడుసుతిఁ గూడి గమ్మునఁగాఁ దగు సౌధముఁ జేరె నచ్చటన్. 49

చ. చికిలిపసిండిచాయపని చిత్తరువన్నియ వెల్వరాచటన్
నకినెలకోళ్లతోఁ దళుకుఁజాయల గుజ్జరిసేఁపపట్టెతోన్
తళమగు నిండుచంద్రిక ఖురాళముతోఁ హంసతూలపాన్పుతోఁ
జకచకలీను కప్పురపుఁ[2] జప్పరమందమునన్ వసించుచున్. 50

సీ. పలుమాఱు రాచూలిఁ దలపోసి వేడివంపునిట్టూర్పుగాడ్పులు నిగుడఁ జేయు
నిట్టూర్పుగాడ్పుల నిగుడఁ జేసి మెఱుంగుకన్నుల బాష్పము గ్రమ్మఁ జేయుఁ
గన్నులబాష్పము గ్రమ్మఁ జేసి యనంతకంతురాజ్యంబేలఁ జింత సేయుఁ
గంతురాజ్యంబేలఁ జింత సేసి మనోంబుజమునఁ గోర్కులు కొనసాఁగఁ జేయు
సరవిమైఁ గోరుకులు గొనసాఁగఁ జేసి, కలయు వలపంతఁ జింతంతఁ గళవళించు
నిట్లు కుముదిని యానంగహేతిహాలహ, లార్చి సైరింపఁగాలేక యుమ్మలికలోన.

ఉ. ఆమెలమావితోఁపరుల నాసవమాధవికాలతాగృహా
చ్ఛాయల నాసితాభ్రకృతశయ్యల నాకమునీయదేవతా
నాయకరత్నకేళిసదనంబుల నాఁ[3]విరిచప్పరంబులం
బాయక యూతనిం గదిసి భావజకేళి సుఖింపఁ గల్గునే. 52

సీ. పాదాబ్జములతోడ్త్రుపాటు సేయవచ్చుఁ జెలిమి గొబ్బునఁ జెంతఁ జేరనీక
నినుపారఁ బాఱుకన్నీటి సేయనవచ్చు నోంచెఁ గన్నార వీక్షించనీక
వడఁకొందు మై పరవశత సేయనవచ్చుఁ గవలించెఁ బలుకులు వినఁగనీక
[4]యుజ్జగింపఁగరాని లజ్జ సేయనవచ్చు నచటఁ గేలునుగేలు నంటనీక

---

1. ట - యెనునింపులుగామిని. 2. క - మంచముపైనుపరోన్నతిన్. 3. ట - సరి చప్పరంబులన్. 4. ట - బుజ్జగింపఁగరాని.

మనసెఱుంగని చెలియ నేమనఁగవచ్చుఁ, బిలిచెమఱికొంతతడవందునిలువనీక
యని తలంపఁగఁ జింతాలతాధిరూఢ, సర్వకషశాంకురమ్ములు దలముకొనియె.
చ. తనువున నిండి కాలుకొను[1] తాపము సోఁకు సహింపలేక జీ
వన మతిశైత్యకాంక్ష నిజవాసము వెల్వడి కర్ణకూపశీ
లనసరసప్రఫుల్లకమలద్వితయంబున విశ్రమింప వే
గనటకువచ్చెనో యనఁగఁ గన్నులఁ బ్రాణము నిల్చె[2] లేమకున్. 54
శా. ఆలజ్జావతి [3]నంత నొక్కచెలి డాయ న్వచ్చి యాశ్చర్యదో
లాలీలాలసచిత్తయై యకట యేలా వచ్చె నీ[4]వంత యీ
నాళీకాయతనేత్ర కంచు మదిఁ జింతం జెంది తద్దీనదీ
నాలాపంబులచే లతాంతశరబాహాప్రాప్తి నూహించుచున్. 55
చ. అలకలు గూడదిద్ది సరు లల్లన చిక్కడలించి జాలుగా
నొలికెడు బాష్పము ల్తుడిచి యొయ్యనఁ బయ్యెదకొంగుఁ జేర్చి సొ
మ్ములు సవరించి ఘర్మజలము ల్తొలఁగం దడియొత్తి యొత్తి తో
య్యలి నెదఁ జేర్చి చేర్చి కరుణాకులగద్గదనిస్వనంబునన్. 56
చ. చెలియ యిదేమి నేఁడు గడుఁ జిత్రము నీదు తెఱంగుఁ జూచినం
దలఁపఁగరాని బెట్టిదపుఁదాపము రూపము వింతకోపమున్
నెలకొనినట్లు తోఁచె నిది నిక్కము దక్కులు పల్కనేల నీ
కలఁకకు నొందు కారణముఁ గానముగా మదిఁ జింతసేసినన్. 57
సీ. దగరతేఁటులకప్పు పగఱనీటులఁ గప్పు నలుదపెన్నెఱికొప్పు వదలెనేల
మెఱపునక్కులఁ జిక్కువఱపు చెక్కులసొక్కు లలఁతినిద్దపుఁజెక్కు లడలెనేల
చలువ[5]చాయలఁ జేర్పు కలువపూవుల నేర్పుఁ దెగడుకమ్మనియుదార్పు దొరలెనేల
పసిమి తీవలమించు [6]మిసిమి తేసలమించు వలపుమ్మెఁ గ్రమ్మించు వాడెనేల
మొగడతమ్ముల జిగినేలి పొగడఁజాలి, నిగుడుచన్నులఁ జెమటలు నిండెనేల
తళుకుఁ బేడిసకవచాయఁ దఘుకఁ జేయు, నేర్చుకన్నులఁ గెంజాయ నిలిచెనేల.
ఉ. గోమగునీమొగంబు గనుఁగొన్నను గ్రొన్ననవింటిదంటచే
బాములు నోమినట్లు గనుపట్టెడు నిట్టియెడ న్మఱుంగు లిం
కేమిటికే మిటారి తలఁ పెల్లను దెల్లమి గాఁగఁ దెల్పవే
యామకరాంకునైనను జయంతునినైనను వెత్తు నిత్తఱిన్. 58

1. చ - తాపము సైఁపఁగ లేకయంత. 2. ట - నొయ్యనన్. 3. ఉ - నొక్కనాఁడు.
4. చ - ట - చింత. 5. చ - పూవుల. ట - తావుల. 6. క - ట - సుసిమి.

చ. అన మది నుట్టు పెట్టికొని యున్న [illegible]
చనములఁ జాల [1]జాలుకొని జాతిన [illegible]
వినతముఖాబ్జయై మిగుల [illegible]
క్కని సెగఁజల్లు [illegible]. 60

ఉ. ఏమిరెయొకో యెఱుంగఁ జెలి [illegible]
యామనిసొంపుఁ[2] జూచఁ [illegible]
బై మననీని కాఁక [illegible]
గోమలి యిప్పుగా [illegible]. 61

[3]చ. అని చెలి వెంటియుం బలుకు నంబుజనేత్ర [illegible]
కనుఁగొనినట్టి యాకు [illegible]
బెనఁగొని యుండు [illegible]
మనమున దీని కేల [illegible]. 62

చ. వనిత తలంపులోని [illegible]
జని [illegible]
ల్లను సవిశేషరీతిఁ [illegible]
వనిపినఁజాలు [illegible]. 63

—— సంధ్యాకాలవర్ణనము. ——

క. పగటిసెగ [illegible]
నిగుడ [illegible], [illegible] [4][illegible]. 64

చ. ఇనుఁ డపరాద్రియం దొలఁగ [illegible]
[5]గనుఁగొనుఁ డంచు [illegible]
నునిచినయట్టి [illegible]
వనతరుశాఖలం [6]దొరఁగు [illegible]. 65

మ. దినలక్ష్మి [illegible]
స్తన [illegible]
తనతారావర [illegible]
గినుకం [illegible] [7][illegible] సంధ్యాసమయంబునన్. 66

1. క - జాలుకొనఁజాతెను. 2. ట - జూచఁ [illegible]. 3. ట - [illegible] ముందు మాటుగా "అనిన" యని వచనము గలదు. 4. చ - [illegible]. 5. చ - కను గొనుమంచు. 6. చ - ట - దొరఁగువన్నెలను. 7. ట - [illegible].

[2]సీ. [illegible]ప్రపాతనగంబునఁ బుట్టిన ప్రవాళపుంజ మనఁగ
[illegible] తోఁగ [illegible] యనఁ బ్రార్థింపఁ జనుచక్రపంక్తి యనఁగఁ
[illegible] కెంపుచప్పర మనంగ
[illegible] తరుణసౌదామనీధామ మనఁగ
[illegible] ద్వేషి యనఁగ
[illegible] నైసర్గిక
[illegible] జనుచు
[illegible] [4]ధాతు[illegible] దనరె సంధ్య. 67

చ. [5][illegible] యళికైతవంబునం
[illegible] యుచితధ్వనితో నిజకర్ణికాకలా
[illegible] బద్ధశాంబుజముష్టిఁ బట్టెఁ దే
[illegible] స్థలినాత్ముల నాఁపఁజాలరే. 68

సీ. [illegible] కేసర [illegible] వెలిఁ బర్వుతాపాగ్నిఁ దెలుపుకరణిఁ
[illegible] తూలించె మమునని దూఱుకరణి
[illegible] పైకాఁక నానఁజాలక విష మానుకరణి
[illegible] నలరాజునలుఁగుపై వ్రాలుకరణి
[illegible] నిలుచు నాసంగసాయకానీకహాతికి
[illegible] గాంతు నెడఁబాసియొక్కజక్కవ వెలంది.

సీ. [illegible] హంసమండలము మున్నరుగు లెట్టు
[illegible] ఋక్షసంఘము సంచరించు లెట్టు
[illegible] చేచకంబులు విజృంభించు లెట్టు
[illegible] జక్రములెల్ల [6]నఱచు లెట్టు
[illegible] హారితహారిగుణహారిహావిరళనసరణి
[illegible] చీఁదిమిరములలముకొనియె.

చ. [illegible] పరీవినూ
[illegible] [7][illegible]
[illegible] బకంబులో యనం
[illegible] తగు తారకావళుల్. 71

---

1. ట-లో-లేదు. 2. [illegible]ప్రపాతనగంబునఁ బుట్టినట్టిప్రవాళపుంజమనఁగ.
3. చ-[illegible]. 4. [illegible]. 5. [illegible]. 6. ట-నడలు. 7. క-[illegible].

చ. ఇనకరతాపతప్త యగునింద్రదిశాసతి కాఁక దీఱ మో
మున నిడునూతనామృతసముజ్జ్వల మా పటికంపుగిండి[1]లా
గున నెలదోఁచెఁ దోఁచెఁ బయిఁగ్రొందొగ రప్పుడు నెమ్మితో [2]నిశా
వనిత మెఱుంగుపట్టిన రుపారపుఁ జంద్రికపావడో యనన్. 72

మ. తొలుగెంప న్నలఁ గింపుమై నలఁది తోడ్తోఁ బ్రాగ్దిశాతన్వి గ్రొ
న్నెలయన్ పాపని దానమార్పు మును గన్నీ రుబ్బనా నూత్నర
శ్మలు మించెం బిదప న్విరుద్ధసలిలంబు ల్వర్వెనా వెన్నెలల్
నలువొందెం బయి దృష్టిబొట్టనఁగఁ జిహ్నం బొప్పె నీలద్యుతిన్. 73

సీ. విధుఁడౌట లోకైకవేద్యంబు గావింప శ్రీవత్సచిహ్నంబుఁ జేర్చెననఁగ
సోమాభిధానంబు సువ్యక్తమొనరింప నెఱుతఁ గప్పుధరించి వఱలెననఁగఁ
బద్మాసనుం డౌటఁ బ్రకటంబు గావింపఁ [3]గలహంసఁ జెంగట నిలిపెననఁగ
ద్విజరాజవిఖ్యాతి నిజముగా నొనరింప హోమపావకరక్ష నూనెననఁగ
నబ్జనామంబు సార్థమై యతిశయిల్ల, మత్తమధుపంబుఁ జెంత నమర్చెననఁగ
నంకసంయుక్తుఁడై చెలువందె నపుడు, కమల[4]గర్వవిదారి రాకావిహారి. 74

చ. నెలకొని రాజు తేజములు నించుచురాఁ గుముద[5]ప్రచారముల్
దళములు విచ్చియుం బొగడుదాల్చె దళంబులు వేయి గూర్చియున్
విలసనమొంద దయ్యె నరవిందగణంబు లినుండు నిల్వమిం
దలఁప బలప్రచారములు ధారిణి నీశ[6]గుణానురూపముల్. 75

చ. విరహులపైఁ గరాస్త్రముల వే నిగిడింపఁ గడంగి కందు చ
క్కెరవిలుకాఁడు వెక్కసపుఁగిన్కఁ దొలంక మృగాంకబింబమున్
విరివిలుచుట్టుగాఁ దివియ వేమఱు రాలు తదీయసీధుశీ
కరములకైవడిం దొఱఁగె గాఢతుషారతుషారవారముల్. 76

సీ. కలువకొప్పెరలజక్కవయూర్పుసెగఁ గ్రాఁగునులివెచ్చ[7]పూఁదేనెజలకమాడి
తఱినిండుజాబిల్లి తళుకుబొక్కసములోపల మించువలిమంచు [8]వలువఁ బూని
విరిబొందుమల్లెపూబరణులనెత్తావి జడియు పుప్పొడిగందవడి యలంది
[9]చిలుకునీరుదొలంకఁ దెలివొందు నెలచట్టుపళ్లెరంబుల మ్రోల బంతిసాఁగి
యలరుఁబొదరిండ్లముంగిళ్లవలఁపుకలన [10]నలయుజవరాండ్ర క్రొల్లన్ను చెలులఁ
పండువెన్నెలచిలువాలపాయసంబు, లారగించెఁ జకోరరాజాన్వయంబు [గూడి

1. చ-ట-బాగున. 2. క-దిశావనిత. 3. చ-నలహంస. 4. చ-గర్వాపహారి. 5. చ-ట-ప్రతానముల్. 6. ట-రణానురూపముల్. 7. చ-ట-పూనీట. 8. చ-చలువలూని. 9. ట-చినుకునీరు. 10. చ-నలరు.

[1] సీ. బలిధామ మెససినఁ బట్టి బంధింపదే చీఁకటి దళమేది చెదరెఁగాక
యుడువులు బలసిన నడఁపదే నీహ ప్రకంపనాకులవృత్తిఁ గాంచెఁగాక
రాజు చేరినఁ గానరము మాన్పదే యంక మవినిశ్చితాకృతి యయ్యెఁగాక
దుర్గేశుఁ డంటినఁ దసుసుచే యలకప్పు షదమేది కదలక యొదిఁగెఁగాక
రోదసీపూర్ణవిధుపాదరోచమాన, విపులధారావిశేషమై వెలయు దీని [చె.
మహిమచేఁ దూఁగ వెయి శేషములిన గుణము, లసఁగ వెన్నెలజగమెల్ల నాక్రమిం

వెన్నెలవచనము.

వ. వెండియుం బుండరీకభవాండంబునం దంతతండంబుగా నిండుపండువెన్నెల [2] బిరుదుకస్తూరితోడఁ జుక్కలను జొక్కపుటరవిరులు వలగొన నునిచి తావి గట్టిన నిశాకాంతుఁ డనుదంతపుబరణి నిర వగు తెల్లగందవడిఁ బగలు గగనమణి నిగిడించిన సెగలఁబొడమిన బడలిక నడలి బిసకుసుమరసమును జమరి పురరోదసియను చెలువ [3] చలువనెలకొన మైనెల్లఁ జల్లికొనిన మొల్లంబున నుల్లసిల్లి మఱియు నాత్మీయసాత్వికదశాసముచితంబుగా శీతలతరశీతకర శిలాతలంబులఁ జొక్కి జీరుకలాడుచు మందపవమానకందళస్యందమానేందీవరమరందధారాసందోహంబులం దేలి యోలలాడుచు నెల్లెడ వెల్లివిరియు నుల్లోలతల్లజంబులఁ [4] బిల్లదీవు లాడుచు, నుత్ఫుల్లమల్లికామతల్లికావేల్లిత నల్లకీకుడుంగంబులఁ గడంగి డాఁగిలిమ్రుచ్చు లాడుచుం బిసాళించి మఱియు నలుకం గలయికలకుఁ దలఁపడని చెలువ [5] కీలితములు గిలుబందలంచు చెలువున జాలకంబుకన్నంబులఁ (బ)వేశించి తలిరుగుమురుల నిరవగు నిరులు విరియించు వెరవున నీరములసందులు దూఱి గగనావతరణక్రమంబు నపనయించువడువునఁ జంద్రశాలావిహారలోలబాలాకపోలఫలకంబుల నధివసించి, కనయొడలి యుడుజక్కన చెలువలయూర్పుసెగల నొగిలి [6] సెగమాన్ప తెఱంగునఁ బంభోవసంధానసారిత్రాంత కాంతాకుచాంత నిరాంతస్వేదంబులాని, మఱియు, నింద్రనీలమణిమయసౌధవిటంకంబులకు ధవళపారావతచ్ఛన్నంబై పావిగల తీనగుంపులకుఁ బూవుజొంపంబై కాసారతీరంబులకు మించుగల యంచపిండై, బంగరుముంగిళ్లకు రంగవల్లికయై, మఱియుఁ గఱకుదొర తెఱంగునఁ దమ్ముల నొగిలించుచు, దైప్తికునిపోలిక దెసలుగడచుచు భోగివడువునఁ గడివోనిచలువలు చాల్చుచు నారదుని [7] వడువున జగడాలు


1. ట-లో సీసపద్యము లేదు. 2. చ-గుఱుతు. 3. చలువలలముకొన. 4. చ-బిల్లదిప్పాడుచు. 5. చ-నిశితములు నిలుపుందబంచు. 6. చ-జలమాను. 7. చ-రీతిని.

పచరించుచు నెఱుకు తెఱంగున నిర్జ స్వర్గద్రోయుచు నానుసిగోమునఁ గోష్ఠుల నలరించుచు మానిని [1]యనుపుచు నుడువులు నాఁగుచుఁ [2]గాకము లకు నభిసారికానీకములకు నడలు నెంచుచుఁ దరంగితతిమిరంబులకుఁ గురం గేక్షణావారంబులకుఁ గలువసొంపులు [3]నింపుచు, మఱియు నొక్కయెడ లలితమణిమయసౌధతలంబులఁ బ్రసవశరకేళికై మల్లాడు నిజవల్లభు లల్లన పోఁకముడి [4]కేల సడలించినఁ బెగడునడి వెగ్గలంబుగ వగ్గలి డిగ్గనలేచి వాతాయనాయాతశీతకరకరాంకురంబులఁ దారి గప్పుటకునికి మనంబునఁ బెనఁగొనిన నాన నానతవదనలై కెళవులు గనుఁగొను సమోహాంగనల మెఱుంగుకన్నులచాయఁ దుఱంగలించుచు, మఱియు నెల్లెడఁ బాల వెల్లి వెల్లివిరిసినచందంబున సందంబు చూపు బయటు చిట్టకంబులకుఁ [5]బట్టువడని ముగుదలఁ దదీయాంగంబులు బయలుపఱుపఁబూనినతెగువ చాతుర్యంబు లకుఁ దార్చి పేర్చినతమిఁ గట్టువాదిట్టనుగలు సల్లాపదకవ్యూహంబులఁ దేలిం చిన నెలవులఁ జెలువార నెరసిన హారమౌక్తికంబు లసిరేఖ వెన్నెల తేఱం బోవుసకియల వికావికనవ్వు నవ్వులేపిలుల సంతకాంతి ప్రకాశంబుల నిండి చూపుచు, మునుపు ననుపుగల మగని మనువున ననయము ననుపఱుచి వెండియు నొండొకతె యందనుండఁ గని చేరి నారకు దూఱి మగిడి చను నెడ వెనుగదిసి ప్రియంబులు వలికి పదంబుల ప్రాలి ... నగనవ్వి మొగంబులు మగిడించి చేపట్టి సవరించి ... జగజంత దగఱనుగువల కంకణంబుల సంకితంబులైన ... నీరికలెత్తుచు సనుంగుఁజెలుల వచనంబులు విని యనాథ్యంగనాసంగ ... రోపించి క్రించుఁదనంబు గల్పించుకొని ... నిజ ప్రాణనాయకులు మగిడి చనిన నిగిడిన నెవ్వగఁ ... పొంది జాఱు కన్నీరు ... కాంతిచేసి చూపుచు, నొండొరువు ... మటలు దోలఁక నలయికలు దలంపక ... ణంబుఁ దెలుపువిధంబునఁ జెన్నగు వెన్నెలకుప్పలు వోసి ... గడువడినపరు నీమన్మకశైలన శైలనకప్పురగంధుల ... బింపిల్లు గుఱియు ముత్తియపుఁ బేరులజాలుతోఁ బొత్తు గలియుచుఁ బ్రకాశించి య

1. బ-యొనుపున. 2. చ-గోరతములను నభిసారికానికరములకు. 3. చ-నింపుచు విజృంభించి. 4. చ-దోడివి. 5. చ-మట్టువడని.

మృతప్రసంగకవిధుండు దయార్ద్రహృదయుండై యఖిలభువనంబు సత్త్వప్రధానంబు గావించె నన మించి రోదసీవలయంబు కర్పూరఫలకకల్పితంబను శంక నంకురింపఁజేయుచు విజృంభించె నట్టిసమయంబున. 79

క. కంతునకుఁ దోడు రాకా, కాంతుఁడు కరకాండముల వెగడుపడఁజేయం గాంతాలలామ కంతట, సంతంతకు మేనికాఁక యగ్గలమైనన్. 80



మన్మథాద్యుపాలంభనము

క. నెచ్చెలి వెచ్చగ నూర్చుచు, విచ్చలవిడిఁ బెచ్చుపెరిఁగి వెగడుపడుచు నా పచ్చవిలుకానిమైత్రిను, దుచ్చంద్రుల ననియె నత్యరుంతుదఫణితిన్. 81

సీ. రాజహంసంబుల మార్త్యవాజిసంభరణపాత్రము చేసె నేజగత్ప్రాణమూర్తి
బహువాహినీభర్తఁ బ్రబలార్తకేతుచయంబు మోయించె నేయుసమశరుఁడు
దుర్గాధిపతిమూర్తి దారయించె నార్తపాదవిజృంభణంబు నేకువలయాప్తుఁ
డతిగంధతతులచే నాత్మానుగత్రేణిఁ బూనించె నేనుమనోని[1]ధానుఁ
డట్టిబాష్టిన్యశాలియు నట్టియతనుఁ, డట్టినన్మార్గవర్తనుఁ డట్టిసురభి
కీర్తనుండును నీరీతిఁ గెరలిభీరు, హానన మొనరింపఁ గడఁగి రేమనఁగఁగలదు.

సీ. అంధకప్రియసూతి నైవిషపంకసంకలితాంకము వహించుఖలుఁడ వీవ
యనయమ్ము నెత్తమ్ములనె మాఁటుకొని నత్ప్రధానత ల్పెఱచు నీమేనమామ
ధరణి నెల్లెడఁ బ్రసూతప్రసవఖ్యాతి వహియించి తిరుగు నీసహచరుండు
భానువద్రుహజాపాండుచ్ఛదాపకర్షణ దంచలుండు నీసహజమిత్రుఁ
డకట నప్పక నిూరు కృప్సాలకాప, కారవైరస్యమున ధర్మదూరులగుట
భీనువిజయోహీనగుణాసభిఙ్ఞస్పష్టి, నవని దుష్టచతుష్టయం బగుట యరుదె.

చ. కనుగలిల్లు నంటకయు [2]ఖంగని మ్రోయుగుణంబు గంటిలే
కన యిసుమేసఁ గాఁచినకాండములుం గలయట్టిమేటి జో
దున కతనుప్రభావపు కేసర్పడ లక్ష్యముగాదు భీరువుల్
మనసిజ దోస మాఁడుకోల మానఁగదయ్య తలంచి మ్రొక్కెదన్. 84

సీ. ఒనఁగఁగాఁబోలుఁ గల్పోద్యదగ్రహరమూర్తి పుష్పచాపము పేర భ్రుకుటిలతిక
దయసేయఁగాఁబోలు లయకాలశిఖియలిస్తోమశింజని పేర ధూమరేఖ
సంఘటింపఁగఁబోలు సంవర్తసమవర్తి టంకారముల పేర హుంకృతములు
కరుణింపఁగాఁబోలుఁ గల్పాంతరవి హల్లకాస్త్రసంఘము పేర నంశువితతి

1. చ-నిధానపట్టి. 2. చ-ఖంగునవారియగంటిలేక గ్రక్కున.

యుపథ వెట్టఁగఁబోలు మహోగ్రకాళి, వాయురథ మనుపేర నిశ్వాసపంక్తి
కాకయుండిన వారూరకయ వసింపఁ, నీవెప్పుడు లోక మేఁగ్న వే భావజన్మ. 85

సీ. కోకస్తనియటంచుఁ గుందింపఁ జూచితే తనుఁ జకోరాక్షి యనరాదె
యరవిందపద యంచుఁ బొరపొచ్చెమందితే కువలయామోదగ్గకొనఁగరాదె
తిమిరకైశిక యంచుఁ దెగువమైఁ జూచితే కౌముదీనగహాస కానరాదె
యహిరోమలత యంచు నలయింపవచ్చితే తారకానన దయఁ దలఁపరాదె
యహితగుణశాలినియటంచు నరకఁ బూన్న, నిపహాలిలాభిరామను నన్నింపరాదె
చాలఁ జెప్పెడిదేమి యీచంద్రనదనఁ, బ్రోవఁగారాదె పోఁగమా సీవిలాసి.

సీ. జింకపేరిటఁ గందఁ జేసె నింతియకాని హరుఫాలశిఖి చాల నంటవయ్యె
మించుపేరిటఁ గరఁగించె నింతియకాని బాడబశిఖి క్రిందుపఱుపదయ్యెఁ
గాంతిపేరిట నీఱు గప్పె నింతియకాని రాహుదంష్ట్రాగ్ని దాఁ గ్రాఁకదయ్యె
నుదయరాగము పేర[1] బొదిగెనింతియకాని ప్రాగద్రిదవమూర్తిఁ బఱపదయ్యె
నకట నీవోషధీశుఁడ వగుటఁ జేసి, సంతరించిరివో శిఖిస్తంభనంబుఁ
గాకయుండిన నవినిన్నుఁ గ్రాఁచకున్నె, పాంథసంతతిపుణ్య మాపాటి చంద్ర.

[2]సీ. మొదల మహాబిలంబునఁ దేజరిల్లుట కుంభలాకృతిని నిందుండవగుట
విషముతోఁ గూడ నావిర్భావమందుట బహుపాపపిసూప్తిఁ బొందుకొనుట
సదలనీక శశంబుఁ గడిమిమైలోఁగొంట యాబాల్యకౌటిల్య మందుకొనుట
రాజితవీక్షణశ్రవణాంచితుఁడవౌట తరుణమనోద్రాసమనుప్రుఁగొనుట
నీవు పెనుబాఁపవేఁడవై నిలిచితరయఁ, గ్రూరభావంబు నీకసాధారణంబు
భయదవిషధారి తలక్రిందుపఱుపఁజాలఁ, డతఁడు సీలీల నీలకంఠావతంస. 88

చ. ఎలమి శుకాదికద్విజసమీహితదివ్యఫలప్రదుండవై
యలరుచుఁ గాలకంఠనుతి కర్హుఁడవై సుమనోనురాగివై
యలఘుమ[3]రుత్సమాశ్రయుఁడవై తగుమాధవ నీవు నీనుదృ
క్కులల నలయింతువే మధుపకోటులఁ బంచి దయావిహీనతన్. 89

చ. అలులు మధువ్రతంబులు సుమాస్త్రుఁ డసంగుఁడు పక్షపాతి చు
క్కలదొర కోకిలంబు బలికాకుల పెంపుడుగున్న ప్రాప్తన
త్ఫలదళనం బొనర్చు శుకపంక్తి యిపన్నియుఁ ద్రోఁచి పోవఁగాఁ
దలఁచిన నోసదాగతి సదాగతివీవనుమీ లతాంగికిన్ 90

సీ. ప్రత్యగ్రవక్రదంష్ట్రా[4]శిఖాచయ మనుపట్టుకాఁటుల సాటెఁ బట్టిపట్టి
శ్వాసభాస్త్రికమరుద్వ్యలమానవిషము లక్కకటుకుమంటలసాటెఁ గాఁచికాఁచి

---

1. చ-బొదలె. 2. చ-ట-లలో లేదు. 3. చ-మరుత్సఖా. 4. క-దంష్ట్రాశగ.

యూథీలసృక్కాగ్రలాలాద్రవం బనునలఁతినీరునసారె నద్దియద్ది
యత్యంతభయదజిహ్వాంచలం బనునాకుఱాఁతిచే సారెకు రాచిరాచి [సతనుఁ
త్రాఁచువాక్రొల్కి యుందుఁగంటంపుఁగొండ, యోజనిన్నాశుగముఁ జేసియొసఁగె
వేయఁగాఁబోలుఁ బనన కాదేని సకల, జీవనం బగునీవింత సేయు టెట్లు 91

చ. అని సుమబాణచైత్రపవనాబ్జుల నెచ్చెలి దూఱునంతలోఁ
దనువున హెచ్చినట్టి పరితాపము సైఁపఁగలేక యప్పు డ
వ్వనరుహపత్రనేత్ర నెఱవా ఱెడుక్రొల్లనుదోయి ఱెప్ప లో
య్యనఁ గదియించి సంజ్వరభరాలసయై పొరలాడునంతటన్. 92

చ. చెలి కలఁకం దలోదరికిఁ జెందినతాపముఁ [1] జావునేర్పునం
జలువలు నింపఁగాఁ దలఁచి సారెఁ బటీరతుషారనీరముల్
జిలికులుఁ గప్రపు ల్గుముదతామరసంబులు నించి హైమందవో
పలకృతవేదికాతలముపై మృగలోచన నుంచి గొబ్బునన్. 93

క. విలువ యిడరాని చలువలు, చెలువకు నొనరించి [2]పయినుశీరవ్యజనో •
చ్ఛలసజనితమందానిల, వలసంబునఁ గొంతకొంత వాడడలింపన్. 94

క. తనువొంది యొయ్యనొయ్యన, కనుదమ్ములు విచ్చిచూచి క్రమ్మెడుకన్నీ
రనయము ఱెప్పలఁ గ్రుక్కుచు, ననియెం జెలితోడ ధైర్య మవలంబముగాన్.

సీ. చెలియ నేఁ బెంచిన యొలపూవిమోకకు సేనంతికకుఁ బెండ్లి సేయవమ్మ
సుదతి నేసాఁకిన శుకశారికల దేవతామందిరములకుఁ దార్పవమ్మ
సుగుణ నేఁ బెంచిన మరువంపుమడికట్టు లప్పటప్పటికిఁ బెం పరయవమ్మ
[3]పడఁతి నేనడపిన బాలసారంగంబు ఋషినివాసముల కర్పింపవమ్మ
యుబులు నాతోడఁ గూడఁగూడి యాడునట్టి, నెచ్చెలుల నెల్ల నీవు మన్నింపవమ్మ
భావిజని నైన నాతఁడె భర్తయగుట, కింతి మరునకు మె నప్పగింతుఁ గాన.

చ. అనుచు నడింగడంగి కుముదాప్తునిక్రై యెదు రేగునంతలో
ఘనసిభవేణి ప్రేలుటయు గ్రక్కునఁ బువ్వులు రాలెఁ దో నురం
బునఁ బొరఁబాటినట్టి యలపూర్ణశశాంకమయూఖపంక్తి వె
న్నున నెసదుస్సి పాఱె నన నూత్నసరోరుహపత్రనేత్రకున్. 97

క. అత్తఱి సఖి దగ్గఱి యయ్యో, బిత్తరిఁ దనబాహులతల బిగియించి కడున్
మొత్తని మేచెమటలు నడి, నొత్తుచు విధుమణివితర్ది నునిచినయంతన్. 98

చ. కలఁక తలంక నేత్రములకాఁకఁ బెరల్పఁగఁ జేరవచ్చెనో
పలుమఱు నేత్రరాజ మునఁ బయ్యెదకొంగు మెఱుంగుఁగన్నులన్

1. చ-మాపు. 2. క-చెలులుశీత. 3. చ-వనిత.

నిలిపి లతాంగి యేఁచు మది నెవ్వగతోఁ గురరీపరంపరా
కలితనవీనదీవతరకాకలికాకలనిస్స్వనంబునన్. 99

క. ఈరీతి నెమ్మనమ్మునఁ, గూరిన వగ నేఁచునట్టి కుముదిని నెచ్చెలిఁ
జేరిచి చెక్కుల డిగుక, న్నీరు కరాబ్జమునఁ దుడిచి నెచ్చెలి పలికెన్. 100

చ. వదలుదురమ్మ యాత్మకులవర్తన మీలువు మాలి సాగెనున్
బదరుదురమ్మ లేఁదలిరుఁబ్రాయపు మేని సలంతురమ్మ యు
ల్లదరుదురమ్మ మందుశశి క్రిసఁ దలంకక సందు నెన్నలన్
గదియుదురమ్మ యిత్తెఱంగు కన్నెకుఁ జెల్లునటమ్మ నెచ్చెలీ. 101

మ. మెలఁతా నీవిఁకఁ జింతసేసెదవు సుమ్మీ వీరసేనుండు నీ
లలితోద్యానముఁ బాసి వచ్చి నిజలీలాగేహముం జేరె నా
చెలువుం డచ్చట నుండఁబోలు నిఁక నీచేకంకణం బిమ్ము నీ
వల కేళీవని కేగి యీక్షణమె నీప్రాణేశుతోఁ దెల్పెదన్. 102

సరళిక చంద్రభానుకడ కేగుట.

క. అని తెలియఁబలికి యప్పుడా, వనితకుఁ గ్రమ్మఱఁగ శిశిరవస్తువు లెల్లం
బనుపఱిచి యాకెవలయము, తనచేఁ గొని కుబ్జికోటి సరళిక యంతన్.

ఉ. చెంతఁ దనర్చు కేళివనిఁ జేరి నికుంజము లెల్లఁ గాంచి య
త్యంతసుగంధబంధురలతాంతనితాంతవిలోలగుచ్ఛకా
శ్రాంతనరన్మరందరససంగతభృంగతతాంతరవాన్వితా
శాంతలతావితానకలికాలయ మొక్కటి డాయవచ్చినన్. 104

క. మును తావీణియ మీటుచుఁ, గనుఁగొన్నలతాంగి మోవు కన్నులఁ గూడుటన్
గనుపట్టఁ జంద్రభానుఁడు, మనసిజశరఘూర్ణమానమానసుఁ డగుచున్.

ఉ. నీపవనీధునీకమలినీమకరందమిళన్నిలిందగ
ఙ్ఞాపటుఝంకృతుల్ సయిఁపఁజాలక నీలకచాకుచాంతరా
రోపితమైన డెందము మరుద్వ్యధ సహింపఁగలేక చిక్కి లీ
లాపరికల్పితైందవశిలాతలశీతలవేదికాస్థలిన్. 106

క. పవళించి చందనాచల, పవమానకిశోర [1]చలితఫలగళితరసా
సవమత్త[2]కీరశారీ, రవములు వెట్టుగ హృదంతరం బెరియింపన్. 107

క. తలపోయుఁ దలఁకు పలుకుం, దలవంచుం దస్తరించుఁ నహాహా యనుఁ లోఁ
దిలకించుం బులకించుం, బలికించు న్వట్టిబయలు భామా యనుచున్. 108

1. చ-జని●ఫల: 2. క-కీరశారికారవములు.

చంద్రభానుని పరితాపము.

సీ. హృదయవాసిని యైనసుదిరాక్షి లేనప్డు లభినవపాండిమం బలవరింప
స్వాంతసంగత యైన కాంతలేఁజూపులు తనువునఁ జాంచల్య మనువుపఱుపఁ
బ్రేమచారిణి యైనమత్తకాశిని మోవి కన్నుల నెఱసంజ గడలుకొలుప
సంకల్పగత యైనపంకజాసనకౌను తానసం బంతకంతకు నిగుడ్ప
మానసావాసయైనభూజానిపుత్రి, పిఱుఁదు కోర్కులకెంతయుఁ బెంపు నెఱపఁ
బలవరించుచు నాచంద్రభానుఁడపుడు, నిలువరింపఁగ లేక కన్నియఁదలంచి.

చ. చుఱుకుచుఱుక్కునం దనువు సోఁకెడువెన్నెల కాలుకొల్పుచుం
జఱవఁగఁజొచ్చెఁ దెమ్మెరలు చక్కనిజోదు శరమ్ము లేయఁగాఁ
గఱకరియయ్యె నిట్టియెడఁ గౌఁగిట నన్దయఁజూడ కక్కటా
తెఱవ యెటింగితే నెగులు దీర్పఁగదే [1]తగవే కలంపఁగన్. 110

ఉ. కన్నుల దోరచాయ లలికంబున లేఁజెమ రుబ్బుగుబ్బలన్
గ్రొన్నెలవంకసొమ్ము లఱగ్రొమ్ముడిజాతినపూలు వాతెఱం
జిన్నిమెఱుంగుకెంపు లెదఁజిట్టిన గంధము గ్లునట్లుగాఁ
గన్నియ 111

ఉ. రాణమెఱుంగువెన్నెలఁ గరంగిన క్రొన్నెలఱాలమేడలం
బ్రాణసమా ....
వీణ ... పంచమ ... క్రమము ల్పచరించుగీతముల్
గా... బలుకం గ... భాగ్యము నాకుఁగల్గునే. 112

చ. పలుదనిపును [2]... పల్కులు ముద్దులమోము చిన్నిగు
బ్బలు ... చంద్రికలు బంగరుచుక్కలు చేరెఁడేసిక
న్నులు ... మినుమినుక్కనుకొను మెఱుంగువెన్నెలల్
కలి... [3]గుబ్బకు...మాలిని ... [4]జర్చచేసెదన్. 113

క. కలువా కనుఁగొన గోఱనెల, చిలువా నెన్నొసలు కప్పుఁజిలువా జడ యో
చెలువా పదిదే లైసను, పిలువా నినుఁజూచి గారవిలువారలకున్. 114

క. తుహినకరవదన నీగతి, బహువిధంగులఁ బలికి చంద్రభానుండు మహా
ద్రుహిణుసుపహితవిరహార్తిం, దహతహపడి యార్తచర్యఁ దలఁచి కలంకన్. 115

1. ట - తగదే. 2. చ - పల్కులముద్దులమోము. 3. చ - ట - గబ్బకుగోమలి.
4. చ - ట - చింతసేసెదన్.

సీ. ఉన్నట్లు యుండి ప్రద్యుమ్నుతోఁ గలహించి సిద్ధాశ్రమ్ము యేల వెడలవలసె
వలసెఁబో త్రోవ దుర్వాసు శాపంబున విజయములోలుం జేల విడిచిపోవఁ
బోయెఁబో నేను నీ[1]పురిసొచ్చినది మొద లీ[2]కుముదినిరూపమేలవింటి
వింటిఁబో వనములో వీణవాయించుచో నేతెంచునాకన్నె నేలకంటిఁ
గంటిఁబో యంతలోనన కన్నువింట
గోనయ మెక్కించి మరుఁ డేలకూఁత సేసె
నకట శౌరికి సత్యకు నవతరించి
నట్టినాకును దైవమి[3]యడలు దెచ్చె. 116

సీ. తరియింతు నెటువలెఁ బరవాది విరవాది నెఱవాదితావుల[4] మెఱయుగాడ్పు
భరియింతు నెటువలెఁ బరుసంపుమరువంపుగరుసంపుఁబిలునింపుశరచయంబు
మలఁగింతు నెటువలె నెలదీవియులఁదీవి నలదీవియుల విఱులతలిరుడాలు [నలు
దొలఁగింతు నెటువలెఁ బలుమాఱుఁ బొలినిరాలు బలుమారు బోబోలకలికిరో
సారిది నేత్రాబ్జములు విచ్చి చూతు నెట్లు
సాంద్రమోహాతమంబుతో నైఁతు నెట్లు
ప్రౌఢశశిమాంత్రికవికీర్ణపథికహాసన
భసితసితసాంద్రచంద్రికాపాటనంబు. 117

మ. అనిపల్క న్విని యంత నాతరళికాబ్జామోద యత్యంతసం
జనితాశ్చర్యముతోడ న్నాత్మ నతని న్సత్యాసుతుం జంద్రభా
నునిగా నెన్నుచు నాకుమారకుపయి న్నాలోకన్న యూర్తియన
ఖ్యనురాగం బుచితోపయుక్త మని యత్యానందముం జెందుచున్. 118

సీ. చంద్రభానుఁడు కాన నమధికంబై మించు వెల్లఁదనంబున వెలయువాని
గృష్ణపక్షంబున నెనఁగినరాజౌట సంతకంతకుఁ గార్శ్యమ మడరువాని
బ్రద్యుమ్నరుచిగాన భరియింపఁగారాని గాటంపుఁగాఁక చేఁ గరఁగువాని
నిత్యానిరుద్ధసుస్నేహదీపకుఁడౌట మలయానిలమునకుఁ దలఁకువాని
నరయ సత్యాత్మసంభవుఁ డైనకతన
నతనుశరవర్ధితాంగుఁడై యలరువాని
నాకుమారవరేణ్యు డాయంగ నరిగి
వినయవినమితవదనయై వనజగంధి. 119

---

1. చ-ట - పురిఁజేరినది. 2. క - కుముదినిరూపంబు గుఱుతువింటి. 3. చ - యడరు.
4. చ - నొరయుగాడ్పు.

తరళిక చంద్రభానునకుఁ గంకణము నిచ్చుట.

గీ. దేవ [1]చిత్రేశు సాత్రాజితీతనూజ, కాంతకుముదిని నిజకరకంకణంబు
ననిపె దేవర కిదె దీని నవధరింపు, మనుచుఁ బ్రాంజలియైన నయ్యవనిభర్త.

క. వితతాశ్చర్యతరంగిత, మతియై యాతేను చేతి మణిమయవలయం
బామోదంబునఁ గైకొని, స్మితమంజులవాక్యసరణిచే నిట్లనియెన్. 121

శా. రాగాంకూరలతాలవాలమహో దౌర్భాగ్యాక్షరాక్షేపణో
ద్యోగాధిష్ఠితకుండలాకృతివో [2]హృద్యవ్యక్తాంగనాధైర్యసం
భాగాభాంగజదత్తనాగురవో లేదా మత్తమో[3]రాహువుం
బ్రాగ్భక్ష్యంబునఁ [4]ద్రుంచుచక్రమవో భామాకంకణగ్రామణీ. 122

క. మణిబంధబంధురస్థితి, మణిబంధనవాధివాసమహిమ మెఱయు నిం
ప్రణమించెద ననుఁ గన్యా, మణిబంధుం జేయవే సమంచితకరుణన్. 123

క. చెలువపలి తెఱఁగు నాతోఁ, బలికి కలఁక నడఁతు ననుచుఁ బఱతెంచితివా
నాయము ప్రకోష్ఠవాసికి, [5]నలవడు నీమదికిఁ దెలియు నంతర్వార్తల్. 124

చ. అగణితమన్మథాశుగమహాజ్వలితానలమామకీనహృ
ద్విగుణితతాప మెంచవో మది న్మహీభృద్వరజాత యానమ
ద్గజకరాంచ సింధుమణి గానిమ్ ఘనసారయుక్తిఁ జె
న్నగు విమలోర్మికం బనుప కంపునె నిన్నొకకంకణాకృతిన్. 125

చ. తొలుతల తాచనయ్యమునఁ దొయ్యలి నీవికి నెగ్గు వేఁ దమిం
దలఁచిన నన్నగింపుకరతామరసంబునఁ గూడునిన్ను నే
నలఁతుసుఁ జెట్టఁ గంకణము నన్ను భవద్రుచిం గాంతయంగముం
దలియుఁగఁ జేయు మేలు మగినిల్పెదఁ గీ లెడలింప నొక్కెడన్. 126

మ. చెలిసంతోషముఁ గాంచునే సఖులకున్ స్నేహంబు సంధిల్లునే
యలనావ పుత శారికాశుకమరాళంబు ల్సుఖం బుండునే
నెలుఁగు ల్సాపునె పంచసాయకుఁడు రాజీవాక్షిపై రత్నభా
నెలయం బొప్పలయంబు తెల్పు మని కన్నీరోడిక ల్గట్టఁగన్. 127

గీ. వినయుఁ డైయున్న యమ్మహీవిభుని జేరి, శిశిరవస్తులచేఁ గొంత సేదఁదేర్చి
తలిరుఁబోండయనురటి చేనలవరించి, యొయ్యవిసరుచుఁ దరళికా యువతి వలికె.

1. చ - ట - చిత్రేశ. 2. చ - హృద్యోపాద్యధీభావముద్రా గాఢోద్యదనంగపాశమవో. ట. హృద్యోపాద్యధీభాగముద్రా గాఢోద్యమనంగపాశమవో. 3. చ - ట - వైఖరిన్. 4. చ - బాహుచక్రమవో. 5. చ-ట-నలవడు నేనిదుఁ దెలియునంతర్వార్తల్.

క. జననాథచంద్ర, యేమని, వినిపించెద మున్ను నిన్ను వీణారతునిం
గనుఁగొని కుముదినియట వో, యినమొదలుం దాల్మి దూలి హెచ్చినకూర్మిన్.

సీ. మలయానిలంబు పైఁబొలసిననీభుజాపన్నగంబుల మది నెన్నునయ్యో
కమలకాండములు పైఁగ్రమ్మిన నీయాననేందుమండలము నూహించునయ్యో
వవరుతుమ్మెదలు పైవ్రాల నీనాసికావికచచంపకము భావించునయ్యో
రాయంచపదువు లాఁటిడి వెట్టి నీకుంతలఘనాఘనములఁ దలంచునయ్యో
భ్రమసి యూరక పని లేనిపనికిఁ గూర్మి, చెలియఁజీరెదనని నిన్నుఁ జీరునయ్యో
చిత్రఫలకంబుపై నలచిత్తజాతు, వ్రాయఁదలఁపోసి నీరూపు వ్రాయునయ్యో.

ఉ. చక్కెరబొమ్మ కొమ్మ యెలజవ్వని యచ్చట నిట్లు గుంద నీ
విక్కడ నుండునయ్యొ చెలి యీలువుదూలి మనోజుగాసిచేఁ
జిక్కఁగ దెయ్యొ యింతపని సేయుదు రయ్యొ యిఁ కేమి సేయునో
చుక్కలరాజు వేఁడితలసూపెను రాగదవయ్యొ మ్రొక్కెదన్. 131

[1]మ. అని పల్కన్విని చంద్రభానువసుధాధ్యక్షుండు సంతోషనీ
రనిధిం దేలుచు నోలతాంగి యిపు డేఁ బ్రచ్ఛన్నవేషంబుతో
నునికిం జేసి యథేచ్ఛఁ [2]జేర నది నీవూహించి యేవేళ నీ
కనుకూలం బగు నట్టివేళ ననుడాయ న్వచ్చి పల్కించినన్. 132

క. హరి రుక్మిణిఁ బలె నేనుం, దరుణీమణిఁ గొంచు శత్రుదమనుఁడనై మా
పురికేగెద మది నీవొం, డరయక పరికింపు మట్టియవకాశంబుల్. 133

చ. అని పతి వెండియుం బలుకు నంగన నాతెఱఁ గానుపూర్విగా
వనితకుఁ దెల్పు మేను దనవాఁడ సుమీ యనిపల్కు నావయిం
దనదయ యుండనిమ్ము మము దైవికమై యితరేతరంబు హె
చ్చినతమి నెట్టులైన దరిఁజేర్పు నదృష్ట మటంచుఁ జెప్పుమీ. 134

చ. తరళిక నీవు వచ్చి కడుఁ దానసమర్థ్యను దమ్మికంటి లో
విరహదవానలంబు కడు వెగ్గలమై సహింప కేగతిం
బొరయుచునున్నదో మగడిపో మ్మనియూర్మికఁ జేతికిచ్చినన్
దరుణి జొహారు దేవ యని తన్మణిముద్రికఁ గొంచు గొబ్బునన్. 135

శా. ఆలీలావనవాటిఁ బాసి తరుణీహర్మ్యంబు సొత్తెంచి యా
నాళీకాక్షికి లేమ తాఁ జనినచందం బంతయుం దన్మహీ

---

1. ట - లో నీపద్యమునకు మాఱుగ "అనినవిని" యని వచనముగలదు. 2. చ - రాఁజనదు.

పాలోదంతముఁ బంచసాయకుని దోఃపాండిత్యముం దెల్పి కెం
గేల న్రంజిలు ముద్దుటుంగర మొసంగె న్మందహాసంబునన్. 136

చ. ఒనఁగినఁ బొంగి యచ్చెలువ యొయ్యన నేత్రయుగంబుఁ జేర్చి సం
తసమునఁ గేలఁ దాల్చియుఁ బునఃపునరుక్తసఖీసనర్మ వా
గ్విసరరసంబు చిప్పిలుచు వీనులవిందులు సేయఁ గొంతచిం
తసడలి యున్నయంతటఁ గనం దగియె న్నిశి ధూసరచ్ఛవిన్. 137

గీ. భార్గవుఁడు గానఁ బరుసంపుఁ బస దలిర్ప
రాజజృంభణ మాత్మ నోర్వంగ లేక
తవవకర్షంబుకొఱకు నభ్యుదయమందు
చొప్పుతోఁ దూరుపున వేగుఁజుక్క తోఁచె. 138

మ. కమలాప్తుం డిట బ్రహ్మయై యఖిలముం గల్పింపఁగా నిమ్ము హూ
ర్తము బ్రాహ్మంబనఁ బొల్చు నేతదనుసంధానంబు నించు న్నితా
ర్థములంచున్ జనకోటికిం దెలుపుచందం బొప్ప ఘోషించెఁ ద
త్సమయారాధనజాతవాజ్మహిమమించం దామ్రచూడౌఘముల్. 139

చ. చెలియలి యిల్లు మందటిలఁ జేసిన దోషము సద్వసూత్కరం
బులు గిలుబాడనైనయఘమున్ బహుచక్రవిమర్దనంబునం
గలిగినదుష్కృతంబుఁ దొలఁగన్ భృగుపాతమొనర్చెనో యనన్
గలువలఱేఁడు వ్రాలెఁ దుదిగట్టుననుండి కళావిహీనతన్. 110

క. అర్కుఁ డపరాద్రి కేగుచో నతనికాంతిఁ
గొల్లగొని యాతఁ డేతేరఁ గొఱలుభీతి
నప్పగింపఁగ నెదురుగా నరిగి కాచి
యున్న శిఖియనఁ బ్రాచిఁ జెన్నొందె సంధ్య. 141

[1] ఉ. కాలపయోదమూర్తి పయిఁ గ్రమ్మి మహాబిలమండలంబు త
త్పాలకుఁడైన ఋక్షవరుబంధుయుతంబుగఁ గూల్చి తత్ప్రభు
త్వాలఘుకాంతిలక్ష్మిఁ గొని యయ్యరుణద్యుతిరత్నరాజముం
జాలసముద్ధరించె హితచక్రముఖాబ్జము లుల్లసిల్లఁగన్. 142

[2] మ. మునుదానేగెడు వేళఁ జీఁకటులఁ బైము క్కొఁకఁగాఁ బంచి వే
చనుదేరం దము [3] గామినింబలె గుహాసద్మంబుల న్వానిలోఁ

---

1. ట - లో లేదు. 2. ట - లో లేదు. 3. చ - కానివింబలె.

గొని యుండఁగని తచ్ఛిఖాగ్రహణ ముద్యం బొక్కఁ గావించెనో
యనఁ జెప్పె నిగిడెం గరంబు లగకూటాభోగభాగంబులన్. 143

మ. సరవిం దామరబాంధవాగ్యగుణ భాస్వద్రావపాదాప్తి భా
స్వరమోత్కర్షము గల్గి గర్కశమహోగ్రాపస్థితిం లోకమున
స్ఫురణల్వాల్చి సముజ్జ్వలాపయుపగ్రోసాంపూర్ణఁ సత్ప్రభావపు
స్తరశాపాతురపంక్తినా వెడలె సంతర్గ్వద్ధిరోలంబముల్. 144

గీ. అట్టియెడఁ గాల్యకృత్యంబు లలసగతులఁ
గడపి నెవ్వగఁ గుముదినీకాంతమూర్తి
నెలకొనిన తాప మొదలకుఁ దెలియనీక
విభుని వరియింప సమయంబు వెదకుచుండె. 145

మ. అలఘుజ్ఞానతరంగరంగదళికస్యందిద్ర వేందుస్పృహా
చల[1]షట్కంజభుజంగ జంగమగుణాంచత్కాంచనోర్వీధరో
జ్జ్వలలక్ష్మీ[2]వశగాంగ గాంగఝుర[3]వైశద్యాన్వబాధంగని
ర్మలచిత్తోజ్ఝితసంగ సంగరజయప్రఖ్యాతిప్రహ్లాదస్థానా. 146

క. అత్రిమునిపూర్వపర్వత, మిత్ర జగన్మిత్రబల[4]సమిత్రస్వగుహా
చ్ఛాత్రోత్కృష్టపతిహోత్రధ, పిత్ర యనత్రపాపవిత్ర వినయపవిత్రా. 147

[5]మాలిని. ఉదరదహరసద్మాభ్యర్థితోన్నిద్రపద్మా
పదయుగ విదమోఘూపాతిదివ్యప్రభూతే ఘుహ
విదితశయసమోగావిష్కృతోద్బోధనాగా
హృదయ[6]నిటలసీమా హిండితాఘుర్ఘధామా. 148

గద్య. ఇది శ్రీదత్తాత్రేయయోగీంద్రచంద్రచరణారవిందవందనసమాసాదిత సరసకవితారసోదాత్తవత్సనామాత్యసోదర్య మల్లనమంత్రిప్రణీతంబైన చంద్రభానుచరిత్రం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

1. చ - షట్కాబ్జ. 2. చ - శుభ. 3. చ - వైపద్యాస్పదా. 4. చ - సమిద్ధవస్తుగురుచ్ఛాత్రోత్కృష్ట. 5. ఈపద్యము ట - లో లేదు. 6. చ - నికటసీమా.

శ్రీరస్తు.

చంద్రభాను చరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీయోగ [1] స్త్రీయోగప, ణాయితరోమాంచభూషణనిరీక్షణ యా
మ్నాయమయభూషణ కృతా, ధ్యాయస్మృతనామధేయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున. 2

సీ. పరవాహినీనిజృంభణము మానుచుమేటి నిర్నిద్రశరసముత్సేష వేది
చనుదెంచురాజహంసముల నేలెడుఱేఁడు కువలయామోదానుకూలవృత్తి
కమలాధివాసస్థ కనుపట్టుగుణశాలి మిత్రనిర్వ్యాజలక్ష్మీవిధాయి
సత్పరంపరకుఁదేజంబు గూరుచుపెద్ద యతులవిధుప్రసాదైకపాత్ర
మఖిలభువనంబుపంకంబు లడఁచుసుకృతి, సకలఫలవైభవంబు లొసంగుదాత
చంచలారంభములు లేనిచారుమూర్తి, జగతి మించె శరత్కాలచక్రవర్తి. 3

చ. సరసనవాంతరాళవికసద్విమపచ్ఛదభూళికావరం
పరలు మరుత్ప్రచారములఁ బైపయి నంబరవీథిఁ బర్వ పాం
డరజలదప్రకాండము లనంగఁ గనుంగొనవచ్చెఁ గానిచో
గరిమ వహించునే యవి జగజ్జనమోహసితాభ్రసంజ్ఞలన్. 4

చ. సరసిజపాంసుసంవలితసైకతము ల్విలసిల్లెనేఱులన్
శరదృతుభర్త నీరమయశాటిఁ దెరల్చినఁ జంద్రకావియ
స్తమలమెఱుంగులం దగునితంబములో యనఁ బ్రాంతసీమఁ ద
త్కరనఖరాంకరేఖ లనఁగాఁ దెరతాఁకుడుజాడ లింపగన్. 5

మ. అకరు ల్విన్నపులు తావిప్పప్పొడి సముద్యద్ధూపచూర్ణంబు కే
ళికరాళీప్రకరంబు ధూమము మరాళీపక్షము ల్తాలవృం
తకము ల్గాఁ దగు రాజహంసతతిచెంతం బద్మిను ల్పూనుభూ
షకరండంబులువోలె సామిదళితాబ్జంబుల్ సరోవీథులన్. 6

క. శరములు గావుస మీఁద, న్మరువులు నెలకొల్పె ననఁగ సుతిఁగని హరిదం
తరములఁ బూచినకసుములు, వరఁగె న్వలరాజు జల్లిబల్లెము లనఁగన్. 7

---

1. చ-ట-శ్రీయోగ.

గీ. దళులవిచ్చిన కప్పురంపుఁదరులపొరలఁ, బుగులుగంబూరములఁ గాలిపుప్పొడులఁబు
తెగయుఁడుబు నేస్తులతనుసీటికగుకళంక, లహఁచుపంగానికి నుడుగరలను పెనసఁగ.

చ. అలయువిమాత్రసృష్టిసమయంబున నెప్పటి సృష్టి ధాత్రిపైఁ
గలయఁగఁ బర్వలేక శశికాంతి సమస్తజలంబులందు పైఁ
జలనిధివేళ చూపట్టిన స్వచ్ఛఘనచ్ఛట గానవచ్చె నా
నల రె శబ్దస్థానంబులు సితాంబుజపాండునాదచ్ఛవిన్. 9

ఉ. బాహులు మీఁగడల్ ధరణిభాగమునన్ వెలిఁ జూపుచుండె నై
వాహికలగ్నయోగ్యశుభవాసరము ల్వెను చెంచిన గ్రహో
త్సాహముతోడఁ జైత్యవసుధాపతి యుత్కటుఁడై కుమారునికు
ద్వాహముసేయఁ బూనిక ముదంబు హృదంబుజసీమఁ దోఁపఁగన్. 10

[1]గీ. ఆప్తవర్గంబుతో రహస్యంబుగాఁగఁ, గొంతసేపు విచారించి కాంక్షితమును
రుక్మబాహుప్రభునిపుత్రి రుక్మగాత్రి, కుముదినీకన్య యునికి భావమునఁ దెలిసి.

చ. తమకుఁ బురోహితుం డగుపితామహసన్నిభు గాలవాఖ్యనం
యమిఁ గదియంగఁ బిల్చి విమలాత్మ వివర్ధితకీర్తి సం
భ్రమమున రుక్మబాహునరపాలశిఖామణిపుత్రి యైన యా
కుముదిని ధృష్టకేతునకుం దగ వేఁడుము పొమ్ము గొబ్బునన్. 12

చ. అనవుడు నట్లకాక యని యమ్ముని కుండినరాజధానికిం
జని తనరాక భీమనృపచంద్రతనూభవుఁ డైన రుక్మబా
హున కెఱిఁగింప నాతఁడు సముత్సుకుఁడై యెదురేగి యగ్రపూ
జన మొనరించి తెచ్చి మణిసాంద్రహిరణ్మయపీఠి నుంచినన్. 13

గీ. కుశల మడిగించి యమ్మునికుంజరుండు, కుండినాధీశ నీపుత్రిఁ గుముదినీల
తాంగి శిశుపాలనృపతినిజాత్మజునకు, నడిగి రమ్మని నను బంపె నాదరమున.

[2]మ. జననాథాగ్రణి యేమిచెప్పుదు భుజాస్తంభోరుకుంభీనసా
భినవత్క్ష్వేళశిఖాయితాసిముఖనిర్భిన్నారియౌ నాతఁడా
డుని[3] యౌదార్యము చూపు రేఖయును నొప్పు న్మిక్కుటంబై గారుణ్యవ
ర్తనముం గీర్తనము న్బలంబు చలము న్రాపట్టెరాజాళికిన్. 15

1. టలో 11–12–13 పద్యములకుబదులుగా; వ. విచారించి రుక్మబాహునిపుత్రి యున్కిఁ దెలిసి నిజపురోహితుం డగుగాలవాఖ్యునిం బంచిన నతండునుం జని భీమనృపతనూభవుం డైనరుక్మబాహునిం గని. అనువచనము గలదు. 2. ట-లో నీపద్యము లేదు. 3. చ-యౌదార్యమువార్య స్థైర్యమును.

క. కావున నీపుత్త్రికి నను, భావలయమునందు వాఁడె తగు వరుఁ డిఁక నీ
వేవిధమును దలఁపక నృ, పేవల్లభ యతని కిమ్ము పే యేమిటికిన్. 16

చ. అనుటయు గుణ్యబాహుసుధాధిపుఁ డాప్తసుహృజ్జనంబుతోఁ
దనయవివాహకృత్య ముచితస్థితి నెంతయుఁ జెల్పి వారిచే
ననుమతిఁ బ్రమోదమున నమ్మునినాథుని వెంటఁ జేదిరా
జునకు నిజాప్తమండలికి శోభనలేఖలు పన్ప నచ్చటన్. 17

[1]క. చేదిధరాధవుఁడును న, మ్మోదము రెట్టింప బంధుముఖ్యుల మగధే
శాదివసుధాధినాథుల, నాదరమునఁ బిలువనంపి [2]యతివేగమునన్. 18

గీ. శుభముహూర్తంబునం దాప్తసుతయుతముగ
ధారిణీసురమంత్రము ల్వేరఁటాండ్ర
ధవళముల నాదములును వాద్యములరవళి
బోరు కొనఁ బ్రయాణ మాత్మీయపురము వెడలి. 19

[3]సీ. పాదాతకరకుంతపటలఘూర్ణాఘాతరథకేతుమౌక్తికవ్రాతరజము
కుంబరస్పూర్జితోద్దామవారణఘంటికాపద్మరాగనికాయధూళి
సన్నకటాశ్వసుర్ణాప్రోత్థహయగళార్పితధామమరకతరేణువితతి
కలిశ్రేణుఘనపటవ్రజపరాగ
[4]ములమునఁ జిత్రాకృతిఁ దనర్చు నంబరంబు, తనకుదిక్ప్రద్వయన లెత్తిన మెఱుంగు
లనుగనుంజాటెన న్నెయ్యుల్లడయనంగఁ, దనర నొయ్యనఁ గుండినమున కుఁజనియె. 20

ఉ. అంతకు మున్నె భీమనసుధాధిపసూతి చమూసమేతుఁడై
యంతఃపురము వేడ్కతోడ నెదురేగి రయంబునఁ దోడితెచ్చి గే
హాంతికకేళికాననమునందుఁ దగ న్విడియించి వారికిన్
సంతసమున్ ప్రతిల్లె నుపచారవిధు ల్నెఱపించుచుండఁగన్. 21

ఉ. అవిధ మెల్లఁ బ్రాణసఖు లారసి వచ్చి యెఱుంగఁబల్కఁ జిం
తాకులచిత్తయై కుసుమాయుధపునందన కూర్మిబోటిచే
నాదనపూరితకిం దదన్యకరగ్రహణాన వేడుకయుం
గేలుమహోత్సవజకృత్యముఁ జేటగఁ జెల్పి పంచినన్. 22

గీ. జనని తేజోవసియు క్తంబు వినినిశాంత, దుఃఖితుండయ్యె నతఁడు నధూవయస్య
వచనముల చేతఁ గొంతయాశ్వాసమంది, సైన్యబలసంకులారామసరణి వెడలి.

1. గ - లోనిపద్యము లేదు. 2. చ - యతిమోదమునన్. 3. ఈపద్యము బ - లో
లేదు. 4. చ - ములవిచిత్రాకృతి.

క. ఆపృథ్వీరమణుండు పు, రోపాంతంబునకు వచ్చి యొకచక్కటి నా
శ్రీపద్మముఖీసద్మము, లోపల నున్నట్టివిజయలోలుని గనియెన్. 24

చ. కనుఁగొని బాష్పపూరకలిక ల్కనుఁదమ్ములు నిండ డాయఁగాఁ
జనుటయు నాతఁడుం గదిసి చాఁగిలి మ్రొక్కిన గ్రుచ్చియెత్తి స
మ్మనమున హర్షచిత్రములు [1]మల్లడిగొట్టుచునుండ నొక్కచో
ననితరవాస మైనవిమలాననియందు వసిం[2]చె సత్కృపన్. 25

శా. శైనేయాత్మజుఁ డామురారినుతు సాశంకంబుగాఁ జూచి యో
యీ నిట్టూరుపు లేల పెల్లడరె మే నేలా కృశంబయ్యెఁ గే
ళీనల్ కెంజిగిఁ బూనె నేమిటికి నాకుం జూడ నీతీరు సం
తైతె నేఁడిచ్చటఁ దోఁచె నీదువిధ మత్యంతం బెఱింగింపుమా. 26

సీ. అనఁ జంద్రభానుఁ డిట్లని యె నాఁడు మునుఁ గూర్మి మునుఁ బట్టుటకు నను నాచనఁ బనిచిఁ
గనవాసి యొండొరుఁ గానంగ లేక పోయిన సంతఁ దంత నే నిచటఁ జేరి
వీణారహస్యంబు వీరసేనునిఁ గూడి తుంబురుచే సరితోఁటలోన
నభ్యసించుచునుండ నచటికిఁ గుముదిని యే తేరఁ గంటి నాయింటి పనుల
ననువరించెద ననుచునుండఁగఁ దఱి నా, జనకుఁ డాగ్రహసూతికి సంభ్రమించి
వారు నేతెంచి యావనవాటి విడియు, నేనచటు వాసి వచ్చితి నిట వయస్య.

గీ. అనుచు నాద్యంత మేర్పడఁ దన తెఱంగు, తెలుప నాశ్చర్యవారధిఁ దేలి తేలి
యామురాంతకసుతుని తో న్యశ్చర్య, విజయలోలుండు పలుకు సవిస్తరముగ.

మ. అటు లాబ్రహ్మణము ల్వనం బదనుయాత్రారంభము న్గాని యా
చ్చట నిన్నుం గనలేక ఖేదవళితస్వాంతంబుతోఁ గుంది యు
ద్భటహార్యక్షమృగాదనంబు లగు కాంతారంబుల న్ఘనసం
ఘటనం బాంధులఁ గూడి యొయ్యనఁ జనంగాఁ గొంతకాలంబునన్. 29

వర్షాకాలవర్ణనము.

శా. హంసోచ్చాటనమంత్ర మంగభవసాహాయ్యంబు కాదంబినీ
సంసద్వైభవనంబు భాస్కరతిరస్కారంబు ఘర్మచ్ఛటా
సంసారాపగమంబు పంకజతమిస్రావేళ విశ్వంభరా
పాంసుధ్వంసనమంబు దాగమము దీప్తంబయ్యె నుర్వీస్థలిన్. 30

1. చ - మల్లడిఁబెట్టును. 2. ౨ - వసించు.

చ. సమదసమానహారి కాగణము శంబరవైరిసిదంబు లాడఁగా
ఘనమయూరజక్కుటీఁడు హరిచాపపుగోణముఁ దాల్చి మబ్బుజొం
పములను బెట్టిదంపుటురుమల్గొలయించుచు మ్రోలనిల్వఁ బ్రా
ఘనికపయఃకణౌఘనసుధాతలవిస్ఫురదుగ్రఘోషముల్. 31

[1] సా. బలజీమూతకరోరుకుండు నవవర్షారంభ లింగంబు ల గ
ర్జలుదంభంబునఁ బోరువెట్ట గగనశ్రీధాత్రి క్రొమ్మించుచే
తులచే నగ్గిన నాల్కి తచ్ఛకలసందోహంబు వర్షోపల
చ్ఛాయన వ్రాలెనొ కానిచోఁ గరఁగునే సంతప్తభూసంగతిన్. 32

మ. స్తనితంబు ల్విని భీతినభ్రతటినీచక్రాంగము ల్వెంకికిం
జనుచోఁ దప్రయనాతజాతహతపర్ణన్యావళీసంధులం
గనుఁగొన్నైన తదీయపేశమయపక్షచ్ఛాయలో నాఁగఁ బై
కొనియె స్వచ్ఛముగాఁగ నెల్లకడలం గ్రొమ్మించు లక్కారునన్. 33

చ. తొలుకరి సంబుదాళి శరధారఁణి నింపుచు రాజహంసమం
డలములు నాక్రమించిన నడంకి ధరంగలరాజహంసమం
డలములు [2] క్రౌంచగర్భమునఁ డాఁగె ఘనార్తి జనించె నేనిసీ
మలకమొగిన నిజపితృగృహంబుఁ జూడక యొట్టివారలున్. 34

చ. హరిహయుఁ డభ్రపీఠిఁ జెలువారెడు పచ్చనివిల్లు పాంథభీ
కరముగ నెత్తి తానసమకాండమహోన్నతిఁ జూప ధాత్రిపై
నరసిమయూరశ్రేణిఁ బూనిన యనంగుఁడు పచ్చనివిల్లు పాంథభీ
కరముగ నెత్తి తానసమకాండమహోన్నతిఁ జూపె నీనునన్. 35

క. ఎచ్చటఁ జూచినఁ దటాకమై, పచ్చిక కనవట్టె ధాత్రి బహుళాంబుదని
ర్యచ్ఛటులజలమయంబున, నచ్చగు శైవాలరేఖ లడరె ననంగన్. 36

[3] చ. సముదితసత్రపాలు దిశాపతిప్రముఖ ఫేనకందళం
బుమియుచు [4] సింధుపూరపుటురఃస్థలి మీఱి నవాగమాలికా
దమసమునెల్సఁగా నవుడు ధాత్రి వహించెఁ గదంబనూతనో
ద్గమనవనీయనూనకళికానికురుంబకళాప్రకాండముల్. 37

చ. వినువనిపోల్కిమై ఘనుల వ్రేలఁగఁగట్టినరీతి వర్షముల్
దనరఁగొనసాగుచుం గురికిలంబడి తెక్కలువిచ్చి పజ్జలన్

1. ఇది మొదలు మూఁడుపద్యములును "ట" లో లేవు. 2. క - క్రౌంచపూగమున
3. ట - లో సీపద్యము లేదు. 4. చ - సింధుబాలలురవోద్ధతి.

నడఁకెడు పిల్లలం బోదివి [1]పత్తులుగట్టినయట్టిమేనఁ [illegible]
స్పూడుగరుపాలుఁ గోటరపుఁబొంతల [illegible] 38

[2]సీ. అనటిలో డిగఁబడి విసికి వెల్వడలేక [illegible]
గటియ రేనడిఁబదాగ్రములు జిట్టన జాలిఁ [illegible]
నెదురువానకుఁ దలయొగ్గక యోగుచో [illegible]
గొబ్బున జల్లు పైకొన్నఁ బెట్టను జేరి [illegible]
పయి ముడురుజంబుగూడలు బయి ధరించి
మొక మొకించుక గానరా నునుఁగు వెట్ట
కేలనొరచ్చు [3]మడత్రాళ్లు ప్రేలుచుండ
నమ్రగతి నథ్వగులు [illegible] నడచిరపుడు. 39

—— తిరుమలయాత్రానద్దనము. ——

క. వార్షికదినంబు లిట్లు దు[illegible] లీల, ధన విజృంభిం[illegible]
సహితముగ నేను బ్రహ్మదేశములుగడచి, [illegible]

[4]సీ. అసశనవ్రతముచే [illegible]
మ్రొక్కఁదీర్పుటకున్న [illegible]
బ్రాణములో పిడికిట [illegible]
దైహికా[illegible] దొర్లుచు [illegible]
నామటామట మ్రొక్కు వార [illegible]
నదరి పన్నగసార్వభౌమాచలేంద్రుఁ, గొలువఁగో[illegible]

క. ఏను వారలతోఁ గూడి [illegible] దిగువ, [illegible]
దానములు సల్పియుచితకృత్యములు గీర్చి, [illegible]

సీ. పైఁ బొల్పు తోలుద్రాఁచుపడఁగయూడుపుఁ [illegible] ములు
ఘనతటగ్రావభాగంబున [illegible] [గొఁగ
మలఁచి తలాడగా నిలిపినవల కేలి [illegible]
నొరగాఁ గుడిషంక కొలగు [illegible]
రాత్రిఁ బవలును జాగనేత్రప్వ [illegible]
[6]లోరుతలకుము దాబ్దథి కాలిగాఁగ, [illegible] లిచి.

---

1. ఉ - వత్తులుపొత్తులుగట్టిమేన. 2. ట - [illegible] 3. [illegible]
4. ట - లో నిదిమొదలు 45 - వ పద్యముపఱకు లేదు. 5. [illegible]
6. ళోరుతరకుమునధీకస్యకాలిగాఁగ.

క. చకచకలు గలుగు నలిమే, చకకచ లిరుగడలఁ గలుగు సౌధశిఖావి
ఖికలు గనుఁగొనుచుఁ దత్పుర, నికటోర్వికి వచ్చి యుపవనీభాగమునన్.

సీ. చేమాకు తాళపుత్త్రంగరొంపులఁ జేతులుంచియుండఱ వెక్కిరించికొనుచుఁ
బజ్జఘూపమున దీపపుఁగోల రాఁజ హస్తముసాఁచి జేగంట చఱచికొనుచుఁ
దల వెూరగిలఁగ్రుంగి తప్పెట గతికి వాయించి గంగెళ్ల నాడించుకొనుచుఁ
నిరుపడిసానుల బెనసి గంటలు మ్రోయ బోడచప్పరముల నాడికొనుచుఁ
ద్రోసఁ గూర్పుండి [1]బొంగలు మ్రోఁగఁబఱచి
ముదురుబెండల కోరగా మునుఁగుఁ జేర్చి
పస్త్రపండలు మొఱయించి పాడుకొనుచు
నలరు బానళ్ల వీక్షించి యారుణమున. 45

గీ. పంకజేక్షణు మకరైరి భక్తసులభు, వేంకటస్వామి వీక్షించు వేడ్క హృదయ
సద్మమునఁ దొంగలింప సంభ్రమము మెఱసి, యామహీధరమెక్కినట్టి వేళ.

[2]సీ. చక్కల మకరికాచిత్రము ల్గరఁగంగఁ గలయనూర్చుచు సారె నిలిచినిలిచి
కటులభారమున వెన్కకువీఁగి యందంద[3]పతులయంసము లూఁతపట్టిపట్టి
తరులనీడలు చేరసరిగి నెచ్చెలివీచు సురటితెమ్మెరలకుఁ జొక్కిచొక్కి
పాదాబ్జములు త్రొక్కపడఁగ జానువులూఁది యొక్కుడుదగ మెట్టు లెక్కి యెక్కి
పలుదగుబ్బ్యాఁ జెమటలు నడియాఁబయట
లుబ్బనొత్తుచు నుస్సని యూర్చియూర్చి
యలఁతఁ జూలుచు వ్రాలుచు నలఘుహార
జలధిఁ దేలుచు సోలుచు జలజముఖులు. 47

ఉ. మందలుగూడి యెక్కి రతిమంజులవంజులకుంజమంజరీ
బృందమరందబిందులహరీబహులీలిసగీతినందదిం
దిందిరనందితుందిలనుతిప్రతికూజనళిందకందరా
మందసగర్జిఘుమఘుమధ్వనిజాలము శేషశైలమున్. 48

క. తళతళన వెలుఁగు నిందూ, పలఘులకవనీపతత్ప్రబలబహులహారీ
సలయద్భరీవలయదరీ, నిలయసరీసృపఫణామణిద్యుతులచటన్ 49

గీ. శబరకాంతాకుచాగ్రసంసక్తగైరి, కాంకసంబులు జనుల నక్షాఁచు నచట
ధాతుకృత్యంబులెట్ట చిత్రంబె వాని, కతనుభావార్హకర్శకవృత్రప్రవృత్తి. 50

1. చ - బట్టలు. 2. లు - లో తేదు, 3. చ - పరులయంసము.

సీ. నాళీకకాసారకేళీకలితసాగనాళీకసత్త్వసనాళికేళి
మాలీనమకరందధూళీసతమిళిందకేళీసనాసంసళాలిసుఁ.
మేలాలతాలోలదోలాలసమరాళి బాలాలాపమ్ముదాలనాలి
మాలాపయుగసంగఖేలాపరసశాంగలీలాసరవిహంగజాలమెంగ
మమరవరతనుకరతనుసమితసుమిత, మురిశోకలరసకులరసముఖరశిఖర
తిలకసురుచిరతరుచరగళితలలిత, మధురసుసుసపాళి [illegible]. 51

చ. ఉరుతరకందరానిపతితోత్పతదంబుదుసీకరంబులం
బరఁగు నుదగ్రఘోషమయి పాపవినాశన మానసింబు నొం
పరయఁగఁగోరి యేపతితులైన జనాళ్ళను లేగుదెంచినన్
సరసత నూర్ధ్వలోకము లొసంగుడు నేసని [illegible] 52

సీ. కమలాకరతఁ దామ యమునసంతియు కాని స్నానము వారికి సిరు లొసంగుఁ గొల
కువలయోద్ధతిఁ దాను కోఱు నింతియు కాని చేసువారికి ధరఁ జేన్పఁ గొలఁ
యుత్కళికలఁ దాను యొప్ప నింతియు కాని కనువారికి మనంబు లునుపఁగొలె
యమృతసంగతిఁ దాను యలరునింతియు కాని తలఁచు వారికి ముక్తిఁ దార్పఁగొలె
యితరతీర్థంబు లెంతైన నీసరంబు
పగిది నని విశ్వభూజను లొగ్గఁగడసు
గమునఁ [1] జెన్నొందు స్వామిపుష్కరిణియు చటఁ
దాన మొనరించి యుచితకృత్యసముదయం చేసి. 53

క. [2] వారాహమూర్తికి నమ, స్కారం బొనరించి సంతోషంబునఁ బత్త్రా-
సారంబు వెడలి మురహరు, నారాధింపంగఁ బూని యటఁ జన నెదుటన్.

సీ. ప్రాకారఖచితహీరప్రభాచయ దేవతాధనుస్సముత్పన్న తోరణంబు
గోపురేంద్రోపలాంకూరవిభాజాలముమునారభ్రాంతిసహస్రకరము
కేతుగోమేధికద్యోతసరస్వతీ ప్రత్తిడిన్ని [illegible]
శిఖరాబ్జరాగరోచిఃప్రతానహిరణ్యవాహశోభ్యసమ్మిళితవారివంబు
భక్తలోకైకభరణంబు పరమపదము, కలుషసంతానమానసంబు [illegible]
నిచయసంస్తుతిశరణంబు నిస్తరశర, ణంబు వేంకటపతిశరణంబు [illegible]. 55

గీ. అట్టిమురవైరినగరికి నరుగుదెంచి, వితతభక్తిఁ బ్రదక్షిణవిధు లొనర్చి
యావరణదేవతల నెల్ల ననుసరించి, గర్భగృహమున కేగి యుత్కంఠ మాఱున.

1. చ - చెలువొందు. 2. ట - లోనిని మఁ బైపద్యము గలదు.

సీ. ఇాఁ బొఁ[illegible]చేయి వెలివెట్టికనుదోయిఁ జెలఁగువానిఁ బయోధి మెలఁగువాని
వట్టిఁ బెట్టిన వంకి గట్టుమీఁదటి కొంకిఁ దనరువానిఁ బురారి నెనరువాని
నెమ్మి పెందొడఁ గేలు నెడఁ జేరిచిన యాలు నెసఁగువాని శుభంబులొసఁగువాని
నిండు బంగరుపట్టు కొండవంచిన మెట్టు వెలయువాని శుకాత్త నోలయువాని
చికిలి జిగి నెట్టుకత్తి జేజేలుబత్తిఁ, నెఱపువాని సురారులఁ బఱపువాని [గీ.
వేంకటాద్రీశుఁ గనుఁగొని వినయవినమి, తాంగ వైఖరి మెఱయ సాష్టాంగ మెఱఁ

శా. కాలు న్వ్రేగజాలు వేఁడిచలువల్ గ్రమ్మించుకన్దాలు కెం
గేలం బట్టినచుట్టువాలు నెఱచక్రం గల్మిప్రాయంపులు నే
వేళన్ భక్తులఁ బ్రోచుమేలు తెలిదీవిం బొల్చు పెన్రొమ్ములు ని
త్యాలం బాయనివేల్పుచాలు గలసామిన్ వెన్నునిం గొల్చెదన్. 58

శా. [illegible]త్రాణపరాయణాయ భువనైకాధారభూతాయ సం
పన్నాంభోనిధిమగ్నభూధరణకృద్వారాహరూపాయ దో
ర్వాగ్రాభీతమహాసురాయ శిశుతావ్యాపారసత్త్వ త్రృణా
సాత్త్వికరనిశాచరాయ దివిషద్వంద్యాయ తుభ్యం నమః. 59

చ. అని కొనియాడి తత్పదయుగాబ్జపవిత్రితతీర్థవారి లోఁ
గొని గతకల్మషుండనయి కోవెల వెల్వడి [1]బిల్వపాండవా
దినిబులతీర్థసంఘముల క్షేత్రదశోదితరీతి భక్తి మ
జ్జనమొనరించి యథావిధి సల్పి క్రమంబున నేగి చెంగటన్. 60

సీ. [illegible]దరికోణాంగముల నూరిననీ [illegible] తూఱు సీరికలైనచోటఁ
త్రెళ్లిపట్టి [illegible]లు దాఁకినమ్లనెత్తాల సలరు కానలఁ దారు తలిరుఁ గత్తి
[illegible] [2]బాబా[illegible]తక్కు [illegible]డులఁ కుసిరంబుల నాలుకు తెలిసి
[illegible] దసరనాగలుక న్నెక్రొన్నన తేనెసోనల నసలైన నేలఁ
[illegible]ముసుకు గులుకు, నున్నతి న్నెలఁదరలకనూలుకొనిన
[3]కన్నెకలకలంబులు కేకికదుతు, లూనుచుండెడు తుంబురుకోనడాసి. 61

లయగ్రాహి.
తీవగలు [illegible] వెలయ [illegible]విటచి పోవుటిరు లేపలనఁ బ్రోవం
[4]గీవలముకీవిఁగను కాపిమోలమాపితలి రోవరుల సావిఁదగు లేవిరులలోనం

1. చ - ట - భీల్వపాండవాంద. 2. చ - బాబాచాలు. 3. చ - ట - కిన్నరీకలకలమూలకేకి వా[illegible], కోకనఘాములూను తుంబురు కోనలోన. 4. చ - ట - గీవలముకీవిగను.

దావలముగావదరుపూవిలుతుమావుల విరానములు[1] తానున్నుగ్రహమున్నవం
దావితోనబావిచలికేసులసమీపమధుపానళీనభాసములచే వెలుగుచుండె.

క. [2]కంజరజఃపింజరతరు, కుంజరటదలిస్వనానుకూలనికుంజ
స్వంజీరపుంజరంజిత, మంజులసింజానమంబు మల్లుచిగొనియెన్. 63

శా. రావే యౌవనమాలికా పోవలె చేరంభోరుల నమల్లికా
యేవే బంతులు పద్మినీ యిచట లేదే తేనె వాసంతికా
తీవల్లోలకు చంద్రికా యెఱవిరుల్ సుంది రా యంచును
న్నావీథి న్విహరించు లోయ్యలుల వాక్యంబు లీవనవచ్చెను. 64

శా. ఆనాదంబు హ్లాదంబుజాతమున కాష్ఠాసంబుగల్పింప
నానామూననికుంజపుంజములలోనం దూలితే యుద్ఘాటన
మ్లానామందమరందబిందుతతిలోలాంఘ్రిలోలాళినీ
గానాధీననవీనమానలతికాగారాంతరాళంబునన్. 65

శా. కర్ణాంతాయతనేత్రకోణరుచు లగ్రత్వంగితాంతరింప సౌ
వర్ణాంభోజముఁ గేలఁ ద్రిప్పుచు సటన్యోన్యస్థిత బాలికా
తూర్ణాందోళితచోలికాంతసముసం దూఁగాడు నక్కాంత సౌ
ఖ్యార్ణోరాశిఁ జెలంగఁ గంటి నని యుత్సాహంబమ్ముం జెందుచున్. 66

క. ఏలాయతడోలాయిత, లీలారసజాతసంతసవిభ్రమనాతల్
భాలాలకఫాలాలక, బాలాలసమాన దృష్టిపథమున నిలుచెన్. 68

క. వనితాజనతావినుతా, ననతాపరసంబు నులచి నను నాచెలి భా
వినితాంతావనితాంతా, వనతాంతాపాంగకోణసమపుడి నిను దునిన్. 68

సీ. పలుచని చెమటగుబ్బలసంటిమూఁపునఁ [4]వాలుదురుపయ్యెదజార్చి చిత్రోచి
పిఱుఁదుమీఁదియెలబూఁచుతేజ్మనల్లిక మోముమీఁదనిల్వనుటం ముంగురులిక్కిలికి
చేరు లంటఁగఁ బట్టిచికిలినవట్టులు మ్రోయనుమర్విరవాయిలు మిసిమిదిగాంది
కొను నిక్కఁగ నొండుకరమున వేనలినవరించుచును దిగజాఱిలి [లు
తత్తఱంబునఁబదములుతడఁబడంగఁ, బిఱుఁదుస్త్రీఁగుసఁజెఱుదోప త్వరకదిశ
చెదరిచూచుచునూర్పులుచెదరజీగ్గి, యులదుజొంపుమావిపొనవంకనిలిచి.

చ. అలరుల తేనెఁ [5]గ్రోలి తమి నాడెడు తేంటుల తెక్కసోఁగుచే
నలఁతిగఁ బాయఁటైన తలిరాకులసందులఁ జిట్టజల్లుగాఁ

1. చ - తావులకు. 2. కంజరజఃపింజరతర. 3. చ - గాలము. 4. ట - దోలఁగు పయ్యెద. 5. చ - గ్రోలుతమి.

బాలయుఁగ నాపయిం జిగురుఁబోఁడి కటాక్షచయంబు నించెఁ బూ
విలు గొని పంచసాయకుఁడు వెంటనె క్రొవ్విరితూపులేయఁగన్. 70

క. మఱుపెట్టి చూచు నేత్ర, మ్మఱుఁజూచినడాఁగుఁ జెంత[1] మగువలఁ గని నా
తెఱఁ గడుగు మగుడఁ గనుఁగ, న్నతి సాకలకంతి మన్మథవశాకృతి యై. 71

ఉ.[2] ఆయలివేణికి లెత్తఁగి యంతట నెచ్చెలి చేరి యక్కటా
యీయెలనాఁగ యింతతడ వొంటిమెయిం దరుణు ల్వనంబులో
నూయెలలూఁగు వేడుకల నుందురటే మనవారలెల్ల న
ల్లాయెడ నున్నవారు పదమా యని పల్కఁగ నాక్షణంబునన్ 72

గీ. సామిసంవస్త్రశశియైనసైంహికేయు, నగ్రమునఁ బూనితనరుమహోద్ధమనఁగఁ
గ్రాంతసంతానితాంతోగ్రకరములోపఁ, గరము భీకరముగ[3] నొక్కగంధకరటి.

[4] సీ. కటనిస్సృతానుదానగావిచికణములకరణిఁ బైపైభృంగగణము లడర
గాఢఘర్ఘరరవోగ్రవిశీర్ణకుంభముక్తాళితి హస్తశీకరము లొలుక
పొరధునీసుసక్తసంభిన్నయమునాసుకారియై రదయుక్తకరము దనర
సకలజంతుత్రిభయపంధాయిధూమకేతుస్ఫూర్తితో నెత్తుతోఁక యమర
నర్దనము శైలములఁ జెక్కులొరసి కొనుచుఁ
జేఁగఱచి సాఁకె నలుగుచు వేగ నరిగి
తనువు లగలించి యెత్తుచు దరివొడుచుచుఁ
గ్రొరగతిఁ దవ్వసత్కోటిఁ జేరుటయును. 74

సీ. తత్సనాఘనసఘనోద్ఘత్యవిస్ఫూర్తికి హంసకప్రచయ మందంద తూల
నానుహోదారసారంగంబురవళికిఁ గర్ణికాజాలంబు కంపమొందఁ
నద్దుస్తకుంభినీఘనమూళిదుర్గదోగ్రతకు రత్నాకరరశన దలఁక
నాఘుస్తమాతంగభీమవృత్తికి నగ్రహారనాయకమఁణు లవిసి చెదరఁ
గొను లసియాడ జఘనసము ల్గదలఁ బొద
సన్నములు వ్రొల్లమఁ [6] గచభరము లులియ
నూనుపులు సంచరింపంగ నుత్పలాక్షు
[7] లెడ నెడన పాఱి పటువ నయ్యిందుముఖియు. 75

1. చ - ట - మగువఁబిలిచి. 2. చ - ఆయెలనాఁగ. 3. ట - వచ్చెగంధకరటి.
4. ట - లో నీపద్యము లేదు. 5. చ - వేగక్షురత్కుంభ. 6. చ - గచభరములులియఁ.
7. చ - ఎడనెడఁబఱవనంత.

చ. ననుఁగని మున్ను కొంత నమినాటఁగఁ జూచుటఁజేసి లాఁతివాఁ
డనక మృణాలనాళమృదుహస్తము లెంతయుఁ జాఁచి కౌఁగిట
న్నినిచి యొకింతయుం దెలుపనేరనితత్తఱపాటుతోడఁ గో
పనమదహస్తి హస్తి యని పల్కెఁ దలంకుదొలంకుపల్కులన్. 76

ఉ. ఆపుడుఁబోఁడి యీాగతి భయంబునఁ గౌఁగిటఁజొచ్చి పల్క నే
నేపరిపాటియైనవగ నెంచక కేవలతన్మయానుమో
దోపచయంబుఁ గంటి మఱి యున్నదె ధాత్రి హఠాదవాప్తయో
షాపరిరంభసంభ్రమజసౌఖ్యముకంటెఁ బ్రమోద మేరికిన్. 77

క. అడ లెడలఁబలికి యప్పుడు, జడియకు మని సారె వెన్నుఁజఱచి యెలమి న
ప్పడఁతుక నెత్తికొని రయం, బడరఁగ నేనొక్కకడకు నరుగుచు నెదుటన్.

ఉ. వామనతీర్థతీర మనివారణవారణవారణక్షణే
చ్ఛామహితప్రచార మురుసారససారససారసంభ్రమో
ద్దామతరంగవారము సదానవదానవదానవర్ణిత
శ్యామలమూర్త్యుదారము శుభావనభావనభావనారమున్. 79

క. కని యుత్కలికోజ్జ్వలమై, ఘనరససంభరితమై ప్రకంపనయుతమై
వనితామణిచిత్తముగతిఁ, దనరెడు నాసరసిఁజఱిసి తత్తీరమునన్. 80

సీ. పయినాడు తుమ్మెదపదువు క్రొంబొగలతోఁ బొటలకుసుమదీపములు వెలుఁగ
నానందనిభృతకీరాదిచిత్రములతోఁ బాయనిచిగురాకుపటము లెసఁగ
వ్రాలెడుగెలబోదెకీలుదామరలతో స్థూలరంభాతరుస్థూణ లలర
సకృదాగతార్కభాస్వర్ణశృంఖలలతో నలతెలిదీవయుయ్యెలలుదనర
నరుణకాంతాగ్నిపతితసితాభ్రధూపములు[1] వలచునొక్కపొదరింటలలనఁదార్చి
కురులెనయదువ్విచెమటార్చిసరులుదీర్చి,బుజ్జగించిముదంబునఁబొదలునపుడు.

ఉ.[2] ఆగజరాజ మన్యవిపినాంతవశావశచిత్తమై నిజే
చ్ఛాగతి నేగఁ దత్సఖులు చంద్రముఖి న్వెదకంగ వచ్చి త
ద్భాగమునందుఁ గన్గొని ముదంబునఁ దోడ్కొనిపోవ నావనా
భోగమునందు నిల్వ కెడఁబొక్కుచు నంగజుబారిఁ జిక్కుచున్. 82

సీ. తలిరుటాకులమీఁద నొలుకు తేనెలఁజూచి పల్లవాధరి లేఁతపలుకుఁదలఁచి
మెట్టుతమ్ములమీఁద మెలఁగు తేఁటులఁజూచి సరసిజవదన ముంగురులుదలఁచి

1. చ - నమరు. 2. చ - అగజరాజుమధ్యవిపినాంతవశావశ చిత్తమై.

యుగయుగళీవిడియమీఁద నలరుక్రొవ్విరిఁజూచి నతలతామధ్యమనాభిఁ దలఁచి
పువ్వుగుత్తులమీఁదఁ బొలయుపుప్పొడిఁజూచి గుచ్ఛనఖోజపైకొంగుఁదలఁచి
తగులు నెగులును దిగులునుదత్తఱంబు, పలుకునులుకునుదలఁకును నాదరంబు
మనమునజనింపఁ దద్వనీమధ్యసీమ, నంగనామణి వెదకి కానంగలేక. 83

ఉ. వేగిరపాటుతో నపుడు వెల్వడి యయ్యన శేషభూమిభృ
ద్భాగము డిగ్గి యాకులత దార్కొనుచిత్తముతోడఁ గుందుచున్
దోఁగెఁ గూడి యధ్వగులు దోడ్కొనివచ్చిననప్పుడేను ని
న్నీగుడిలోనఁ గాంచితిఁ జెలీ యని యంతయుఁ జెప్పి వెండియున్ 84

సీ. గాజుకుప్పెలవంటి గబ్బిగుబ్బలుగోర నంటిన వ్రీలుఁగా యనుచుఁ గొంకి
దిరిసెనపూవంటి తీస్ననిమ్మె కేలనలమిన వాడుఁగా యనుచుఁ గొంకి
కంచుచక్కెరవంటి కమ్మనివాతెఱ నానినఁ గరఁగుఁగా యనుచుఁ గొంకి
చిగిరిమావిడాకువంటి చిన్నినెమ్మోముమూర్పు లడరినఁ గందుఁగాయనుచుఁ గొంకి
తమకు నెలకూన లునుపక తగవిటిఱఁ, గౌఁగిలింపక కెంపులు గలుగ నిడక
నలరుపలవులు గ్రోల కందండకనుచు, నూరకేమోసపోయితి నోవయస్య.

క. అని యాకృత్యాంతం బెప్పఁగ, దనవృత్తాంతంబుఁ దెలుపఁ దమ్ముఁడుఁ దానున్
జననాథమూళి రెండోరు, సనునయమునఁ గలఁకఁ దేఱునంతటిలోనన్.

సాయంకాలవర్ణనము.

మ. కలయ న్నీడలు తూర్పునాఁగె పతిను ల్కంజాతములోవ్వెనెఁ గొం
దలమందెన్, కనజక్కవ బ్బరణి కాంతశ్రేణి చల్లారె మిం
న్నులనేగంబులుఁగు ల్బకోరికల ఱంతు ల్గాంత దీపించె ను
త్పలము ల్విచ్చె నినుండు పశ్చిమకుభృద్భాగంబున న్నిల్వఁగన్. 87

క. జలరాశి యనెడుబోయలు, తలవారఁ చరమాద్రిపేరి తడికమఱువునన్
నిలిచి కిరణంపుటురి గో, లలఁ దిగిచెఁ బతంగమండలం బవ్వేళన్. 88

సీ. తొలుదొల్తనినవన్నె నలుసుకోలాహలం బామీఁదఁదోఁచెవాద్యములరవళి
నగుమోము నిక్కెఁజూపి దంతిఘీంకారంబు నంతటఁ దులకించె నశ్వహేష
పిమ్మటఁ దలమయ్యెఁ బృథుకంచుకధ్వను లావెన్నఁ దనరెఁ దొయ్యలులపాట
పెట్ట మ్రోసెను హారభీరునూపురరుతు లాపై నెగడె వయస్యానులాప
మప్పు డాయామవాస్వీయ లారవంబు, సారెనాలించి లగ్నమానన్న మైన
ధరణినాథుండుతనయునిందిరకుమ్రొక్కె, ననిచెనోయనిభావింపదాక్షణమున.

కుముదిని లక్ష్మీమందిరమునకు వచ్చుట.

ఉ. ధరణీతలేంద్రనందనవిధంబు గనుంగొనఁగోరి మున్ను కి
న్నరవరుఁ డిచ్చి పట్టిభుజనస్థుతి మైనయువృశ్చవిద్య న
య్యురుపురు గుప్తమూర్తు లయి యుంచుసహోదరిమందిరంబునం
దరలక యుండి రట్టియెడఁ దన్వియుఁ జేరఁగవచ్చి యున్నయెడన్. ౯౦

గీ. జనులఁ గంచుకినిచయంబు జడియ వేత్ర
ధరలతాంగులు కొండ లెచ్చరికఁ దెలుప
[1]బాల లిరుపంకిఁ గరములఁ బంజ లూనఁ
బాలతుకలు మ్రోయఁగ గోపురము సొచ్చి. ౯౧

ఉ. జిలిబిలికన్నుఁ దేనియలు చిల్కఁగఁ బల్కెడు పంచవన్నెరా-
చిలుకలపంజరంబు గమిచే పలుతోరెడు రంగనుండపం
బలసత నెక్కి కూర్చినఖు లంచలు వెంటనె రాఁగ [illegible]
నిలుఁడని యస్తగించి తరుణీమణి గర్భగృహంబులోనికిన్. ౯౨

సీ. సారెనియుమరమాస్యపూజాద్యంబుల, [illegible]
తత్సమయ మగుటద్ర్వపాత్ర [illegible]

క. ఈనళినగేహాంతనయుఁడు, కానను పలపంతేఁ గుంపఁ [illegible]
యేనీసతి కిందులకై, ప్రాణము [illegible] ౯౪

సీ. భవదాత్మజతిలిమఖువిపర్యం బని [illegible]
దర్వత్రనూభవపృమత్కమౌళి [illegible]
భవదపత్యశరసృష్టివిబోధితం బని [illegible]
ద్భ్వత్కుమారాంశుగధార్ష్యకులం బని తెలియక [illegible]
భవధరింపఁగదస్థలోకైకజనని, [illegible]
[2]పార్థివాన్వయనములపాల్పడకయుండ, త్రిత సనసూపులు [illegible]

ఉ. అని యురిగాఁగఁ బయ్యెద [illegible]
ర్చినఁ గరుణార్ద్రచిత్త యయి [illegible]
నను సదక్షిణఁ బాల్పడ నొసన్నఁగఁ [illegible]
లునఁ గదియంగఁ బట్టి మదిలోని [illegible] ౯౬

1. చ - బాలికమూడిక్కి [illegible]
2. క - పార్థివావయపద [illegible]

శా. నాళీకాంబకు సారె దూఱుకొనుచు న్మాత్రాల కేతెంచి [1]నీ.
నీలా గేల సహింప నేఁటికి కకటా యేఁజెల్ల నీసాహసం
[2]బేలా పూనెద నన్ను లాఁతి వలె నీయిష్టంబుఁ జేకూర్చెదం
జాలుం జాలుఁ గలంక మాను మని యాహా చక్రి వీక్షించినన్. 97

క. గ్రన్నన నగ్రజగిత్రిని, దన్నునితోఁ గూడివచ్చు తనసాయకునిన్
సన్నాహజాంఘ్రఁ దేలుచు, [3]సన్నుద్దియు చూచి యువనతానన యైనన్. 98

ఉ. కోపని నీదు నెన్నసము కోర్కి ఘటిల్లఁ గపన్ను భూవర
ప్రాపున నీమనోజ్ఞంబుజము కాంక్షిత మబ్బెఁ గదయ్య యంచు ..
స్త్రీ న్నగనేత్ర యొంటరులచిత్తము రంజిలఁబల్కి భక్తర
తామహాసియున్నష్ట సాత్యకిపుత్రుని జూచి నెమ్మితోన్. 99

క. ఓవిజయుఁడోల యిప్పుడు, తానకమ్యాసమూజ్ఞవాంఛితము సేకుఱుఁ జిం
తావలత సలుపదని పూ, ర్వావస్థితి నుండె నంబుజాలయ యంతన్. 100

చ. చతురంతరాంతరంగుఁ డయి సాత్యకిసూనుఁడు వల్కె నన్న యీ
యువతియు నీవుఁ గిన్నరపరాత్మమనోజ్ఞరథంబుచేత సు
[4]వ్రతగతి నేగి వేడ్పడి యుద్రగృహంబున నుండుమేఁ దద
గ్రతసనాసనాసకశి పింఛుస విస్తరి నై శుభోన్నతిన్. 101

ఉ. పాలకి నెక్కి యేగెద న్నపాలనిశాంతముఁ జేరఁ బోవుచోఁ
... సత్పుశ్వనిశ్వమయి బాలెనఁ గ్రన్నన మిమ్ముఁ జేరెదన్
శ్రీలలనాప్రసాదమునఁ జింతిలుకార్యము సంఘటించె నిం
కేల విలంబ మంచు సలయిష్వర వీడ్కొని సంభ్రమంబునన్. 102

క. కాంతాకారమునఁ గ్రక్కున, యంతర్గృహంబు వెడలి యుల్లసచేలుసల్
ప్రాంతమునఁ గొల్వఁ బాలకి, యెంతయు మురమొప్ప నెక్కి యేగెడువేళన్.

విజయుఁడొలుఁడు పద్మినితోఁ భాషించుట.

ఉ. అంత నవంగనివేశనవిధానము వింధ్యసిన్మిత్రి పద్మినీ
కాంత తదంబుజాననకుఁ గాదిలినెచ్చెలి గానఁ జెంగటన్
సంతసమొప్ప నేగుచుఁ బ్రసంగవశంబునఁ బల్కరించి యే
కాంతమున న్నృపాలసుత యుంచు నె [5]సాత్యకిపట్టి కిట్లనున్. 104

1. చ - ట - నీలాగార్తిసహింప నేటికకటా యేఁగల్గు. 2. చ - వలె. 3. చ - నమ్ముదిత న్ము. 4. ముసఖ్యపసి. 5. ఛ - సాత్యకినూను కిట్లనున్.

[1]చ. చెలియ వృథావిచారమునఁ జిత్తము నొంపఁగ నేల యిట్టు లా
విలగతి నున్కి మేలె శుభవేళ మదిం గలవంత యేరికిన్
[2]దెలియక యుండు టొప్పదె సతీమణికి న్మఱి యెవ్వ రేని యుం
గలకల నవ్వకుందురె కామిని నీచరితంబుఁ గాంచినన్. 105

చ. సరసిజపత్రనేత్ర వెఱచందము మానుము నీదుకోరికల్
తరళిక తెల్ప వింటి నిది ధర్మమె కూరిమి తల్లిదండ్రు లే
నరున కొసంగిన [3]న్నుతులు వాఁడె విభుం డని [4]భక్తియుక్తతై
పరిణయ మాటగాక తమభావమునం గలవాఁడు గల్గునే. 106

ఉ. ఇన్నియుఁ బల్క నేల వినవే నిను నొక్కతె దూఱ నేటికిన్
మున్ను మదీయచిత్త మొక మోహనరూపవిలాసధన్యుపైఁ
గన్నవిరాళిఁ జిక్కి రతికాంతుని బారికి నగ్గమయ్యె నో
కిన్నరకంఠి నీకు నెఱిఁగించెద నత్తెఱఁ గాలకింపుమీ. 107

సీ. ఒక్కనాఁ డే వార్షికోత్సవంబునఁ బొల్చు హరిఁ గొల్చుటకు శేషగిరికి నేగి
యచటి వినోదంబు లరయుచు నెచ్చెలుల్ గొలువఁగాఁ దుంబురుకోనఁ జేరి
[5]యొరపైన యాచెంత గురివెంద పొదరిండ్ల లీల దోలాకేళిఁ దేలుచుండి
గ్రక్కున వత్తెఱిఁ గమ్మవిల్తుని గెల్వఁ జాలిన యొక్కరాచూలిఁ గాంచి
పరమసమ్మోదమును జెంది మరలి యేగు
వేళ మదమాస్త్రిఁ గనుఁగొని వెఱచి యతని
నలమికొని యుండఁగా బోటు [6]లంతవచ్చి
పిలుచుటయుఁ బాసి వచ్చితి నలరుఁబోఁడి. 108

గీ. నాఁటనుండియు నతని గానంగలేక
చింతఁ గుందెద నన మహీకాంతసుతుఁడు
బాపురే యగు నిదియ యా [7]పద్మనయన
యనుచుఁ గృతనిశ్చయుం డయి యబల కనియె. 109

క. ఆకాంతుఁ డిపుడు వచ్చినఁ, గైకొందువె యనినఁ దరుణి కనుఁగవ నశ్రుల్
వ్యాకీర్ణముగా గద్గది, కాకులనిస్వనము తోడ నలసాలసయై. 110

ఉ. అక్కట చాలు నన్ను నిఁక నాఱడి వెట్టకు నమ్మ యాతనిం
జిక్కని కౌఁగిటన్ బిగియఁ జేర్పఁ బురాకృతపుణ్యవాసనం

1. ట - లో నీపద్యము లేదు. 2. చ - దెలుపక. 3. చ - ట - నతులు. 4. చ-ట- భక్తియుక్తిమై. 5. చ - ట - గుబురైన. 6. చ - ట - లరయవచ్చి. 7. చ - పద్మగంధి.

దక్క వు త్రేల కల్గు ననిస న్వని గాయుఁగఁ బిల్చి మక్కువన్
గ్రక్కున భీరువేషముఁ దెరల్చి నిజాకృతిఁ[1] బూని యల్లనన్. 111

గీ. పల్లకీగాలిచెఱఁగు లోపలకుఁ దిగిచి, సెలఁత నీకనుఁగొన్నట్టి నృపసుతుండు
నేనను మ్మని గుఱుతు లెన్నేని నొడివి, తన తెఱంగుఁ గుముదినివిధమ్ముఁ దెలిపి.

క. అనవితయు నచ్చటకుం, దానచ్చినవిధము దెల్పినఁ బ్రమోదమునన్
భానుల్లభ్యుఁ డిక మనముం, బోవలయు నటంచుఁ బల్కఁ బొదలినలజ్జన్.

[2] ఉ. లేనగ వొప్పఁ జేయునదిలేక సతానవన్మైన నామహీ
జానియు నోలతాంగి మొగసాలను వెల్వడి నీవునిల్వ మే
లోనికి నేగి యెల్లయిన లోఁగక వెల్వడివత్తు నంచు డెం
దానఁ దొలంకు సంతసముసం జెలరేఁగుచుఁ బోయి యచ్చటన్. 114

[3] చ. మగఁటిమిని గాజ సాత్యకికుమారుఁ డదృశ్యతఁ బూని పాలకిం
డిగి మొగసాలవెల్వడి సడిం బ్రియుఁ దోడ్కొని నర్మదాతటిన్
నగతనయాధినాథభవనంబునకుం జని కాంచె నందుము
న్నగ రథమెక్కి తన్వరతనూపుశిఁ దెచ్చిన యన్న నయ్యెడన్. 115

మ. తరుణు ల్వెల్వడి యిట్లు పోవుటయు సంతాపంబున న్నీమభూ
వరపుత్రుం జరయించి కానక కృథావ్యగ్రాత్ముఁడై యుండఁ ద
త్పరణిం గన్గొనియాంశుణంబ నమఘోషఘోణిభృత్పుత్రుఁడున్
మరలెఁ బుత్రునితోడ సైన్యములతో మాహిష్మతిం జేరఁగన్. 116

ఉ. అప్పుడు కిన్నరాప్తిశశితాంగలలామముసం గుతూహలం
బొప్పఁగ నెక్కి యయ్యువతియుగ్మముతో యదువంశవల్లభుల్
చప్పుడుసేయ కేగి రతిసాంద్రసనీనిచయంబు లేర్లు బల్
తిప్పలు పక్కణంబు లనలీలల దాఁటి మనోరయంబునన్. 117

క. అత్తఱి నారల మనములఁ, దత్తఱము శమించురీతిఁ దమ మడఁగె మదిం
దొత్తగ ననురాగము చిగు, రొత్తుగతిఁ బురోనురాగ ముజ్జ్వల మయ్యెన్.

చ. సకలజగన్నివాసుఁ డగుశౌరికుమారునిపెండ్లి యంచుఁ బ
ఙ్క్తికులరవంబు చే నెఱుఁగఁ జేసి కరస్ఫురణన్[4] ధరేశపం
క్తికి నయనాంకుచాతుతతిం దగ నీఁదొలుగట్టుటొజ్జ గై
రికమయపాత్ర మెత్తె నన తిక్కలగొంగ తనర్చెఁ దూర్పునన్. 119

1. చ - దెల్పియల్లనన్. ట - బూనియిట్లనున్. 2. చ - ట - లో నీపద్యము లేదు.
3. చ - లో నీపద్యమును దీనితరువాతి పద్యమును లేవు. 4. చ - దిగీశపఙ్క్తికి.

గీ. అట్టియెడఁ గాల్యకృత్యంబు లర్హగతిని, నర్గి యొనరించి సకలంబు లనుంజ
రథరయంబున నరిగెడు రాజసుతులు, నూఱు గొంచును వేగ నొక్క చోట.

[1]సీ. మును గురంగములఁ గోసిన దచ్చు చర్మముల్ సేసిన పచ్చికన్ను [illegible]
బులితోళ్లపై నారఁబోసిన రక్తారక్తశిరోముక్తాళిఁ గనుగొనంబు
వరుసతో ముంగిళ్ల గుఱుజిష్టు వెన్నెలు గరఁగించి పోసి మొదలై గాఁదావి
కఱచిన స్నానజలికప్పువందిళ్లపై నెండెడు నిప్పపూసిందుగి [illegible]
[2]సమదశబరప్రణీతసంకుసుదసార, చిక్కనంబై యొనరు నొక్క పక్కణంబుఁ
జేరి తదధీశుఁ డొసఁగు సత్కారములకు, సంతసించుచు నందిరంబున వసించి.

⸺ ద్వారవతికిఁ జంద్రభానుఁడు శబరుని బంపుట. ⸺

ఉ. మంతనమాడి యాదవకుమారకు లచ్చట నుండు వాని న
శ్రాంతగతిప్రసిద్ధు నొక[3] శాబరునిం బిలిపించి యుద్యద
త్యాంతము తేటతెల్లముగ సంతయు వ్రాసిన పత్రముల్
సంతసమొప్పఁ జేతికి నొసంగి హరిం గనుఁబొమ్ము నావుడున్. 123

[4]సీ. హృదయప్రమోదవారిధిబుద్బుదంబుల గతి మెసఁగు గింజబు[5]కళిక లొక్క
నతితీవ్రగతి కేన యని చెక్కు మొత్తు తెల్లంగున పట్టుచలువగు సిగుప
దృఢతరస్థితకు ధాత్రియొసంగు కావున నుసుగుసుఁ బొంసును లతిశయిల్లఁ
దనుఁగూడవచ్చు గంధవహంబు బంధించి గెలుచున్నతి [illegible]
పార్శ్వముల సారెనల్లాడు [illegible] [illegible]
విపుల[6]పక్షద్వయస్ఫూర్తి వెలయుచుండ, రయమునఁ గతినిమాఱి ద్వారవతిఁ జేరి.

మ. నడువీథి న్నిడిగాలఁ జూపరుగుచుండ నిన్నఁ బ్రయాణంబంటి య
య్యెడఁ బౌరుల్గని యాడనాడఁ గుమ్ముదై యేవార్త యేవార్త యం
చడుగం బల్కు మేలుసుద్ది యని [7]యత్యంతంబుగాఁ బల్కుచుం
వడిఁ బద్మాక్షుహజారముం గదియ నానందంబుతోఁ బోవుచున్. 124

సీ. కూచిసేయింపఁగాఁ జూచె నందమొ యేల వైద్యుఁ డెఱుంగఁడే శాస్త్రలతిక
వెలిగుడారంబుల నిలిపెనందమొ యేల బోణుఁ డెఱుంగఁడే బంధురగద
దాడి వెట్టుటకునై తలఁచె నందమొ యేల నరకుఁ డెఱుంగఁడే నందకంబు
గడిదుర్గములమీఁద విడిసె నందమొ యేల సాళ్వుఁ డెఱుంగఁడే చక్రధార

1. ట - ఈపద్యము లేదు. 2. చ - సమరశబరీప్రణీత. 3. చ - [illegible]సునిం. 4. ఇది మొదలుగ మూఁడుపద్యములకు ట లో "వాఁడునుంజని" యనువచనము గలదు. 5. చ - కలిక లమర. 6. చ - పక్షద్వయంబున. 7. చ - సువ్యక్తంబుగా.

యం దొకటియైనఁ గానరాదేమొ కాని
పూనుకొని వేఱుదెల్పెడు వీనితెఱఁగు
లనుచుఁ దనుఁజూచి ముదిమంత్రు లాడుకొనఁగఁ
దనరుకక్ష్యాంతరంబుల దాఁటి యేగి. 125

కృష్ణుఁడు చంద్రభానున కెదురుచనుట.

ఉ. కమలదళాయతాక్షుసముఖంబునకుం జని మ్రోల విన్నప
త్రము లిడఁ దత్కుమారలిఖితస్వశుభోత్తరవాచికంబులం
బ్రమదముగాంచి వానికి నపారధనంబు లొసంగి యారమా
రమణుఁడు పుత్రదర్శనపరత్వర నప్పుడ తేజి నెక్కెనన్. 126

సీ. విడిగాల శౌరితత్తడివెన్క నేతెంచె నగతులఁ జేఁబూని చారుచంద్రుఁ
డందంబుగాఁగ నైదాఱుగుఱ్ఱములతోఁ గదలె వేగమున సంకర్షణుండు
వడిఁ దెమ్ము తెమ్మని యడిదమ్ముఁ గైకొని పరువున నరిగె జాంబవతిపట్టి
పడివాగె హరిమ్రోలఁ బట్టి కీరపతాణి నెక్కి ముంగల నేగెఁ జక్కనయ్య
వెలుపటిహజారమున నుండి వెలిసె వెలిసె, చేత బెత్తంబుఁ గైకొని సేననెల్ల
వెడలు మనిచెప్పి పంపుచు వెన్నునెదుట, హరిగెనీడల నడచె [1]గదానుజుండు.

మ. హరి యిట్లేగినమాట వింట తడ వాత్మావాసము ల్వెల్వడం
ద్వరసామ్రాణుల సాదు లడ్డముగఁ ద్రోవం బట్టి రా నెక్కి రెం
డొరుల న్మీఱ హుటాహుటిం గదలి రత్యుత్కంఠ నల్లుంద్రు సో
దరులుం బుత్రులు చేర నచ్యుతుని గోత్రాపాంసుపుల్లమ్ముఁగన్. 127

[2]సీ. ఎదురైనవారల నేత్రోవ హరియేగె నని సారె కడుగుచు నరుగువారు
గ్రక్కునవీథులఁగన్గొనికొలువుమ్రొక్కులుమ్రొక్కి వెనువెంట[3] వెలలువారుఁ
దమవారిఁ బొడఁగన్న దట్టికైదువులు గైకొని తెమ్మనుచుఁ గూడఁ [4]జనెడువారు
రాజేగనేమొ రారా నీవు రమ్మని యొండొరుఁ బిలుచుచు నుఱుకువారుఁ
ద్రాళ్లువైవక దంతులఁ దఱుమువారు, సిడెము లెత్తక రథముల నడపువారుఁ
బల్లణింపక హయములఁబఱపువారు, నైనబలములు తోఁకచాలగుచుఁ గదలి.

క. చనఁ జన నటఁ దోడ్తోవెను, కొని [5]కోట్లుం గొండలగుచుఁగూడుచు నడచెన్
వనమాలి వెంట వాద్య. ధ్వనిఁ గులశైలములు వడఁక ధర యూటాడన్.

---

1. చ - బలానుజుండు. 2. ట - లో నీపద్యమును దీని క్రిందిపద్యమును లేవు.
3. చ - కూడువారు. 4. చ - గనుకువారు. 5. చ - కోటులు కొండలగుచు.

శా. శ్రీకాంతుం డిటు లేగుదెంచె నని సంప్రీతిన్ హితుల్ దెల్ప ను
ల్లోకానందముతోడ నావిజయలోలుం గూడి సత్యాసుతుం
డాకంజాక్షు నెదుర్కొన [1] న్వడలి డాయన్వచ్చెఁ దో శాంబరా
నీకంబు ల్నలువంకలన్ బలసి యున్నింద్రస్థితిం గొల్వఁగన్. 131

ఉ. వచ్చి వినీతితో దనుజవైరికిఁ జాఁగిలి మ్రొక్కి సీరికిం
బచ్చనివింటివానికి నమస్కరణం బొనరించి భక్తితో
నచ్చట నున్న పెద్దలపదాంబురుహంబుల వ్రాల సంతసన్
గ్రుచ్చియుఁ గౌఁగిలించికొని కూరిమి దీవన లిచ్చి రయ్యెడన్. 132

మ. నతరక్షానిధిశౌరి పక్కణము చెంత న్వేలమున్ డించి యు
న్నతదివ్యాంబరమండపాంతరమున న్సద్బాంధవశ్రేణితో
నతులస్ఫూర్తి వసింపఁ దత్సకలవృత్తాంతంబు చారు ల్రయో
ద్ధతులై తెల్పిన రుక్మబాహుఁ డనువిందాన్వీతుఁడై చెచ్చెరన్. 133

క. ప్రియబాంధవవర్గముతోఁ, బయనంబై వచ్చి దనుజభంజను బలదే
వయుతుం బొడఁగని మ్రొక్కుచు, నయమంజులభణితి నాజనార్దనుతోడన్.

ఉ. ఏమఖిలంబునుం దెలిసి యిచ్చటికిం జనుదెంచినార మిం
కేమియు నానతీవలవ దిప్పుడు మా మనవాలకించి దే
వా మముఁ బ్రోవు పుత్త్రులవివాహ మొనర్పఁగ నేగుదెమ్ము గా
రామడర న్మదీయనగరంబున కేమిట లొంగివారమే. 135

[2]క. అని [3]నయము నెనరు దొరలం, దనకును విన్నప మొనర్చు ధరణీశుఁ గను
న్ననఁ జూచియపుడు సాత్యకిఁ, [4]గనుఁగొని యీమాటఁ దమ సల్లకాఁ దెలుపుటయున్.

గీ. సకలసేనలు గొలువ నా శార్ఙ్గపాణి, రాజసంబునఁ గుండినరాజధాని
డాయవచ్చినమునుమున్న పోయి రుక్మి, బాహుఁడు బిడారములు నులుపాలమర్చి.

[5]సీ. అపరంజివాకిళ్ల ననఁటులో యిడుపుల నెసఁగుపచ్చలడాలొ యెఱుఁగరాదు
బంగారుటిండ్ల దీపంబులో గోడలవెలుఁగు కెంపులడాలొ తెలియరాదు
జాళువాలోవలజల్లులో కొణిగెల నలరువజ్రపుడాలొ యరయరాదు
పసిఁడిమోవరుల ధూపంబులో సోరణగండ్లనీలపుడాలొ కానరాదు
మేలిమిహజారముల వన్నెమేలుకట్లొ, చిత్రమణికాంతులో విభజింపరాదు
అనఁగఁ జనునొక్కనగరున [6]నపుడులీల, వనజనాభుని విడియించె మనుజభర్త.

1. చ-దలఁచి. 2. ట-లో నీపద్యమునకుమాఱుగ "అనిన" అను వచనము గలదు. 3. చ-ప్రియము. 4. చ-గనుఁగొననాతండునట్లకానిమ్మనియెన్. 5. ట-లో లేదు. 6. చ-నధిపులీల.

చ. కళగలజీనరత్నములు గంధపు గ్రుక్కులు పంచవన్నెచి
ల్కలు పయిగోవకస్తురి కళాచి పునుంగు జవాది చాఁదుప
ట్టులు పలువన్నెకోకలు పటీరము నిండ మెఱుంగుజాళువా
పలకలు నిండియున్న యులుపాళ్లు పొరంగ నాదరించుచున్. 139

[1]క. వనమాలి యానృపులు వెను, కొనిరా మోదమునఁ గొలువుకూటంబునకుం
జని కూరుచుండి వారల, కనియె న్మందస్మితంబు లంకూరింపన్. 140

క. వైవాహికలగ్న మొకటి, యీవేళం గలుగునేమొ యిప్పుడ తెలియం
గావలయు ముహూర్తజ్ఞుల, రావింపుఁ డటన్న వారు రప్పించుటయున్. 141

క. బ్రాహ్మణులు కొంద ఱపుడా, జిహ్మగపర్యంకుని గదిసిరి "యోవైతాం
బ్రహ్మణ" యనుమంత్రమున న, జిహ్మతమంత్రాక్షతములు శిరమునునిడుచున్.

క. వారలకున్ భక్తి నమ, స్కారం బొనరించి గరుడగమనుఁడు మీరీ
చేరువ లగ్నమ్మొకటి వి, చారింపుఁ డటన్న వారు సంతసమొనఁగన్. 143

క. విని కొంతతడవు తమమ, న్మనముల నూహించి నేఁడు మా పొకలగ్నం
బనువైనది గల దదియో, వనజేక్షణ దంపతులకు వాంఛిత మొసఁగున్.

క. అని తనకుఁ దెలుప విప్రులఁ, బనిచిన ననువిందరుక్మబాహులు హరిచే
ననుమతులై వేగమ తమ, తనయులఁ దోడ్కొనుచుఁ జనిరి తత్సమయమునన్.

వైవాహికయత్నము.

సీ. ఘనసారపునీలాలగోడలమృగనాభికోదారచర్చ సహోక్తిఁ దెలుపఁ
గలువదాళ్లలకెంపునులిగెల మాల్యరక్తోత్పలంబులు విశేషోక్తిఁ దెలుప
వరుస నూత్నపురాల[2]వలలెత్తుసౌధవీథుల కేతువటము లత్యుక్తిఁ దెలుపఁ
బుష్పరాగపుహర్మ్యములమీఁదికలశంపుటుదిరిచాయలు స్వభావోక్తిఁ దెలుప
నధికృతులు రుక్మబాహుని యాజ్ఞరాజ, ధానిఁ గైసేసి రప్పు డెంతయుఁ దదీయ
లక్ష్మిమీనఁ జతుర్విధాలంకృతులను, దానుహరిఁగాంచు వేడుకఁ బూనెననఁగ.

ఉ. కంసవిరోధి యానతిని గర్గమునిప్రముఖు "ల్తదేవల
గ్నం సుదినం తదేవ" యనఁగా శుభకాంచనపీఠనుంచి యు
త్తంసముఖాచ్ఛభూషణకదంబ మొసఁగ్బి మృదంగకాహళీ
సంసదుదారనాదము లెసంగ సతుల్కవగూడి పాడఁగన్. 147

1. ట-లో సీపద్యము లేదు. 2. చ - తెరలెత్తు.

మ. వలయవ్రాతము పైకిఁ ద్రోఁచి పదము ల్పాటంబుగా [1]నూఁది తే
జిలుఁగుం బయ్యెదకొంగుఁ జెక్కి యలఁతం జేమార్పుచు న్నమ్రయై
బెళుకుంగౌను గురు ల్చలింపఁగ సరుల్వింపిల్లఁగా యెం దమిం
దలయంటెం జెలి యోర్తు వేడ్కనఱగంటం జొక్కురాచూలికిన్. 148

మ. కెలన నొకర్తు బంగరపు గిన్నియఁ జందన మూని నిల్వఁగాఁ
గలయఁగఁ బెన్నెఱు ల్చలిమి గంధము పైఁజిలికించి గోరుము
క్కుల దిగదువ్వి చేఁ బిడిచి కోమలి యోర్తు కరాంబుజద్వయా
లలితసువర్ణకంకణకలధ్వని మీనులవిందు సేయఁగన్. 149

మ. తళుకున్నయ్యెద జాఱఁ జన్నుఁగవ చెంత న్నించుడాలీను కు
చ్చెల కొంగు ల్గదియించి తంబుగలఁ జేచేఁ గొంద ఱందీ నొడల్
కలయ న్వేపథువూన నూర్పు లడరంగా వేడ్కతో నొక్కనె
చ్చెలి కంసాంతకసూతికిన్ జలకమార్చెన్ [2]గాంగతోయంబులన్. 150

కో. కడకొంగు ముడిచి తలపా, వడ యొకచెలి చుట్టె నొక్కవనిత తనువునం
దడిమొత్తెఁ జలువదుప్పటి, పడఁతియొకతె యొసఁగె నాన్నపాలాగ్రణికిన్.

ఉ. ఒక్కలతాంగి కైయొసఁగె నొక్కవధూటి కిరీటిపచ్చతా
యెక్కలివీఁట వెట్టె నొకముద్దియ కుంచియవైచె వెండ్రుకల్
చిక్కడలించె నొక్కకలశీకుచ తొయ్యలి యోర్తు జాళువా
చెక్కని బెజ్జఫుల్ బరణిసంపుల ధూపముగొల్పె మెల్పునన్. 152

సీ. కుఱుచకచంబులు గూడఁగూడఁగ దువ్వి యొఱపుగా సిగవైచె నొకవధూటి
పలుదెఱంగులకదంబపుఁబూవుచెత్తులు చుట్టెఁ జుట్టుగ నొక్కసూనగంధి
జీవరత్నంబులు చెక్కినసం పెంగ[3] మొగ్గతాయెతు లొక్కముదిత చేర్చెఁ
బన్నీటఁ బదనైనపైగోవకస్తూరితిలక మొయ్యన నొక్క తెఱవ దీర్చెఁ
వెలఁది యొక్కతె కుంకుమకలప మలఁదెఁ
దరుణి యొక్కతె గొజ్జంగినురటి విసరె
మగువ యొక్కతె జిలుఁగుధూమ్రంబుఁ జిలికె
మవిద యొక్కతె నుసుసోఁగయొంటు లిడియె. 153

క. చెలియొకతె పచ్చవట్టెల్, బలసిన బిదుహోళిసెసరి గెపన్ని పై తానీ
చలువయుఱచట్టఁ దొడిఁగెన్, సలలితగతి నొకతె కడకశలుముడివై చెన్. 154

1. క - పొట్టుచున్. 2. చ - గంధతోయంబు. 3. చ - తాయిత మొకతెవింతగనమర్చె.

గనపబంగరుశలాకను జాజునట్టించు పగిది నొక్కతె మేనఁ బసుపుఁబూసెఁ
నెలదీవెఁ బాఁదున నిలిపి నీరార్పులాగున నొక్కతె మజ్జన మొనర్చె
[1] నెలమిఁ గుముదిని నూరార్చ నలసి జిలుఁగుఁ
జంద్రికలఁ జేర్చుగతినొర్గు చలువ లొసఁగెఁ
గలికిపురి నెమ్మినిడుసోఁగ గఱులునివురు
చెలువున నొకర్తు పెన్నెఱు ల్చిక్కుపుచ్చె. 163

క. తెలిగను నెలపులుఁగుంబిలు, కలుషొదలఁగ మేతఁ[2]మరపఁగా నడుమం గ్రొ
న్నెలమొలకనిలిపినో యనఁ, దిలకము కపురమున నొకతె దీర్చెం జెలికిన్.

క. లీలావతి యొకతె శ్రుతి, శ్రీలు సుముఖవిధునికిత్తఁ జేకొనునునుము
త్యాలారతులో యనఁగా, బాలికకు మెఱుంగుఁగమ్మపంజాలు చేర్చెన్. 165

క. మెలపున నిశ్శ్వాసమును, త్కలి నుధరాన్మృతముఁ జేఁదికొనుటకు జాళ్వా
గొలుసులఁదీర్చిన పటికపుఁ, గలశంబన నొకతె నాసికామణి యిడియెన్.

గీ. మెఱుఁగుఁదీఁగె తళుక్కున మించు కంధ
రాంచలంబున నుండి శైలాగ్రమునకు
జాఱు నాసారములు వోనిపసలు నైచె
నువిదయఱుతఁ గుచంబుల నొరయ నొర్గు. 167

క. చెలిమోమునుకలువలచెలి, యుగాకొవళిపేరి రజని నుఘుముకొనఁ గరం
బులు సాఁచెనో యనంగాఁ, గలికి యొకతె యునిచె బాసికపుఁబూదండల్.

గీ. ముదితయొక్కతె విధుమణిముకురమెదుట, నిలుపనచ్చటఁదొయ్యలినీడ సుదరి
విమలదుగ్ధపయోనిధి వెడలునట్టి, లచ్చిరూపంబు నచటఁ దలంపఁజేసె.

క. ఈరీతిని ననువిందుకు, మారికఁ గైసేయఁబనిచి మాసహూర్తికవా
క్ప్రేరితుఁడై నైపర్థ్యము, హీరమణుఁడు వచ్చి లగ్నమొలికఁగించుటయున్. 170

ఉ. అంపజరాజవాహనసుతాగ్రణి పాంపరవర్ణభద్రవే
దండము నెక్కి కల్పకలతాంతసరగ్రథితాతపత్రముల్
నిండిన తారకేందుతతి[3] నింగి ఘటింప మృదంగభేరికా
చండధణంధణధ్వని దిశాకుహరంబుల నాక్రమింపఁగన్. 171

సీ. గంధతైలాపూర్ణకరదీపకోటితో నరనాథమకుటరత్నములు వెలుఁగ
హైమరథోత్కీర్ణ యంత్రపుత్రికలతో వైమానికాంగనావళి నటింపఁ

---

1. చ - కుముదినీకాంతనలరింపఁగోరి. 2. చ - బెట్టఁగా. 3. చ - తారకేందురుచి.

బ్రసవతోరణరణన్మధురగీతములతోఁ బుణ్యసాధ్వీగానములు సెలంగ
వంది వైతాళికవ్రాతసన్నుతులతో యతికృతాశీర్వాదరుతు లెలర్ప
ననఘ శుభవస్తుపూరితకనకపాత్ర, పాలికలతో సువాసినుల్ తోల నడువ
నుద్ధవాక్రూరబలముఖ్యయుక్తుఁడగుచు, యదుకులాధీశ్వరుఁడు వెంటనరుగుదేర.

క. అలఘుతరశ్రీఁ గదిసిన, నెలమి నెదుర్కొని విదర్భనృపుఁ డతని పదం
బులు గడిగి భర్గమయుని, గ్గలపీఠిక నునిచి యొసఁగె మధుపర్కంబుల్. 173

చ. గవిసెనఁ బూనినట్టిరతికాంతునికార్ముకవల్లియో యనం
బవిరిమునుంగు వెట్టి నలుపజ్జఁ జెఱంగులు కూడఁబట్టుచుం
గువలయలోచన ల్చవికకుం గొని తెచ్చిరి వెంట నైదువల్
ధవళముఁ బాడ భోజవసుధావరరాజతనూజ నత్తఱిన్. 174

గీ. కుముదినీచంద్రభానుమధ్యమున నపుడు, తళుకు వెన్నెలపగిది బాంధవచకోర
కోటియుప్పొంగ శ్యామానిగుంభనమున, దీపితంబైన వెలిపట్టు తెఱయొసంగె.

ఉ. సంవిదపారగౌరవవిచక్షణు లైనధరాసురేంద్రులే
వంవిధభద్రవేళ శుభవస్తులఁ జేర్కొనుచు "స్వధూవరా
భ్యాంవరదాభవం" తనుచు హర్షమునం బులకాంకురావళీ
సంవృతగాత్రుఁ డైననృపచంద్రున కెంతయు నెచ్చరించుడున్. 176

శా. శ్రీరామారమణాత్మజన్మునకు లక్ష్మీనందనాకారరే
ఖారమ్యోజ్జ్వలనూపధేయునకుఁ దత్కన్యాశిరోరత్నమున్
ధారాపూర్వముగా నొసంగె నలవైదర్భుండు కంసారి కం
భోరాశీంద్రుఁడు లచ్చినిచ్చుపగిదిం బూర్ణానుమోదంబునన్. 177

శా. నారీరత్నము చారుహస్తకమలాంతఃకర్ణికా కేసరా
కారంబు ల్గుడజీరకంబు లిడియంగాఁబట్టి మంజీరముల్
గేరన్ గ్రక్కున నిక్కి భర్తతలపైఁ గేల్సాఁచి నిల్చెన్ "ధ్రువం
తేరాజావరుణోధ్రువ" య్యనుచు ధాత్రీనిర్జరు ల్పల్కఁగన్. 178

క. గాంగేయగాత్రిగళమున, మంగళసూత్రంబుఁగట్టె మాధవసుతుఁ డా
సంగాధిరాజ్యమున కెసఁ, గంగట్టిన తోరణంబు క్రమము దలిర్పన్. 179

మ. చరణంబు ల్ధరనత్తమిల్లఁగ నుదంచన్మధ్యనీవీపరి
స్ఫురణ న్నాభి యొకింతదోఁపఁ గుచము ల్పొంగార దోర్మూలభ
ద్గరుచు ల్మించులమించ నించెఁదలఁబ్రా ల్రాజాస్య తత్త న్మనో
హరతాదర్శన నమ్రుఁడైన పతిపై యత్నానపేక్షంబుగన్. 180

శా. ప్రఖ్యాతాగము[1] మంత్రరాజములు పైపైఁ గుంభినీదేవతా
ముఖ్యు ల్విన్న వరుండు తన్మృదుపదాంభోజాతసంస్పర్శభా
సౌఖ్యశ్రీ నడిపించె సప్తపదము ల్సారంగశాబేక్షణ
"స్సఖ్యం సాప్తపదీన" మన్పలుకు డెందాన న్విచారించుచున్. 181

ఉ. రాజతనూజయుక్త యయి రంజిలి వేలిమి వేఁడివేల్పులో
లాజలు వేల్చె భోజసుత లాలితసాంధ్యగభస్తిఁ దారకా
రాజిఘటింప బాలదినరాజసమేతవిభాతలక్ష్మికిం
దాజతమై ప్రఫుల్లముఖతామరసస్ఫురణంబు మించఁగన్. 182

సీ. దివ్యసేవ్యారుంధతీవసిష్ఠాదిదంపతులు దీవన లిచ్చి రతులఫణితిఁ
బ్రార్థితసాంగవేదాఖిలక్షితిసురోత్తము లభీష్టముగాంచి రమితగరిమ
యదువిదర్భాన్వవాయవిధేయబంధువర్యులు వీళ్లుచదివించి రుచితవృత్తి
మహితోత్సవాయాతబహుదేశరాజచంద్రులు విందులుభుజించి రలఘులీలఁ
బ్రబలగాయకనర్తకపాత్రకాద్య, నేకవిద్యాధురీణు లీహితముఁ బడసి
రుర్వి లక్ష్మీశ్వరుఁడు సేయునుత్సవంబు, సకలభువనాద్భుతోన్మేషశాలి గాదె.

క. ఈమాడ్కి న యనువింద, క్ష్మామండలనాథునింట సాత్యకితనయ
గ్రామణిపాణిగ్రహణ మ, హామహితోత్సవము సాంగమై విలసిల్లెన్. 184

ఉ. ఆతటి రుక్మబాహువిభుఁ డాత్మసుతాకరపీడనోత్సవా
యాతసమస్తదేశవసుధాధిపచంద్రుల నంచె సత్క్రియా
జాతవినూతనప్రముదసాంద్రులఁ జేసి యనూనదానవి
ద్యోతితపంచశాఖి విజయోత్సవతేజితపంచశాఖియై. 185

సీ. మణిరాజధరవంశ్యమండనంబునకునీమణులు యోగ్యములంచుఁ బ్రణుతి సేయఁ
గరివరావనవిచక్షణసత్కులేంద్రున కర్హంబులీకరు లనిగణింపఁ
హరిమహోదయనూతనాసమహరికి నీహరు లుచితంబులం చభినుతింప
నగణితకాంతాప్రియకుమారమదనున కనుఁగాపలీకాంత లని తలంప
నసదృశామూల్యరత్నగంధాంధహస్తి
మల్లసామ్రాణికాశ్వరంభానిభాభి
రామరామాతతుల నిచ్చె మామ యహిమ
భానుసమభానునకుఁ జంద్రభానునకును. 186

1. చ - మంత్రనాదములు.

గీ. మఱియు బహువిధరత్నసంపద లొసంగి
యపుడు నిజకన్యఁ బ్రియునింటి కనుపఁదలఁచి
రాజమణి బుజ్జవమునఁ జేరంగఁబిలిచి
యాదరోదారమృదులవాక్యములఁ బలికె. 187

క. శ్రీభర్త మామ యలస, త్యాభినుతసమాఖ్యయత్తయఁట తత్సేవా
వైభవ మెప్పుడుఁ గలదఁట, నీభాగ్యం బేమిసెప్ప నీరజనయనా. 188

ఉ. చిన్నటనాఁట నీకరకుశేశయముంగని పెద్దలెల్ల లో
కోన్నతదివ్యజాతిమహిమోజ్జ్వలయౌ నని పల్కుపల్కు నేఁ
డెన్నికకెక్కె సర్వభువనేశ్వరుఁడైన యుపేంద్రు[1] కోడలై
కన్నియ పారిజాతకలికావహనార్హత నీవు గాంచుటన్. 189

గీ. ఇనవిముఖవృత్తి కలనైన నెనయకమ్మ, యెందుదోషాభిముఖ్యంబుఁ జెందకమ్మ
కన్నవారికి నతిచిత్రగరిమగలుగఁ, గుముదిని హితాళులకు విందుఁగూర్పవమ్మ.

క. అని పలికి నృపతి కన్నియ, ననుపమతరవైభవమున ననుపఁ బ్రియసుహృ
ద్వినుతహృదయారవిందుం, డనువిందుఁడు నట్లయనిచె నాత్మజనంతన్. 191

మ. ప్రసుదాయుక్తకుమారరత్నములతోఁ బ్రత్యగ్రగంధేభవా
హామహోస్యందనవస్తుసంపదలతో నానందసందీప్తబం
ధుమహీభృన్నివహంబుతోఁ గలిపయాదూరప్రయాణంబులం
గమలానాథుఁడు వచ్చె ద్వారవతికిం గౌతూహలాన్వితుఁడై. 192

క. ఆవేళఁ జంద్రభానుని, దేవేరిం జూచువేడ్క దీపింపఁ బురీ
కేసలమధ్యలు మణిసం, భావితసౌధంబు లెక్కి పలికిరి తమలోన్. 193

చ. పొలఁతుకఁ జూడరమ్మ గడివోవనిచక్కఁదనంబు తెమ్మ చెం
గలువలకోరికాని కయికానిక ముద్దులగుమ్మ నిండుచు
క్కలదొరనిగ్గుతోఁ గరువుగట్టినపుత్తడిబొమ్మ వాసనల్
గలవిరికొమ్మ యిట్టినవలా నవలా యొకబాలపోలునే. 194

చ. తలవలచుట్టువచ్చుఁ గనుఁదమ్ములు తమ్ములు గండుమీలకుం
జళతళవోల్చు నంగములతావులు తావులుకమ్మపూలకుం
గళతులకించు పెందుఱుముకప్పులు కప్పులుమబ్బురేలకున్
మొలఁతుకగుబ్బచన్నుఁగవమించులు మించులు బొమ్మరాలకున్. 195

1. క - కోళ్లవై.

చ. కలువల నేలవే వెడఁదకన్నులు చన్నులు పైఁడికుండలం
గెలువఁగఁజాలవే చికిలికెంజిగి క్రొంజిగురాకు రేకుఁ లేఁ
దళుకులఁ దోలవే మృదుపదమ్ములు [1]దమ్ములునించు వొక్క పుణ్
వలపులఁబోలవే వదనవాసన లీసునయప్రచారికుః. 196

సీ. కోకముల్ శశిమ్రోలఁ గూడ లేవను కెట్లు శశిమ్రోలనె దెకుఁ డెఁదకుఁ యుగము
చీఁకటు ల్రవిదీప్తిఁ జేరలే వను టెట్లు రవిదీప్తినిడ జేరెఁ బ్రబలెంతనుము
అళులు సంపెఁగలచెంతలఁ జేర వను టెట్లు సంపెంగ నిడ చేరె షట్పదములు
కమలము ల్కరికేలఁ గడునొప్ప వను టెట్లు కరికేల నిడ దయె ప్పొరసిజములు
నాననము చన్నుగవయు సీమంతమణియుఁ
దుఱుము నాసయుఁ గనుదోయి తొడలు చరణ
పల్లవంబులు సను పేరఁ బరిఢవిల్లెఁ
జూడరే యింతు లిదియెంత చోద్య మరయ. 197

చ. అని పొగడ న్యదుప్రవరుఁ డాత్మకుమారుల నానవాళ్లలో
చనల గృహప్రవేశశుభసంపదఁ బెంపువహింపఁజేయు నా
రును గురుదేవతాభజనరూపమహాచరణం బొనర్చి తత్
స్తనతరభద్రసూక్తుల సుఖస్థితిఁ గొల్పెని రంత నొక్క పట్. 198

సీ. [2]వరుల నెంతయుఁ బెన్గువలఁ దేల్చుప్రతిమలకురువిదూరజరుచుల్ గొనఁగాఁగఁ
జెలువలమ్రోల దేశినటించు పతిమల [3]కరుణాక్షివీక్షణీపార్శ్వగాఁగ
రమణులతో వసంతములాడుప్రతిమల కలఁసునప్రసురీచి కొలనుగాఁగఁ
గాంతులనవ్వసంగలికుల్కు ప్రతిమల కింద్రనీలచ్ఛాయ లిదులుగాఁగ
నధిపుల వరించుప్రతిమల కమితహారిత
మణిగభస్తులు దూర్వాంకమాల్యములుగ
నొనరు కేళీగృహంబున నున్నయయ్యు
దూద్వహకుమారకుని యుల్ల ముల్లసిల్లె. 199

క. కదుఁ బ్రార్థింపఁగఁ దగుజను, లదుగడుగున కెత్తులిడఁగ నలఁతిదివియుఁగా
వెడవిల్తు తేరు నడచిన, వడువున సతివచ్చెఁ గనకవసనావృతయై. 200

చ. వనితలచాటునన్ శుభనివాసముసొచ్చి మఱుంగు చేరిని
ల్చినయది గావునం దరలలేమి యధీశునిమ్రోల సిగునం

1. క - దేహమునిండుకాంతితో. 2. క - వరుల పెన్కువలకు శిల్పాల బల్పు. 3. క - కరుణా
బింబశోభికశలుగాఁగ.

జనకుఁడటంచు నానయిడఁజాలమిఁ గన్యక కన్నుసన్నలం
బెనఁగఁగఁ గార్యగౌరవము పేరున నేగిరి బోటులమ్యేడన్. 201

సీ. రాజమండలజయప్రౌఢిఁ బెంపొందు నీవదనాబ్జ మున్నతిఁ బొదలఁదగదె
యతనుకళాగూఢి నడరునీకనుదోయి నవదర్శనశ్రీ లొనర్పఁదగదె
సరసనారసరాగసంపత్తి నలరు నీనునుమోవి మినుకుల నునుపఁదగదె
పటుగిరీశఖ్యాతిఁ బరఁగునీకుచయుగ్మ మపగతాంబరవృత్తి నమరఁదగదె
మృదులతాలక్ష్మి నెసఁగునీ[1] మేన్నదీయ
వాంఛితఫలార్పణంబున వఱలఁదగదె
యనుచు సతిమంజులోక్తుల ననునయించి
సమధికోత్కలికాంచితస్వాంతుఁ డగుచు. 202

చ. అనుగుణరాగసంఘటన మాఱడిచెందకయుండ శోభనాం
కనుకరప్రవాళరుచిఁ గానిలకుండ గ్రహించి యొయ్యనో
య్యనఁగలభాషిణిం దిగిచి యంకముసేర్చి ప్రవీణుఁ డాతఁడిం
పున సడలించెఁ గంచుకము బోరనమించె నలంక్రియారుచుల్. 203

శా. భావోజ్జృంభణము ప్రసాదయపరీపాకంబు నవ్యధ్వని
శ్రీవిస్ఫూర్తియు మించె నాతిదృఢసంశ్లేషైకబంధాప్తితో
నానైసర్గి ప్రసన్నవృత్తి మృదుశయ్యం గూర్చి సా . త్యమ
ర్ణావిర్భావధురీణుఁ డై యలరె సత్యానందనుం డింపయున్. 204

సీ. రత్నహర్మ్యముల జంత్రపుబొమ్మలనుఁగుచెయ్వులొనర్పఁగాఁ బుట్టునొక్కకినుక
సనవసంబులఁ దీవలివురుకేల్సాఁచి శుకోక్తిఁ బిల్వఁగఁ బుట్టు నొక్కకినుక
కేళీగిరుల నభ్రపాళీతటిద్రేఖ లొఅపుచూపఁగఁ బుట్టు నొక్కకినుక
దీర్ఘికాంతములఁ బద్మినులు తుమ్మెదచూపు లొనరింపఁగాఁ బుట్టు నొక్కకినుక
తక్కఁ దక్కినకినుకలఁ జిక్కువడని
మమతలఁదలంపు లీడేర్చుకుముదినీవి
శాలలోచనఁ దాఁగూడి చంద్రభానుఁ
డనుపమానందసామ్రాజ్య మనుభవించె. 205

శా. ఈనూడ్కిం గుముదిన్యరాళగమనాహేలామహోల్లాసియై
భానూసందనుఁ డొక్కనాఁడు హరియుం బ్రద్యుమ్నుఁడు న్మెచ్చ వీ

---

1. చ - కుసుమదళి.

ణామానిం బచరించి తుంబురునివల్లం గన్నగాంధర్వవి
ద్యామాహాత్మ్యముఁ జూపి [1]శౌరినుతుఁడై తాల్చెం గృతార్థత్వముల్. 206

మ. వితతధ్యానమదాలసాతనయనిర్వ్యాప్రాయవిప్రాయస
ఙుతశంకాకరభక్తశోభనవిరాజన్మాయజన్మాయతి
ద్యుతికామప్రతిసంఘసంఘటితయోగోపాయ గోపాయనో
ద్యతమూర్తాస్మదఖండభాగ్యసముదాయచ్ఛాయ యచ్ఛాయసా. 207

క. విశ్వనుతశశ్వదణిమా, దైశ్వర్యవిశేషధుర్య యాఘుపాపహ పా
రశ్వధికవర్య పాహా, ద్విశ్వంభరకాకృతార్యవిస్మయచర్యా. 208

భుజంగప్రయాతము. భవాద్యాభిగద్యా శ్రపద్యానపద్యా
నవాధ్యాత్మవిద్యానిమద్యా నవేద్యా
యవిద్యార్తిమైన్యాయవిద్యాయహృద్యా
భవోద్యానపద్యాభవద్యాంబుపద్యా.

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్రచంద్రచరణారవిందా [illegible] సమా
దిత సరసకవితారసోదాత్త దత్తనామ్య [illegible] ప్రణీతం
చంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబున [illegible] పంచమా
శ్వాసము.

మ-1.



1. మ - శర్వినుతుఁడై.